UNIVERSAL
LIBRARY
OU_204675
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No. T 81-6 Accession No. T 3776

Author S 55M

Title

This book should be returned on or before the date last marked below

*

కవిరాజహంస, కవికులాలంకార

శ్రీ వేంకట పార్వతీశ్వరులకు

షష్టిపూర్తి మహోత్సవమున

సమర్పితము

*

కాపీరైట్ సంకలితము

మొదటి కూర్పు : 1946

సుజన రంజని ముద్రాశాల :
రాజమహేంద్రవరము

# విన్నపము

శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల షష్టిపూర్తి మహోత్సవము నాటికి "మహోదయము" సమగ్రముగా వారి కరకమలములందుంచ నెంచితిమి. అప్పటికి కొన్ని పుటలు మాత్రమే ముద్రణము అయ్యెను. అనివార్యములైన కారణములచే గ్రంథపూర్తి కాలేదు. నేటికి "మహోదయము" ఆంధ్రలోకమునకు అందజేయగలిగినాము.

తమ రచనలు మహోదయములో చేర్చి ప్రకటించుట కవకాశ మొసగిన కవులకును, కవయిత్రులకును మా మనఃపూర్వక వందనములు. మా కోరికపై ఈరచనల నన్నిటిని సంకలనము చేసి, మా అనురోధముచే తమ రచనలనుకూడ ఇందు చేర్చిన శ్రీ శివ శంకర శాస్త్రి గారికి మా కృతజ్ఞతాపూర్వక వందనములు.

ఈ సముచ్చయములో కొందరి రచనలు మాత్రమే చేర్చగలిగినాము. కొందరివి చేర్చుటకు అవకాశము లేకపోయినది.

ఈ గ్రంథముద్రణమున మాకు తోడ్పడిన శ్రీ సుజనరంజని ముద్రాశాలాధిపతు లగు శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణగారికి మా ధన్యవాదములు.

బాలాంత్రపు సత్యనారాయణ రావు
మేనేజింగు డైరక్టరు

# అనుక్రమణిక


సమర్పణము

విన్నపము

ప్రవేశిక

వేంకట పార్వతీశ్వర కవులు :

బాలాంత్రపు వేంకట రావు (జననము ౧౮౮౧)

ఓలేటి పార్వతీశము (జననము ౧౮౮౩)

ఉత్కంఠ - శరత్తుమారి - కలువకన్నె — పుటలు

ఏకాంతసేవ - భావసంకీర్తనము — ౧-౫

చింతా దీక్షితులు (౧౮౯౧) — ౬-౧౧

ఉదయలక్ష్మి - గోదావరిసూతి - ఉగ్రకార్యము - వేణునాదము.

రాయప్రోలు సుబ్బా రావు (౧౮౯౧) — ౧౨-౨౦

తెనుగుతల్లి - మేఘము - పాటలు - పాపబాల - శ్రీముఖ - రమ్యాలోకము.

కవికొండల వేంకట రావు (౧౮౯౨) — ౨౦-౨౫

ఎందుచే? ఎందుచే? - రంగా : చెంగు - చాకల్దాని వుంటాయి! - రాగోదంతము.

మాధవపెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రి (౧౮౯౨) — ౨౬-౩౦

సంబోధనము - మల్లి, యిప్పుడె వత్తు - కలిగెనా చింత పలుంగు - శబరి.

# అనుక్రమణిక

త్రిపురారిభట్ల వీరరాఘవ స్వామి (౧౮౯౨) ౩౦-౩౨

కవితాంశ - ప్రబోధము.

తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి (౧౮౯౨) ౩౩-౪౨

సందర్శనము - వకుళమాలిక నుండి - కరకపూర్ణ

లోపాముద్ర - విస్మృతిస్మృతి - "౪౫"

బసవరాజు అప్పారావు (౧౮౯౪) ౪౩-౪౫

విరహిణి - ప్రోషిత - తగనా? - దీపావళి - యమునా, సాంత్వనము.

నండూరి వెంకట సుబ్బారావు (౧౮౯౫) ౪౫-౪౮

రవణి వెలుగులు - సంద్రపాన రాగరసం - పృత్తి పాటలు.

విశ్వనాథ సత్యనారాయణ (౧౮౯౫) ౪౯-౫౯

విశ్వాసము కిన్నెరసాని గీతాలు

అనార్ద్రి - ఉమారలక్ష్మి సాంత్వనము

శశిమాతము కిన్నెరపాటలు.

గుర్రం జాషువ (౧౮౯౫) ౬౦-౬౨

అఖండగౌతమి - శబ్దశాసనుడు - తాజ్ మహల్ - అవసరాయు.

అడివి బాపిరాజు (౧౮౯౫) ౬౩-౬౮

వరదగోదావరి - సంక్షేమేశ్వరుడు - శివాజీ బసవయ్య - పట్టినము - తెర - శ్లోకం - మరపు.

దువ్వూరి రామిరెడ్డి (౧౮౯౫) ౬౮-౭౪

కవి - ప్రణయారాధనము - ఆగంతుకి - రజని బిడ్డ : బాటసారి.

సురవరం ప్రతాప రెడ్డి (౧౮౯౬) ౭౪-౭౬
తెలుగునాడు - ప్రణయినీ!

అబ్బూరి రామకృష్ణా రావు (౧౮౯౬) ౭౬-౮౧
విభావరీగీతి - నీమహిమార్గ్గంబున - అతిథి - సాయం
తనము - చారుకుసుమాళి - శ్రావణి దేవేరి.

అధికార్ల సూర్యనారాయణ రావు (౧౮౯౬) ౮౬-౮౫
పూర్ణహారము - నలువైన నేమో! - జానకిచూపు -
పలుపుపాటలు - ప్రేమయాత్ర.

కొడవటిగంటి వెంకట సుబ్బయ్య ౮౫-౮౬
కాలగతి - మేలుకొలుపు.

పెద్దిభట్ల రామచంద్ర రావు ✓ ౮౭-౮౯
ముఖాంభోజము నాకు - కవీంద్ర గర్వాణము.

పెద్దిభట్ల పూర్ణ శర్మ ౮౯-౯౧
మాధురి - ప్రేమదాసి - కంటతడి - కర్ణధారుడు -
ఆత్మసమర్పణము.

దేవులపల్లి కృష్ణ శాస్త్రి (౧౮౯౭) ౯౩-౯౭
ఊళ - పెన్నగా - అప్పుడు గొంతెత్తి
వాస్తవయమంగా - ఉండి సందలు లేవి.
మనసున సగంతో - కలవరాగా బాగుకు

చామర్తి రాజశేఖర రావు ✓ (౧౮౯౮) ౯౮-౧౦౧
పాంచాలి సాంత్వనము - విశ్వమూర్తి - ప్రతీక్ష

కోపల్లె శివకామేశ్వర రావు (౧౮౯౮) ౧౦౧-౫
విరసాము - పునర్దాంపత్యము - శాంతిదేవి
దయితాహృదయము.

కొడాలి ఆంజనేయులు (౧౮౯౮) ౧౦౬-౯
ప్రేమలేఖ - కవితాగానము - జవరాలా - ఋషికన్య.

కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు ౧౦౯-౧౧౨
స్వాధీనపతిక - పూజ - పూర్ణగర్భిణి -
కపిలధార.

నాయని సుబ్బారావు (౧౮౯౯) ౧౧౨-౧౬
మాతృగీతాలు - అంబికాస్తవము -
అంతులేనియాత్ర - ఫలశ్రుతి.

ముద్దుకృష్ణ (౧౮౯౯) ౧౧౬-౧౯
చిట్టిశ్యామల - వెలుగు దారిని - కోడగాలి.

వేదుల సత్యనారాయణ శాస్త్రి (౧౯౦౦) ౧౧౯-౨౩
అంకితము - పెంపుడు నెమలి - ప్రభాతగీతి -
ఆషాఢమేఘము.

నోరి నరసింహ శాస్త్రి (౧౯౦౦) ౧౨౩-౩౦
అరవిందస్తవము - కృష్ణవేణి - దీపావళి -
శరణాగతి - వాసంతస్మృతి - ఏకాదశి - మధుగీతి.

రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ ౧౩౧-౩౩
సంధ్యావార్పు - పెనుగొండకొండ - ముసలి
సైనికుడు - ప్రబంధకవి.

పింగళి - కాటూరివారు ౧౩౩-౩౬
భిక్షాగమనము.

మంగిపూడి పురుషోత్తమ శర్మ ౧౩౭-౪౦
కోయిల - శిల్పి - స్వేచ్ఛాగానము.

భమిడిపాటి రామ సోమయాజి ౧౪౦-౪౩
నాపాట - ఏమున్నదే ! - నీ నవ్వులో కృపాబ్ధి ! -
భయము నా కేల !

భారతుల మార్కండేయ శర్మ (౧౯౦౧) ౧౪౪-౫౦

నేమిధ్వని - కాలస్మృతి - రవిబాబా -
హంకాళి - బ్రహ్మాంజలి

కె. అన్నమరాజ శర్మ (౧౯౦౨) ౧౫౦-౫౩

కవిజీవితము - ప్రశ్రయము - మీరాబాయి.

పంద్యారం వెంకట సుబ్బయ్య (౧౯౦౨) ౧౫౩-౫౬

పేడికోలం - సముద్రగానము - ప్రకృతి పరిచితి.

తెలికిచర్ల కృష్ణ మూర్తి (౧౯౦౩) ౧౫౬-౬౧

కాలోలు - రహస్యము - నా ముఖాలోకన మెన్న
ఈ వియోగగీతిక - నేను మరణింతు నేం.

నాదెండ్ల వేంకట రావు (౧౯౦౩) ౧౬౧-౬౩

విరహము - కృతజ్ఞత - ముద్దుపలుకులు.

అత్తిలి సూర్యనారాయణ మూర్తి (౧౯౦౩) ౧౬౩-౬౬

మేలుకొలుపు - నీవు : నేను - పుష్పాపచయము
నారాయణ దాసు.

కర్లపాలెం కృష్ణ రావు (౧౯౦౪) ౧౬౬-౬౯

కుమారి - సంశయము - ఆత్మార్పణము.

పురిపండా అప్పల స్వామి (౧౯౦౪) ౧౭౦-౭౪

నా ప్రభూ - మజునుం - శ్రీమతీ -
సంకేతమవకు - పాలికాపు.

కొడాలి సుబ్బా రావు (౧౯౦౪) ౧౭౪-౭౯

పతి - శ్రీకృష్ణదేవరాయలు - తుంగభద్ర - రాట్నం.

ఊటుకూరి సత్యనారాయణ రావు (౧౯౦౫) ౧౭౯-౮౫

ప్రభాత సుందరి - భవిష్యత్తు - కవి : వాణి - అనునయము.

# అనుక్రమణిక

కందుకూరి రామభద్ర రావు (౧౯౦౫) ౧౮౫-౯౫
స్వప్నము - సంధ్యాతాండవము - అశ్రుతర్పణము.

శ్రీరంగం నారాయణ బాబు (౧౯౦౬) ౧౯౫-౯౮
సంధ్యావేగము - మిణుగురు మీటు - మిణుగురు పాట -

నల్లవరపు విశ్వేశ్వర రావు (౧౯౦౬) ౧౯౯-౨౦౨
యౌవనస్మృతి - ఆవాహన - ఇంద్రజాలిక -
సుందరమూర్తి.

పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు (౧౯౦౬) ౨౦౩-౨౦౬
సూక్ష్మోపాయము - మనవిచేత - వేడికోలు.

కొమరవోలు నాగభూషణ రావు (౧౯౦౭) ౨౦౬-౧౨
కవి విలాసము - చరణ సన్నిధి - ఆశావాటి - ట్రూరుష్యులు -
ఆత్మనివేదన.

పెనుమర్తి వెంకటరత్నం (౧౯౦౭) ౨౧౨-౧౬
వర్షఋతువు - అనుతాపము - కవితా ప్రణయిని -
భగీరథుడు.

కొంపెల్ల జనార్దన రావు (౧౯౦౭) ౨౧౭-౨౧
ఆది - ప్రకృతి లాస్యము - రవీంద్రునకి - ఆవాహనము -
ఉదయభానుడు.

సహదేవ సూర్యప్రకాశ రావు (౧౯౦౮) ౨౨౧-౨౬
మజానూ - ఆమె - వలపు - శోకమూర్తి.

పురాణం కుమార రాఘవ శాస్త్రి (౧౯౦౮) ౨౨౭-౨౯
శరత్తు - నిరీక్షణ - వీణ.

తుమ్మలపల్లి వేంకటరత్నం పంతులు (౧౯౦౮) ౨౩౦-౩౪
వ్యసనరసికుడు - అపర్ణాగోస్తని - కంజాత ప్రసవ -

కొమర్రాజు వినాయక రావు (౧౯౦౯) ౨౩౪-౩౭
చుక్కలు : చుక్కలు! - అన్వేషణము - మూగవోయిన యది గొంతు - ఇరు వెలుగులు.

వింజమూరి శివరామ రావు (౧౯౦౯) ౨౩౮-౪౧
విప్రలబ్ధ - నిరాశ - తెలుగు తల్లి - నగారా.

శ్రీ రామచంద్ర అప్పా రావు (౧౯౦౯) ౨౪౨-౪౫
మేలుకొలుపు - నేను - మధుకన్య - చెట్టుబోదియ నాం- మోహినీ - నీలిరత్నాలు -

శ్రీ పిఠాపురము యువరాజు (౧౯౧౦) ౨౪౬-౫౦
నిదుర పో వేమి! రాధా మాధవము - ప్రేమలేఖ.

కామరాజు బాపయ్య (౧౯౧౦) ౨౫౦-౫౪
సౌందర్య పాపిని! - విధి - సర్గమనము - వనమాలి - మల్లిక.

శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ. శ్రీ.) (౧౯౧౦) ౨౫౪-౫౯
ప్రకృతి గీత - స్వర్గదేవతలు - నిజంగా నే - అద్వైతం.

బెల్లూరి శ్రీనివాస మూర్తి (౧౯౧౦) ౨౫౯-౬౧
కృషి - ఋతువరి జీవనము - గాఢ యత్నము.

పిలకా గణపతి శాస్త్రి (౧౯౧౧) ౨౬౨-౬౪
వాసంతిస్మృతులు - ఆంధ్రగీతిక - అమృతత్వసిద్ధి - కరగునీడ - ప్రేమ.

కలచవీడు శ్రీనివాసాచార్యులు (౧౯౧౧) ౨౬౪-౬౭
మధుర గానము - పశ్చాత్తాపము.

పాటిబండ మాధవ శర్మ (౧౯౧౧) ౨౬౮-౭౦
మధువ్రత - మద్యము - ఆవాహనము.

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి (౧౯౧౧) ✓ ౨౭౦-౭౩
జీవితకావ్యం-ఆత్మకథ-జ్యోతిర్గీతి.

జనమంచి కామేశ్వర రావు (౧౯౧౧) ✓ ౨౭౩-౭౫
నేను-కృష్ణవేణి-ఏల.

పెనుమర్తి కామేశ్వర రావు (౧౯౧౨) ౨౭౫-౭౮
తోటమాలి-పురావలోకనము-అనునయము.

దేశిరాజు కృష్ణ శర్మ (౧౯౧౨) ౨౭౯-౮౩
నీడలు-శిఖరదీపము-సంధ్యారాగిణి.

బుద్ధవరపు నాగరాజామాత్యుడు (౧౯౧౩) ౨౮౩-౮౬
ఉత్పత్తి-సీతాశోకచిలుక.

జంధ్యాల పాపయ్య శాస్త్రి (౧౯౧౩) ౨౮౬-౯౦
ప్రాభాతి-అద్వైతమూర్తి-ఉత్తిష్ఠ-ప్రబోధము.

తల్లావఝ్ఝల కృత్తివాస తీర్థులు (౧౯౧౪) ౨౯౦-౯౨
తప్పునాకు తోవ స్వామి-పులకించె జగమెల్ల-గోపికాగీతలు-
ఏదారి పోయెనో-వసంతయామిని రాకే రాకే.

పాలగుమ్మి పద్మరాజు (౧౯౧౫) ౨౯౩-౯౬
ప్రేమ నవ్వితె-జీవనస్వర్గం-నా పాట.

పుట్టపర్తి నారాయణాచార్యులు (౧౯౧౫) ౨౯౬-౩౦౦
అస్తసామ్రాజ్యము-వేదనాశతకమునుండి-సాధన-
గంగాకావేరు భరత.

రాఘవాచార్యులు (సంపత్) (౧౯౧౭) ౩౦౦-౩౦౬
సుధాబాల-గోపాలభిక్ష-రాధ పిలుపు-ఉదయగీతి.

జనమంచి రామకృష్ణ (౧౯౧౭) ౩౦౨-౩౦౯
ప్రణయిని-నిరుడు: నేను-వలపుపాడువు.

పావిలాల సోమయాజులు (౧౯౧౮) ౩౦౯-౧౪

జీవయాత్ర-సుమప్రియ-పూజ్యపాదులు-ఉజ్జీవనము.

పిల్లలమర్రి హనుమంత రావు (౧౯౧౮) ౩౧౪-౧౫

సమాధానం-ఎవరు?-కలికౌతిన్యం

పోలూరి ఆంజనేయ ప్రసాద్ (౧౯౧౯) ౩౧౬-౧౯

ఆత్మ-ఒక మాట-భాగవత ప్రశంస.

పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి (౧౯౨౦) ౩౧౯-౨౩

బృహదీశ్వరాలయము-రాగిణి-కేతకి-స్వప్నకన్య.

బాలాంత్రపు రజనీకాంత రావు (౧౯౨౦) ౩౨౩-౨౬

స్వప్నజగతి-మధుమాయ-మేఘదూతనుంచి.

చెరుకుపల్లి జమదగ్ని శర్మ (౧౯౨౦) ౩౨౭-౩౧

మౌనము-నామూర్తి-శిలాహృదయము.

దేవరకొండ బాలగంగాధర తిలక్ (౧౯౨౧) ౩౩౧-౩౪

వర్షా-కవి-సంధ్య

బొడ్డు బాపి రాజు ౩౩౪-౩౭

నిరాశ-దసరా-మధురయాత్ర.

వట్టికొండ రంగయ్య ౩౩౭-౪౦

భవభూతి-వసంతర్తువు.

కోమాండూరు కృష్ణమాచార్యులు ౩౪౧-౪౫

పురుషోత్తముడు-విరహోత్కంఠిత-పుష్పంధయము.

| | |
|---|---|
| **శ్రీమతి చావలి బంగారమ్మ:** | ౩౪౬-౪౭ |
| రాధ-దుర్గ-లక్ష్మి పూచి-అన్న-నీడ. | |
| **తల్లాప్రగడ విశ్వసుందరమ్మ:** | ౩౪౮-౫౧ |
| లక్ష్మీదేవి-శబరీ నిరీక్షణ-నిశి-నాకాగమనము. | |
| **బసవరాజు రాజ్యలక్ష్మమ్మ:** | ౩౫౧-౫౨ |
| పారవశ్యము-పరిచిత గ్రంథము. | |
| **బెల్లంకొండ కనకమ్మ:** | ౩౫౩-౫౪ |
| తల్లి-ఏడీ...కృష్ణా-చందమామ. | |
| **స్థానాపతి రుక్మిణమ్మ:** | ౩౫౪-౫౫ |
| వనమాలి-గీత. | |
| **వట్టికొండ విశాలాక్షి** | ౩౫౬-౫౭ |
| ప్రణయభిక్ష-వెలుగు నీడలు-భృంగవధూ! | |
| **పుట్టపర్తి కనకమ్మ:** | ౩౫౭-౬౦ |
| కస్తూరిబా-రాతిరథము. | |
| **అడివి రాధా వసంత:** | ౩౬౦-౬౩ |
| ప్రేమబాల-రావమ్మ తల్లి!-వసంతము. | |

# ప్రవేశిక

## ౧

వివిధకుసుమాల పరిమళాలు ఆఘ్రాణించవలె నంటే ఆరామములలోకి వెళ్ళవలెను; నానాసూనవితాన సంకలితమైన గొప్ప గుచ్ఛమునైనా మూచూడవలెను. అల్లాగా వివిధకవుల రచనా మాధుర్యము చవిచూడవలె నంటే కావ్యసందోహాన్ని ఆస్వాదించవలెను; కాదా సంకలిత కావ్యసముచ్చయాన్నైనా రుచిచూడవలెను. ప్రథమపక్షము బహుకాలపరిశ్రమతో కూడినది. ద్వితీయపక్షము దానికంటె చాలా తేలిక.

ప్రాచీనకాలమునుంచీ ప్రముఖభాష లన్నిటిలోనూ పద్యసందోహాలు కనబడతవి. వైదిక వాఙ్మయము సంగతి విడిచిపెట్టితే, పాలిభాషలో థేర గాథలూ, థేరీ గాథలూ ఉన్నవి. ప్రాకృతభాషలో హాలుడు సంతరించిన గాథా సప్తశతి సుప్రసిద్ధము. ఆయేడువందల గాథలూ ఏకకవి కృతములు కావు; నానాముఖాల కవులూ కవయిత్రులూ సందర్భానుసారముగా చెప్పినవి. లౌకిక సంస్కృతభాషలో సుభాషితకోశాలు అనేకములు. ఉదాహరణార్థము: క్రీ. శ. ౧౦ శతాబ్దిలోని కవీంద్రవచనసముచ్చయము, ప్రసన్నసాహిత్యరత్నాకరము. నందనుడు సంతరించిన రత్నాకరములో ౧౦౦౦ శ్లోకా లున్నవి క్రీ. శ. [illegible] ప్రాంతము

లలో అమితగతి సుభాషిత రత్నసందోహమునూ, ౧౨౦౫లో శ్రీధరదాసు సదుక్తికర్ణామృతమునూ, ౧౨౫౭లో జల్హణుడు సూక్తిముక్తావళినీ సంతరించినారు. ౧౩౬౩ లోని శార్ఙ్గధరపద్ధతిలో ౪౬౮౯ శ్లోకాలూ, ౧౪౧౪–౬౭ ప్రాంతాలలో వల్లభదేవుని సుభాషితావళిలో ౩౫౨౭ శ్లోకాలూ కనబడతవి. ౧౪౭౭లో శ్రీవరుడు తన సుభాషితావళిలో ౪౦౦ మంది కవుల పద్యాలు ఉదాహరించినాడు. ౧౭ శతాబ్ది ఉత్తరార్ధములో హరికవి సంకలితమైన సుభాషితహారావళి ప్రసిద్ధము. ఆధునిక కాలములో సుభాషితరత్నభాండారము జగద్విదితమే.

౨

ప్రాచీనాంధ్ర సాహిత్య సందర్భములో భారతరత్నములు, భాగవత రత్నములు, ఇంకా ఇతరపద్య సంగ్రహములూ చాలా ఉన్నవి. అవి అన్నీ విద్యార్థులకు పఠనీయముగా ఉద్దేశించినవే కాని సామాన్య పాఠకులకోసము కాదు.

ఆధునికాంధ్ర వాఙ్మయములో కొన్ని సంకలనములు ఇదివరలోనే బయలువెడలినవి. ౧౯౨౩ ప్రాంతాలలో మదరాసు నుంచి ఉపేంద్ర ప్రచురణాలయమువారు ఒకటి ప్రకటించినారు. ౧౯౩౫లో జ్వాలా ప్రకటనాలయము శ్రీముద్దుకృష్ణ సంకలితమైన వైతాళికులు, అనే పద్య సముచ్చయము ప్రకటించింది. వైతాళికులు ప్రసిద్ధిలోకి వచ్చింది. ౧౯౪౦లో శ్రీ నోరి

నృసింహశాస్త్రిగారి సంపాదకత్వాన 'నవనీతము' నవ్యసాహిత్య పరిషత్తు ప్రచురించింది. ౧౯౪౯లో తెనుగులో కవిమిత్రులు 'నవ్యాలోకము' ప్రకటించారు. ఈవిధముగా పాఠకసామాన్యానికి ప్రమోదము కూర్చడానికి కొన్ని ప్రచురణలు అయినవి.

శ్రీ వేంకట పార్వతీశ్వరకవుల షష్టిపూర్తి మహోత్సవము నాటికి ౬౦ మంది కవుల కవయిత్రుల రచనలు వెలువరించవలె నని ఆంధ్రప్రచారిణీవారు ౧౯౭౩లో సంకల్పించి, ఆ కార్యము నిర్వహించవలసిన దని నన్ను కోరినారు. గత ౩౦ సంవత్సరాలలో ప్రవర్తిల్లిన ఆధునికాంధ్ర కవితావాహిని స్వరూప స్వభావాలు గోచరమయ్యేటట్టు పద్యసముచ్చయము ప్రకటన కావలె నని వారి ఆశయము.

ఉత్సవము సమీపములో ఉండడముచేత కొంత త్వరితముగా ఈపని చేయవలసి వచ్చింది. కారణాంతరాలచేత గ్రంథముద్రణము కొంతకాలము ఆగిపోయినప్పుడు మరికొందరి రచనలను నేను సమకూర్చి ఇందులో చేర్చగలిగినాను. కవు లందరూ నాకు మిత్రులు కావడముచేత, కవయిత్రులకు ఆదరము ఉండడము వల్లనూ ఈసంకలనము సుభగముగానే చేయడము సంభవించినది.

స్థలాభావమువల్ల నేను చేయగలిగిన దంతా చేయడానికి అవకాశము కలగలేదు. ఆధునికాంధ్ర కవిత్వ స్వరూపము సమగ్రముగా ప్రదర్శించవలె నంటే ఇంకా ఇందుమించు ౭౦ మంది

రచనలు చేర్చవలెను. కాని ఈసంపుటిలో దానికి అవకాశము లేకపోయినది.

3

పద్యసందోహము బహువిధాల కూర్చవచ్చును. సంకలన కర్త అభిరుచిని బట్టి కేవలము ఆయనకే ఇష్టమైన పద్యసంగ్రహము సమకూర్చవచ్చును. ఆయన వ్యుత్పన్నుడు, రసికుడు, సహృదయుడూ అయితే ఆసంచయము చాలా హృద్యముగా ఉంటుంది. ఆ సంకలనకర్త ఎటువంటివాడో, ఆయన ఆశయములు ఎటువంటివో అభిరుచి ఎటువంటిదో వ్యక్తమవుతవి. రసవంతమైన ఉత్తమ రచనలు ఒకచోట చేర్చడము సంభవిస్తుంది. అయితే కావ్యవాహిని రూపము సంపూర్ణముగా గోచరము కాకపోవచ్చును.

మరొకవిధ మున్నది. ఒక్కొక్కకవిని గాని కవయిత్రిని గాని తమదృష్ట్యా ఉత్తమ మనుకొన్న రచనలే కోరి సమీకరించవచ్చును. దానివల్ల ఆస్రష్టకు ప్రీతిపాత్ర మయినపద్యాలు మాత్రమే ఏకత్ర చేర్చడ మవుతుంది.

తల్లిదండ్రులకు తరుచుగా తమ దుర్బలసంతానముమీదనే అనుకోని అనురాగము ఉండడము సహజము. అలాగే రచయితలకూ.

ఇంకొక విధానము: వ్యాప్తిలోకి వచ్చి ప్రసిద్ధము లైన పద్యాలు, పాటలనే సమీకరించడము. అందులోనూ కొన్ని బాధ లున్నవి. సభారంజక కవిత్వానికి అగ్రస్థానము వస్తుంది. ఆడంబర మున్న రచనలకు ఆదరము కలుగుతుంది. ఆలోచనా విశేషముగా లేని విచిత్రగతులకు గణ్యత ఏర్పడుతుంది. తాత్కాలికోద్రేకానికి తావు హెచ్చుతుంది. ఈ విధముగా అందులో కొన్ని లోపము లుంటవి.

వ్యాఖ్యాతలు, విమర్శకులు, విద్వాంసులు ఎంత సమ్యగ్దర్శనముతో సాహిత్యమును సమీక్షించి సారస్యమును నిర్ణయిస్తే అంత సమీచీన మవుతుంది. అట్టివారు సమితిగా ఏర్పడి పద్యపదసముచ్చయము సంకలనము చేయడము ప్రశస్తము.

౪

సంకలనవిధానము చాలా విధములు. కేవల వస్తుస్వరూపమును బట్టి తత్సంబంధ మైనరచనలే ఒక ఘట్టములో వేయవచ్చును. దీనిలో పరిస్ఫుటవ్యక్తి ద్యోతక మవుతుంది. కాని ఒక్కొక్కప్పుడు విసుగు కలగడానికి వీ లున్నది.

ఇక కాలక్రమానుసారముగా రచనలను సమీకరించడము సామాన్యపద్ధతి. ఇందులోనూ కొన్ని చిక్కు లున్నవి. కవి రచించినరోజు ముఖ్యమా, ప్రకటించిన వాసరము ముఖ్యమా? కొందరి మతములో రచనే ప్రధానము కాని ప్రకటన ప్రధా

నము కాదు. కాబట్టి రచనా కాలమునే ఆధారముగా స్వీకరించ వలెను. మరికొందరు బహిరంగమైనదే పదుగురికీ తెలుస్తుంది, అదే ముఖ్యమని వాదిస్తారు. ఒకానొక ఆంగ్లేయ పద్యసముచ్చయకర్త చిత్రమైన సిద్ధాంతము చేసినాడు. కవి జీవితములో చాలా సంవత్సరములు చిన్నతనము, వార్ధకము కింద వృథాగా గడిచిపోతవి. కాబట్టి మధ్యవయస్సు ప్రధానముగా పరిగణించ వలెను. ఈ వాదమూ సమంజసము కాదు.

అకారాదిక్రమముగా కొందరు కవినామముల పట్టిక సిద్ధము చేస్తారు. అది అనుక్రమణికగా మాత్రము అనుకూలిస్తుంది.

సామాన్యముగా కవి జన్మించిన సంవత్సరమే గణనలోకి వస్తుంది. అనేక సంకలనకర్తలు అవలంబించిన విధానమే నేనూ అవలంబించినాను. దీనివల్ల ఆధిక్యతలూ, తారతమ్యములూ శ్రేణీ విభాగము, మొదలయిన చిక్కులు ఉండవు. ఈ "మహోదయము" నా ఒకని అభిరుచినీ, సమ్మతినీ మాత్రమే సూచించదు.

౫

ఆధునిక కవిత్వము ఎప్పుడు ప్రారంభించినదని కొందరు పూర్వమే అడగడమూ సమాధానములు చెప్పడమూ జరిగింది. కవిత్వ ప్రాదుర్భావమూ, సర్వాంగీణస్ఫూర్తీ శ్రీ రాయప్రోలు సుబ్బారాయ కవీంద్రుని వల్లనే అని సరస జన సమ్మతము. ఆయన రచనలు చేయకపోతే ఆధునిక కావ్యగమనము ఏమైపోయేదో!

కవుల చరిత్ర, ఆధునిక కవిత్వ స్వరూప స్వభావములూ, స్థలాభావముచేత ఇక్కడ నేను వివరించడానికి వీలు లేదు. శ్రీ కురుగంటి సీతారామ భట్టాచార్యులవారి 'నవ్యాంధ్ర సాహిత్య వీధులు' విశేషరూపముగా వివరించింది. శ్రీ పిల్లలమర్రి హనుమంత రాయుని 'సాహిత్యసమాలోచనము' వల్ల సాహిత్యోద్యానములో వివిధ శాఖల విధానమూ, తత్త్వమూ గోచర మవుతవి. ఉదాత్త కవిత్వ తత్త్వము సిద్ధాంతరూపముగా శ్రీ రాయప్రోలు సుబ్బారాయ భట్టాచార్యులవారి 'రమ్యాలోకము' 'మాధురీ దర్శనము' మనోహరముగా చిత్రించినవి. శ్రీ నోరి నరసింహ శాస్త్రి ప్రభృతుల వ్యాసములవల్ల కవిత్వములో వివిధ గతులు విశద మవుతవి.

ఇతి శివమ్!

శివ శంకర శాస్త్రి

సాహితీ సమితి

జూన్ ౧౯౪౭

# శ్రీ వేంకట పార్వతీశ్వరులు

## ఉత్కంఠ.

వేణుగానరవంబు వినవచ్చె నేమొ
యమునలో నప్పుడే యమృత ముప్పొంగ;
ప్రియసఖీ, చెప్పవే వ్రేపల్లెనుండి
బయలుదేరె నటమ్మ, బాలకృష్ణుండు?

శిఖిపింఛకాంతులు చెలరేగనేమొ
తరుపత్రములలోన తళతళల్ పుట్టె;
ప్రేయసీ, యప్పుడే బృందావనమున
కొలువుదీర్చె నటమ్మ, గోపాలమూర్తి?

గిరిమల్లికలతావి గిరికొన్న దేమొ
యాభీరమండలం బరశమై పోయె;
కల్యాణి, చూడవే కన్నుల గప్పి
మోసగించునో యేమొ మోహనమూర్తి!

## శరత్కుమారి.

వెన్నెలచీర గట్టి నెరవిచ్చినరెల్లుతురాయి పెట్టి మే
లెన్నిన సన్నజాజిపువుటెత్తుల క్రొమ్ముడి చుట్టి, యేటివాల్
తిన్నెల నెచ్చెలుల్ వెదకి తీయగ వెన్నెలవత్తు లాడుచున్
పున్నమరేయి దోచు విరిబోణి విహంగిని యెట్టు లయ్యెనో!

కొలకుల విచ్చుచెంగలువకోవల వెన్నెలతేట నించి, చు
క్కలు నిడి రంగరించి తమకంబున తెట్టి, చకోరశాబకం

బుల నొడి జేర్చి యుగ్గు లిడి పువ్వులతొట్టెల నుంచి యంచలో
య్యాలలను నూప బంపుజవరాలికి నేలొకో పక్షపాతముల్.

*                    *

ఘనతరు లెల్ల రిచ్చపడి కన్గొన కంచెల నున్న కేతకీ
వనములసౌమనస్యమును వర్ధిల జేయుచునుండి బీటలై
త్రినవడగట్లు బంగరువుతీగల గూర్చి, ఘనుల్ భ్రమింప, బ
ల్మి నిటు పెరుంగుతీగ లెదలించుట యొప్పెను మోహనాంగికిన్!

తేటవన్నియ మోము తెరవంకకన్నుల
గలనిస్వనములతో బలుకరించి,
పలుకవారిన పాలవండ్లగుత్తులు గూర్చి
చిలుకబోదలకు విందుల నమర్చి,
ననదేనె గొల్లలాడిన గండుదేంట్లను
చెందమ్మిలోగిండ్ల చెరలు పెట్టి,
చెదరి తారాడుచు చెట్లనీడల జేరు
చీకటికంటిలో జిచ్చుపెట్టి,
ప్రకృతి లాలించి పాలించుబాల వయ్యె
జగతి రక్షించి శిక్షించు శక్తి గాంచి
విశ్వవిస్మయలీల నిశ్వాలది యెట్లు
పరమపురుషప్రభావంబు బడసినదియో?

అర్థప్రధాన మోహనసస్యలక్ష్మికి
గాలి దలంపని తలకోత పెట్టి,
కామానురూపవిభ్రమరాజ్యలక్ష్మికి
నండగూర్పని కలగుండు పెట్టి,
అఖిలైహికార్థ భవ్యక్షమాలక్ష్మికి
బా పెడుదంగని గుండెదీటు పెట్టి,

పరమార్థవిభవ శోభనవిశ్వలక్ష్మికి
దగులు సూపని వెల్లమొగము వెట్టి,
ఇట్టె వచ్చి వర్షాలక్ష్మి కెసట వెట్టి
విజయలక్ష్మి ప్రసంగంబు వీథి బెట్టి
రచ్చ కెక్కించినట్టి శరత్కుమారి
శారదేందిర యని యెట్లు పేరు గనెనో!

## కలువ కన్నె

కిలకిలను నవ్వి న న్నాలకింప జేసి
సొంపుపెంపున నను దమకింప జేసి
కేలి గిలిగింత నను బులకింప జేసి
చక్కబోయెద విది యేమి చందమామ!

మోము నెత్తితి నీముద్దుమోము జూడ
కనుల దెరచితి నీచక్కదనము జూడ
మనసు విచ్చితి నీచల్లదనము నీడ
క్షణము నిల్చిన దప్పేమి చందమామ!

గావలపుజూపు తనకంట నాపెనేమొ
చుక్క నీకంటనే నన్ను జూచి నవ్వె;
చెంతచెలి మెచ్చి నన్నిట్లు చిన్నబుచ్చి
చనుటయే నీకు న్యాయమా చందమామ!

కమ్మదేనె సోక గలదు మైక మటందు
వలపుగాలి మరులు గొలుపు ననుచు
కలువకన్నె బ్రతుకు గారడిగా జేసి
చనుట తగునె నీకు చందమామ!

మంతనంబు లయ్యె మాటలు లేకుండ
మోహముద్ర లయ్యె ముట్టకుండ
కలల గాంచుటయ్యె కనుమోడ్పు లేకుండ:
నింద లేల నాకు చందమామ!

## ఏకాంతసేవ

సర్వలోకేశ, యీసాలభంజికను
నీకేళిగృహమందు నిలువగా నిమ్మ.
భువనసంత్రాణ, యీపుష్పవల్లికను
నీపూలతోటలో నిలువగా నిమ్మ.
భక్తమందార, యీబాలశారికను
నీపంజరంబులో నిలువగా నిమ్మ.
కల్యాణధామ, యీకనకపీఠికను
నీపాదములపొంత నిలువగా నిమ్మ.
అణువులు మొదలు బ్రహ్మాండంబు దాక
సర్వజీవుల కీవు సముడవు కాన
నీదర్శనము చేయ నే గోరికొంటి
నీపూజ చేయంగ నే గోరికొంటి
నీమాట లాలింప నే గోరికొంటి
నీసేవ చేయంగ నే గోరికొంటి
దయతోడ దిలకించి దాస్యం బొసంగి
నన్నేలుకొను మయ్య, నాజీవితేశ

## భావసంకీర్తనము

ఇది పదాడంబరమే లేని సుగమన, ఇది సుబుద్ధి
గ్రహించి యేలికొనుము;
ఇది యలంకారవిస్తృతి గోరని
శుభాంగి; ఇది స్వభావ
గ్రహించి యేలికొనుము;
ఇది చిత్రవృత్తంబు లెరుగనిసౌశీల్య; ఇది సుజాతి
గ్రహించి యేలికొనుము;
ఇది భావశైథిల్య మొదవనినిర్మల, ఇది సుభద్ర
గ్రహించి యేలికొనుము;
ఇది పవిత్ర, యయోనిజ,
ఇది యనంతభక్తిభావసంకీర్తనాభ్యాస
యోగయాగసంజాత,
ఇది మదీయాత్మజాత,
ఎలమి నర్ధాంగిగ గ్రహించి యేలుము ప్రభూ!

## శ్రీ చింతా దీక్షితులు

### ఉదయలక్ష్మి

సొంపుగా తూర్పున శుభముహూర్తమందు
పుట్టుచుండె ప్రభాతపూర్ణబింబాస్య
స్వాగత మనుచుండె సర్వలోకమ్ము
కనుదోయి ప్రాగ్దిశ గనులపండువుగ,

పసపుతో మింటిపై బాగుగా నలికి
కుంకుమతో సమకూర్చిరి ముగ్గు
పూలు రేకులు విప్పి పుష్పాళ్ళతోడ
ఉదయలక్ష్మిని గొల్వ నూహించుచుండె.
గూండ్లలో పక్షులు కువకువ మనుచు
కలరవంబులతోడ గానంబు సేయ
కంఠాల సవరింప గడగుచునుండె
ఉదయలక్ష్మిని గొల్వ నూహించుచుండె.

చన్నీట వాయువు జలకంబు లాడి
పుప్పొడి మెయినిండ బూసికొన్నాడు
ఉదయలక్ష్మిని గొల్వ నొప్పియున్నాడు.

వనలక్ష్మి గొప్పయాహ్వానంబు సేయ
సర్వవిధంబుల సలిపి యత్నములు.
ముత్యాలసేసలు ముదముతో జల్ల
పత్రాగ్రములమీద పదిలంబు చేసి
మంచిమంచిరకాల మంచుబిందువులు
ధరణిపై బరచె రత్నంపు కంబళులు
తోరణాల్ చివురులతోడుత కట్టె
మింటిపై నొక్కచో మేఘకన్యకలు
చేరిరి హారతి చేత బట్టుకొని.

# గోదావరీ మాత

గోదావరీమాత గొనియాడ రమ్మ!
రా రమ్మ, రా రమ్మ, రమణు లందరును!
అల్లదె అదె కాంచు డదిగొ నాతల్లి
ముంగొంగు బంగారుముల్లె నాతల్లి
పట్టింటి వరలక్ష్మి నాకన్నతల్లి
నాకు నోగిర మిడు నాకన్నతల్లి
నాకు నీరము పట్టు నాకన్నతల్లి
పట్టిన దంతయు బంగారుముద్ద
ముట్టిన దంతయు ముత్యాలమూట
ఆయమపలుకులు అతికోమలములు
ఆయమపలుకులు అమృతతుల్యములు
ఆయమనడకలు అతికోమలాలు
ఆయమ సొగసుల కొలవాలంబు
ఆయమ గుణముల కొటపట్టమ్మ!
పూలతో పత్రితో పూజింపరమ్మ!
రా రమ్మ, రా రమ్మ, రమణు లందరును!
రంగారుభక్తి నీరాజనం బీయ
రా రమ్మ, రా రమ్మ, రమణు లందరును
మురిపెంపువదముల ముద్దిడరమ్మ!
ప్రణయవర్షం బామె వర్షించు నమ్మ!
మన కిలవే ల్పామె మనపట్టుగొమ్మ
మనకల్పభూజంబు మనవేల్పుటావు
మము గాంచి మము పెంచి మన్నించుమాత

కరములు నొసటిపై ఘటియింపు డమ్మ
మనసులు నామెపై మరలింపు డమ్మ
గోదావరీమాత గొనియాడ రమ్మ
రా రమ్మ, రా రమ్మ, రమణు లందరును!

## చంద్రార్పణము

కలువ జిలుకుచు కులుకుచు వెలుగువెనుక
వచ్చుచున్నాడు తూరుపుపర్వతంబు
నెక్కుచున్నాడు వేవేగ మ్రొక్క రండు
చేతులను జాపి కలువపూచేడెలార!

రజనిసామ్రాజ్య మేలంగ రాజు వచ్చె
స్వేచ్ఛతనువిలాసంబులు ప్రబలె దిశల
ప్రసవకామినులార, సౌరభము లూని
రండు లే రండు—ఇందు నీరాజనమ్ము!

లెమ్ము వాసంతికాకాంత, లెమ్ము, రమ్ము.
లేచి రావమ్మ, వార్ధివీచికాంబ!
మొలకనను గాంచినా వమ్మ, కలువకాంత!
లేవవే మారుతకిశోర లేడిపిల్ల!

శారికా, బాగు, చాలు ముస్తాబుసేత,
గొంతు సవరించుకొంటివే కోకిలాంబ!
జీను వేయించుకొన్నావె జింకపిల్ల!
వెన్నెలపులుంగ, గజ్జెలు వేగ కట్టు.

చంద్రభగవాను గూరిచి నటనమున
ఆడుదము పాడుదము రండు—అందరమును!
రావోయి, నానాథ, రావోయి చంద్ర!
రావోయి, నాపుణ్యరాశి, నాచంద్ర!
రావోయి, లోకసంరక్షక, చంద్ర!
వచ్చియున్నా మయ్యా, భవదీయదివ్య
నామామృతమ్ము పానమ్ము చేయంగ
గానలోలుడ వంచు కంఠంబు లెత్తి
పాడుచున్నా మయ్యా, పాలించుమయ్యా!
నృత్యంబు సేయుచు, నినుగూర్చి పాడి
హృదయాల నర్పింప నెంచియున్నాము.
భక్తితో మత్తిల్లి పాదాలవద్ద
వాలిపోయెద మయ్యా, పాలించ వయ్యా!
నీవె మాది క్కయ్యా, నీవె నాథుడవు
నీవు లేనిది జన్మ నిష్ఫల మయ్యా!
రావోయి, చల్లనిరాజ రావోయి!
అలించి పాలించి అందుకో వయ్యా,
ఈభక్త లర్పించు హృదయాలు దేవ!

## వే ణు నా ద ము

౧

రంగురంగులతోడ రాణించి మించు
నిగనిగలాడెడి నెమిలిపింఛంబు
కూంకటివేణిపై కుదురుగా నిల్పి
మొలకనవ్వులు ముద్దుమొంగముపై నాడ

శౌర్యగజ్జెలు ఘల్లు ఘలుఘల్లు మనగ
అఖిలజగన్మోహనం దైవదేహంబు
తొలుకారుమేఘమ్ముతో దులతూఁగ
వెలదులు పదునారువేలు మెచ్చంగ
వేణునాదము చేయు శ్రీకృష్ణునివేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౨

చెలువల చెలువంపు చిన్నిమాటలను
ముద్దుబిడ్డలు పల్కు ముద్దుపల్కులను
చిన్నారి పొన్నారి చిక్కువంకులను
కోకిల తీయనికూజితంబులను
బొట్లుగా రాలెడి పూవుదేనెలను
తల దన్ని పస గాంచు తద్దివ్యవేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౩

తొలుదొల్త దుఃఖాలు దూరమ్ము చేసి
నిండుమానసమును నిర్మలపరచి
ఆనందబీజాల నంతట నాటి
అంతయు దనలోన ఐక్య మొందంగ
చేయుచు వ్యాపించు చిన్మయవేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౪

వసంతశ్రీసౌందర్య వైభవం బిచ్చు
జనము చేష్టలు దక్కి సంతోష మొంద

ప్రకృతిగాయకు లెల్ల ప్రమదంబు చెంది
తల లూచి భళి యంచు దండమ్ము పెట్ట
మూడులోకాలును మోహించు కేళి
నాదం బొసంగును నాకు సంపదలు!

౫

భక్తులహృదయాల భాసిల్లునట్టి
మునిమనస్సులు మారుమ్రోగెడునట్టి
కష్టాలు గంగలో గలపగలట్టి
సుఖమార్గ మంతలో జూపగలట్టి
దివ్య మహా మోహనదేవుని వేణు-
నాదం బొసంగును నాకు సంపదలు!

## శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## తెనుగు తల్లి

శ్రీకాకుళస్వామి శిగపై సువాసించె
తెల్లని ఆంధ్రుల మల్లెపూలు,
ఒడ్డెరాజుల జీరగడ్డ గ్రక్కుదలంగ
కోరాడె మత్తాంధ్ర కుంజరములు,
చీకటిమన్నుముల్ ఛేదించి నవధాన్య
ములు నెత్తె ఆంధ్రుల పోవుటెద్దు,
చిలుకసరస్సులో శృంగారనౌకల
నడపె ఆంధ్రుల ఇంటిపడుచు జతలు

ఉత్కలాకాశనితంబమ్ము లొత్తి హత్తె
ఆంధ్రుల యశోదుకూల సితాంచలములు,
తమ్ముడా! మాయునిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నాగార్జునాది కంఠముల గండూషించె
బలుభాష్యబంధమై తెలుగుకీర్తి,
ప్రాకృతాశ్రమ వాటికాకులమ్ముల నాటె
తీయమామిడియంట్లు తెనుగుకవిత,
బౌద్ధధర్మరహస్య భావముల్ పరమ తా
త్త్వికదృష్టి విడదీసె తెనుగుప్రతిభ,
కొండలోయలలోన కోమలలావణ్య
మలరార చిత్రించె తెలుగుకుంచె,

గంగతలనుండి కావేరికాళ్ళదాక
జరిగె దిఙ్మోహనమ్ముగా తెలుగుకీర్తి,
తమ్ముడా! మాయునిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

పంజాబునుండి కప్రపు మొక్కలను దెచ్చి
పెరటితోటలలోన పెంచినారు,
పచ్చిజవ్వాజి గోవానుండి రప్పించి
దంతపుకాడీల దాచినారు,
కొండవీటి గులాబిగుత్తుల అత్తర్లు
కీలుతిత్తులలో బిగించినారు,
ఆసలైన పారసీకావ్యాల నలవార్చి
విజయయాత్రల స్వారి వెడలినారు,

సాంగజీవిత కళ్యాణశాఖక్రింద
నిలిచి ఆనందగేయాలు పాడినారు,

తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?
మోటుపల్లీతీరమున లంగరేసి ఓ
డలు సుంక మర్పింప నిలుచునాడు,
రాయలసీమ రారాయబార్లు వసించి
చిత్రచరిత్రల్ రచించునాడు,
పాకాల చెరువుచెంపల పండుధాన్యముల్
అన్యదేశాధిపు లడుగునాడు,
అద్దంకికోడెలకు ఆబోతులకు నయి
దూరాగతులు కొని త్రోలునాడు,
ఖండఖండాంతరముల ప్రకాశ మయ్యె
తెలుగుతల్లిలాలాటికా తిలకదీప్తి
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నందనోద్యాన సౌందర్యమ్ము నెగబోయు
గోదావరిముఖాన కోనసీమ,
సుఫలసంపత్సస్యసురభియై మెరయు కృ
ష్ణారఘశ్యామ గుంటూరుసీమ,
ధవుని పోరి కదల్చి కవిని నేరిమి గెల్చి
మీరినజాణ నెల్లూరిసీమ,
ఆంధ్రదిగ్జయ పతాకాలంకృత మ్మైన
రత్నాలయంగడి రాయసీమ,
నేల నాలుగుచెరగుల నిగ్గు దేలె
రాణ సూయాణమై తెలంగాణరేఖ
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

# మేఘము

ఆకాశంబున దీరుకాడ సొగసై యాషాఢమ్యోషా నిశం
వ్యాకీర్ణాలకజాలకంబు లన పాయల్ పాయలై మేఘముల్;
రాకాచంద్రవిలాసముల్ మసఁగు వారన్ నైల్యమాల్యంబులై
ప్రాకెన్ జీకటిచెట్లు సోయగపుపూరంగుల్ దిశాంతమ్ములన్.

చినుకు చినుకునకు జీలిన చిన్న రేకుల
తోడ పద్మంబు లల్లాడదొడగ;
ధార ధారకు మావు తగిలిన చిగురుల
తోడ కొమ్మలు సొంపు లాడ గడగ;
ఝల్లు ఝల్లునకు దృష్ణలు సద్దు తీయుమ్న
తోడ చాతకము అఱ్ఱాడ సాగ;
ఉరు మురుమునకు నంకుర మైన మొలకల
తోడ వేణువులు తూగాడ నయ్యె;
ఖేదమును మోద మవనికి గీలుకొలిపి
ప్రౌఢ వయి నటియింతు వాషాఢలక్ష్మి,
పల్కులేక ప్రాల్మాలు నానాల్క గూడ
క్రొత్త చక్కిలిగింతల గుస్తరించ.

ఎండినబీళ్ళయందు నుదయించిన పచ్చిక కండ్లపండువై
యుండగ జూడియాలు తల లూపుచు బోయెడి, క్రొత్త నీటిచే
నిండె దటాకగర్భములు, నిష్కుటముల్ కడు శ్యామలంబులై
మెండుకొనెన్ వనిన్, మొగిలు చూపె ప్రభాతములందు గొండలన్.

నీడల్ గట్టగ భూమియందు, జడలన్ ప్రేలాడు కాదంబినీ
గాఢాకృష్టకలాపగుచ్ఛములపై జూడ్కుల్ కటాక్షించి, లీ

లా డోలాసుఖలాలనీయరతి సోలిని సాగి నృత్యోత్సవ
క్రీడోన్మాదములై మయూరములు సాగెన్ పింఛము ల్విప్పుచున్.
కదలిమూలలనుండి పికక్రొటిలి లేచి
బొబ్బరిల్లుదు మబ్బులు పోవసాగ,
తొలకరి వయఃపయస్సుపొంగుల విధాన;
గుబ్బెతల విప్రలంభవాగురుల జిక్కె.

## పాటలు

### ౧

ఆనీలనగరిలో అందాలవాడ
అందాలవాడలో అతితెల్లమేడ
ఆమేడదాపున అమృతంపుసరసి
సరసిలో చక్కగా విరిసినపూలు
పూలలో ఉప్పొంగు పాలధారలను
నీపెండిగిన్నెలో నింపి నెమ్మదిగ
మాచిన్నిపాపకు మాపు రేపులును
చల్లగా తెచ్చియ్యి చందమామయ్య!

### ౨

తెల్లకుచ్చులపాగ అల్లల్ల నసియాడ
చిన్నిగొర్రెల మేపు చిన్నారిగొల్లాడ!
చరుగత్తి పొర్ల్యావు పడిపోయిన ట్లేమొ
పెరు గన్న బోదాం నీపెండ్లాము, లే దింట;

నీవెడిపో తెల్లవారెనె యింతలో?,
నిలుచుండె కాసంత పలుకున్నదో మామ!
మునిగిపోలేదు నీముత్యాలభవనంబు,
పారిపోలేదు నీపాడిగొర్రెలమంద.

3

నిదురబో మాతండ్రి నిదుర బోవోయి!
నిదురబోయె జగంబు నిఖిలప్రాణులతో!
సిరిసిరి జాబిల్లి చెరిపేటిమోము
పూసినపువ్వులై మూసెరా తండ్రి!
మల్లెగుత్తులు పారజల్లు చెక్కిళ్ళు
పిల్లరావి చిగుళ్ళుమళ్ళాయె తండ్రి!
పాలు పొంగేటి నీబంగారు కండ్లు
వాలారు నీలాలు రాలెరా తండ్రి!

## పాలబాన

అత్యంతసుకుమారి వైనట్లు కనుపింతు
వేలాగు నడచితో ఈదూరపథ మెల్ల?
ఏలీల గడచితో ఈముండ్లపొద లెల్ల?
ఆకుపల్చనినిగ్గు లసియాడు నీమేన

ఏభంగి మోసితో ఈపాలభాండంబు?
ఏచాయ మూసితో ఈబాలభాగ్యంబు!
మూర్ఛిందు మొక్కంత చేర్పుకర్ర చెమటార
[illegible]

వ్రాలేవు లేకున్న పసితమల్పాకట్లు.
గుబురాబాటలఁ బొలుకపూదోటలా
నీచాయ మార్చితో ఈమెత్తనివదాలి?
ఏతల్లి నేర్పెనో ఈయింద్రజాలమ్ము?
ఎవరియింటివి ఆలు? ఎవరు పిండిరిపాలు?
చిన్నారితేగలఁ కన్నెతీగల గట్టి
కన్నారికడ కిట్లు మున్నె వచ్చిరి పెట్లు?
పాలూరు నీవల్కు బాలెంతపని చిల్కు
పాలీయవచ్చి తీపడరానిపాట్లోర్చి
పాలమ్ముత్రత మంత భాగవతోక్తంబా!

## శ్రీ ముఖ

ఋతువున కొక్కరూపు సవరించి, యహర్నిశలన్ తెరల్ యథో
చితముగ లేచి వ్రాలగ, కుశీలవులై నటియింప ప్రాణిసం
హతి సుఖదుఃఖరంగముల, నాదియు నంతము లేక సాగునీ
స్మృతిమ దదృష్టకాలనయచోదన కంజలి నిత్తు నర్మిలిఁ.

చిన్నితెలిదుక్కు లద్దిన వన్నెసొగ
తెగయు తీగల, సుగంధసమృద్ధి నఖిల
దిశలు కలదిమ్ము వోవ నేతెంచె నింబ
వృంతసుమతోరణములతో శ్రీముఖంబు.

నవకము బుక్కిలించెను వనస్థితు లెల్లెడ, బుల్కరించె ప
ల్లవకుల రాగరంజన మెలర్పగ కొమ్మలు, కన్నెతీగ లు
త్సవరతి నవ్వినట్లు వనధాతువులన్ గుసుమించె గుల్కుచున్
కవితు గిలార్పుచున్ వయసు కావరమే ప్రకృతిన్ సమస్తమున్.

## మహోదయము

ప్రసవించిన యెలతీవెల
పసిపాపలపొత్తు లారబరచిన పగిదిఁ
మిసమిసల చిగురుటాకులు
పసుపారెడు నెరుపు మెరయ వటవృక్షములన్.

పదినెల లాయె బందె బడి వాకిలి మూసి రసాలవాటికన్
పొదలక యున్న కోయిల సమీరుని చక్కిలిగింతగుంభనల్
కదపగ మేలు కాంచి కలకంఠముతో నవనీతగోస్తని
మృదుమధురంబుగా గలవరించు మధూదయపర్యుషస్సులన్.

## రమ్యాలోకము

మామిడికొమ్మమీద కలమంత్రపరాయణుఁ డైనకోకిల
స్వామికి మ్రొక్కి ఈ యభినవధ్వనిధారణ కుద్యమించితిన్
కోమలగోస్తనీరుచులకున్ కదళీఫలపాకసిద్ధికిన్
లేములు దీర్చు మా తెనుగు లేతముదుళ్ళ వెలార్చు వేడుకన్.

పూర్వలక్షణములు దిద్దుబుద్ధి లేదు,
అభినవీనముల్ శాసించునహము కాదు,
నవ్యకావ్యదృష్టిని చూపినాడ నంతె:
కలదు కాదె అనుక్తంబు గ్రథనమందు,

*          *

క్రౌంచమిథునానురాగ దారుణమువలని
శోకమే శ్లోకమయి, తమృదూకృతాత్మ
ముఖవియత్పథమున గంగబోలె వెడలె
అవచస్వి ప్రాచేతసు నాత్మఁదలఁతు.

సకలకల్యాణవసతి యాప్రకృతిలోన
భావభాషాభినయు లైన ప్రజలయందు
హ్లాదరామణీయకముల పాదు వెలిగి
కావ్యరతు లైనఘును నెంతు కాళిదాసు!

* *

కావ్యమును, గీతియును, చిత్రకళయు, వరుస
కబ్బిన యుదాత్తదివ్యాంశ లవనిమీద:
పశుదశావరణంబు నావలకు దాటు,
తన్మయానంద మంద సాధనలు కాదె!
దారులోహశిలాకల్పితంబు లైన
విగ్రహాదుల సౌందర్య విభవమందు,
వివిధలావణ్య, కారుణ్యవిభ్రమములు
పాత్రక అపూర్వ మగు శిల్పవృత్తి సిద్ధి.
విన కనగలేని బధిరాంధజనుల కవని
సుస్వర ప్రతిమాదులు శూన్యము లగు.
ఏతదభివర్ణనాపూర్ణకృతుల నెలమి
చదువ గల డొక, డాలింప జాలు నొకడు.

పూలకడుపులలో తేనె పోసె నెవడొ,
దాని దీయు నేరుపు తుమ్మెదకు లభించె;
భాషలోని. మాధుర్యలావణ్యభావ
సాధుభోగము కవిముఖసాధ్య మయ్యె.
సృష్టియందె ఈశ్వరుని అర్చింత్రు కవులు,
శ్రుతికి మూలం బగును మాతృసుస్వరంబు,
కావ్యగీతులు ప్రియసాధకములు ప్రాణి
కఖిలానంద కొసకడ లక్ష్యంబు యగును.

కలవు రసరామణీయకములు కృతులను
మాధురీ సౌరభమ్ములు మధువునబలె;
రసము అంతఃకరణరాగరంజనములు,
రామణీయక మాకర్ష రమ్యరచన.

స్వాదు మృదుపదసమావాస వాక్యరీతి,
గణనమాసంజిత మనోజ్ఞగతుల కలిమి
నందు చెలువమ్మె రామణీయకము కృతుల;
శ్రావ్య మగుచు నాకర్షించు ప్రాణితతిని.

ఖేద మోదప్రసక్తులన్ ఖిన్నకుశల
దశలకు వశంవద మగుచు, తన్మయ మయి
తన్మయు మొనర్చు సహృదయాంతఃకరణ ము
ఖోపభోగ్యమె, రస మన నొప్పు కృతుల.

రసరతం బైనహృది, మకరందపాన
పరవశం బనుమధుకరావస్థ నందు,
తన్మహత్తర కైవల్యధారణాప్తి
కావ్యమందు ఆనందంబుగా స్మరింతు.

## శ్రీ కవికొండల వేంకట రావు

## ఎందుచే? ఎందుచే?

కొరియాకు నొక చెంగు, సయాము కొక చెంగు
పచ్చన్ని పారాణి బలి, సుమాత్రాలపై
పరిఢవింపగ, నాట్య మాడింది తల్లి!

తొల్లి పాట పాడింది!
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
గాలివా దూరకే కాసంత విసరితే
కదలియాడేవి మనతల్లి పెన్నెరులు,
అల టిబెట్ దేశాన కాపైకి నాపైకి!
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
బుద్ధు డొక్క డుదయించి సుద్దు లాడిన యంత
సిద్ధి బడసినవంటు ముజ్జగములే జనము
లెందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
బా పెత్రి మనయొద్దు సెలవు నడిగిరి మన్న
రూపించి దిబ్బ్రండలారోహణములోన
అగపించెనట మున్ను ఈచైత్రశవపు గళలు
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.

## రంగు – చెంగు

రంగంటే రంగే కాదు, చెంగంటే చెంగే కాదు;
రంగద్ది నట్టిచెంగు రాముకొన్నాది.
తొంగుండే సందెవిడత తోచకున్నాది రం.
నిద రోదా మంటె దాని యెదుటు చూపులు గుదులు
గుదులుగా నాదుకంట మెదలుతున్నాయి
వదలించుకొందా మంటె వదలకున్నాయి రం.

పదం పాడుకుంటు బుద్ధి చెదరింతా మంటే, అబ్బ!
పదం ఎల్ల దానివల్కె పలుకుతుంటాది
కథముందు దానికలుక్కె లెదురుకుంటాయి!
మొన్న వచ్చినవేళ నిన్న వచ్చినదాలా,
నిన్నంటే నిన్నే కాదు, మొన్నంటే మొన్నే కాదు:
పున్నమి పుచ్చపూల వెన్నెల గాయకేల

## దాక్కొని వుంటాయి!

దాక్కొని వుంటాయి!— దారంట గడ్డి ని
దుక్కొని వుంటాయి!
తలపగ రానిపూలు,
పిలువగ పోనిపూలు,
నిలుపగ లేనిపూలు,
దాక్కొని వుంటాయి! దారంట గడ్డి ని
దుక్కొని వుంటాయి,
గ్రుక్కెడు వాననీళ్ళకు
పక్కన నవ్వుతాయి;
ఉక్కిగ కాసం తుంటే
త్రొక్కట పడతాయి— దాక్కొని వుంటాయి!—
లెక్కకు రావేంత్తే,
చిక్కువు మాలను గ్రుచ్చ
ఇక్కడ నక్కడ ఒచ్చ
జక్కన పూస్తాయి!
దాక్కొని చూస్తాయి! దారంట గడ్డి ని
దుక్కొని చూస్తాయి!—

ఒక్క డ నడుస్తూ వుంటే,
చుక్కలు పొడుస్తూ వుంటే,
మక్కువ గూర్చో మంటాయి
ఎక్కడో ఎందుకో చెప్పవు
దాక్కొని వుంటాయి దారంట గడ్డి ని
రుక్కొని వుంటాయి.
మంచుబిందువు పడిన,
ఎంచి బాష్పము విడిన,
అంచుల గాస్తాయి;
వంచక మోస్తాయి
దాక్కొని వుంటాయి దారంట గడ్డి ని
రుక్కొని వుంటాయి.

## రాగోదంతము

౧

ఈప్రపంచమునంతను నైర్నిజిగి
పూని పూరించి తనలేతపొద్దుపొడుపు
సొగసు చూపింపవలె నన్న, సూర్యుడు ఘను
తనదుబింబంబు సర్వస్వమును జిగిర్చి
కలయఁగా వలె; లేకున్న కలియదు జిగి.
సాధుసర్వంసహాచక్ర క్షైత్రశోభ
రాగ మొలికింప సమకట్టి, రాగ మెత్తు
కవియు నంతేను: అతగాని ప్రవిమలహృది
గర్వ మనురాగభరిత నిగర్వమూర్తి

నిండిపోవలె మునుముందు: నెగడు విడవ
జగము తనయంత వలమూర్తి చక్కనిగారి.

౨

''ఏటి కోచెలి! నీటిపై నెత్తి కొట్టి
వలయములు గూర్చుదానవు? వట్టిబిందె
మట్టు నలగు! శరత్కాలమాన మిపుడు;
ఏల పొదుసేతువు సంజవేళ జిగిని?
పసిమిబిందె ముట్టెను నీమపయటచెరగు
విసరి ననసన్నగా జుట్టె వెల్లువ యిది.''

''మూదుర బెట్టినగోరింట వదలిపోవ
గడగినారము తెలవారగట్ల ఇచట
కాలుసేతులు; పోద్రోయు కల్మష మది
నటన సేసెదు నా డగు కుటిలబింబ
మలలనే, పట్టి కడబోయు కలుషమ యది.
తప్పు వీరెందు మాకు నిద్దపుశరత్తు
సాధురాగోవపత్తిని సాగుచున్న.

3

ఇద్దరునుగూడ నన్ను జయించినారు,
ఒకతె రాణి, రెండవది దాసిక; రహస్య
హర్మ్యతూలికా తల్పమ్మునందు బండి
యర్ధరాత్రి నూగెదు, తొలయలుక రాణి;
ఆమె నిదురించువెనుక, సే నా మొకలను
గానుపించెద నంట! తెగలకల మని

తెల్లవారెడువేళ నకా దెలిసి తాను
ప్రేముడిని గౌగిలించెడు, ప్రియుడ, యందు
కలను మరవంగలే నంచు గదిసి కదిసి
అల్ల రెండోది పగలు మధ్యాహ్నదీప్తి
ధూళిగప్పెడు తెన్నునే దోసి లొగ్గి
పాదములు ముట్టి మోపెడు ప్రణయభరను;
లేవ నెత్తుదు: మూర్ధంబు మోపి నిట్టె
ముద్దుగొని గారవించుదు 'మోహనుండ!
అర్ధరాత్రికాలాన స్వప్నంబు నైన
నిజముపోలిక దలపోతు ని' న్నటంచు
ఇక 'మరవ మరవ' నని దాసిక గరంము.

# శ్రీ మాధవ పెద్ది

## సంబోధనము

అవసానంబున హంస చేయురుతితో హంసాభిధుం డైనయా
రవి సాయమ్మున నస్తమించురుచితో రక్తాంశువుల్ రాల్చుచున్
కవిహంసా, యలనాడు దైవముగ నైగా నిషాదత్వ మం
త విషాదాంత మొనర్తువే కవన గాంధర్వంబు నంతిశ్రుతిన్!

వాకను వాకనుకా జ్వలితవహ్నివిధాన కిరాతుగూర్చి వా
ల్మీకిముఖమ్మునుండి వెడలె న్నను శ్లోకము కాని శోకమే
యాకృతి నొంది నీయెడల ఆతురతన్ జత బాయుపక్షిగొం
తో కవి, నేనుగూడను కుహూకువు పంచు ధ్వనించు మాహృదిన్.

అజానివిలాపముం గడచునట్టిది నీమువిషాద మొక్కటే
నిజముగ అప్పుడప్పుడు జనించువియోగముకన్న వెప్పుడో

స్వజనము బాసిపోదు మను సంగతియే సహియింపరాని దీ
ప్రజ కది యెంతదుర్భరమొ పాపము, నీయటువంటివేత్తకున్.
అవు నా నెచ్చటినిన్నొ యిచ్చటికిఁ ద్రోయుట న్యాయమా? సర్వమా
నవసంఘంబులు నీదుపక్షమున నుండన్ సిద్ధ మిమ్మాట కిం
కెవరో వేరుగ సాక్ష్య మీవలెనె, నీ కిష్టంబు కానట్టులన్
కెవు మంచుం బడి నేలపై యపు డటుల్ గీపెట్టుటే చాలదే!
ఈపడియున్న నిన్నిచట నేనియు నుండఁగనీక యెంతచూ
పోపనివాఁడొ యింక నెటకో తరలింపఁగ నున్నవా డెవం
డో పొడగానరానియొకధూర్తు డతం డహొ యీశ్వరుండు పో
దూ, పసిపట్టుటే పరమదుర్ఘట మేటికి తద్విచారణల్.
ఈపువుఁబోడి నిన్విడువ దెన్నటికేని నిరర్థకంపుదై
వ్యావహారిం గురించి వగ నొందకు, నీప్రియతోడుత న్నినున్
లోపల బెట్టుకో గలదు, లోకు లెరుంగఁగలారు వాసనా
రూపక నిన్ను నమ్ము మిది రూఢిగ నాఉమరూ, జగద్గురూ!

△

మల్లీ, యిప్పుడె వత్తు మమ్మ తిరుగన్, మందారమా, అక్కలుం
జెల్లెండ్రే మనుకొందురమ్మ, ఒక యిందే నిల్చుచో? మాలతీ
ఒట్టుం గొంచెము చేసితమ్మ యిటు లీ. పూరింపగా సాగినన్
కాళ్ళ సాగవు గాలి నీవయిన నేగా అమ్మ, పున్నాగమా!
ఎగువన్ చల్లగ పాడునట్టి సెలయేఱే నిల్వుటద్దమ్ముగా
పొగడా, నీడలు చూడుకోనె సరిపోవున్ ప్రొద్దుప్రొద్దెల్ల నీ
కిగ మమ్మెక్కడ చూడ తీరుబడియా! ఎంతెంతగా వేడవే
డగనో రాల్తు వొకొక్కపూ వయిన వాడన్ వాడ వాసించుతే!

ముట్టగా రాము లే మమ్మ, మొగలి, నిన్ను
బాకులుంగూడనా రేకురేకనందు
ఒరసికొనిపోద ఒక తేఁటినో భుజంగ?
అవు నెవనిపోయి వానికే యావగతంబు.

నవయుచునుండ నొక్కపువు నవ్వుచునుండె మరొక్కపూవు కా
ల వశతఁజేసి చూడు మబలా, యిదటన్ మరువంపుమొల్క నం
భవ మయినట్లె వేరొకట 'మన్మథుమొల్కయు' రాలిపోవు నీ
భువి పరికింప నంత మది పొంగునొ అంతకు నంత క్రుంగెడిన్.

పోకలు పూచుచున్నపుడె పోకల తమ్ములపాకుతీవియల్
ప్రాకుదు ప్రాకుచున్నపుడె పైపయి వచ్చి లవంగవాయువుల్
సోకుచు సోకుచున్నపుడె సుందరి, యీలవలీనికుంజమం
దేరత ముండి నేడు సుఖియింతము రేపటిమాట కేమిలే!

పూచుగులాబి యిట్టులనె పూయుచు నుండదు సర్వకాలమున్
నాచెలి, నేడు దాచినధనంబటు వచ్చెను, చూడు మెట్టులన్
లేచెడినో వసంతనవవీథులు నోచిననోముపంటలై
ఊచెడి రాగమూర్ఛనల నుండుద మెందొకయందు నిందులన్.

ఎలదోటంబలె నవ్వుచుం బ్రతుకుమా, యెల్లప్పు డానందమున్
వెలయేరై ప్రవహింపుమీ, మృతికిఁబై నీ వేమి యౌ దందు లో
దలతో నయ్యది యిప్పుడే యయితి కన్ తత్త్వంబు గైకొమ్మి యీ
యిల నీ కప్పుడు పోయి నీగలదు సుమ్మీ తూగుటుయ్యాలలై!

పోయిగ నుండి యోటియధరాంచలమందున యిప్పుడిప్డిక
న్మ్రోయుచునున్న దీలవలి ముద్దులయాలతకూన సేక్రియం
జేయుదు వయ్యగా. ఇటులె జీవులకష్టసుఖంబు లెన్నకే
వ్యాయవినోదమార్గమున స్వేచ్ఛగ క్రీడ యొనర్చు దైవమా.

ప్రియజన మేస్థలిన్ విడిచిపెట్టెనో యీమన కాన్థలమ్మె యా
శ్రయ మయి చూచితే యెటు వసంతనవోదయరాగ రంజితం
బయినదో శయ్య గూర్పుమ రయమ్మున కాలము తీరిపోయి థూ!
శయనము నొందె యిం కెవరిశయ్యల మూదుమొ యెల్లి చెచ్చెరీ
ఇహమున కొక్కటై ప్రవహించును జీవనధార బుద్ధియన్
గుహ వెలువడ్డ నీరమటు కోమలి! యెన్నిదినాలు చుట్టినన్
ప్రహరిని చెట్టుద్రొక్కినటు పాయదు తద్గహనమ్ము శ్రమ
ట్లహరహమున్ హరించుకొని యారదు పోదు నెడారిగాలినై!
ఏసుఖభోగిమట్టి నుదయించెనో పుట్టినమాత్ర నెట్లు క
న్మ్రాసెనో చూడు మెంతసుకుమారియొ యీలవలీకుమారి! ఏ
రాసుతసొంపు కెంపుటధరమ్మున జన్మము గాంచుపున్నెమున్
జేసెనో యీగులాబి దరిసించి మనమ్ము ద్రవించిపోయెడిన్!

△

కలిగెన్ వింతవెలుంగు జీవిత కెదో కాసెన్ మనోవీథి వె
న్నెలలన్ నవ్వుచునుండు నీకమలు; వన్నెల్ వన్నెలన్ చిన్నచి
న్నెల రాచిల్కగ గూడు గట్టుకొని లోనే కాపురం బుండె నీ
కల పోముద్దులసీమ, రమ్మ నడిపింప న్నన్ను పూబాటలన్.
కలకుం బ్రాణము వచ్చినట్లు మది రెక్కల్ దెచ్చుకొన్నట్లు మ
బ్బులతో మంతన ముండియుండి మనచూపుల్ చుక్కలం గప్పి ద
వ్వుల పూజల్లులు కొట్టికొట్టి యెటనో పోరాని రేయంచులం
దులలోనో విహరింతుచుంటి మనిపించుం గోర్కు లూరించుచున్.
ఇం దీస్నేహపు కౌతుకసంగమున నేనే నీవు నైయుండి నీ
సౌందర్యంబును విప్పిదన్ నెమలిపింఛంబట్లు లోజూపులో
నందింతున్ హృదయమ్మునన్ హృదయ మత్యంతంబు నర్తింతు నా
నందాశ్రుల్ హావళిల్లి కన్గొనల నీనాట్యప్లుష చల్లారగన్.

ఒకరూపంబె వహించు మేఘములమై ముత్యమా! ఓ అమా
యికమా! కొండలతేలిపోవుదువు కాదేన్ చంద్రకాంతాలమై
ఒకమారవికసించి వెన్నెలకు లోలో లీనమై పోవమా
ఇక క్రొంగ్రొత్తగ నొక్కరింకొకరమై యే నీవు జన్మింతమా!
జతగా నిర్వర మొక్కరూపమె వహించన్ నీవు నీవేళ లో
హితమై యుండక పోయినల్లయిన పోనీ నీవు పుష్పించుమా
లలితైనన్ ప్రకృతిశ్రుతిం బ్రాయలీలాగీతికల్ పాడి నీ
ప్రతిపుష్పంబు మరందబిందువుల నాస్వాదింతు భృంగంబనై.
అదియు న్నీకు ననిష్టమైనయెడ సంధ్యాస్వర్ణవర్ణమ్ముచే
పొమవంగా బడినట్టి చంద్రకళవై పొమ్మిమ్ము! దివ్యోదక
హ్రాదనమై పోదును నేను, నాయుదకముఖ్యంబందు బింబించి నే
కదలన్ గాలికి నీవునుం గదలి యూగ న్వచ్చు నాలోపలన్.

## శబరి

తరుబాలలు ముద్దుంబువు
లిరుచాయల నద్దుచుండె నెంతేని మనో
హర మంబ, పొదుటాకుల
విరచిత మిది పసిడిరేకు విసనలకంటెన్.

మరకతతృణవేదిక తే
ర్పరచితి కూర్చితి ప్రవాళపర్యంకమ్మున్
చిరపరిచితప్రదేశమె
సరిక్రొత్తం జూతు సారెసారెకు దేమో!

గ్రువ్వంగా బడునట్లుగా కను కుదురొక్కన్నట్టు తేపువ్వు కా
పువ్వే కానయి పుట్టివచ్చినటు లేపూదండ కాదండయే

తీవ్వా, చిత్తము విస్మితం బగుచు నీయావేగముం జూడగా
నెవ్వా రెంతటిపూజ్యపాదు లిటుగా నేతేరగా నుండిరో.
అది యేమొ మ ట్లరుదెంచుచున్నవి మనుష్యాకారతం బూని యి
య్యుదయార్కుణ్ణ్యా హిరణ్మయప్రభయు విద్యుల్లేఖయున్ నీలతో
యద మాహా, యిపు డెంతలో జెదరె చూపవ్వా! యెటుల్ నిత్యస
త్య దయారాసులు లక్ష్మణానుగత సీతారాములోకేశులా!
పరతెంచుత్రోవ చక్రం
బరువంగా లక్ష్మణుండు వలుకొనుమ ఎం
దరియుచునున్నా రదె నీ
చిరకాలతపఃఫలములు సీతారాముల్.
ఓశబరి, వచ్చి రిరుగో ఫ
లాశను అభ్యాగతస్వయంవిష్ణువులై
దాశరథులు నీయెడల ద .
యా శరథులు స్వగత మేం స్వాగతవేళని!
ఎదురు చని తోడుకొని తె
వదుటికి వా రంతవారె యేతెంచిన నే
మిది కన్ను లప్పగించెదు
మదియవ్వా! యర్ఘ్యపాద్యములు, కొనితేవా!

# శ్రీ వీరరాఘవ స్వామి

## కవి తాంత

తరణికిరణంబు లపుడప్డు తప్తు జేయ
కాలమేఘాళి సారెకు గప్పుచుండ

కృష్ణపక్షము లెపుడు కృశింపజేయ
విమలకమనీయ కౌముది హిమకరుండు
శారదనిశీథినుల వెదజల్ల కున్నె?

గండశైలంబు లెన్నొ మార్గమున బడిన
ఊరునికుంజంబు లెన్నొ క్రిక్కిరిసి యున్న
తీక్ష్ణకిరణము లెంత బాధించుచున్న
ఝర మతిరయమ్ముతోడ వర్షాగమమున
ఇరుకెలంకులు తెగ ప్రవహింప కున్నె?

అనిల మామోదమును సతం బాహరింప
మార్దవము నాతపము రూపుమాపుచుండ
భృంగములు మకరందము బీల్చుచుండ
కోమలంబుగ విచ్చి పరిమళంబు
కుసుమము వసంతవేళను విసర కున్నె?

ప్రేమతో గన్నతల్లి త న్వీడి చనిన
విరసకంఠాలనదమును బెరుగుచున్న
అతిభయంబున నాకుల నడగియున్న
తరుణ మరుదెంచుచో కలస్వరముతోడ
ప్రమదభరమున కోకిల పాడ కున్నె?

సంతత మడంగి యున్నె నిసర్గగుణము?
ఎంత ప్రతికూలవృత్తిలో నిరికియున్న
ఎంత యుత్సాహజలధార లింకుచున్న
హృదయకుహరాన కవితాంశ దృఢత నుండ
ఉండునే యది యుప్పొంగకుండ నెపుడు!

# ప్రబోధము

తీయమామిడిచెట్లకై తిరిగి తిరిగి
వానిపండ్ల చివుళ్ళ నవ్వారి గాగ
పొట్టలో వేసికొనుటలో బోయె పవలు,
ఇంక సంగీతముం బాడు టెపుడు పికమ!

తీయపండ్లు రుచింపను తిన్నకొలది
తృప్తి చెందదు మన సెంత తినిన; కాని
దినము తినుటయు రాత్రి నిద్రించుటయును
జరుగుచుండిన గానంబు సలుపు టెపుడు?

రాత్రి యంతయు క్షీణించె క్రమముగాను
తోచుచున్నది ధవళిమ తూర్పు దెస
పత్రములమధ్య నీవిధి బవ్వళించి
ఇంక నిద్దుర చాలింప వేల పికమ!

నిదుర మేల్కాంచుము, విప్పుము నేత్రయుగళి!
"చంద్రు డున్నాడు, నిద్రింప సమయ మింక
కలదు లే!" యనుభ్రాంతితో గదల వేమొ,
కంఠ మెత్తి కూ కూ యను [illegible]ల మయ్యె.

అరయ నీవు సుకంఠము వగుదు గాక,
హాయి నెపుడు వనప్రియ వగుదు గాక!
సహజమధురంపు గానము సలుపకున్న
సోకుడుపుబుంగ వని నిన్ను జనము లంద్రు!

జనమునకు గాకయున్న నీమనముకైన
సంతసము కల్గ గానము సలుప రాదె!
ఎపుడు నీమది పాటలో నిమిడిపోవు
నపుడె యొరులకు నానంద మబ్బగలదు.

# శ్రీ శివ శంకర శాస్త్రి

## సందర్శనము

నినుం గనినయంతనే నిఖిలలోక గంభీరతా
మనోజ్ఞ మహితాభయే మదికి దోచు సీమంతినీ!
జనించు వెనువెంటనే చకితలోచనాంతోల్లస
ద్వినమ్రత ఘనమ్ముగా విమల భావసంశ్లిష్టమై!

చిరమ్ముగ మెలంగు నా స్మృతిపథమ్మునన్ సమ్మద
ప్రరోహమధురమ్ముగా భవద మోఘలావణ్యతా
పరీవృత శరీరమున్, పరమ పాండుకౌశేయమున్,
కరేణువరయానమున్, కటక కంకణారావమున్!

ప్రభాతసరసీరుహ ప్రతిభట ప్రభావోల్లసత్
స్వభావరమణీయమౌ వదనబింబ మాప్రొద్దునన్
శుభాంగి, యుదయింపగా సుదృఢమామకాంతర్వ్యథా
విభావరి రయమ్మునన్ వెడలె నేత్రమార్గమ్మునన్!

## వ కు ళ మా లి క

ధవళకౌశేయమ్ము ధరియించినది యామె
కౌసుంభరాగాం కంచుకము తొడిగినది
వడుచుండ నొసలిపై పండువెన్నెలరుచుల్
దేవకన్యకవోలె తేజరిలసాగినది.

కర్ణపూరద్యుతుల్ గండయుగ్మమ్ము మీద
నాట్య మాడుచునుండ నవమోహనమ్ముగా
తపనీయహారముల్ స్తనమండలమ్ముపై
కమనీయలాస్యమ్ము కావించుచుండగా

పాటలద్యుతులతో ఫాలదేశమునందు
తిలకబిందువు సముద్దీపించుచుండగా
దుగ్ధాబ్ధిలోనుండి తోతెంచు ఇందిరా
దేవిపోలిక నామె తేజరిల్లగ సాగె.

అతివిశాలం బైన యాజాలకమునందు
ఆసీనయై యామె యారామవాటిపై
నిజవీక్షమ్ములఁ నిగిడించుచుండగా
బంగారుబొమ్మనై పరికింప సాగితిని.

నల్లకల్వలబోలు నయనాలు నాపైకి
తిప్పి యాయమ నన్ను తేరిచూచి యొకింత
చిరునవ్వు మోముపై చిందులాడుచునుండ
లాలింపసాగినది లలితగీతమ్ముతో.

వచ్చునే రాదు నా
వల్లభుం డిచటికే,
వచ్చి ప్రీతిని వేగమే, మాలికా,
గ్రుచ్చి కౌగిట చేర్చునే.

ఎంత చక్కనివాడో
హృదయాధినాథుండు
కాంచ గల్గినయంతనే, మాలికా,
కనులకరవే తీరునే.

చిరునవ్వు మలయు నా
జీవితేశుని మోము
పండువెన్నెల కాయునే, మాలికా,
నిండుపున్నమి బోలునే!

అమృతతుల్యము లైన
యతనివాక్కులు విన్న
ఆనంద ముప్పొంగునే, మాలికా,
అవశత్వమే కల్గునే.

నానాథు సన్నిధా
నమునందు నిలువంగ
అన్నిచింతలు వీడునే, మాలికా,
ఆనందమే నిండునే.

నాకోసమై యెంతొ
నవయుచున్నా డతడు
అలసించుట కూడదే, మాలికా,
అంగీకరింపవలెనే.

ప్రాణేశ్వరునిగాఢ
పరిరంభణమ్ములో
విస్మరింపనె తనువునే, మాలికా,
విశ్వాన కలిసిపోనే!

అని లేచి వీక్షించి ఆరామవాటికన్
నానాథు డేతెంచినాడు పోదము రమ్మ
విభుడు నాకోసమై వేచియున్నా డదే
అనుచు నుపవనిలోని కరిణి సంభ్రమముతో.

ఎంత చక్కనిదడక ఇందిరాసుందరిది!
ఆందోళనమ్ములో నడుగడుగునకు నాపె
పాలిండ్లపై నున్నపట్టురైకను దాకి
తేలిపోవుచునుంటి దేవతామార్గాన!

## కరస్పర్శ

తన్మయత్వాన అర్ధరాత్రమ్ము వరకు
నవవినోద కథా పఠనమ్మునందు
అలసి, కారాగృహమ్ములో నరగుమీద
నేత్రములు మూత పడుచుండ నిద్రపోతి.

అట్టి గాఢసుషుప్తికి నంతరాయ
మొదవ నాకస్మికమ్ముగా నులికి పడితి:
అప్రయత్నముగా మదీయాక్షియుగళి
తెరవు పడ, పార్శ్వభూమిని దృష్టి వాలె.

ప్వావమున తద్వితర్దికాంచలమునుండి
కాశ్యపీ పఠనోన్ముఖ కాయ మల్ల
నల్లన మనోజ్ఞ శీతల హస్త మంటు
కారణమ్మున మెలకువ కలిగి యుండు.

లేచి కూర్చుండ కానరాలేదు నాకు
చేతనాకార మేదియు, శీతభాను
కరవితాన సముజ్జ్వల కక్ష్యయందు:
తాళబద్ధ మదీయామయ ద్వారసీమ.

కాని భ్రంశోన్ముఖం బైనమేని కప్పుడు
ఘాతము ఘటిల్ల నీయక కరుణతోడ

నాకు మెలకువ దెచ్చిన యాకరాబ్జ
మంజులాకృతి నిలిచె నామానసమున
కంకణ విభూషితం బైన కరసరోజ
మంగనా రత్న సంబంధి యగుట తోచె;
అవల రాజనలో తటిజ్జవముతోడ
పత్నికర మని జన్మించె ప్రత్యభిజ్ఞ!
అరిగె నా సాధ్వి స్థూలదేహమ్ము విడిచి
సప్తవర్షములకు మున్ను స్వర్గమునకు:
అవ్యయం బైన యాయమ దివ్య మూర్తి
నన్ను గాపాడుచున్న దీనాడు కూడ!

## లోపాముద్ర

ఏమి విపరీత మిది! ఎంతతడ వైనన్
కామ పయి కెత్తరొక మూర్తమును నాథా!
ఈ మెయిని మౌనము వహించి వెనుచింతన్
నామనమునం దిటులు నాటదగు నొక్కో?
స్వామి దయ రాదు! తమసన్నిధిని నే నీ
యామమును బుచ్చితి మహాతురతతోడన్
కామము వహించు నిజకాంత నెడ నేయక
నేమ మగునే? కడునిష్ఠురము నాథా!
చేయుచును మీచరణసేవ, యొకనాడున్
బాయక భవత్సవిధభాగము మదీయ
ప్రాయమును బుచ్చితిని. భార్య ననురక్తన్
న్యాయ మగునే యిటులు నాథ, నిరసింపన్!

నామమున భార్య నయినాను, గణియింపన్
కామితము దీరి బహుకాలము గతించెన్!
ఏ మునగ వచ్చు కలనైన నిజకాంతా
క్షేమసుఖముల్ తలపు సేయుమి మహాత్మా!

భంగ మగు నిష్ఠ నిజపత్నిమృదుదేహా
లింగనము సేయునెడ! లేశ మయినన్ స్త్రీ
యాంగనల నిందు హృదయంబులను భేదిం
పంగ ఘటియిల్ల దట పాపము మహాత్మా!

నేడు విడువం దగదె నిష్ఠురత నాపై
ఆడు దని చిన్న దనియైన కృపతోడన్?
వ్రీడ విడనాడి కడు శ్రీ దయి యెంతో
వేడుకొను కాంత గను విచ్చి కనరాదో!

జవ్వనము పూర్ణముగ జారుటకు మున్నే
యివ్విధిని మీరు త్యజియించి యిహసౌఖ్య,
లెవ్వియొ తపస్సు లని యెల్లపుడు నన్నున్
దవ్వులనె నిల్పితిరి: ధర్మమె మహాత్మా!

మీర లొనరించు నవి మేము గ్రహియింప
న్నేరుతుమె? మీ ఋషులు నిశ్చల మనస్కుల్,
క్రూర మగుగాక తమ కోరికయె యెట్లో
తీరుచుకొనం గలుగు ధీరులు మునీంద్రా!

ఏలనో ధనాద్యుల కీజగముపై నం
ద్వేలము విరక్తి యని విశ్రుతము: మాకో
చాలదు గ్రహించుటకు శక్తి లవ మైనన్
తెలుపు జగమ్మనయి శ్రీ మునిచంద్రా!

ఒక్క విపరీత గుణ మున్నయది మీలో
నక్కజము గొల్పు! నిఖిలార్యులకు పుత్రుల్
పెక్కు రుదయించు నెడ ప్రీతి యధికం, బా
దిక్కనను లేదు తమ దృష్టి మునివరాళీ!
సంతసము, విప్పితిరి చక్షువులు నాథా!
స్వాంత మెటులో కరగుచాయ కనుపట్టున్!
వింతగను నిల్పితిరి వీక్షణము పాదా
క్రాంత సతిపైన బహుకాలమున కోహా!
మోదతే నిజవిభో ర్వదనాబ్జం
వీక్ష్య మందహాసితం కులకాంతా
ప్రాణనాథ పరిరంభణహర్షా
జ్జాయమాన పులకాంచిత దేహా!

## విస్మృత స్మృతి

క్లాంతిచే కను మూసినంతనె
కలలు కాంచుచు వివిధఘటనల
దేలియాడితి, చివర కెట్లో
తెలివి వచ్చినది.

కలలు జారగ భార మెడలిన
కన్నురెప్పలు మెల్లమెల్లన
తెరవబడుచుండంగ సుమ దీ
ధితులు చెలరేగెన్.

అక్షణమ్మున ఘ్రాణతర్పణ
మయ్యె వివిధప్రసవపరిమళ

మందమందోర్మికలు నాపై
మలయుచుండంగా—
అర్ధమీలితనయనయుగ్మం
బపుడు పూర్ణోన్ముక్త మగుటను
తోచినది స్త్రీమూర్తి దివ్య
ద్యుతుల నుపవనిలో.

స్వప్నలోకమునుండి యపుడే
జాగ్రదవనికి నవతరించిన
కారణమ్మున ప్రత్యభిజ్ఞా
కలన లేదాయె.

నాకలోక విరాజమాన
నందనోద్యానాంతరమ్మున
పుష్పకన్యక యసేధిభావము
బొడమె తొలుదొలుతన్.

నీలకశ్యామాంశుకచ్ఛవి
నిఖిలపత్రిలతాంతవితతిని
కలియగా వనదేవతాకృతి
కానబడెను ప్రియా!
బాలభానుప్రభాపటలిని
పసిడిమిసమిసలన్ జెలంగెడి
లలితతావకమూర్తి నిష్కపట
లక్ష్మివలె దోచెన్.

చిరునగవు నీరోష్ఠసీమను
చిందులాడుచునుండ నద్యోద

పాడమినావు సుమీ గృహేందిర
పాలుపుతోడ ప్రియా!
సుప్రభాత మ్మనెడి మంజుల
శుభవ్యాహారమ్ము చేరగ
వీనుదోయి సుహాస్య దేవత
విగ్రహామె తోచెన్.

ధవళ కాంతులతోడ ముక్తా
స్థగిత తాటంకములు యుగ్మ
ల్లలితగండాభోగదర్పణ
లాస్య మొనరింపనీ —
తావకాకర్ణాంత నేత్ర
ద్వంద్వవాహిని శుభ్రగంగా
నీలయమునావీచికా ద్యుతి
నిలయమై యుండన్ —
మందహాసోదంచితానన
మండలోపరితలి సకేల
జ్యోత్స్నలోచనరోచనంబై
సొంపులొలుకంగా —
పలుకు వినబడె: "మి వరించిన
ప్రథమయోషిద్రత్న మెవ?" రని
ఆంగ్లవాక్యాన: నమోవాక్య
మ్మాసరస్వతికి!

## "౪౫"

(పంచ చత్వారింశత్-జన్మవాసరోత్సవము నాడు)

జీవిత నగాగ్రభాగమ్ము జేరుకోర్కి—
బయలు వెడలగ సోపానపాళి లేని
చిత్రమార్గము వెంట, వంచితుడ నైతి
తొలుత నాకు రహస్యమ్ము తెలియకుంట!

ఎట్టులో కలరూపు గ్రహించువరకు
గడచె పదుమూడు మజిలీలు! నడచు గతులు
మరచిపోతిని, కాని నా మానసమున
వేదనారూప నీహార మేదొ నిలిచె.

ఈయహర్ముఖ శుభవేళనే మదీయ
కాంతలోచన యుగళికి సరళమార్గ
మద్భుతావహమై తోచె నడుగులోనా:
తెలిసినది క్రొత్తమలుపు నే తిరిగినట్టు!

నిమ్న దేశాలపై దృష్టి నిలుప, నిపుడు
సకలము సమానశాద్వలస్థలిగ తోచు;
ఊర్ధ్వముఖ మైనయంతనే వ్యోమచషక
మరుణ కమనీయ కాంతి ప్రత్యక్ష మగును!

ఏప్రదేశము కనుగొన్న నిపుడు నాకు
తోచుచున్నది మంజుల ద్యుతులతోడ,
వల్గునాదమ్ములే వినవచ్చుచున్న,
కఠినశూరోత్సాహ మేదొ నన్నావరించె!

# శ్రీ బసవరాజు అప్పారావు

## విరహిణి

దీపకళికలు విన్నవై తెల్లవార
పాన్పుపై నిడ్డపూవులు వాడిపోయె
పిట్ట లన్నియు తమగూళ్ళు వీడిపరచు
స్వామి, నీదాపికడ కింక వచ్చుటేల?
కనులు మూతలు వడి నిద్ర గమ్ముచుండ
ఘడలికం జేసి అకళత నొడలు తూలు
పరవశత జూచి న్యాసిగ్గుతెరను జీల్చి
చోరువలె పట్టుపడకుండ పారిపోవు
నప్పుడైనను దయ యుంచి యంతరంగ
మందు నా ప్రేమ మన్నించి, మరచి పోక
లేపి, నీముద్దుమోమును జూపి వేగ
నామనోలోలతను బాపు నాథ, దేవ!

## ప్రోషిత

ఎవరు సంతోషింప నీయలంకారంబు?
ఎవరు కని మెచ్చుకొన నీసొమ్ము లెల్ల?
ప్రవిమలాత్మక దేవ, ప్రాణేశ, నీవు గా కెవరు....
నిదుర పట్టక రేల నీమనోహరరూప
మెదుర నిల్పి నాజీవితేశ్వరుడ వీవె యని
పదిలముగ నిన్ను నే బట్టుకొని కౌగిలిచి
మది పొంగి కను విప్పు మాయమై పోదు వింకెవరు...

బాలసూర్యునికాంతి గేలిసేయగ జాలు
ఫాలమున తేజస్సు ప్రభవిల్లు చుండగా
లీల నొప్పెడు మూర్తి దాల్చి నాదగు మనో
లోలత్వముం బాప జాలి గాని రాలైతి శివకా...

## తగనా?

దాసిగా నుంట కైన తగనా ప్రాణేశ దేవ!
పాదమ్ములు నొచ్చినంత పట్టుట కైనను దగనా?
తలపై నీపాదధూళి దాల్చుట కైనను దగనా?
వదనమ్మును గాంచి భక్తి ప్రణమిల్లుటకుం దగనా!
నిన్ను జూచి మదిని ప్రేమ నిల్పుట కైనను దగనా?
నానాథుడ వీవె యనుచు నమ్ముట కైనను దగనా?
ఒరు లెవ్వరు చూడకుండ నొకముద్దు గొన దగనా?
వరవశమున నీప్రేమము పాడుటకైనను దగనా?
దాసిగా నుంట కైన తగనా ప్రాణేశ, దేవ!

## దీపావళి

లోకాని కుత్తుత్త దీపావళి
నాకు మాత్రము దివ్య దీపావళి!
వేదాలనాథు డౌ వేదాద్రి నరసింహ
దేవుడే నాయింట దీప మైనాడు...లోకాని...
వేదవృక్షములాగు వేదాద్రినీడ నా
వంశవృక్షమ్ము శాశ్వతముగా నిలవాలి...లోకాని...

# యమునా సాంత్వనము

## (ఆంధ్ర రక్త స్మృతి)

ఏలా పాడే నింక యమునా కల్యాణి, నే
లీలా మానవుకు గోపాలునకు లేడాయె! ఏలా॰

బంగారుగనులలో చెంగలించె నేడు
పిడుగు బోలినవార్త వినిపించినారయ్యో! ఏలా॰

చెడువార్త వినగానె చెవులు గింగురుబోయె
ఎంత చించుకొన్న గొంతు పెగలదాయె! ఏలా॰

వెన్నెలకు తోడు మా వేణుగోపాలుడు
కన్నులపండువుగ కనిపించకుండెనె ఏలా॰

ఈనాటి యీనేస్తమే జన్మలో తీగి
కన్నీళ్ళ కారవకె కడుపు చెరువయ్యెనె ఏలా॰

# శ్రీ నండూరి సుబ్బారావు

## రవల వెలుగులు

రవల వెలుగులగంగ రమ్మందినా రోంకి
శిర మెత్తి తానాలు సేసిందిరా!
సిరులలో సత్యాలసనుల చెల్లాటతో
సిరిసిరీ మువ్వలా సిందులా గంతులా
రవల...

నీకలోన నీక కలిపి మొకము మొకము కలిపి
వెలుగుదేవతకు చక్కిలిగింత లెట్టింది
రవల...

నీలిలో మునిగింది వెలుగుతో తేలింది
మబ్బు పెందురుడల్లె మనసిలో మనసల్లె
రవల...

కానీ దేవుని ముదట గనువాన నిలిచింది
తల తడుముకొని తానె తబ్బిబ్బు లైనాడు
రవల...

## సంద్రము

ఇంతే నటే సంద్ర మెంతో యనుకొంటి!
మనకు మారీదుకూ మద్ద నుందేనా?
నానీతి నాజాతి నావారి పోనాడ
మరిగి నామనసు సాగర మాయె నన్నారు
ఇంతే...

నారాజె నాకాని చేరునూపులు చూడ
కడలివలె నాగుండె కలతబడె నన్నారు
ఇంతే...

పత్తె మెరిగిన పాప పాత్రిక్కలో దాగి
కన్నీరు మున్నీరు కరిగిస్తి నన్నారు
ఇంతే...

అంచుదరి లేదంటె అమృత ముంటాదంటె
దేముడం టుంటాడో ఏమొ యంటున్నారు
ఇంతే...

## రాగతనం

కొమ్మలో కోకిలా కో యంటదే
రాగతనమో యేమొ బాగు వ్వా గెరుగదే!
ఎంకి దూరా నుండె ఏటిదరి నేనుంటి
పావాన మింకెవరొ సందడెవరో నంటి
కొమ్మలో...
పూతెరుగు నాకోత నీ వెరుగు నామోత
మనుగడం కెవరికో మనసు కలిపే దంటి
కొమ్మలో...
ఏటికడుపున దాగి తోట నిద రోయింది
అన్నా నాసొదకు, పాలనా యనుకొంటి
కొమ్మలో...
తరిమి తరి మేశాను తిరిగి కో కో యంది
ఆడిందె ఆటగా పాడిందె పాటగా
కొమ్మలో...

## వుత్త మాటలు

వుత్తమాటలు నీవి పా మ్మందిరా, యెంకి
కొత్తపాటలులు పాడు కొ మ్మందిరా!

పూరెల్లు వని కల్కి మారేవ మేసుకొని
పకివాలపా టొమ్మ సకిన మదు గన్నాను
వృత్తమాటలు...
యీరోజు నీరాజు పూరెల్లినా డంటి,
యేరాళ్ళలో రూప్య మారి పోయిం దంటి
వృత్తమాటలు...
మొదల మీరీ రేయేటి మొగసె పలికా రంటి
మెరువల్లె పొట్టెత్తి మరిపించి నా డంటి
వృత్తమాటలు...
గొద్దిలో వారపాల కొడుకు సెత్తే వంటి
యీనిజము తేలేక యీ నాము వి మ్మంటి
వృత్తమాటలు...

## శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

## విపర్యాసము

పూపుంజిమ్ముల తేనెవాకలు రసంప్రంబులగ్ లానందమో
హావేశమ్ముల నీవు పెట్టినసగిషే రన్నా, భవద్గాన వీ
ణా వైశద్యము సన్నగించి, గళితానందాశ్రు రేఖావ్యథా
ఖారమ్ముల్ వెలిబుచ్చ నేమిటికి నీపాటల్ వసంతప్పుడా!
తలిరు మెత్తని చిరుందల తలత్తలలాడు
మావి క్రొంబూత నెత్తావి వలన
మధుమాసవేళా క్రమప్రాప్త యౌవన
మల్లెలీవియ తావిపెల్లుబలన

చిరతకాలువల వాసించు గుగ్గుపొదల్ గు
బాళించు గేదంగి జాలువలన
నవ వసంతోత్సవాంభశ్ఛటా పుష్పిత
మందారవాసనా మధువు వలన

ప్రకటితంబులు నీదు కోకిలలు మున్ను
మరచి పోతేమ నీగానమాధురీ వి
శేషపాండితి భ్రమర, మాచేత మింక
బాష్పము స్రవించుచున్నా మధువ్రత కుమార!

స్ఫుటమధుగంధలుబ్ధములు నూ మును నీచరణంబు లిట్టి ప
ర్యటనము శోకగీతి కనుయాయి ఘ్రా సఖితం బఘామ్య శిం
చుట గని కన్నెలంకుల కిశోరమధువ్రత, బాష్పవాకణ
స్ఫుట నటనావిశేషములు చూపెదు, కారణ మేమి తెల్పుమా!

గనిగలాడు రెక్కలు కనీనికల స్మరపించు మున్ను క్రొం
బాగవతి ధూళి గ్రమ్మ తొలి ముగ్ధ శిఖండి శిఖండ కాంతికిన్
వెగటయిపోయె నీచరణ విద్ధము లైన లతావితానముల్,
మొగములు చిన్నవుచ్చుకొని మోహనముగ్ధకుమార షట్పదా!

నెలవంక విదియ చందురుని తేపగను వె
చ్చని వెన్నెల కలంగె సన్నజాజి
జలదరించినది కేసవిపూవులదుమార
మొలని రేకొత్తు క్రొంగ్రొత్త మల్లె
తెలిరేకు లెల్ల రొత్తిలి సన్నగాలి రయ
చిన కొలందిగ జెమర్చినది తమ్మి
తల చూచి విరియు చెంతల రేకులోని
మంచుకొన్నయది ముద్దుబగులాబి !

తగుల మెరుగని చిన్నిసంపెగయు వాడి
వత్తినది పుష్పసామ్రాజ్య పట్టభద్ర!
హరిహరి యి దేమి నీ విటు లైనయెడల
పూలసామ్రాజ్యమునకు ప్రభుం డెవండు!

కోటంకేశ్వర, నీది నిర్జరవరాకారూపంబు, శృంగార
లక్ష్మీలీలారస పట్టభద్రుడవునుగా మేలే యిటుల్ వంతకే
ప్రాలంగా గత మేమి? లో మరచితో స్వాతంత్ర్యకల్యాణగా
నాలోలా మృతగిరి కౌతుర సమామ్నాయంబు ప్రాయంబునన్!

## గిరి కుమారుని
## ప్రేమ గీతాలు

కడు పవిత్రమ యైన యీ కార్తికంపు
నవదిసాంతపు వేళ కైతవపులింద
పూజలకు పూలబుట్ట చేబూని పోరు
దిదిగో! యిది కూడ కలువుకోక అతాంగి!

కనుల కాటుక తీర్చితి విని మృగాక్షి!
కారుముడి వేసితివిని వచ్చు నగు పట్టు
కోక కాల్చితి రుద్రాభిషేకమునకు
పోయెదవ యేమి చెప్ప మాపూవుబోణి!

నేడు సోమవారము చంద్రనిటలభాగ!
ఇదిగో మాయమ్మ మడిబట్టు నెందవేయు,
నేను వచ్చెద గుడిలో! నిలువు మింత
అర్ధనారీశ్వరుని యయి యర్చ లొనగ.

గడుసు దానవె నవ్వేదుగాని చెప్ప
వాక్యమాటకు నీవు ప్రత్యుత్తరమ్ము
బళిర! సత్యనారాయణ వ్రతము నాడు
పిల్ల, నన్నేటి కథ చెప్పు మిటులఁబయి?
ఏదొ కల వచ్చె నని చెప్పి తింతవరకు
ఎంత ప్రార్థించినను చెప్ప వింత దాన!
వింతకోపమ్ము వచ్చెనదేని నాకు
తళుకు చిరునవ్వు సందుల దాగుకొందు.
తెలివి యున్న దిట్టు లుండగా వలయు, చెప్ప
వద్దు లే కలమాట ఎవ్వరికి నడుగు
ఎంది నవ్వులు చిలికించి చేసికొనుచు
చేసికొనుచున్న జడ రేల విప్పి దిట్టు?

## అనార్కలిలో

### వసంతుడు

ఇది యుషస్సతిహాసము నదిమికొన్న పరాగ
మిది సంజ లేగటాబోదుగు శోభారాశి
యిది పూపకన్నెలో పొదలు లేతెలవాక
యిది రసాంభోరాశి పదును గొన్న కణంబు.

### పుష్పకన్యకలు

ఇతడు మావిచిగుళ్ళ నెగచి చేసినవాడు
ఇతడె యందపు కోన లెల్ల ప్రముచ్చిలు రౌతు
సెలయేళ్ళ యిసుక తిన్నెల నేలు రాజితడె
ఇతడె ప్రాతఃకాల సతిమేని వలపోచి.

మాధవి

చేరి రారే ప్రదక్షిణముగా స్వామికి
మీరు కేళీకల్యాణి చెలికన్నియలార!
యౌవనులకు వచ్చె నీ దయావనరాశి
కన్నుల కత్తులై దాగిపోరి గదమ్మ!

మాగధి

శ్రీవసంతాలమ్మ! శ్రీవసంతాలు!
మానసాంతములందు మధువసంతాలు!
తల్లి క్రొంబాదుగువద్దకు బోవు పనిలేదే
మెల్లగా దండు స్వామికి వాడుకొనుటకు.

శేఫాలిక

కస్తూరి కొనిరండు · కైవసం బయినాడు
కస్తూరి పూయుదమ యీ చిత్తేశు డీనాడు.

అందరు

చిరుపవనాలకు పరువులు పెట్టిన వెన్నెల యిసుకపొరలో
పొంగలితావి పస బుగులు కొన్న పుష్పాదుల మేలి తెరలో
కలికి యాడుదము పాటలు పాడుదు మలగిపోవుదము వనిలో
జిలుగువ్రా తెనుగువచ్చని బయలుల గలసిపోద మామనిలో.

పుష్ప కన్యకలు

బాల మృణాలీ లీలకరా, మ
త్తాలి మనోహర నీలకచా, స
హ్లాదవతీ కుల కీ కృత దేహా!

[నృత్యము]

## కవి

శ్రీఖండాంబుల గంధ సంకలితమై శేఫాలికామాలతీ
రేఖామంజుల వాసనాళిహరి పర్యన్ ప్రాతరానీత శో
భా ఖద్యోత విలాసరాగ లలిత పాంశుప్రభల్ చూత స
శాఖా పల్లవరాజి కాంతియు పరిష్వంగంబులై పొల్పెడిన్.
హేమంతయామినులంబులు వహించిన శైత్యము లెంత ధూర్తముల్
లేమలతాప మెల్ల బరిగించునొ నెక్ దసుగోస మాంద మం
దా మలయానవైఖరుల కబ్బిన సౌంధవిలాసినీ మనః
క్షోమణ కాపదంబు లుదుకున్ నడివేసగి పల్లవంబులై.
ఈరక సాహ్యదంతరము నూటెను గోరిక లేక రక్తపున్
నీరజ వక్త్రకాంతులకు నెయ్యములై తగు ఫాల్గుణాంత వే
ళాగుడిలంబులై యుదయలాలిత నవ్యవనీ వసంత శో
భా రమణీయ మైన నవపల్లవ రక్తిమ మెంత క్రమమో!

## ఆసుర లక్ష్మీ సాంత్వనము

సాకేతిన్ త్రిజగమ్ములు న్నిలుచు నానా జంగమ స్థావర
ప్రాచుర్యంబున నీవ మూలము, జగత్ప్రారంభ సంరంభ వి
ద్యాచార్యుండను నేన, సర్వజగదాహ్లాదంబు నాహాస, మే
లా చిన్నందన మొందు త్రైభువన లీలా శేఖ్యనీలాలకా!
ముల్లోకంబులు చంద్రహాసశిఖరంబుం దాకి నౌకుల్ వడెన్,
చెల్లెలో దశకంఠ పౌరుషము దీక్ష మంతనీభోగ్యమై!
కల్లల్ పల్కెము మొకప్ప పూరనిది నాఖడ్గంబు, ధూర్త ద్విష
ద్వల్లీ దుర్గమ మార్గ భీకర అవిత్రప్రాయమై, విశ్వరీ!

కమరేగ దానవలోక కాంత్రవవధూగండంబు లుత్ఫుల్లముల్
నముచిద్వేషి మహోధంయుక్కర మదాజ్ఞాబద్ధమై వాల్గు సం
ద్రములం గూడి ఘనీభవించి ద్రుతవల్గన్మ్రదధ్ధ్వాన సం
భ్రమ దాకాకరిణీశ్రవఃకుహర సంబాధంబు గావించెడిన్.

కాలేందీవరకోరకచ్ఛవికి నింపా, మాకరందాపగా
వేలోపాంత చరన్మధువ్రత కులప్రేమమ్ము సాధించుటా!
చాలుం జాలు! నిదేమి టీపరిత కాంచన్నాగవల్లీ ప్రభా
లీలాసుందరగల్ల మిట్లగు టదేలే బాలికారత్నమా!

దైతేయకామినీ ధమ్మిల్ల సుమ పరా
గము గాలిచే కనుగందరాదు,
దైత్యశుద్ధాంత కాంతా కపోల పటీర
చర్చ వెన్నెలల చెమర్చరాదు,

దాన వానేక ముగ్ధా లోచనాంబుజ
శ్రీలు క్రొందేటు లానించరాదు,
దివిజాంత కావరోధ వధూవిహార భూ
ములు పచ్చవిలాళ్ళడు తొంగరాదు

ఇది త్రిలోకైక వీర లంకేశ పంక్తి
కంధర మహాబాహుగ్ర శాసన క్రమము, ప్రకృతి
దీనికై యధికారిణి, దివిజులింక
నడుగడుగు వెంట కత్తిపై నడువవలయు!

## శశిదూతము నుండి

వెన్నెలపేరి దారముల వెండిహోరంగుపటంబు నల్లి మ
ధ్య వెన్నెరిగూడు కట్టుకొని యాపెనుదారపు చిక్కులందు నీ
వున్నమదీప్తిచే నిరులపుర్వుల పట్టి పలార్చుచున్న నీ
యున్నవవెన్నెలల్ దలువకై మరి మాకు ప్రసన్న మయ్యెడున్.

కోనల పైడితీగ చెరకుంగమి పంటపొలాల మీద వె
న్నెనినయట్టు లాకసము వెల్లలు నేలను మూలమూల లం
దాఁకి తెచ్చి, క్రమ్మకొన శాకఁపు పల్లవుచేఁ పంట చం
దాన వెలుంగు నీవెలుగు దారులు మాకు ప్రసన్న మయ్యెడున్.

కపురపుఁబలుకులట్లు, కలకండ పొడింబలె, సన్న సన్న గా
లి పొరల సందుసందుల చలించి, పెసన్ మణిముక్కఁ ద్రుంచిన
ట్లు పొదలి, పైటికిన్ మెరసి లోపల లోపల చల్లచల్లనై
కృప కల నీదు లేవెలుగురేకలు మాకు ప్రసన్న మయ్యెడున్.

కలువలనిగ్గులో నాగరుగందము ఘ్రాయము నిగ్గు దోచి చ
క్కిలి గిలిగింతలోన కిలికించితముల్ ప్రసరించి లేత చె
క్కిలి పులకింపులోన తులకింపుల మంపులు తీర్చుకొన్న వె
న్నెలల వెలుంగు నీతరపినీటులు మాకు ప్రసన్న మయ్యెడున్.

ఒలసిన పిల్ల తెమ్మెరల కూగిన లేల చివుళ్ళ తోరణం
బులు సవరించి నట్టి పొలుపో, జగదామయ మొక్కసారి పో
దులుపగ నోషధీలతలతో చను వెంచిలో యున్న నీదు వె
న్నెలలు, వెలందులున్ చలువనిక్కలు, మాకు ప్రసన్న మయ్యెడున్.

కరకరి క్రొత్త త్రవ్వి కరకట్టగ బోసిన నింగిలోని చం
దిరు డను తూమునన్ మెరుపు తీగల చెవ్వననుండి, దంపతి
స్ఫురదురు చేత కున్ పొలము బోదెల నిండబడి పొంగు లెత్తుచున్
విరిసిన జాలు వెన్నెలల విచ్చులు మాకు ప్రసన్న మయ్యెడున్.

అనుపున మంచుచే బులకలై యిరు లన్ కొతిమీరచేను పూ
చిన దన, క్రొత్త పిల్ల తొగ చిన్నది వాలిక సిగ్గు లొల్క జూ
చిన దన, లేజగాజిగులు చిందిన సోయగ మట్టు నిట్టు పో
చిన తన నొప్పు నీవెలుగు చెన్నులు మాకు ప్రసన్న మయ్యెడున్.

# నీల పాటలు

## (త్రిశూలమునుండి)

శివజటాజూటిలో చిందు బుడగల గంగ,
శిశిరతా మూర్తియై చెమ్మగిల్లినది
తరిమంచు కొండకూతురు మేను తాకగా
చలువ పులకల శివుడు జలదరించాడు.... శివజటా...
చిన్నారి జాబిల్లి చిలుకు తేనెవాక
శివు నొసలి కనుమంట చెమ్మ యారికినది
వెండిమల రాపీట నిదురవాగుల చలువ
దండి చలువదనాలు గడ్డరించినవి... శివజటా...

*

అమ్మ కనుగోసలో చెమ్మగిలి చింగారి
కుమ్మ బసవని మీద కోపగించినది... శివజటా...
అమ్మ తెలి పలువరుస చిమ్మి చందురు వెలుగు
కుమ్మ బసవని మీద కోపగించినది... శివజటా...
అమ్మపయ్యెద చెంగు గుమ్మగా ముడుతలై
క్రుమ్మబసవనిమీద కోపగించినది... శివజటా...
బరువుచే నెగురని పైట జూచిన యమ్మ
గాలి బసవని మీద కారు పూనినది... శివజటా...

*  *

అమ్మరతనపుపైట హాస మొలుకగ జూచి
చిన్ని బసవనచేత చిత్తగించినది.
రతనాల తళతళల మరి సంతసిల్లి తల్లి
మించు బసవనిచేత మెచ్చుకొన్నాది... శివజటా

# శ్రీ గుర్రం జాషువ

## అఖండ గౌతమి

శబ్దశాసనుని దార్శనికకవిత్వమును గా
మించి, యొయ్యారపు లాలించినావో?
విష్ణువర్ధన మహీవిభుని శాసనమును
దలఁ దాల్చి యేరీతి మెలఁగినావొ?
రెడ్డిరాట్పుత్రుల పారాణివన్నెల కాలు
నలలతో నెట్లుఁగి గులికినావొ?
చాళుక్యనృపతుల సంగరశౌర్యము వెంప
గలుగఁ బుష్పాలి నెంత చిలికినావొ?
భద్రగిరి రామపాదము స్పర్శనంబు
గనఁగ నెక్కిన కోటిరంగాల ప్రాణ
కలిగి పయనించు హంసికొంగమన పత్రి
గౌతమీగంగ! రమ్ము స్వాగతము గొమ్ము!

త్ర్యంబకగిరిమాన బ్రథమంబు గన్నావు
అడవులలోన దోఁగాడినావు
ఉపనదీజలముల నొడలు పెంచినావు
కొండల చింపిలు గూసినావు
కలువకన్నుల సోయగంబు గాంచినావు
తేటి కాటుక రేఖ దిద్దినావు
ముత్యాలసరులు రొమ్ముపైగ నిల్పుకొన్నావు
గంభీరహృదయంబు గాంచినావు
వేంగిరాజ్యాన బంచమవేద మైన

భారతగ్రంథమందు బర్వత్రయంబు
చదువుకొన్నావు శబ్దశాసనుని యంట
బలికి వినిపించి మన్నన వడయు మమ్మ!

నళినీగంధము దోగువీచికల స్నానంబాడు సంధ్యానుర
క్తులు క్రీడించెదు నీవిశాలపులినస్తోమంబునన్ బత్రిమున్
గలమ్ముం బూని చరించు సాంధ్రికవిలోకగ్రామణిన్ దమ్మిపూ
వుల నెన్నాళ్ళ పూజలు చేసికొనినావో పుణ్యగోదావరీ!

కదిరెండేడుల చిన్నదాన వయి, యంభఃశ్రీప్రయాణంబుతో
నుదధిం గూడగ బోవునీహొయలు నీరొయ్యారమున్ ఠీవియుం
గనుకుంచ జూచి, సమస్తతైర్థికులకో గోదావరీ దేవి! స
మ్మదముం గూర్చెదు పుష్కరంబులకు బ్రహ్మాండంబు గొండాడెడిన్.

పుట్టి గతించిపోయెడునృపుల్ ధరణీవిభవంబు గోరి, నీ
గట్టున నుగ్రసంగరముఖంబున నెందరు గ్రుంకినారొ! నీ
పొట్టకు పోరి యస్థికలుం భోజనమయ్యె గదమ్మ! చావులే
నట్టి సుధాశరీరమహిమాన్వితా! వందన మమ్మ! గౌతమీ!

## శబ్దశాసనుడు

మాసిపోయిన శిలాశాసనంబులమీద
దరువోజ వోలి ప్రత్యక్ష మగుదు
ద్రవిడభూపతుల బాంధవ్యంబు కతమున
ధ్వని సన్నగిలి సంగీతాన వగుచు
రాటాలకడ గానరాగాలు వచరించు
వండుటవ్వలనోట బయలువడుదు

ఇంటింటికడ బిచ్చ మెత్తు జంగముల గు
మ్మెట పాటలో మిట్టిమిట్టి పడుచు
పాలుపు దరిగిన నిన్ను నభ్యుద్ధరింప
రాజరాజులసభ గవ్వరంబుతోడ
నందుకొన్నాడు తాంబూల మాంధ్రవాణి
శబ్దశాసన కవిలోకచక్రవర్తి!

శబ్దసాధుత్వంబు సాధింప భ్రష్టవా
ఙ్మయమహాటవి నెంత నడసినాడొ!
ప్రబల దుర్భర కథాపథకంబు గుదిరింప
దలవాయ నెన్నాళ్ళు తలచినాడొ!
గౌతమీగంగ యొంగను నంటి దీవించి
పసుప, నేరేపున మునిగినాడొ!
పసుపు రాచిన తాళపత్రంబు చే బూని
శ్రీకార మేనాడు చెక్కినాడొ!
తెలుగునుడికారమున నమ్మతీకరించి
భారతామ్నాయమునకు జీవముల నూది
తేజ ముడిగిన స్వీయజాతి సంరక్ష,
నాళములు పుల్కరింప గానంబు చేసె.

భోగిరాజుల నతివితతికి గరువంపు
నడక నేర్పినది నన్నయ్యరచన
తెనుగుభాషా వదమ్మునకు జారవిరన్నె
బట్టించినది కవిబ్రహ్మవలుకు
కంచుఢక్కల నోరు గట్టించి జయకేత
నముల నెత్తినది శ్రీసాధుజిహ్వ
[illegible]

దారి దీపిన్నది పోతనచరిత్ర
విజయనగరాధిపుల భుజాపేటికలకు
నందలంబులు మోయుమర్యాద గరపి
తనివిగొన్నట్టి యొన్న పెద్దనకవిత్వ
మాంధ్రభారతీ! నీతేజ మద్భుతంబు!

## తాజ్ మహల్

మడిసిన ప్రియసతీ ప్రణయమూర్తి తలపోత మౌనముగుంతనే
యెద నపు దగ్ని పర్వతము గాని, పెల్లుబికిన బ్రద్దలయ్యెనో
కద! మొగలాయిరాజు తెలిగన్నుల రాల్చిన బాష్పధారలే
పొదలి, ఘనీభవించెనని, మద్దుల తాజమహలుపోలికదా.

అది కదా దేశదేశాల యంజలిపు
లందుకొన్నట్టి శిల్పకళాపణంబు
భారతీయుల గర్వసర్వస్వమనకు
మూలకంగము మొగలుబిబ్బలసాగను

ఒకొక్కక రాతిలో నిమిడియున్నవి నేటికిషాజహాను భూ
భుక్కునెదందతో నుడికిపోయిన నాడులలోని రక్తపుం
జుక్కలు, మువ్వదేండ్లటు గ్రుక్కనో తాజమహాలు బల్లమై
ప్రక్క వసింపగా జేబునీసా లయి, పుత్రుని క్రూరచర్యలన్.

అమవసనిశీధినీ సమానత్రముల గూలి
పాదుషా పాడినాడు దుర్భరవియోగ
భాసగీతంబులం గన్నెద్ద రదన
జేబు మున్ తాజమహాలు విధిరించు గోడ,

ఎన్ని యుగములవరకు సహించుకొనెనో!
తెలుగుశిల్పుల చాతురీవిలసనంబు
యమునదరియొడ్డున బూంచి జగజ్జనులను
యశము నించిన తాజమహాలుకొరకు!

మగనిరొమ్మున గుంపటి రగుల బెట్టి
కాయము త్యజించెనే మొగలాయిరాణి!
తెనుగుశిల్పుల పనివాడితనము నొకట
గుప్పవేయింపవలెననుకొనియె నేమొ!

వెడగులు పాదుపాట తలచేసిన నిందలకుత్తరంబుగా
విడిచిన బాలుగారు నునువెన్నెలకన్నెలరా యచ్చపుం
బెడగుదనంబుతోడ గనువిందులు సేయుచు తాజమాలుక
ట్టడము కళిందజానదిజలంబుల కుద్దిగనిచ్చి నిప్పుడుక్.

## అనసూయ

విజయవిలాసుని వినుతింప దలచిన
చక్రపాన్న కోరమీసాలు దువ్వె
జక్కన్నకవనంబు చక్కని దని పల్క
పినవీరకవి వాల్క వెళ్ళబెట్టె
పినవీరకవి పలుకులకు మగ దన్న
గండపెండారంబు ఘల్లుమనియె
పెద్దన్న కవితకు పెదతాత యని పల్క
రామభూషణు డంబరంబు నూచె
భట్టుమూర్తికి గని రాజాపట్ట మీయ
తిట్టి తింగణ చేతులుబట్ట చూచె

నంద రందరు మహనీయు లని తలంచి
యొకనమస్కార మొనరించి యూరకుంటి.

నన్నయతిక్కనాదికవినాథుల పంచమవేద మంతలో
చిన్నని నవ్వు దోప నగుపించి, "మహాత్ముల విస్మరింతురే ?
పిన్నలు, మంచి" దందు నుడివెన్, గల వాల్మీకి నంత "వారిదే
మున్నది మన్ను జూడు" మను మండిరి భోజసభాకవిప్రభుల్.

పదలాలిత్య మెసగ న దండి పఠియించ నంత దోచ్చె "పుష్పంపుసం
పద కాశ్యాంబర కంగపుష్టి గలిగి పంచాలు" నందుగా, సభా
సదులందు దండి వచించె భారవి, స్వహస్తన్యస్త కౌదంబరీ
పద మేపారగ "భుక్తశేష" మని సంభాషించె బాణాఖ్యుడున్.

ఉపమానంబుల నిగ్గు దోప, బహుకావ్యోత్పత్తి గావించి, వా
రిపరీతాఖిల ధారుణీతలమున శ్రీ గాంచుకొన్నట్టి శే
ముషిన్ గాంచితి కాళిదాసకవివర్యున్ జెంత నర్వాణికా
చపలాక్షిన్, జపలాసమంచిత పక్షసౌందర్యలీలావతిన్.

అల కాపట్టణమార్గమధ్యమున మేఘాకారతం జొచ్చి, నీ
పలు కస్మన్మదభంజనంబు నొనరింపన్ సాగె, జగ్గాకుండన్
విలసత్కావ్యకళావిశారద ! కృపాభిజ్ఞార్థి" నం చొక్క దం
జలి యొగ్గెన్ జని, కాళిదాసకవి కీశత్కంఠ గాద్గద్యతన్.

"పరిపూర్ణప్రతిభావిభాని యగువిద్వాంసుం డసూయామతిన్
బరికింపందు పరాయికబ్బములు ? జ్ఞానాగాభిధానా ! హరి
ద్వరదంతప్రతిమానవందితమహేంద్రా ! నీకృపాదృష్టి సం
స్మరణీయం" బని మ్రొక్కె, భూమిపతి మెచ్చన్ కాళిదాసాఖ్యుడున్.

తపలుకు లచటి గర్వో
ద్ధతుల బగుళ్ళులమది గుదించె, నసూయా

శాపములు దీర శౌరి
భూపతులకు మొగాన నమరె ముసిముసినగవుల్.

## శ్రీ అడివి బాపి రాజు

## వరద గోదావరి

ఉప్పొంగి పోయింది గోదావరీ తాను
తెప్పున్న ఎగిసింది గోదావరి.
కొండల్లు ఉరికింది కోనల్లు నిండింది,
ఆకాశగంగతో హస్తాలు కలిపింది— ||ఉప్పొంగి||
అడవిచెట్లన్నీ జడలలో ముడిచింది
ఊర్పు దండల గుచ్చి మెళ్ళోన తాల్చింది— ||ఉప్పొంగి||
నదులలో గర్వాన నడలలో నురులలో
పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తు వచ్చింది ||ఉప్పొంగి||
శంఖాలు పూరించి, కిన్నెరలు మీటించి,
శంకరాభరణ రాగాలాపకర్తయై ||ఉప్పొంగి||
నరమానవులు పసులు నీర మొగ్గి పడితాయి,
కరమెత్తి దీవించి కడలికే నడిచింది ||ఉప్పొంగి||

## సంగమేశ్వరుడు

పలికిస్తి నయ్యా, నీబంగారు ఏలా
మీటిస్తివా వెలుగు మేళవించినతంత్రి!
పండువరువపుపవన పరమపరిమళమూర్తి
అలికాచ్ఛరదన శిల్పసాధితరూప ||పలికిస్తి||

ఓంకారకలశమ్ము ఝంకారకనకభమ్ము
సామగీతాపూర్ణ శాంతి కుంభీఫలము
ఉపనిషద్భాగ్యగ తానోపేతతరంగ్ ॥పలికె స్త్రీ॥

గరిసిప్పుజలపాత గంభీరనాదమ్ము
మానససరోర్మికా మధురాస్ఫుటశ్రుతులు
కలయించి కలవించి కరిగించి రాగాలు
మీటిస్తూ స్పందిస్తూ మెట్లపై జారుతూ ॥పలికె స్త్రీ॥

మిన్ను మన్ను కలిపి మేఘాలు నిండెరా!
మెరుపు మెరిసేనురా, ఉరుము ఉరిమేనురా!
నీవదనరేఖల్లో నిలిచినవి పగరాత్రులు
అరమూతకనులలో విరిసినవి స్వప్నాలు ॥పలికె స్త్రీ॥

మధుమాసవనభూమి [illegible]
పువ్వులవాతెర లానాపాగరిటిమ్మెర పదము
నవ్వులాడగ పికవి పువ్వులాడెడి ఆట ॥పలికె స్త్రీ॥

నృత్యాలు సలిపెరా, నృత్తాలు సలిపెరా!
లాస్యాన సురలోక సౌఖ్యమ్ము కలచెరా!
ఆడెరా తాండవం బారభటివృత్తిలో ॥పలికె స్త్రీ॥

లోకాలలో లయలు, లోకేశుడమరుకము,
భానుమండలజనిత ప్రజ్వలత్కీలికలు,
శీతాంశుకదలికలు, శ్రీకృష్ణు అందెలలు
గానాలలో కులికె ఆనాటి పాట ॥పలికె స్త్రీ॥

ఆకాశరూపాన విశ్వ మయ్యావో
ఆదిశబ్దములోన అర తయ్యావో
సంగీతా! వీణ శబ్దించు మాలో ॥పలికె స్త్రీ॥

# లేపాక్షి బసవయ్య

లేపాక్షి బసవయ్యా, లేచి రావయ్యా!
కైలాసశిఖరిలా కదలి రావయ్యా!
హుంకరించిన దెసలు ఊగి పోయేను,
ఖురముతో దువ్వితే కులగిరులె వణికేను ||లేపాక్షి||
ఆకాశగంగకై ఆర్తి త్రిమూర్తేను
పొంగేటి పాల్కడలి గంగడోలాడేను ||లేపాక్షి||
నందిపర్వతజాత నవపినాకిని జలము
నీస్నానసంస్పర్శ నిలువునా పులకించె ||లేపాక్షి||
వంగోలుభూమిలో పెంగొండశిఖలో
నీవంశ మీనాడు నిలిచింది గర్వాన ||లేపాక్షి||

## పట్టిసము
(పుణ్యతీర్థము)

గోదారిమధ్యనే కొండొకటి వెలిసింది
కొండపై జంగమయ కొలువు వేంచేశాడు.
గోదారిగంగలో కూడ తీర్థాలన్ని
కొండపై జంగమయ కోటిఅభిషేకాలు.
గోదారివరదలో కోటిపూవులు పత్రి
కొండపై జంగమయ వెండిపూవులపూజ.
గోదారికెరటాలు కొండతో గుసగుసలు
కొండపై జంగమయ కునుకు బంగరుడోల.

## తెర

ధవళ మైనదీ తలపు దాటినది
దానికి మొదలూ చివరా లేనిది
నీకు ఇవతల నాకు అవతలా
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!

తెరమీ దాసిన నీడను చూస్తిని
తెరచాటున నీపాటను వింటిని
తెర చొచ్చిన నీకాంతి జోగితిని
తెరు వే మన్నా తెలియలేక నే
కలిగిపోతిని,
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!

కన్నుల కానని రూపం పిలిచీ
కౌగిలి కందని భావం తలచీ
తెర వైపున నా చేతులు చాచీ
అగమ్యాతలు నాతీరని కలలే
చీల్చిన చిరుగని తెరఇవతల, నే
చేరగ రానీ నీ వవతలనే!
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!

## లోకం

చంద్రలోకం తూర్పుదెసలో
సూర్యలోకం పశ్చిమంలో
చిన్నలోకం ఒకటి ఉన్నాదే — ఓహో

వెన్నెలా చిన్నారిపడుచా!
ఆలోక మేలే కన్నెరాణివీ నువ్వే నువ్వేనే!

నీడ తెరగని నిండుపున్నమి
వాడిపోని పూలతోటలు
వాడవాడల మధురగానాలే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నన్ను చేరే వన్నెలాడివి నువ్వు నువ్వేనే!

నింగినీలిమ కళ్ళ కాంతి
పొంగుసురనది దేహకాంతి
తొంగలించే అందాలవన్నెల్లే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నా ప్రాణమూర్తివి, సొన్నసానివి నువ్వే నువ్వేనే!

కనులలోనే కలల నొదిగి
గళములోనే తేనె చిలికి
కాలమే నాకళతో కూర్చవే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నా ఆత్మసంధ్యవు, మిన్ను దేవివి నువ్వే నువ్వేనే!

## మరపు

మరచిపోవబోకె బాల మరచిపోవకే!
అరచి అరచి పిలవలేను
తరచి తరచి కోరలేను
మరచిపోవు కాంక్షలోని చిలిపిలోకాల, మరచిపోకవే!

పొలారు మనే క్షరటాతే
మారుమోగె నాపాటలు
విరిగిపడే రేఖలలోనె నురుగులోనె, మరచిపోవకే!

ఒకచోట్లో యిసుకబడ్డు
ఒకచోట్లో నీరు దెసలు
ఒదిగిపోవు దూరాలూ
చెదిరిపోవు మేఘాలూ, మరచిపోవకే!

అదుముకొన్న నీకలపులు
చిదిమి రాల్చు నాహృదయము
ఏర లేను రేకలన్ని
ఏర లేను పుప్పొడినీ, మరచిపోవకే!

## శ్రీ దువ్వూరి రామి రెడ్డి

### కవి

వేగుజామున వికసించు విరులయందు
రేకులెడలించు సంజపూ రెమ్మలందు
కావ్యమునబోలె బఠియింతు కౌతుకమున
ప్రకృతి సామ్రాజ్యపాలన పద్ధతులను.

చటులకల్లోలరసనల సాగరంబు
పవలురేయి వాలాపించు పాటలందు
అనితర గ్రాహ్య ధర్మంబులై చెలంగు
విశ్వసృష్టి ప్రకారముల్ వినుచునుందు.

శ్యామలాకాశ ఫలకమునందు తరళ
కాంతి వెదజల్లు తారకోత్కరము లొసర
శశ్వద్వైశాల్య బోధక విద్య నేర్పు
శర్వరీగర్భశాంతి యొజ్జగ విధింప.
గజురుతుంపర ముత్యాల కొనల నొకుదు
తరలు వెలయేటిపాటలో దాగియున్న
రాగతత్త్వంబు నామని రాత్రులందు
మాయుకోయిలకడ నేర్చికొందు వనుల.

స్వీయచరిత రహస్యంబు వ్రాయబడిన
హృదయపుస్తక పుటముల నుదయుతోడ
పకృతి సామ్రాజ్ఞి విప్పు ప్రభాతరాగ
రంజితంబైన పూర్వతీరంబు నందు.

## ప్రణయాహ్వానము

చెలియా, వెన్నెలబైల మంచుతడి బూచి పూవ తున్నట్టి పు
వ్వుల నెత్తావులు మోసిమోచి నిడియూర్పు ల్వావు నుద్యానకో
మల మందానిలపోతముల్ మనల సమ్మానింప వాతాయనం
బుల డాయుం జని ముద్దుగాగిలి సుఖంబుం గూర్చి సేవించెడిన్

చదలు పందిట వెన్నెల జాజితీవ
చుక్కలను పూలు పూచి రూపసుందరాంగి,
ప్రణయమోహన మైన యీప్రకృతి చెల్ల
సురభిలోచ్ఛ్వాస వీచుల సాగయు నూచు.
పరిసరోద్యానమున చూతవాటియందు
కలరవంబులు సల్పి పికద్వయంబు

నిస్తరంగసర స్సటు నెగడు రాత్రి
గర్భ నిశ్శబ్దతకును భంగంబు గొల్పు.

చంద్రికాముగ్ధ శర్వరీచ్ఛాయలందు
జీవలోకంబు సుషుప్తి జెందుచుండ
కవిమనంబును ప్రకృతియు కలయుచుండ
పోదమా కాంత, సెలయేటి పొదల దరికి!

పులుగులు గూళులం జెదరిపోయిన రెక్కల నొత్తి కొంచు గొం
తులను పరస్పరంబు బిగితో బెనవైచెడివేళ, నెప్పుడుం
దెలుపని హృద్రహస్యముల తిన్నగ వీనులవిందు సేయనా
చెలి, సెలయేటి సైకతము చేరుదమా, మనకేళియూతలన్!

జిలిబిలి కమ్మగానముల చేసెడి యా సెలయేటి యొడ్డునన్
పులకల విస్తరిల్లి నను బోడిమి జూచెదునీదుబుగ్గలన్
దోలకాడి సిగ్గుడాలు కడదోపని ముద్దుల గ్రుమ్మరించి యి
వ్వల మధురోక్తులం గడిగి వైచెద కోమలి, రమ్ము మెల్లగన్

## ఆగంతుకి

చాలు లజ్జామధుర వినయము !
ఏల యవగుంఠనము వైచెదు
పూలదండలు గట్టియున్ పొద
గీలు కొల్పక కేల జిదిపెదు
శోభినీ, అప్సరః కామినీ!

సందెవేళల బాలకేశులు
క్రింది మరలగ గాంచి కాంచి కు

రందబిందులు కన్నుదమ్ముల
జింద బోగితెదు ప్రకృతి చేష్టకు
కామినీ, సుందర గామినీ!

పలుకరించిన బలుక కేమో
పులుకు బులుకున జూచి చూపుల
కలువరించెదు లలిత హృదయా
విలకఠోర శ్వసనభారము
ఏలనే మౌనం బేలనే!

ఎపుడు మౌనవ్రతవ్రతుణ్వా
సపుదినంబులు వచ్చు కోమలి,
యెపుడు విరియునో మూది సందే
శపు నవీన రహస్యభావము!
పోలునే, చింతన చాలునే!

తేలివచ్చెడి కలవిధంబున
గాలియడుగుల సంగడింపక
రోల వచ్చితి వీ వసంత వి
నీల గగన చ్ఛాయ నొంటిగ
బలుకవే, భావము దెలుపవే!

చీకటులు బల మయ్యె, చుక్కల
రాకపోకల నేల తలచెదు?
నా కుటీరము నందు వెన్నెల
సోకి తమము నశింప దీపము
పెట్టవే, నామది మెట్టవే.

# ర జ ని

నిర్మలనీలఘనమున చుక్కలు
నిండె సజీవ వికాసములన్
మర్మవిపంచిక నీరవరజనీ
మానిని మీటెను మూర్ఛనలన్.
ప్రాంతకుటీర లతాద్రుమసౌధము
లస్ఫుట తారాకాంతిన్
వింతగ కరగాడినోయిక ఛాయా
క్రాంతములై కనుపట్టెన్
నిశ్చలశాంతిని నిఖిల జగతి సుఖ
నిశ్వాసము వెదలించున్
విశ్వల నిబిడ గభీరానందము
నిండి పొరలె లోకమునన్.
దైవిక కళకళ మూర్ఛితభావము
తారా శిశిరస్పర్శన్
మానస గగనమునందు విహంగము
మాదిరి సాగిరె ప్రబుద్ధంబై.
గోరీపైని ప్రదీపిక యట్టులు
కూర్చుంటివి నో నొంటరిగన్
సారెకు జాగ్రత్స్వప్నమునందు ప్ర
సక్తుడనై మరి మేల్కాంచున్.
అహాహా, నాకుది విశ్వము తోడ ల
యాన్వితమై నటియించున్
అహహా విశ్వము నాహృత్పాత్రిక
నానావరసమున లయ నొందున్.

అడవుల పూల పాన్పుపయి హాయిగ నిద్దుర పోయి, చీకటుల్
విడివడు వేళ మేలుకొని విచ్చిన మొగ్గల నవ్వు వాసనల్
మెడపయి జారు హార సుమలీల నా శిరము జూచబోవు సం
దడి నొకసారి యుగ్రతపమాచరించి లన్ శుభగిరి పాదమా!

నిలు వెంకటమూర్తి పైని వసనీకృతమూర్తిని విన్న విచ్చిన
పువ్వుల సెలయేటి కేళ లవి వ్రాయ వినిపించెడి దూరగానము వె
న్నెలలను క్రొత్త సువ్వ ... నా తెలి నవ్వులాడు యుగ
వెలుగుల రేకి కీర్తనల నే జపి చెదు ... మ్ముగనన్!

కౌముదీ, సువ్రసన్న మార్గములలోన
శాంతినిబిడమ్ము లగు విపినాంతరముల
సలిపియున్న సంచారంపు స్మృతుల తెల్ల
వడగు చల్లని నీ హృదయమ్ము నందు.

పూవులు పోగు చేసికొని, ... గుచ్చుకొనంగ చిట్టి వా
పోవుచునున్న నా హృదయమున్ నుడివి ముగ్గుగ, నీదు జీవ ...
కావరణపరిసక్తి గమనార్ధముగా ... నరించి మాయపై
జీవనమంగదల్పుము, దవీయములై పరువెత్తు తాపముల్.

నయనయుగమ్ము మూసికొనినాడ ననుం గొనిపోయి విచ్చు మ
ల్లియల సువాసనావళుల లీల మొనర్పుము; నీ తరంగ సం
చయములమీద నెత్తుకొని స్వర్గపువీధుల ద్రిప్పి రమ్ము; జా
లయి ప్రవహించు కాంతిసదనంబు దహాగాహ మొనర్పు మింపుగన్.

△

నీమహిమార్ణవంబున మునింగి యున్నఘనరుచిప్రవాళ ము
క్తా మణిరత్నఖండములు కొండలుగా సమీకరించి తెచ్చి పృ
థ్వీ మహితస్త్రులౌ పదశిఖల నెవ అలంకరింతు నీ
ప్రేమ నెఱుంగ లేని మతిచిత్తులు మోహితులై జపింపగన్.
నీకడకంటిచూపుల వనీస్థలిపై రచియించు ల్వాపూ
రేకులు సేకరించి మునుకేళ్ళ యుద్ధ మొనర్చసైనికా
నీకముమీద రాల్చ; నది నీనయనామృతము చెఱంగగా
లోక రణావని ప్రళయలీలలు మాని సుఖింతు రెల్లరున్.
నీయమృతపరివాహముల నింపిన తీయదనమ్ముతోడ చే
మో రొయుకరిందు ప్రౌఢపదముల్ పలికింపుము నామనోట కొం
పోయి భవాంబుధిన్ మునిగి పొక్కెడివారికి నీవిశాల శో
భాయుతనమ్ము చేరగ నుపాయము చెప్పెద నెల్లవేళలన్.

## అ తి థి

ఏశరదేవ్వరి పులకితాకాశవీధి
నెవరి దీవించునో జనయిత్రి నేను!
మునిమనస్సుల నర్తించు పుణ్యశీల
రేవిపినవాటికల నుదయించు నేను!
ఆ మెఱలాంచలముల పరిమళమున
భువనములు పదునాల్గును పులకరించె
సప్తపర్ణసుమావళీ సౌందర్యగంధ
బాంధవమ్మున నిఖిలదిగ్వధువు లట్లు.

ఈయుగాంతభూములయందు నెవరి నడిగి
తెలిసికొందును నాస్వప్న దేశమునకు
వెల్గునీడలు దిశ లెల్ల వెల్లివిరియ
నతిథిగా వచ్చి నట్టివృత్తాంత మంత ?

## సాయంతనము

రాగవతి యైన సంధ్యాపురంధ్రి యాన
దాసనమ్ముల చీరలు దాల్చి వేగ
పడమటి సముద్రతీరాల పసుపుచేలలు
చల్లుచున్నారు కుంకుమాక్షతలు నేడు.
కావిరంగులు వర్ధిల్లి తీవెసాగి
యఖిలదిక్కూలములను నిండార విరిసె;
విశ్వరూపసందర్శన విధము దోప
సంభ్రమించితి నిటు చిత్రసంధ్య గాంచి:
"అహహ! రమేరాణికై యీయుషాంత మెల్ల
పారబోసిన దివ్య బహూనమములు!
ఏనిఖిలరసమూర్తి యాహ్వానవార్త
విని, సముద్రుడు మ్రోయించు విజయభేరి ?
అఖిల దిక్శిఖరమ్ములయందు నుండి
చారుతర మయూఖ మందారతోరణమ్ము
విశ్వసంచారశీలము విడిచి నాదు
చిత్తము ప్రశాంతి జెంది స్వాయత్త మయ్యె.
ఏనిభృత నికుంజమ్ములలోన మ్రోగు
దివ్యమంజీరరవమొ ప్రతిధ్వనించె

నాహృదయకుంజవీధి; ప్రాణపథమందు
నిలిచె నుత్కంఠ యొకటి, యేపుణ్యఫలమొ!

మధురమైనసంధ్యారాగ మదిర గ్రోలి
సగము మూర్ఛిల్లె కన్ను; లస్తమయవేళ
చల్లగా సాగిపోయె; సంఫుల్లనీల
కాంతులం దోగి శర్వరీకాంత వచ్చె.

△

చారుకుసుమాళిచెంత నోషధులచెంత
కలవరించు నానాపరిమళములలోను
నిన్ను స్మరియింపగా జేయునెప్పు మధుర
గంధ మేదాక నున్నదో కానరాదు.

మంజులాలాపవిధిని శింజనీమ
రవళినీయు నానాస్వరగ్రామసంయు
నీహారకర్ణయనుంగారాంచికము జేరు
మార్గ మెరిగించు సుస్వరసర్గ మేదో?

నవనవోన్మేష మైనసానాత్మ్యమందు
తవిలి నాహృదయంబు స్వాస్థ్యంబు గనదు,
రాగవశత సంధ్యాసంబరమున జిక్కి
మినుకు మినుకను నక్షత్రమణివిధాన

నిఖిలలోకేశ్వరస్వామినీ! మదీయ
పూర్వపుణ్యాలతాంతమై పూయనున్న
నీయఖండతేజోమహనీయమూర్తి
శ్యామలము లగునాదు చేతోంచలములు.

△

కావేరి దేవేరి యై వచ్చె నేడు
తరు లతలార, పోదాము రా రమ్మ!
పూవులు పూయరే పూదీవెలార!
ఫలము లందీయరే ఫలతరులార!

ఆరతు లెత్తవే ఆరామదేవి!
పద్యాలు పాడవే ఉద్యానలక్ష్మి!
మొగలిపూపొదతోడ మొగ్గలు పెట్టి
జాజిమొగ్గలతోడ పూజలు సల్పి
గోరింటగుత్తులు తోరణాల్ కట్టి
పొగడపూవరలతోడ పొద్దు పుచ్చేమి
తరులతలార! పోదాము రారమ్మ!

పొలిమేరపొలములు పులకరింపంగ
దిక్కు లన్నిటిలోన దివుట దీపంగ
దేవత లందరు తేరి చూడంగ
కావేరి కరుణించి కదలి వచ్చెను
తరు లతలార, పోదాము రా రమ్మ!

పచ్చటి దారిలో పరుపగా నిల్చి
పాలవెల్లువ గట్టి పందిళ్ళు దీర్చి
పిలిచి కావేరిని పలుకరించేము
పాపకర్మము లెల్ల పారద్రోలేము
కావేరి దేవేరి యై వచ్చె నేడు
తరు లతలార, పోదాము రా రమ్మ!

## శ్రీ అధికార్ల సూర్యనారాయణ రావు

### పూల హారము

సహజమధురంబు లౌసరసభావములతో
కాంతిచంద్రికలతో కలిసికొని జానకీ
కంఠసీమను వ్రేలవే—హారమా,
కంఠసీమను వ్రేలవే!

దళము దళమున వలపు తళుకు సిగ్గులు తేర
పూవు పూవును కోర్కి కోనల చిందించి నన్ను
కాంతకౌగిట చేలవే—హారమా,
కాంతకౌగిట చేలవే!

నిను జూచి నీవిమ్మల ప్రియ పుష్పాల జూచి
మువ్వుం పువ్వెన్నెలలు నవ్వుచుండెడి మోము
పువ్వుకన్నుల జూడవే—హారమా,
పువ్వుకన్నుల జూడవే!

వలపుపొలను పొంగు చెలియచిత్తములోని
తలపు లన్నిటికి నా జలు జల్లు మరి రాలు
కలపుముద్దుల చెల్పవే—హారమా,
కలపుముద్దుల చెల్పవే!

సందెబంగరనీగ చిందులాడెడి లేత
తనువు పులకలు చెంద వనితమనసున ప్రణయము
పరిమళమ్ముల జల్లవే — హారమా,
పరిమళమ్ముల జల్లవే!

లలితమంజులగాన కలిత రాగమాలతో
పిలిచి యాలింపగా చెలిచెంత తోటమున నాదు
చింత లన్నియు జెప్పవే — హారమా,
చింత లన్నియు జెప్పవే!

తలపు దెలుపులు విడక కలపుబాలుపులు విడక
అనుదినమ్ము పవిత్ర ప్రణయ గీతిక పాడి
మనసు మనసున గలుపవే — హారమా,
మనసు మనసున గలుపవే!

ప్రేలవే చక్కగా ప్రేలవే ముద్దుగా
ప్రేలవే వలపుటుయ్యాలలో హాయిగా
బాలతలపుల ప్రేలవే — హారమా!
బాలతలపుల ప్రేలవే!

## నలుపైన నేమొ!

చక్కదానవే జానకి నీవు
నల్లనివానికే యిల్లాలివౌట.
వలపు పల్కినవాడు నలుపైన నేమొ
కలిమిచూపులవాడు నలుపైన నేమొ
నామది గొనువాడు నలుపైన నేమొ
నా బాలకృష్ణుండు నలుపైన నేమొ!
నా కాంతు ముద్దాడ నలు పంట దమ్మ!
నా నాథు ప్రేమింప నలు పంట దమ్మ!
నా పతి సఖ్యంగ నలు పంట దమ్మ!
నా బాలకృష్ణుండు నలుపైన నేమొ!

## మహోదయము

వరలక్ష్మి వలచేటి వైకుంఠు డమ్మ!
సీతమ్మ చేపట్టు శ్రీరాము డమ్మ!
గోపికల్ కొలిచేటి గోపాలు డమ్మ!
నాబాలకృష్ణుండు వలు పైన నేమి!

## జానకి చూపు

చిరవియోగానలంబున చిత్త మెరియ
కనక కనక జానకి నన్ను గాంచి నపుడు
నాటుకొనిన దుఃఖముపైని నవ్యహర్ష
వీచికామాలికలు దండు పొడలు చుండ
ఎండ వానలు జతగూడి యుండునట్లు
చీకటియు వెన్నెలయు చెల్మి చేయునట్లు
కనుగొనల బాష్పకణములు కారుచుండ
తొగరుబెదవుల చిరునవ్వు తోచె సతికి.

## వలపు పాటలు

తెలియని ప్రేమమే బలమైన దంచు
పులుగు లాకాశాన లలితముగ బాడె.

కనరాని ప్రేమమే ఘనమైన దంచు
ఆకులలో గాలి హాయిగా పాడె.

పలుకని ప్రేమమే పావన మంచు
చల్లగా మదిలోన జానకి పాడె.

## శ్రీ అధికార్ల సూర్యనారాయణ రావు

# ప్రేమ యాత్ర

కాశ్యపిని రెండుకొండలు కలిసి పొంగి
ఏక శిఖరమై నింగివీధి కెత్తుకొనులు,
వేరువేఱుగ జన్మించి యేఱు లై
వాహినిగ మారి జలధికై పొంగుటెట్లు,
తోయదద్వయ మొండొంటితోడ గూడి
ఆకసపుజాడలనె మాయు మైత్రీరీతి,
అగ్నికణములు మన ప్రణయములు రెండు
కలగి యేకాగ్నియై కొంత గాలిపి కాలిపి
చెడుల దహించి ప్రపంచలాతీత సంత
తాగ్ని సర్వేశుతో నైక్య మౌను చెలియ!

## శ్రీ కొడవగంటి సుబ్బయ్య

# కాలగతి

ఏ మిది తుమ్మెదా, ఎచటి కేగుచునుంటివి త్రోవ దప్పి ఆ
కామవిలాసవీథుల విహారము మానితి వేల చెపు? నీ
కోమలరావముల్ శ్రుతులకున్ వినరా వది యేమి? చంపక
ద్దామమరందవాహిని దిగ ద్రావి తరించెదె క్షుత్పిపాసలన్?
బాలరసాలమా, లలితపల్లవపాళి భుజించి కోకిలం
బేలొక మన్నువొలె మఱయింపవు దిక్కుల ప్రేమగీతికల్.
ర్వాలుదునుండె నివియలు గానులుగా, శుక మొక్క–టొయ్యనా
ప్రాలదు నీదుశాఖల, ఆరాధన మన్నదె దాపరించెనో ?

పువ్వుదీవెల్ మెయినిండ జొట్టెదు, హిమాంబుల్ రాల్చు నేత్రంబులం
బవనవ్యాకృతి నుత్తరీయము తొలంగంజేసి శోషింతు, హా
హా విలోలాక్షుల నుంతు వర్ధిల్లన, నేలా యిట్టివ్యాలోలముల్ ?
జవరాలా, సుఖియింపు సాంద్ర మహజ్జ్యోత్స్నాస్నిగ్ధపూరంబులన్ !

## మేలుకొలుపు

నీడములు వీడి కలకల నిస్వనముల
బాడుచున్నది మేతకై పక్షికులము,
కొక్కరోకోయటంచు కుక్కుటము కూసె,
ఇంక నిద్దుర మేలుకో వేల విప్ర !

ప్రాగ్దిశానలపర్వతాగ్రమున గ్రమ్మ
ధూమసంకీర్ణపావకోద్ధూతశిఖలు
తర్పణాదిక నిరతులై తరలినారు
తోడిపారులు, శయ్యను వీడ వేల ?

చలిదిమూటలు భుజదండముల దవిల్చి
వృషభగళముల సీరముల్ వ్రేగు వరచి
పోవుచున్నారు కృషికులు పొలములకును,
బాపడా, మోము ముసు గింక బాపరాదె !

ప్రాతరనిలతరంగ సంపదల దోగి
పారవశ్యము నొందితో బ్రాహ్మణుండ !
అరచుచున్నవి లేగలంబా యటంచు
పాలు పితికెడి వేళాయె మేలుకొనుమా.

ఖరకరుం డిదె స్వర్ణగగనమునుండి
స్వర్ణరోచిర్మయూఖముల్ పరపదొడగె.
చిన్నమాతురు భారతి చేయి పట్టి
లేపుచున్నది, నిద్దుర చాలింపు మయ్య !

# శ్రీ పెద్దిభట్ల రామచంద్ర రావు

## ముఖాంభోజము

దివ్యమోహనలలిత సందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
నిశ్చలం బయ్యె నామది నిబిడరక్తి
ప్రియునిదర్శన మబ్బిన ప్రియవిధాన !

దివ్యమోహనలలిత సందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
పులకరించెను నామేను కలలిసగుగ
చినుకు నిలిచిన చైత్రపుష్పపూలె !

దివ్యమోహనలలితసందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
హృదయముప్పొంగిపోయె సమ్మోదముతోడ
పూర్ణిమానిశి వార్ధి యుప్పొంగుపగిది !

దివ్యమోహనలలితసందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
రుచ్యరాగామృతరసమ్ము గ్రోలినాను
కాంక్ష పూదేనె గ్రోలుభృంగంబుకరణి !

## నౌక

ఎంతకాలము మోహాబ్ధి నీదగలను?
అంతుపొంతును లేని యీయబ్ధియందు
తీవ్రయాతనచే కాళ్ళు తేలిపోయె:
నన్ను దరి జేర్పవేమి నానౌక ఘనుడు!

ఎంతకాలము మోహాబ్ధి నీదగలను?
సమాజబలమును గూర్చు విక్రాంతి లేమి
పరవశవృత్తిని పూనిరి పలువురయ్యొ:
నన్ను దరి జేర్చ వేమి నానౌక యగుచు!

ఎంతకాలము మోహాబ్ధి నీదగలను?
దుర్భరార్తిని పూర్తిగా తూలిపోయి
అవయవసమూహ మెంతయు నదరిపోచ్చె:
నన్ను దరిజేర్చ వేమి నానౌక యగుచు?

ఎంతకాలము మోహాబ్ధి నీదగలను?
నీదుచియవ్వ్యతరగల [illegible]
ఇంతకాలము నిలిచితి వి[illegible]గాని:
నన్ను దరి జేర్చ వేమి నానౌక యగుచు!

## రవీంద్ర నిర్యాణము

అస్తమించెను రవికవి యస్తమించె:
లోకబాంధవు నిర్యాణలోపమునను
జగతి యార్చినయూష్పలసమునను మరొక్క,
కాళరాత్రిని పూర్ణిమ కౌగిలించె!

ఆత్మవికసన మొనరించు నట్టిగమన
మరపి రసభావబంధురం బైనమునక?
విశ్వమోహనగానమ్ము విని దినాను:
వేణువుం దాల్చు నీపాటి వెన్ను డేమొ
మానవాభ్యుదయమ్ముకై పూని యొకడె!
విశ్వభారతి నామకవిమలభూమి

గురుకులమ్ము సంస్థాపించి ధరణి కెల్ల
ఉజ్జ్వలంబుగ జూపి మెప్పొందినాడు.
అష్టమీ దినరవి ప్రభను తరించు
సహజరుచితోడ ప్రాభాతసమయమందు
భువన మంగళము వెల్గును బోధతోడ
సకలలోక కల్యాణమ్ము సంతరించు.

## శ్రీ పెద్దిభట్ల పూర్ణ శర్మ

### మాధురి

ఫలసుధాంబు ధురీణ గోస్తని పానకమున
పాడును శకుంత మొకటి కొమ్మపై ఘణితి.
సుమసుగంధంబున రసస్రవంతి [illegible]
యుండె ధ్యుంకారమున నళి స్వానమునను.
కానరాగాన వేల్ దీపు గొల్లలుంచు
గోపయువతుల మాధురి గూర్చుచుండె
ప్రణయరాగము నిరతము పొంద సుకవి
దాని కొనగూర్చుచుండె నత్యంత [illegible].

△

ప్రేయసీ, కంట తడి నీవు పెట్టునెడల
మోము విన్నదనంబును బొందునెడల
ఇచ్చ యుండదు చేయుట కేది నాకు,
ప్రకృతి యంతయు ఘోరాంధ్య బంధురంబు !

నా మనోరంజనీ, విను నీ ముఖమ్ము
స్మిత మధుర భావములు వర్షించుచున్న
అలలపై కేలియాడెడి హంసరీతి
నా మనం బోలలాడు నానందజలధి!

## కర్ణధారుడు

కర్ణధారుండు చుక్కాని చేపట్టి
నడపుచుండెను నావ నమ్రశ్రద్ధతోడ
నీహారమున నుండి నేత్రయుగ్మమునకు
కానగావచ్చు దూరాన దీపంబు.

జలధి హోర్మనుచు ఘోషను పెట్టుచున్న
చలియింప దతని నిశ్చలదృష్టి యేమి!
తుంగభంగములపై దుముకుచున్న
చలియింప దతని నిశ్చలదృష్టి యేమి!

ఎదురుగాలి రయ్యాని వీచుచున్న
చలియింప దతని నిశ్చలదృష్టి యేమి!
అతని చూడ్కులు నిల్చె నాదీపముందె
ఒక్కప్రక్కకు త్రిప్పె చుక్కాని యతడు.

అలలపై జర్రున బరుగెత్తె పడవ,
నావలో వారికి నష్టంబు లేదు.
నావ కంతకుమున్నె నష్టంబు లేదు
భద్రమ్ముగా నోడ యొడ్డుకు జేరె!

# ఆత్మసమర్పణము

ప్రణయ సంధానవీయ ప్రేమపద్మములను
బాగు హృదయంబు బంధించినాను నాథ!
నా సమస్తము నీదర్శనార్థ మొసగి
వేణుగాన విశారదా, వేడుదాన!

మున్ను కలరెందరో నాకు ముఖ్యులనుచు
తలచియుంటిని గాని యీ తరుణమందు
ఎవ్వరికి గాకపోతి నీకె గ్రహించు
వేణుగాన విశారదా, వేడుదాన!

గోకులమునందు నా బంధుకోటి యెల్ల
మూరురాలినిగా జేసి నారు నన్ను.
హృదయవేదన నార్పలో నుంచి నాథ,
వచ్చితిని చేర నీ పాదవనజ యుగళి!

నాకు సర్వమ్ము నీ వని నమ్మియుంటి,
అంతటను నీదు సౌందర్య మరయుచుంటి,
న్యాయమని యేది తోచిన నది యొనర్చి,
తుదకట, పాపమ్మని యాన తీయుకుమా నాథ!
వేణుగాన విశారదా, వేడుదాన!
నా సమస్తము నీదర్శనార్థ మొసగి,
ఒక్కనిముసమ్ము నిను జూడకున్న నాథ,
ప్రాణములు స్థానములనుండి పట్టు వదలు!

యానమాన చారి మస్తక తాళి నొదిగి
పొంది చూచుచు లయించిపోయినాను
అప్పు డీశ్వర్యమే నిత్యయాత్ర నాగి
శ్రవణమ్ముల మూసికొనినది, రాక రాక
నాగశిరమః పథమ్మున రేగి రేగి
గాదనోచ్ఛలితోచ్ఛ్రగీతా దురంత
దుర్నిశార్పులు వెడలి రాగా........ ...

o

నా హృదయమందు విశ్వవీణాగళమ్ము
భోంభోరున ఈనాడు మ్రోత వెట్టు ;
దశదిశాతంత్రులు లోకైక సుధాశ్రుతిని
నంగి మ్రక్కుల మెట్లపై వంగి వంగి
నిలిచి నిలిచి నృత్యోత్సవమ్ముల చలించు.

వెలుగులో, యమృతాలో, తావులో నా సేవ
కురియు జడులు జడులు గాగ, పొరలిపారు
కాలువలు గాగ, పూర్ణకలోలములుగ ;
కలదు నా లోన క్షీరసాగరము నేడు !

దారి దొరకని నాగశద్యాగసీమ
తరగమాస్త్రాల పిలుపులతొందర విదల్చు !

## శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి

మోహమతేని కంఠ లోకాంతీయదనా!
ఆలపించు పాంచజన్యశంఖనిధుల!

○

ఉదిత యౌవన వేళ నా నాటి తొలి నిదుర
పండెను, ప్రభాత మయ్యెడి: అంగుదారి
లేదు, మిణుగురు లేరులు కానరావు, దోవ
దొంచి ముందిగితె నే పూల మాలలంట.

నాటి నిశీథనీలగగన స్థాయికయుం గను మోహ మేఘపుం
గాటుక కాంతలింతల బెడంగి మనోజ్ఞ ప్రద్రావ్వ నీ
నేటికి తొయ్యిలి గిలి తరళేక్షణ, నూతన యౌవనోత్కపుం
జాటున మ్రుక్కుడీదు గని నా వసురాగ మోము చిత్రగాన్.

నీ కనుచూపు నీలికుటిల నీడలు నాయెద నిల్వలేదు వే
రాకలి గొన్న నా బ్రతుకునందు స్మృతీయ మనోజ్ఞ హాస భా
ఖాకమునియు కాంతిసుధ కొల్వులు కట్టగ లేదు, కాని యే
మో కలగన్ గునన్ము పలపుందమకమ్ము నిం దలంచితన్!

ఎవని త్యాగి యా వరా స్మృతి శాలిపా కోటి యావిరాద మూగ
యవని నాలెనో, అనలమై దహించు విరహ బాధ డి
ల్లవడెనో, నీ మనోజ్ఞ మధుర స్నిగ్ధ కంఠము, శారుచి ద్యునే
సవి గళ మెత్తి పాడుటకు జాలని సోనవిధాన ప్రేయసీ!

○

సవసవ వసంత సాగర నాట్యమ్ములా!
భవదమృతలావణ్య వరణ విలసనములా!
మెరపులై పిలుపులై మెరసినవి! పలికినవి!

దిశలబడి పరుగిడినా కీకరంధ్ర బుద్బుదులో!
తుహినాశ్రువులలో మురుగనిపరాళ్ళలో!
కొడినై జాడనై! వెరచితిని! పగిలితిని!

నా బ్రతుకు నేను నందనచైత్రవన పథానో!
ప్రాథారిగగన కాంతిప్రాంగణం లోనో
నా బొంగుజీవమా! మగత విడు తేజమా!

నడిక నడుగనిగోః ఎగిరి యొంటినితాని,
కలుసిమునో లేక కలతపడు నోయుగము,
పాన్నై పత్రాన్నై అలన్నై పోయిన్నై,
దెసదెసల మిణుగిణిగో దివ్యపథ ఘంటలో!

కవిలు వేకువకనుల నిదుర చెదరేవేళ,
నాయువిత్తితారకయు మబ్బులకలయావేళ,
అలము స్వప్నము లోకములు ఏకమౌవేళ,
కురిసిన నాజీర్ణజీవితప్రాంగణద్వార మూవేళ.......
ఓ వసంతవిలాస మాధుర్యమా!
ఓ యామినీ లోల శృంగారలావణ్యమా!

నేను నాజీవితముకూడ నిర్జరాంగ
నా దరస్మిత మయి పల్లవించాలి ప్రాణి!
పిలుదు నిదురలో కాంతిపెన్నిధులకు!
పరస్తు నా హృదయము చరాచరములకును!

O

కలవరపు బ్రతుకులో కనువిచ్చువెన్నెలకే
కాలానలం బైన గతి యేమి!

 

ఏరు పేదరెల్లులో నిదురించు వేళయందు
కల్లోలమే మైన గతి యేమిరా!

వలువ తెమ్మరజాలి తలచిత్తుడే కాని
పూలతీవెలకు కిదుమతకౌగిలి యెలా!
ఆగదమ్మో కాని పూగ వేణువుగొంతు
ప్రాణాన్ని హృదయమ్ము తోగిల్లువగ చేసి!

ఏమరని స్వప్నాలకదలికే బరువైన
కలలెల్ల కనువిప్పి కొల్చునాగతి యేమి!
బ్రతుకులో భావాలపరిమళమే బరువైన
భావాలె పంచుమై బ్రతుకునాగతి యేమి!

చివురాకు తెరలనే చిన్నవోవను కాద,
విరజాజి మొగ్గ నే విరియుచుంటూ చేసా!
చదిలేటినీలాలరుఘురులలో తారయా!
పలికింప నేర్చునా? నవయింప నేర్చునా?

మ హో ద య ము

# శ్రీ చామర్తి రాజశేఖరరావు

## పాంచాలీ సాంత్వనము

(విదురుని వాక్యములు)

కృష్ణా! దుష్టదుశ్శాసనుండు వదగా నీ నాయకుల్ భీరువుల్
ప్రాకూలై గని యుండి రెట్టి, కాలపరిపక్వంబైన యందాక భా
రతసామ్రాజ్య మహాభిలాష దీంచెన్ రాదమ్మ, ముఖ్యాన వా
కగ్వై రి చనటమ్ము యుద్ధమున భీర్ష్యంబులన్ ద్రౌపదీ!

ధరణీసుందరి కాని యెందరిగనో ధర్మప్రభావంబు, ఏ
గరికిం గాదనొ భీమువుస్వబాహుబలదర్పంబు, మా లోకభీ
కరమౌ యెప్పుడు నాటియా విజయశౌర్యాభావ మేమయ్యెనో
తమ్మె, ద్రోణు కర్ణ, కృప మహాస్త్రం భార్గ్యభూమిస్థలిన్

తనుదోయిన్ జడినా [illegible] పెంపారె, ఈ
మన పాంచాలి కుమారులౌ భవముచే శోకించె, జృంభించె దు
ర్జనకోటుద్గమ్ము, గోక్షుభాకమ్ముల పరిత్రాణార్థమై ధారుణిం
జనియించెంగలవాడ నన్న మా కృష్ణస్వామి రాడాయెనే.

ఏనేతం దుర్మార్గులై ధృతరాష్ట్రులన్నిన్ను సాధ్వీమణీ
గాసిం బెట్టిరి ధార్తరాష్ట్రులకటా, కాలంబు దాపస్య్యా,
దానోవన్ దిన నాడి నాగ్యమహిళాభాగ్యంబు పాటించి శ్రే
యః సంపాదన గల్పి యౌనో వే నీమానసోద్యోగమ్ముల్!

## విశ్వమూర్తి

భాను డుదయించు నుదయపర్వతము నందు
చదలఁ గ్రుమ్మెడు సంజకెంజాయలందు
మలయ సుకుమారమలయానిలములందు
కాముగ వహించు [illegible] భాగమునందు

తనరి యుండిన ప్రకృతి చైతన్యశోభ
తలపునకు దెచ్చు నొక మహత్త్వంపుఁబ్రతిభ.
అతిసమున్నతభయదపర్వతచయంబు
నీలనీరంధ్రకాదంబినీగణంబు
సతతకల్లోలవీచికాసాగరంబు
గాఢతమసావృతకరాళకాళరాత్రి
విస్మయభయాలు గొల్పు న వ్విశ్వరూప
మెట్టిదో, యామహామూర్తి యెవని కృతక!
పూర్ణిమాచంద్రచంద్రికాపూర మైన
శారదమనోజ్ఞ యామినీసమయమందు
చలువరాయని యమృతంబు జాలువార
మినుకుమినుకను తారకాగణమునందు
ప్రతిఫలించు తుషారనీరములు మెరయ
హృదయిలో నిల్చు నామహామహు డెవండో!
తరులు వికసించు నవవసంతముల లోన
తావి వెదజల్లు కుసుమబృందముల లోన
మించి యిగురించు గున్నమామిళ్ళ లోన
తనరు మహనీయ ప్రకృతిచైతన్యకళలు
ఎవని తేజఃకణమ్ములో యెవ్వ డెరుగు!

## ప్రతీక్ష

క్రీవల నున్న పోగలకరేకు ల కోమలకాంతు లీన, పూ
దీవలతూగుటుయ్యాలల తేటులు తేనియసోన లాన, క్రొం
దావులు చూరలాడు యమునా నికటామయపుణ్యభూమి బృం
దావనరమ్యవీధు లిది నందకుమార, అనుగ్రహింపవే!

ఎచ్చం మల్లెపూలపొదరిండ్లను దాగురుమూత లాడితో,
ఎచ్చట చిన్నముద్దలను నేర్పడ దొంగిలి మ్రింగినాడవో,
ఎచ్చట చెట్లనీడలను నింపుగ పిల్లనగ్రోవి నూదితో,
అచ్చోటు జూసి పోయితివో, అల్గితివో మనోరమ్యసీమపై?

పచ్చికబీళ్లపై విరియబూచిన తెల్లనిపూలగుత్తులం
దచ్చపునీటిబిందువుల యందము వెన్నెల జిందులాడగా
పచ్చనిరత్నకంబళముభ్రాంతి నిసర్గమనోహరంబు నై
విచ్చలు నిప్పటిల్లు వన మియ్యది గోపకుమార, రాగదే!

తీయనిపాలు త్రావితివి తేపకు తేపకు గొల్లబోంట్లకుం
దీయనిముద్దొసంగితివి తీయనిమావి యిగుళ్ళ యానన
చ్ఛాయల విశ్రమించితివి చల్దులబువ్వము లారగించి కం
దోయి ఫలింప నాట్య మొనరించితి, నాటను చెల్లిపోయెనే!

చూతము రార నందు డొకసుందర బాలుని వెంట దెచ్చెనో
రాత్రివేళ నిండుయమునానది క్రేవల ద్రోవ యిచ్చెనో
పూతన వచ్చెనో నిదుర బోవుము నన్న యశోదప్రక్కలో
చేతమజాతు డైన నిదురించెనో చూతము రార గోపకుల్!

కంసునివంటిరక్కసులు గాదిలిబిడ్డల గోయ నెంతురో
పాంసనులై, పవిత్ర ముగుబ్రాహ్మణజాతి బరాభవింతురో
హింస యొనర్తురో, బలుల నిత్తురొ మందలలో నిక్రేపులన్,
ధ్వంస మొనర్తురో మెరుగుబంగరుచాయల పంటపైరులన్?

ఎందక వాన కోర్చి పలవించెడుమందల నాదరించుటో
మందువిసంపుమ్మ్రదుగుమాటున దాగిన నాగుబాముపై
తాండవ మాడుటో మరల రాత్రిని ధర్మము నుద్ధరించుటో
చండతవానలం బడచి పాయుటో, కాక యిటుండ పాడియే!

ఆయమునానదీ పరిసరాగతమందసమీరవార చే
చాయల బోయెనో దశదిశావృతతుంగతరంగమాలికా
తోయకణంబు లేకపు దూరములై పరతెంచుచున్నవో
మాయురె, రవ్యరత్నచయ మంతయు కృష్ణునివెంట నంటెనే!
ఆయువుపట్లు తూలినటు లశ్రులు గార్చిరి గొల్లవారు, లే
బ్రాయులు నన్నపానములు బాసి తపించిరి జాలి పుట్ట నం
బా యని మోర లెత్తుకొని యావులు దూడలు నంగలార్చె, కృ
ష్ణా, యికనైన గాని కరుణామతివై ప్రభవింప నొల్లవో!

## శ్రీ కోపల్లె శివ కామేశ్వర రావు

## విరషాము

సంపెగబంగరుం గరువు పాచిన నీమెయిచాయ వచ్చునో
చెంపకు చేరెడై కనులు సిగ్గులరియ్యగనాలు నేర్చు నీ
వంపగుభ్రూలతల్ నుదుటిపై నటియింపగ నేర్చ చంద్రబిం
బంపురసంపుబూత జిగిబారినబాల మొకవింత గొల్పెడిన్.
తపము చేసెడిబుద్ధి నేత్రములు మూయ
కన్నులకు గట్టినటు లీవె కానిపింతు,
కన్నులను విచ్చినను నీవె కానిపింతు,
వలల, సర్వంబు నాకు నీ వైతి విభుడ!
నీయనురాగరూప రసనిమ్నగ జేరితి, దప్పిగొంటి, నా
దోయిలి సాచితిన్ జలము దోయిలి కందగ నిమ్ము నిన్ను నే
ధ్యేయముగా స్మరించెదను తిన్నని నవ్వొకయింత నావయిన్
వేయుము నన్నొకింత కను విచ్చి కనుంగొనరాదె కామినీ!

నీయాలాపముతోడ కన్మొగిడగా నీహస్తసంస్పర్శమై
కాయం బెల్లను వాడు ఝల్లుమనగా కన్విప్పి నిం గాంచుచున్
మాయం బౌదువు కోరి యందనగు సామ్రాజ్యంబు చేసాడి యా
కా యజ్ఞంబును చేయువానిపగిదిన్ శ్యామా, నిశల్ పుచ్చెదన్
ఉవిదా, నాదయి కోరుముల్ కలవొ లేవో గాని నీ కార్ద్రమూ
ర్తివి నీ విప్పుడు నామనస్సునను తంత్రీహస్తవై రాగముల్
దని కొట్టింపగ జూచుచుందు, వికచచ్ఛాయావ్యక్తసాక్షన్నో
ద్భవ దుర్వేలతరంగసంపతన విభ్రాంతిభ్రమన్ దోగుచున్ !

# పునర్దాంపత్యము

## కవి

పూవులు బుట్ట కెత్తితివి పోయిన మొత్తములై భ్రమాంబువుల్
తీవర మర్వ్యో, ముంగురులు తీటకనుంగవ నానరించె, నిం
కో వికసద్వయస్విని, మధూదయవేళల యందు తీవ్రబా
ధా విని పాతసౌఖ్య మగుత్యకుసుమాపచయమ్ము లేటికో !
కోసినపూవు లన్ని పతికోమలముల్ మధులిట్సదాహతిన్
మాసినవైన గావు, పవమానుడు లాలనచేసి పెంపగా
ఖావిలి పిన్నతప్పుల కుశానవలం గురియించుచుండి, వి
వ్యోనుకుమార యౌవనసుభోదయ చంచలదృగ్వతీ, సతీ !
త్రుంచినపూల జూడక యథోమతివై ముసుముందు మంచిపూ
వంచు సతిత్వరం బెనెద, పాగతి వానివిలాసహాసవల్
గాంచెదు, నీవ పేదగనె కోమలతారహితంబు లౌనొ, యూ
హించుట నీమనోరథ మెు నిర్ఘణయౌవనభాగ్యభాగినీ !

## వాణి

ఓరసనీరదాత్మజ, యేవో చిరలౌకికకార్యకాముఁవై
యూరక యాలపింతు, వినవో కనవో కదె యస్మదీయచే
తోరమణీయభంగులు, సుదూరము లయ్యెనొ జ్ఞానచక్షువుల్ !
నీరవగానసుందర మనీషితకం బెడబాసినాడవో !

తారలపుంగవుంగిటు లనాకిత మెవ్వని కంఠసీమనై,
పూవుల ప్రోవులై కొరయుచో యతఁడే తెలియంగనోపు న
న్నో నిచలన్మనఃపథుఁడ, యిమ్మురళికమ్మన నున్ననిన్ను నీ
పూవుల కప్పుజెప్పితిని, పోయెద నవ్విడుచో వహాళనై !

త్రుంచుట నాయభీప్సితము, త్రుంచినపూవుల నేలపాలు గా
మించువాళాను లుందురు ! నవీనపరీమళమాధురీఝరీ
ప్రాంచితమైనయీసుమచయంబు జరామరణంబు లేని దే
మంచు తలంచితో, తెలియనైతివి నాథ, మదీయతత్త్వముల్ !

నీయుపగూహనం బొకటి నిష్కసహస్రసమంచు నువ్వు నీ
కో యువ, కన్నకూతులమహోజ్జ్వలశోభల జూచుకంటె నే
రే యితరంబు లేల ! తనయిష్టసమృద్ధికి పాటపాడదే
కోయిల ? భోగభాగ్యముల గోరిరె కూతుల గాంత్రె దంపతుల్.

ఈమధుమాసయామముల నీవువుదోట రహోవృతాత్మ ని
చ్చో మధురార్ద్రగానసుఖసౌరభ మిచ్చెదు పూల గోయఁగా
నామది కేద్గ యయ్యె, నిక నాచెయి నీచెయి గల్పిపోద మా
రామములోని కోయిలవిరాముడ, నన్ను గవుంగిలింపరా !

## శాంతి దేవి

హృదయప్రమదావనాతిథీ,
సదయా, దుఃఖకళత్ర మైన నా
మదియందు వసింప రమ్ము, ని
న్నిదె ప్రార్థించెదువాడ శాంతమా !

మలయానిలు కౌఁగిలింతలన్
వలపుల్ కొంచెడిపాదపమ్ములన్
మెలగ న్వలచేల నీవు ? విం
తలంపో నీదువిధమ్ము లారయన్.

చిరునవ్వులపూలగుత్తులన్
గురువంగా నిను గోరుబిడ్డలన్
విరసంబుగ జూతు తల్లి ? విం
గరుణాసింధువుగా దలంపరే !

తననీరము రాళ్లగట్లపై
జని మాధుర్యము జాలువారగా
ధ్వని సేయుఝరీకలంబులన్
వినవేలా ? యొకమారు పల్కుమా !

భయదాకృతి బొల్చునాతమో
మయరాత్రిన్ స్మయమానదృక్కులన్
వియదంబ రగింతు వేల ? నీ
పయనంపుంగతి బల్కు కాంతమా !

జననీ, కరుణింపు మంచు నే
నిను నత్యంతము నెమ్మి వేడ్కగా
నను గాదని యింక నెవ్వనిం
గనెదో నా కెరుగంగ జెప్పుమా !

నను దుస్తరచింత ముంచి, ను
న్మన మాందోళనఁ బొందుచుండగా
నిను పిలిచి నంచు పల్కుచుం
డనగా నీ కిది న్యాయ్య కాంతమా !

పరమాత్మను పోలు ప్రాభవా
గుణకామాదులకున్ వశుండవగా,

సరి లే డోకదుఁగా! మదీయహృ
త్సరసీజంబున తావు గాంచుమా!
భవదీయపథంబు దెల్పఁగా
నవు తా దన్ పలు కాడకుండ, ని
న్నవలీల గ్రహింతు, నంత నా
కగు భాగ్యోదయ మమ్మ శాంతమా!

## దయితా హృదయము

పొలయులుకఁగ సరాగస్మృతుల్ కడకంట నిశాతకాంతి రే
ఖలు ప్రసరింప, నెయ్యమును కోదనుచేఁ దిగదార్చునో, సము
జ్జ్వలముల నయ్యె తాపలవసంగతి చేచునో, లేల చీకటుల్
తొలఁగఁగ ప్రేమరత్నము వెలుంగఁగ దో సౌఖ్యము నిట్టు దెల్పుచున్.
అతివతలంపులో తెలుసునట్టి కొలందికి మీరె గాని నీ
కత చెవి సోక నశ్రువులు గ్రమ్మ, చలింపక యుట్టె నిల్చి, యూ
నత మయి తెల్లబారువదనంబు చెమర్ప, సరోషభుగ్న వా
క్చతురిమ కంపితాధరనిషణ్ణము గా భ్రుకుటిన్ వెలార్చెడున్.
ఎవ యభిమానజృంభణమహిష్ఠమయైన సుఖాభిలాషలం
బొదలదో, కోపముద్ర విముఖుం గనసప్పటికూనలబ్ధకే
లుదితసుఖోపగూహనల యొప్పమి బుట్టున రోయు దునేని, నె
మ్మది దలపోయు కయ్యో! కసుమాలపు కోకలపూవు నొంచెదే!
వనిత యదేమొ యింత యగు, కట్టిబయల్ కనుశెప్ప వాల్పకే
కనికని సుంత రోరగ ముఖంబు మలంచి యాలంతినవ్వనన్
కనులు సగంబు మూతపడగా పెదవుల్ కొనసాగు మొగ్గయై
తనరెడునంతల్లో నలపతన్ పెదవో మిడుచున్ గొణంగెనుఁగా!

## శ్రీ కొడాలి ఆంజనేయులు

### ప్రేమ లేఖ

ప్రణయపరిమళ శారదరాత్రు లెన్నొ
నిరుపయోగమ్ము లయ్యెనో యెఱుఁగఁగలవె?
వేడికాటుక కన్నీట వాడువడిన
అడవిపువ్వుల సెజ్జల నడిగి చూడు.
పాలిపోయిన చెక్కిళ్ళజాలి యెల్ల
నిదుర యెఱుగని కన్నులమదుగు లెల్ల
వలపునిట్టూర్పు సెగల కమలిగినట్టి
తొలిమొగిలిరేకు లేఖయే తెలియజెప్పు.

వాలుజూపుల పన్నీరుపూలు రువ్వి
నొవ్వ జేసితి నేమొ, నీజవ్వనమ్ము.
వెన్నకన్నను చివురులకన్న గూడ
మృదుల మైనట్టి హృదయ మర్పింతు నీకు.
విరహ చింతాభరమ్మున వేగివేగి
మేను విడిచెదనేమో సుమా! త్వదీయ
ప్రణయముక్తాశుక్తిమాలల ప్రతిఫలింప
అంకితము సేతు నీయమృతాక్షరములు.

### కవితా గానము

౧

కాశీరత్నం పూచేచోట
కంచెలిద్రాక్షలు పాకేచోట

కొండకోనలో గంగాజలములు
మిలమిల లాడుచు మెరసేవేళ
కలకల పాడవె కవితాకన్య !

౨

పసిడియినుకలా పరిచేచోట
దేవకన్నెలా తిరిగేచోట
పచ్చరాలపై కిన్నరసానులు
తీయరాగములు తీసేవేళ
కంఠము కలపవె కవితాకన్య !

౩

పారిజాతములు వలచేవేళ
అప్సరోంగనలు ఆడేవేళ
చింతారత్నపు తరళపునిగ్గులు
పగడపునందెలు నిగుడేచోట
గానము చేయవె కవితాకన్య !

## జవరాలా !

౧

మబ్బులకెరటాలు మలచు మిన్నేట
తొలిపూపజాబిల్లి దోనె వేయించి
మంచిగంధపుకొండ మలకవాగులకు
రావింతునే నిన్ను లావణ్యరాశీ !

౨

నటియు నర్తుడు కేళిపదలమార్గముల
ఇంద్రధనుస్సులో నెక్కించి వేగ

కవిరాజుతలపుల గాలిమేడలకు
పిలిపింతునే నిన్ను విద్యుల్లతాంగి!

3

రాగాలకోనలో నాగకన్నెకలు
పూవులు చిదిమేటి పున్నెంపుచోట
క్రొమ్మించుతీవలో కూర్చుండ బెట్టి
ఊగింతునే నిన్ను భోగాలకోన!

## ఋషి కన్య

పూతమావుల తావి తేటగాలులకు
పడుచుచెంచెత పాడువలపుపాటలకు
ఉదయరాగములతో నిదుర మేల్కొనగ
నిదురలో ముంగురుల్ చెదిరిపోయినవి
జడలోన ముడిచిన జాజిపూదండ
మెడలోన వైచిన అడవిగన్నేరు
చేతుల గట్టిన చేమంతిపూలు
పరిమళమ్ములు వీడి వడలిపోయినవి.

దివ్యమౌనులు చేయు దేవపూజలకు
కుసుమముల్ ఫలములు గొనితెచ్చి యీయగ
చెక్కిళ్ళు చెమరించి చిక్కిపోయినవి,
కటికినేలను కాళ్ళు కందువారినవి.

ఉదుటజాపుల చిన్ని చెవరుజింకలకు
పదనురాలను కుశల్ చిదిమిపెట్టగను

చిగురుచేతుల వ్రేళు లెఱ్ఱబారినవి.
చెమట కుంకుమబొట్టు చెరిగిపోయినది.
నీయలంకృతులిట్లు పోయినప్పటికి
ఋషికన్య, నీశోభ యేమియు పోలేదు,
తెలిదమ్మి పూదేనె అళులు త్రావినను
తమ్మిసౌరభ్యంబు తరిగిపోనట్లు.

## శ్రీ కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు

### స్వాధీన పతిక

ధరితతపస్వినీ, వరవర్ణినీ!
పరమసమ్మోహనోజ్జ్వలకమలినీ!
నీసుకృతఫలము వర్ణింపజాలన్
పతికి నీపై గాఢప్రీతి యొల్లన్
ప్రియునిపై నీ కున్న ప్రేమ యొల్లన్
తెలిసితో మీచర్య తెలమి జూడన్.
ధరిత... ...
కమ్రతావుల దమ్మి కలికి పువ్వుల
సమ్మతిం దెచ్చి పూజలు సల్పగాన్
పరమాత్ము డతిదయాపరత నీకుఁ
గలిగి యీవర మిచ్చె నీకుంతినీ!
ధరిత .. ...

## పూజ

౧

పసినిమ్మచాయల పెనలాకు పెమ్మోవి
కమలసౌందర్యంబు నలరించు తెలిచీర
మోచేతిదాక సమ్మోహనాస్త్రము వ్రాలె
జిగిజాలు మేల్ రైక బిగియించు సొగసులన్
ముక్కునం జోకగుంపు ముక్కర కాంతులు
కంఠసీమ నటించు కనకభూషణశోభ
స్తనభారమున నృత్య మొనరించు కానుకన్
బంగరొడ్డాణంబు బలు చిత్రగతి గాత్రి
కనుల పండువు గాగ గన్పడె
నుదయసంధ్యల నుల్లసిలు మ
నోజ్ఞ విశదవినోదయానము
తోటి నానవలా !

౨

ఆక్రోటిపర్యంత విశ్రుతశిరోజరా
జితశోభనాంగియై చెలగి దేవళములో
పరిబురిపరి దక్షిణా లొనరించు మనమార.
ధ్యానైకనిరతి మహాసక్తయై సొబగు
చేదోయి సంధించి శిర మొంచుచుక వాల్చి
నిర్భరభక్తి రాణించుదృష్టి నగిడ్చి
తెలికన్నుగవ సూక్ష్మదీధితులు గరిగ్రుంగ
దీనపదసాంభోజయై నిండుమనముతో

హస్తముల సుమహారము గొని
పరమపురుషుని భద్రకంఠ ము
లంకరింపగ లలన యువ్వి
ళ్ళూరుచుండె గదురా!

## పూర్ణ గర్భిణి

లోని పువ్వుబుట్టలో వేసికొనిన దమ్మి
పగిది కళ లెల్ల దొరగ నీమొగము మిగుల!
చెక్కుగుంటల రసములు చెమ్మగిలవు,
కనులు గుంటలు పడిపోయె కలువకంటి!
ఘనురక్తికి కనుగంది వాడినట్టి
జాజితీవియవలె సొంపు జారినావె
ఎఱుపు తెలుపుచాయనవ్వు లెసగవాయె
పూర్ణగర్భిణి, నీముద్దుమోము చెందు!
చెక్కుచెదరవు నీఫాలసీమ కురులు,
కుంకుమపురేక డాగె నాకునొసలు చెమట.
కుటిలమైపోవె నీదు భ్రూకుటియుగంబు
వదనకమలము వడివాళ్ళ నడుకతన.
ఘనభరోద్రేకమున నమ్రఘటిత నిలచు
జగ్గుతీవియవైపడి జగ్గె మేను.
పూర్ణగర్భిణి, నవమాసములు నిండె
సొగసులైరొయ్యవు నీనిండుచూలింకతన.
ఏక్షణంబున పసినవ్వులతో, ఏమి యగునో,
యని యలందురి అల్లాడి యాడరి కపకు

గటియలోపల సుఖముగా కంటి నీవు
చందమామను బురిడించు కందును చెలి.
మగడు రాడాయె నని చాల నగల బొగిలి
ప్రియుని స్వప్నము చూడగోరిన తరుణి!
ప్రియుడు వచ్చెను నీదుకోర్కెలును దీర.
ముద్దుకొమరుని కంటి వో ముద్దుగుమ్మ!

## కపిల ధార

గీతానంద సుధారసోజ్జ్వలస్ఫురీ కీర్తిప్రకాశోద్ధతిన్
పూతోదంచిత మయ్యె నీను లేఖిన్, బుణ్యాబు చేకూరె, సం
ప్రీతిం గన్నుల నీరు గ్రమ్మె ననిలోద్వేలోద్భవీణాశ్రుతిం
బ్రాతఃకాలమరీచికోజ్జ్వలములై భాసిల్లె ధారాంబువుల్.

## శ్రీ నాయని సుబ్బా రావు

## మాతృ గీతాలు

౧

పుష్యమాసమ్ములో నీవు పోయినావు
నాకు చలి తీరినది రమానాథచరణ
పంకజాసక్తమైన నీపైట చెంగు
కప్పుకొనుటకు పడయని కారణమున.
ఎంత దయలేనితల్లివే. ఇంతదాని
పుట్టినదో యెన్న డెరుగని యట్టి కఠిన

కాలదారిద్ర్యమ్మునన్ నన్ను కట్టివైచి
ఎగిరి పోతివ శాశ్వత మగు సుగతికి.

మాఘమాసమ్ము వెన్నుంటి ముందు వెండ
రగులంకోని వచ్చు నటకే వర్షమ్ము లేని
ఈయభాగ్యపు వేళ వైవెత్తి నివు
నన్ను రక్షించు కొను కోక సన్నమతిం.

౨౦

నేడు శివరాత్రి కథ వినరాదు నీవు
పావనసువర్ణముఖీజలావగాహ
నమున పరిపూతవై పంచినావు నాకు
కాళహస్తీశ్వరుని కటాక్షముల మధువు.

నిరుడు నను వెంటబెట్టుక నీవు మునిగి
నావు మొగిలేట కొకతెవు నన్ను విడిచి
నేడు ఫణజటాకల్లోలినీతరంగ
శీకరస్నాన మొనరింప నీకు తగదె?

నేడు శివరాత్రి కైలాసనిలయవిమల
వదనరేఖాముహుర్ముహురుదితమంద
హాసమున తరంగిత మైన దమృతముగ్ధ
మతులితానందరాశి నీ యంతరాత్మ.

## అంబికాస్తవము

శ్రీదము లైననీనయనరేఖలదివ్యసుధాస్రవంతికల్
పాదులుకట్టి నాహృదయపద్మము నీకరుణాప్రసాదసూ
ర్యోదయదీప్తిలో నవనవోన్మిషితం బయి భక్తిగీతికా
స్వాదుమరందముల్ బయలు ప్రోకెను నేటి కనుగ్రహింపవే.

ఈచవు లెట్టివో తెలియు నింతకుపూర్వము నవ్యభావముల్
పూచినలేసెలన్ తడిసిపోయిన నాహృదయాంతరమ్మునన్
నీ చిరునవ్వువెన్నెలలు నిండిన యీసకలప్రపంచ మం
దా, చిగిరించు లేని చరితార్థుడ నేగద నాడునాటికిన్.

౨

చీకటికాటుకల్ విరియజిమ్మెడు నాది ననంతధూమములన్
ప్రాకి తమోవృతాంధములు మామక దృక్కులు మూకలై భయ
వ్యాకులముల్ మదీయహృదయాంతరభాస్వదఖండదీపికా
ప్రాకరకాంతిలో మరల రెప్పలు విచ్చి సమాశ్వసిల్లెముగ.
ఏతొలినాడు నీవు వెలిగించిన దీప్రతిభాంక మాంతర
జ్యోతి నవాంతరాయముమహోగ్రమహాప్రతికూలమారుతో
ద్ధూతమునై చలించు ప్రణతుండను తావకవత్సలత్వసు
శ్రీ తరళించి నాహృదయరేఖలలో ప్రవహింప జేయవే.

# అంతులేని యాత్ర

యౌవనసంధ్య పల్లవిత మైనవసంతపుచైత్రసంజలన్
దేవి! త్వదీయపాదనఖదీప్తులు నాహృదయంపుమొగ్గలో
భావనుమంజులాకృతులు వ్రాసిన యప్పటినుండి యాగక
జీవనధార నాప్రణయసింధువు పొంగు తదంతరమ్ములో.
నీపదకంపురూప మది నెమ్మన మందున ముద్రితమ్ముగా
చూపిన నేత్రముల్ హృదయమూర్తి వయిన్ నెలకొల్పి యున్నపూ
జాసమయమ్ములన్ ప్రణయసాగరముల్ మథియించి నానొల
జ్జాసముమైన నియామృతపానసమా కొంచెము సేకరింపగన్.

ఈమధుమాసపుం బ్రకృతి యొత్తిన మేఘపత్రాళులందు సం
ధ్యామదిరాక్షి రక్తిమెయి నద్దినచిత్రము లంటి దివ్య తే
జోమధురమ్ము నీయునికి సూచితి మత్ప్రియయార్ద్రవీక్షణ
గ్రామ మనంతమార్గములకై ప్రసరింపగ నాటినుండియున్.

ఏజన్మమ్మున వ్రాయగా బడెనో యీపుణ్యముల్, మన్మఖాం
భోజాతమ్మున యందు పూవులు పడెంబో యంతభారమ్ము శ్రీ
పూజాగ్రవ్యసుమైన నాహృదయమున్ పొంగించి ప్రేమావగా
భోగోత్తుంగతరంగరంగముల పైపై నన్ను తేలించెడున్.

ఇవి తలపై ధరించి శివ మెత్తిన నే ననురాగవాహినీ
ప్రవిమలసర్వతీర్థముల పాతరలాడితి, నల్పభావనల్
తవులగరాని యక్షయపథమ్మున నీ వొకమిన్కుమిన్కువై
దివమును బోలె ధూళలను దిద్దుచు నుంట యొకింత కక్కటా!

ఇక్కడ నేటి కిట్లు మెరయించితి నీప్రణయమ్ము; నీవు నా
చుక్కవు; పూజకై వలయు సొమ్ము లివే కొను; పారవశ్యపుం
జొక్కున నాదు మానసము సోలిన యుద్దను రాగబంధముల్
త్రుక్కగ కన్నొరంగెదవు నా జలదప్రతిసీర లొడ్డుచున్.

ఈప్రణయయాత్ర ముగియదే దింక ముగియు
దనుము, నాచుక్క వైననీ వస్మదీయ
మానసాశ్రమ్ము నవ్యమధురరాగ
మూలమున యందు లీనమై పోవుదనుక.

## ఫలశ్రుతి

ఈతలిరుపాదముల యచ్చు లెచటివే, ర
సాతలన్ పులకరించు నా పాదలందు
ఈయమృతహస్తమాతృక లెచటివే, ప్ర
సాదమాధుర్య మొలయు నాస్వర్ణలంధు;

ఈ మనోజ్ఞ సాంద్ర ప్రసారేక్షణమ్ము
తెచ్చితివె, శారదజ్యోత్స్న శీతలించు;
ఓ ప్రణయలోకవాసిని ! సుప్రసన్న
దేవతామూర్తి! నిన్ను నర్థించుచుంటి;
ఈమహాప్రేమమంత్రనేతృత్వమధుర
సార్ద్రవచనమ్ము తెచ్చితివే, యనుపదమ్ము
వాశ్రుతుల యందు నాయంతరాత్మ కరగు
ఓ ప్రణయలోకవాసినీ ! ...

## శ్రీ ముద్దుకృష్ణ

## చిటి శ్యామల

గాలిఅడుగులు కదిలితేనే
వేలగుండెల బెదిరిపోతుంది,
మా చిట్టిశ్యామల
దేనికొరకో వెర్రిచూపుల
వెదకిచూస్తుంది,
అంతలోనే
బోసినవ్వులు వెళ్ళబోస్తుంది,
మా మనసులోపల
వెన్నెలట్టే విరిసిపోతుంది,
మళ్ళీ ఏమో
కళ్ళు తిప్పి కదిపి చూస్తుంది,
కళ్ళలోనే
వింతవెలుగులు వెలిగిపోతాయి
మా చిట్టిశ్యామల

ఇతరు లెవ్వరి కంటపడనీ
కాంతి దాస్తుంది,

నా లోపల కేవో కలలు కదిపీ
వెలిగిస్తుంది! నా చిత్రకావ్యముల...

△

నా ముద్దో కనీ నిగనిగ సిరులతో
చిరునవ్వులా నా విరజాతోట నయి
పొంగిపొరలె నా సంపద గా ఇట
కానుకలిచ్చి నీకొలమూదాకా!

ప్రేమ పైపుతమ
కమున గులాబీ
బుగ్గ రెదురుపున కై
సిగ్గుపడును గద,

ఈమొద వికసించిన
కోమల గులాబీ
రెండు కెంపుకై యెటు
కలల గలువ రా? ...వెలకు...

ప్రాయపుకలవుల
పాలవెల్లి ఈ
మల్లిక హృదయము
మధుధవళము సుమి,

నా మానసమే సిత
మల్లీమల్లిక
మచ్చ చకి యెటు
మరల గలవు రా? ...వెలకు...

మధుకర మంటని
మందారము హృది
కొత్తరారుణా—
కమనీయము రా,

పాడెం ముల్లో గల
సంబారశ్రీ
పాడగ విని
సోగలేటు రా?... తెలుసు...

## కోడెగాలి

కోడెగాలి
ఆడుకుంటూ దాటిపోతూ
బ్రతుకు తెలియక
జగతి నెరగక
కలకలల విరిసిన
కన్నె పువ్వును
కన్ను గీటి కదిపి చూసి,
రేకు పెదవులు అని నొక్కి—
లోని తేనెం కొల్లగొట్టి,
ఏమి యెరుగని కన్నెగుండెను
కామితాలను కలత పెట్టి,
ఆడుకుంటూ పాడుకుంటూ
మెల్లమెల్లగ జారిపోయాడు;
పోతుపోతూ దారి కలిసిన
పోఖరీ పాటల్ని పాడే
తుమ్మెదలతో నెమ్మదిగ
తన ప్రతాపం పరిమళాలను
గొప్పకొడుతూ కులుకులాడుతు
మీసాలకొనలే మెలితవేసి

ఆ ప్రెబతు కపవాటుచేసీ,
వలపుపాటలు ఈలవేస్తూ
కొత్తపూవుల కూడపోయాడు.
కొల్లబోయిన కన్నెసిరులు
కొదమతేటుల దొంగమరులు
గుండెలోతున కుమిలి యేడ్చె
ఆ అమాయిక కాదర ప్రేమకు
నిర్దాక్షిణ్యాలగాసి ?...

# శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి

## అంకితము

నీకనుగోనలం దొలుకు నిర్మలవిభ్రమలమందహాస రే
ఖా కమనీయకౌముదికళీకల వయి సోకనయంత దుఃఖ తా
పాకుల మైననా యెద హిమాంబుకణీతల మౌను, తమ్ముకే
యాకలనీడ పైకొనిన యాతపతప్తమరాళమున్ బలెన్.

నాకును నీకు నెన్ని జననమ్ములసౌహృదమో పరస్పరా
లోకనమందె నా బ్రతుకులో నొక తీయని స్వప్న మేదియో
పైకొనె నట్టు లయ్యె నెడబాయుకొలంది ప్రవృద్ధి నొందు స్నే
హాకృతి కౌటు నే యుపద లల్పము లోకకృతజ్ఞతల్ వినా!

నా కవితావనీవికసనమ్మున తామనిపంట వైన సు
శ్లోకుడ వంచు, కావ్యకళలోతులు ముట్టిన మేటిశిల్పి వం
చీకృతి నీ కొసంగితి సుహృద్వర! కొంచెమెయిం గొప్ప 'గౌతమీ
కోకిల' పాట నీయెడదకుం బులకింపుల కానుక లీయదే!

# పెంపుడు నెమలి

మేదురవినీలమేఘాల మేలిముసుగు
వేసికొని వచ్చె శ్రావణమాసలక్ష్మి.
ధారుణి ధరించె తొలకరి సారెయిడిన
యార్ద్రపురుగుపూల కావ్యాలాంబరమ్ము.

పడిమిపూల నెత్తావులకనటు నార
వృష్టిమండలి తొలిగాలి వీచ సాగె
ఏల యింతటి చక్రములు జేసె
నెగుడులాడ తొక్కులాడు నా హృదయము గను !

నేడు దేమొ పరాకింపకే నెమిలిపోదము
గోడమధ్యన మెడ చాచుకొనెను గాని
ఉరుము లురిమెడి మబ్బుల తెరవు కేసి
చూడబోవగా, పురి విప్పి యాడబోదు.

ఆడకున్నను మానె గొంతైన విప్పి
కేక వేయు వాకల గిలిగింత లడర.
కోడెత్రాచుల నాగించుకొనగ జాలు
ప్రకృతి కేటు కల్గెనో యెడబాటుబరువు !

కన్ను తడియని మూకశోకమున ముంచి
నన్ను వెత నొంచె నీపెంచుకొన్న ప్రేమ.
వానకారు నృత్యమును చూడ వాంఛ గొన్న
నాయెద ప్రవాసవేదనాచ్ఛాయ లలమె.

కుండపోతగ వర్షమ్ము కురియు జేసి
తొలగిపోవును పో మింటినీలిముసుగు.
కాని యెదలోని విరహదుఃఖంపుబరువు
తీరు టెట్లు నాకేని మయూరికేని !

# ప్రభాత గీతి

విరహబాష్పతుషారమ్ము గురిసి కురిసి
కను మొగిడ్చెను హేమంతకాలరాత్రి
జీవచైత్రప్రభాత మంజీరవమ్ము
మ్రోగుచుండె రోదసి మూలమూలలందు.

సప్తరథ్యప్రయాణ హేషారవమ్ము
సాగె తూర్పు పైడి మోసాల ప్రోల.
నరు లుపేక్షించు తృణకళాంతర హిమాశ్రు
కణములపై లోకబాంధవుఁ డరుణు సోక.
ఓ విషాదప్రపంచయాత్రా విరాగి!
ఓ నిరాశా పథైక పురాణపాంథ!
ఓ ప్రవాసదుఃఖాశ్రుపరిమ్లానమూర్తి!

రేయి కాటుకకనుల జారిన విషాద
బాష్పవారి నొక్కసారి పారఁబోసి
యీ మధుప్రాతరాహ్వాన సామగాన
మంచు మేలు జీవనయాత్ర నెంచుకొమ్ము.

పూవుపూవున తావి గుబుల్కొనంగ
పూఁబవన మెల్ల నిలువున పులకరింప
కొదమతెమ్మెరపిల్ల వ్రేలి తోడ
పులుఁగుగొంతుక పాటరేకుల విదల్చె.
అణుగణువుగూడ శుభగీతు లాలపించు
వందనోత్సవమందిరాళిందసీమ
నీరవగళమ్ముతో నీవు నిలువరాదు

భూతకాలదినాంతానుభూతితోడ
భావియుగముల కల్యాణపథము బట్టి
వెలుగునీడల జీవనవేణు వూది
పాడుకొనుము, యీనాటి ప్రభాతగీతి!

## ఆషాఢ మేఘము

ఏవిరహార్తు డేని హృదయేశ్వరి సన్నిధి కేగ జాలు వా
ర్తావహు గోరి యోగికానికంబతటమ్మున నేని చిక్కి, వా
పోవుచు నుండె నేమొ యని, పొంచి దెసల్ పరికించి చూచుచు
న్నావె ప్రవాసదుఃఖిగణనుఃప్రణయోత్సవమా, పయోదమా!

ఈయచలేంద్రు డౌదల ధరించిన మేలిహారంగునీలిపా
గా యటు, వేగుజోక చిరుగాలికి నట్టిటు లూగు నిన్ గనన్
నా యెద కాళిదాసకవినాటి యొకానొక యక్షువేదనా
ఖ్యాయిక జ్ఞప్తి వారి కరుణార్ద్రమగున్ స్వగతానుభూతిగన్.

తే దలనాటియుజ్జయిని, తే దల కానగరీప్రయాణస
మ్మోదము, లేదు ప్రేమధరమున్గను నాటిగిరిప్రవాసి, భా
నూదయచిత్రితేంద్రధనురుజ్జ్వలమూర్తివి నీవె నాటిమ
ర్యాద ప్రవాసిబాంధవుడవై కనుపించెదవౌను నేటికిన్.

తరుణీదూరులు, ప్రేమజీవనదరిద్రాణుల్, నభోమాసశా
తరులోదీనుల దుఃఖబాష్పకణముక్తాపాళి వార్తాక్షరో
త్కరమం జోలె వహించి, యంబరపథాంతర్నిత్యయాత్రాధురం
ధరతన్ మానవు నేటికిన్ ప్రణయదౌత్యం బీవు మేఘోత్తమా!

తొలకరిపాటపాట జడితుంపరలన్ వయిపై గ్రసింపగా
దలచి, బలాకలన్ కలరుతమ్ముల నావల నీకు స్వాగతో

కృతులు పదరింపుమమ్ము నదిగో! తడిముత్యపు బాలార తావులం
గలసిన పైరగాలి తరగల్ చల్లచల్లగ సేద దేర్పగన్.
కౌటుక లేనిపోగ తెలిగన్నుల మాత్రపు లిల్లు జారు క
న్నీటికణాలజాలు కుచనిగ్గునపోరగ లూనగా, [illegible]
బాటునగన్ సతం గనెడు భావుల పాటన తేపాపటన్
నీటుగ తీర్చి దిద్దవు నితోపినీటి మెరుంగుముత్తెముల్.
నీ యుతనిప్రసూనగవణీవన నాకృతి [illegible] వాల్గుక
న్దోయికి కానరా, దగద్ధూపసుగంధిల మాపియావినీ
లాయితకేశపాశము హృదంకితమై వలపుంగిలల్ కనం
బోయెదు నారి యిప్పటికి యుల్ నవ నాగరకత్వకింకరుల్.
మాసిన వాసనా మధురిమ స్మృతుల భాతిక తుష్టజీవన
ప్రాసవు మేరలన్ గడచి రానితలంపుల బోవు ప్రేమస
వ్యాకుల నీరసంపు హృదయంబుల కేమిటికిప్పు డీనభో
మానసిరీకలున్, పరమమాధురులున్, దయితాప్రవృత్తులున్

## శ్రీ నోరి నరసింహ శాస్త్రి

## అర్ధబిందు స్తవము

అల్ల రాముండు నిన్నుం గరాబ్జములను
ధనువుగాం బూని రక్షోవధం బొనర్చెం,
బార్థుండు లభించె నీదయం బాశుపతము
శత్రుసంహారరూప, నిన్ సంస్తుతింతు!
వైశ్రియా ప్రోత్సుకత నేడు స్మరుండు నీదు
ఘనమహత్త్వ మెఱింగియే కాద [illegible] స్త్రీల

ఫాలభ్రూవల్లు లుద్ధరించుబాణము లుగఁ
జలిపి, మానవకోటిపై జయముఁ గాంచు
కఠినదంత నఖక్షతాకార జగము
సంగమాధరకుచసీమలందు రతుల
నీమనోహరమూర్తి వర్తింపఁ దరము-
మాళశృంగారరస దైవమూర్తి వీవు!
శీతల జ్యోత్స్న వెల్లెడఁ జిమ్మ జగతి
సాంధ్యమూ హరించి శోభామహత్త్వ మెరిగి
ఈశుఁడే నిన్నుఁ దలఁ దాల్చె నింక మాదు
నల్పవినతులు నీకేల యర్ఘబింప!

## కృష్ణవేణి

ఈయాషాఢ నవాంబువాహపటలీతో నైక్యస్థితిం గల్పి త
ల్లీ, యీరీతిగ నిత్యయౌవనసుధాశ్రీతోఁ గమ్మాలాపనల్
చేయం జాలితి వెన్నిమార్గము లిటుల్ జీర్ణించు నాబోంట్లకున్
ప్రాగ్రూపం బింత చిగుర్పు నేర్పితివె అంబా, కృష్ణవేణీనదీ!
నిన్నా మొన్నటిదాక నెండబడి ఎండే జాలిగా జాలుగా
ఉన్నా వోపిక లేక సాకు కలనే, ఒక్కుమ్మడిన్ నేడు సం
పన్నార్ద్రమ్మయి మహాప్రవాహమున నివ్వాలాడుచున్నావు, నే
నిన్నీనాడును పోలి పొంగగల నన్నంటే తల్లి, కృష్ణాపగా!
నీ కూలంకషవార్ప్రవాహపూరమున నెన్నే బిందువుల్ కల్గునో
నీ కన్నేర్పవయున్నె తే దటవి, వీనిం జూడ షట్త్రింశకున్
వాకల్ కట్టుచు పొంగిపొంగి మరలన్ వర్షించు వర్షంబునన్
నీ కౌమారము వాడెనే, యీతడా శోభించెం గదే యిప్పుడే!

నీకల్లోలకరాబ్జసంతతుల నొంపిం చాకవే చల్లగా
నా కాయంబును నూరం తేల్చవె త్వదంభశ్శీకరాసార ధా
రాకేళిక, తనియింపనే శ్రవణముల్ గాంధర్వ సంపత్తిచే,
నా కౌమార మిగిల్చి నిల్పగదె కృష్ణామాత, జన్మాంతమున్.

## దీపావళి

కారుచీకటులు క్రమ్మి జగమ్మున కన్నులు కానని వేళన్
దీపావళి దేదీప్యమానముగ దీపించుగ నీ వేళన్.
ధారుణిలో గల ధర్మదీపముల నార్చిన నా రిపు సురల్
అన్యాయంబను నంధకర్దము నారోపించిరి యసురుల్.
నిరత మ్మింకను నిండివెలింగెడి నీతిన్యాయస్మృతి కాంతుల్
చేరు నిరంతర నీహారావృతి నిస్తేజము లయ్యె నెంతో.
ధర్మచ్యుత మగు ధాత్రీస్థలిలో ధర్మరూప మెటు కాంతున్!
దీపించని బహుదీపజాలముల దీపావళి యెటు కాంతున్!
ధళధళలాడగ ధర్మఖడ్గమును ఝళిపించెద నది యెప్పుడో
ధర నన్యాయపు తమసచ్ఛటలను దళనము చేసెద నెప్పుడో!
ధర్మహీన మౌ ధాత్రీస్థలిలో ధర్మస్థాపన మరలున్
దీపావళిలో దిక్తతు లెల్ల నుద్దీపించెదవౌ మరలన్!

## శరణాగతి

కన్నులు తిరిగెడి ఫేన సైకతమ్ముల గ్రమ్మి
హృదయము చలించి క్షోభించె పెదవులెండె
చేర నిను శరణార్థినై సింధురాజ,
దిక్కు లేనియట్టి దీనజనుడు!

కాయము హిమమటు క్రిక్కగ శైత్యము
గళమున భరమై కఫ మెక్కంగా
కంఠగతంబై ప్రాణపంచకము
కడపటివేదన పడుచుండన్:

అవసానక్షణ మరుదెంచిన దని
అంగిటనుంచితి తులసీతీర్థము
నారాయణవిభు నామోచ్చారణ
నాటితి చెవులను తల్లీ !

ఆసన్నప్రాణావసానులకు
ఆప్తుల యప్పటి యాఘోషణములు
అశుభావహములు నఘదాయకములం
అని పలుకుదు రెప్పు డమ్మా !

భవదాదేశ స్వర్ణాక్షరములం
భావవీధి గాఢాంకిత మగుటను
అతియత్నంబున నార్తిభర స్వనము
డాగితి నెట్టులో తల్లీ !

నీపవిత్రతర నిర్మలదేహ వి
నిర్గతమై జీవాత్మ వెడలగా
నీపవిత్రతర నిర్మలదేహము
నిర్జీవంబై నిలువంగా,
హృదయాబ్జాంతర మొరియించుచు నం
దిముడక లేచెడి శోకజ్వాలలు
ఒక్కసారిగా నుత్సేకింపగ
నుద్ఘోషించితి తల్లీ !

జన్మజన్మముల సంచిత మగు నా
సత్కర్మంబుల సాక్షాద్దేవత
నీజన్మంబున నిలలో భాగ్యం
నీవొక్క తెవే తల్లీ!

## మధు గీతి

కంటికి మెరసెడి కనక పాత్ర మిది
కన్నులు కరవులు దీరన్ !
యౌవన దీపిక యార్ద్రిత వెలిగెడి
అందులోన నీహాలాగ్ని !

కణకణలాడెడి కాంతి విద్యుద్వలె
కాదంబరి యిది క్రమంబు,
పొడిచిన బుసబుస పొంగెడి రక్తము
పోలుపు గలది యీవారుణము !

ఎఱ్ఱనిపువ్వుల నెన్నెన్నిటినో
పరి చిదిమినది యీమదిర,
పంచబాణముల చంచలరసముల
వంచుకున్న దీమధుమధువు !

ఎగురుచు చిందెడి ఈమధు చషకము
నెఱ్ఱని పెదవుల ముద్దిడుమా,
చక్కిలిగింతల శరీర మంతయు
సంచలింప నీమధురసముచే !

కాలభూత మటు నూటిగ హృదయము
చూడి పోవని సుమమధువున్,

నరనరమ్ముల బలు ఛురికధారవలె
నరకగ నిమ్మానవమధువుల్ !

తటములు పొంగిన తామ్రపర్ణివలె
ధరింపు కుక్షిని ఈమదిరన్
ఉదయభాను కరపదంబు తమమటు
విదల్చు జడిమము మధుధారన్ !

# శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ

## సంధ్య వార్పు

సంధ్య వార్పంగ రాదు – కాలంబు – సంధ్య మయి పోవు లెందు
వింధ్యహిమగిరుల దాటి – అర్ఘ్యంబు – జల్లువలు పారనిందు...పల్లవి
ఇటీః చీకటి మాసెను – గుర్తింపు – కప్పు తెల్లెడ దీసెను
చిటుకలో తూర్పుమింట – వెలతేరి – చిత్తరువులను వ్రాసెను.
చంద్రవిద్యలకు – పోటీ – ఆరాము – చంద్రగొడ్డలికి సాటి,
తీంద్రించి పగము పొడిచి – సూర్యుండు – తేజరిలె నిద్ర దాటి.
మంత్రనినదంబులోడ – మార్మ్రోరని – మంత్రములు మనల గూడ,
సాంద్రప్రణవస్వనంబు – దిశలెల్ల – సభయముగ తిరిగి చూడ.
మరచిపోయినమంత్రము – జ్ఞాపించు – తరణి తేజో మంత్రము;
స్థిరము అగుచిత్తములతో – మన మిపుడు – చేసినదిరయే తంత్రము.

## పెనుగొండ కొండ

పెనుగొండ కొండ – ఈ పెనుగొండ కొండ...పల్లవి ..
దనిననాథుల తెనుగు కత్తులు – సాన పెట్టినబండ (ఈ పెను) అను...
రంధ్రిముల ప్రవహించుతురకల రక్తధారలు త్రాగి త్రేచిన,
ఆంధ్రకన్నడ రాజ్యలక్ష్ముల ఆరితీసిన పుదంప – (ఈ పెను)
వెరవు తెరుగని బిరుదునదకల – విజయనగరపు రాచకొడుకులు
పొరలబోయగ కడుము గట్టిన – పచ్చినెత్తురు కండ (ఈ పెను)
తిరుమ తేంద్రుని కీర్తి తేనెలు – తెరని తించిన కాపురవవు
నిరుపమప్రాకారసంఘులు – నిండి తొలకెడుకుండ (ఈ పెను)

## ముసలి వైణికుడు

కలహాకోలాహలముల సౌఖ్యంబు చెడిన
భావవృద్ధుని నను బలవంతపరచి
పెండ్లియింటికచ్చేరికి పిలుతు రేల ?

మద్దెలలసద్దులను మెచ్చు మరగినట్టి
మీ విశాలసౌధంబుల మిద్దె లెల్ల
నాదసుకుమారి నా సువీణామతల్లి
యాత్మసంగీతమును దవి చూడ గలదె ?

ఒడలు కంపించు సాధన కోర్వ లేదు;
సాధువాదంపుబిగువుల సైప లేదు;
మూగపలుకుల భావంపుసోగ తెరిగి
పులకరించెడుమనసుల వలతు గాని;
మధురమధురాగమునకు నా ముద్దు వీణ
జీవతంత్రుల బలిమి ద్రెంచుకొన లేదు.
పెండ్లికచ్చేరికై నన్ను బిలుతు రేల ?

## ప్రబంధకవి

ఇంత వృద్ధుడ నంతయు నెఱిగినావు,
తెలిసికోజాల వేమి మా తెలివిలేమి!
అర్థమే కానిపద్యము లల్ల నేల ?
వీధివీధుల వినువారి వెదక నేల ?

అద్భుతేటలు కాళిదునట్టి మహాత్ము
[illegible] నొవ్వు గలదె ?

పూత లేనట్టి (వాతలో పొలుపు సొరుగు
కన్ను లెవ్వారి కున్న వీకాలమందు ?

భావములు (మిగి యున్నట్టి బంధములును,
ఆది యంతము లేని నానార్థములును,
నోరు తిరుగని పదముల తీరుపులును
విచ్చి చూపెపు గాని నీ వెంట దిరిగి
తెలిసికొన మాకు (బదుకులో తీరి కేది ?
మరచిపోయిన జ్ఞాపించు మార్గ మేది ?

## శ్రీ పింగళి - కాటూరి వారు

## భి క్షా గ మ న ము

(సౌందరనందములో)

ఉడురాజోపలఘట్టనా సుభగమై హర్మ్యమ్ము చుంబించు మేల్
పడకింటన్ లలితోపభోగకలనా పారీణుడై నందు డా
మదవతిన్ గూడి యిటున్న వేళ, బిరిచెన్ మధ్యాహ్నభిక్షార్థియై
గడపన్ మెట్టిన గౌతముండు 'మను భిక్షాం దేహి' యన్ వాక్కునన్.

అనుజన్మారసపథం బటంచు మది నెయ్యం బూనునో, లోనికిన్
జనునో, నెమ్మొగ మెత్తి కన్గొనునొ నిన్నం గుండు శాక్యర్షి ని
ల్చెను దద్దేహళి నస్యగేహములలో లెన్ రప్పపాటంత, పో
యెను దారిం బడి 'యస్తి నాస్తి' యనుప ల్కెందున్ వినన్ రామిచేన్,

అగురుగంధము తు లొద్దుగ పూలపిండితో
[illegible]

నీహారవారి పన్నీరు సాదొళ్ళగా
నీరాటకై కల్వ నెలత రయొాత్రు
కమ్రకస్తూరి సౌరభగంధమును గూర్చి
కలవమ్ము మేదించు గరిగి రయొాగ్రు
పచ్చకర్పూరము జాపత్రి జేర్చి త
మ్ములపుజిలుగ్రాలు జుట్టు మెలత రయొాత్రు
పూవుపొట్లు గ్రుచ్చు బూబోడి రయొాత్రు
ధర్పణోర్వాగ్ర మాటునిటు బరచు నోర్తు
ఊడిగపుగాంత లిట్లు నియుక్త లగుట
నెవరు విందురు బుద్ధయోగిం గ్రుపిలుపు ?

చెంగుచెంగున బర్యాయసేవకొరకు
నగరికవ్వాడు చనుదెంచె నాతి యొుకతె
యీచరిత్రమ్ము నిటు కలయుంప నున్న
దైవవశమున మునివర్తనము గాంచి –

గడితపుకెట్టు పుట్టెగద, కార్యమునుమన్నతజేసి యింటిలో
నుడిగపుజేడియల్ కనగ నోపరు గావలయున్, మహానుభా
వుడు చనుచున్నవాడు రక పూజ్యనిగ న్నగరనించ స్వామిపై
బడునా మరేమి నేమ దెలిపివచ్చెద గా కని నందుచెంతికున్.

దని విన్నవింపగా, ని
ల్వాన నిరయి రాసుతుండు, పుంఖానుపుంఖసనణ
జన్మపాప కాంతమామును
గనుగొనుచున్ బలికె నిట్లు, కళవళపడుచున్:
అన్నయ్యటే, మహామహిముడట్టె జగమ్మునసాగ లెంతయుక
మున్నన సల్పుమన్ గురుదు మా కన దైవమునా వెలుంగు లో

కోన్నతుఁ డట్టి, యిట్లు నిందోపగతుండయి భిక్ష వేఁడి, యు
న్నన్ను మరే మనక - మగిడెనట్టె. చెలీ, కలు, నా సుభాగ్యతన్!

ఎంత ప్రమాదము వుట్టెన్
కాంతా! నన్నుపమింపగదె, పూజ్యు డతి
శ్రాంతు డగుచున్న చని ప్రా
ర్థింతున్ బాదముల వ్రాలి, తెచ్చెద మగుడన్.

అని సరసీజకల్ప మగానంజలి పట్టి యనుజ్ఞ వేఁడు కాం
తుని గని, వెచ్చ నూర్చి, నతో యాజచారుపిలోచనమ్ములన్
దొనదొన బాష్పముల్ దొరఁగ, దొయ్యలి నన్నెడబాసి యేగెదే'
యని మెయితీవ తూఁగ, ప్రియునక్కున వ్రాలి సగద్గదమ్ముగన్

నామనోనాథ! నానిధానమ్మ! నాదు
కంఠహారమ్మ! నాకనుంగవ వెలుంగ!
గురుచరణసేవ గావింప నరుగుచున్న
నిట్లు వారింతు, గాక నిన్నెట్లు పనుతు?

అనుకొననట్టి యీవిపదహా మనకున్! తారసిలెన్ గదా! ప్రియా!
మనసు వశమ్ము గాక పలుమారు ప్రార్థను శంక చేసెనన్,
జని యటనే విలంబనముఁ బొల్పకుమా! యిట నున్నయట్లు నా
యనుఁగ! విశేషకమ్ము తడియారకమున్ జనుదేర గావలెన్.

పలుకుబడి నీ తలో నేగి వచ్చితేని
విడని గోర్వెచ్చ కౌఁగిలింతు, ముద్దు
దొంతెరలు, దొంతెరలమద్దు—, లింత యోల
కానిపించెద నాయనుగ్రహమహమ్ము.

అని యనురాగలాలనము లారగ, గూరిమిమేర దైన చం
దనఘనసారగంధకలనా కమనీయగృహోపగూహ బం
ధన మొటు లెట్లో విప్పియును, దన్నెడవీడఁగ లేక, వేణు
స్వనమధురోక్తి వేడుచెలువన్ ప్రియు డల్లన బుజ్జగించుచున్.

వలవనిజాలి పూని నను వారణ సేయుచు, జేలనై కనుం
గొలుకుల నీరు నింప కదగో! తుంచివేసి పరిత్యజించెదవున్
జెలి! కనుదోయిమీర, నను జెచ్చెర నంపిన దత్పవర్యలన్
సలిపి ధరిత్రిదాంబుదుహాగ్న్యధిపన్ జనుదెంతు నింతలో.

అనుచు నూర్మిళ, పత్రిసమంచిత ముఖ
నాననమ్మును దడవి ముద్దాడి, రాజ
పౌత్రి రంజితచిత్రాంబర లీలతోడ
నందు దున్నట్టులే పయనమ్ము గాగ

నిర్గమనవీనులున్, జడగ నెక్కొను దూపులు, విన్న బాముకన్
స్రుక్కిన మోములై పరక త్రుంచక నిల్చుకరంగిరో యనన్
జక్కెరబొమ్మ యంత జలన ప్రకృతిమాత్ముల ధ్యానమగ్నలై
చెక్కిట జేయి చేర్చి నిలిచెన్ బికుబిక్కున కొంతు దేగగన్.

బుద్ధగతి మైనపెనుభక్తి ముందు లాగ,
పెలదిపై రక్తి లాగె వెవ్వేగ కతని;
నూర్మిళకు మధ్యమార్గమే నొప్పి నపుడు
నిశ్చయమ్ముగ గట్టుక నిలచె నతడు.

ఎడయని ధర్మరాగ మెటులేని నొకమ్ముగ సేయ, రెండు మూ
డడుగులు ప్రేమధర్మ మవు డాతని వెన్కకు ద్రోసెను, నీరటి
విడువక యొయ్యనొయ్య బెనువెల్లువపై నెదురీగునట్టి యా
యుద్యమువమువోలె నేగ నెటులో ముందుగడ్డన వెన్క త్రొక్కుడున్.

ఇటు లొకకొంత యేగి, తుద కేమగునో గుమ కన్న ధీరుడౌ
కృట, దడియారునో మఱి కాలతయన్న భయంబు కంటను
తృటి మయిపైకొనంగ వెస గాలొక్కలదిన్ జనజొచ్చెదా హటా
హటి బెదపెద్దయుంగ లిది యూర్ముపులు తోరములై చెలంగగన్.

# శ్రీ మంగిపూడి పురుషోత్తము శర్మ

## కోయిల

తొగరు జిగి లేత నునుమావిచిగురుకొనలం
కొరలి కుతుకబంటిగా కొరికి తినుచు
తద్దయును లేగ క్రమగీతానుగలను,
కోయుచును పాడుకోయిలకొలము నాది.

నాకుల స్వామి నిఖిలరసైకభూమి
దివ్యయౌవన మాంగల్య దీపరేఖ
కుసుమయానంద జీవనోత్సవ విధాయి
శ్రీవసంతుండు ఋతురాజశేఖరుండు.

నా వెలవు నిత్యవికచద్రవనూనమధుప
గాన ముఖరితహేమాహనోద్యానసీమ.

నాయనంతచైత్రమున నేనాడు సుభగ
తరళ సురభిళ వాతపోతములె కొని
పుడమి వణకించు చలిగాడ్పు నుసియబోదు.

లేవు నానీలనభమున లేశమైన
లోకమును బిట్టు ముంచి చీకాకుపరచు
నిబిడనీరంధ్ర పుష్కలనీరదములు.

నవనవోజ్జ్వలాయతములౌ నాయపాంగ
ణముల నలపదు మలిన మహాతిమిరరేఖ.

నానవారుణ వారుణీ శోణనేత్ర
కోణముల నశ్రుకణములు కూడవెపుడు.

గద్గదిక లేదు నామూర్తగళమునందు.

కలదు నాకల కోకిల గానమందు
జగతి నుడికించు వైద్యుతజ్వాల యందు.

భువియె నందనవనముగా మొగులుకొనగ
మానవుడె దివ్యతేజిగా మసలుకొనగ
బ్రతుకె రసపూరపటుగాన బంధురముగ
పాటయే జీవనపు తేనెయూట గాగ
భావ మాదుటే నాజాతిపాట తెరగు;
బ్రతుకు మాటటే నాజానపాటపోరగు.

## శిల్పి

యుగయుగమ్ములుగా నొక బ్రహ్మ రాజసేని
నరుని నిర్మించినాడు చిన్మనువు మెరయ
మృణ్మయమునుండి శిఖలు మేలుకొలిపి
బ్రహ్మ తత్ప్రతిరూపంబు పరిణతముగ.

నరుడు బ్రహ్మర తనము సాధనాంతగభీర
పూర్ణసత్యమ్ము నీక్షించు పూనికతోడ
ఏండ్లుపూండ్లును గా తపియించి భూరి
తేజమానందబ్రహ్మమూర్తిని రచించె.

తనమనికి సఫలం బౌట ధన్యుడనని
తనివి సని బ్రహ్మ లోన సంతసము మీర;
తనయనల్పసుశిల్పసౌందర్య మరసి
ముగ్ధుడై దివ్యవిస్మృతి మునిగె నరుడు.

# స్వేచ్ఛా గానము

నాతనువు కర్మకోపల సద్ధకద్య
రాజిపరిస్ఫురాయఃపంజరాంతరగమున
శృంఖలాబద్ధమై కృశియించుచుండు.
నామది విహాయసపథమ్ము నధిగమించి
దిక్చక్రమిఁ దాటి యున్నతద్వీపములను
నిత్యస్వేచ్ఛావిహారియై నెగడుచుండు,

నాకనులు తారకాకిరణప్రహార
మును చొరగ రాని గాఢతమోవృతములు;
కాని మాహాత్మ్యదివ్యప్రకాశపుంజ
నవనవోన్మేషమై వెల్గు నాహృదయము.

వీను యమభటులంబోలి వీచదండ
నాధికారితిరస్కరణాభిఘాత
ముల కనుక్షణమును నెర మ్రొగ్గవలయు;
విన విశ్వజననీకరుణార్ద్రమధుర
లోకహృద్బ్జాలికాంచాటలాలితుండ.

కొలిచి దినమును నాకిడు కూడు కుక్క-
లైన ముట్టనిహేయపదార్థచయము;
నారసన చవిచూచెడునది నితాంత
షడ్రసాతీతమధురరసాయనమ్ము.

నాశరము క్రూరనిశితకంటకకిరీట
పరినిపీడిత; మైనశిఖరితధాత్రి
తరుణతరణాబ్జసంస్పర్శ ధన్యతమము.

నాఁటిమొదలు దన్ని క్రుస్సి నానాఁట శల్య
శేష మైనను లోన విశిష్టవిమల
దివ్యకాంతిమయామర దేహ మొందు
దినదిన ప్రవర్ధమానమై తేజరిల్లు.

## శ్రీ భమిడిపాటి రామసోమయాజి

### నా పాట

గొంతు వోయి స్వరమ్ము రవంత యైన
పైకి తెలువడకున్నను పాడుచుంటి;
మూఁగ నైనంతమాత్రాన మొఱల వినవొ?
వినిన మానిన నేను మానఁజుర స్వామి!

ఈమహోన్నత పర్వతభూమిలోన
వెలుఁ గెఱుంగని లోయలో, శిలలపైఁ,
హా యనుచు పాడు సెలయేటి యొద్దనుండు,
కాల మెఱుఁగక పాడుకోఁగలను స్వామి!

అంతమే లేని నాపాటయందు జగము
లీనమైపోవు; నీవును లీన మగుదు:
ఈశరీరమె రాలెడ దేమొ; దాని
విడుతు, పాటనుమాత్రము విడ స్వామి!

చుక్క లన్నియు నీ రయి, సూర్యచంద్రు
లాకసముతోడ గరగి నాయందె కలతు
రప్పటికినైన నే పాట నాపఁబోను;
పాడుకొందు నీయొక్కస్వరమె స్వామి!

# ఏ మున్నదే?

ఒకసారి నిను జూచి ఉప్పొంగి పోయేను,
ఒకసారి నిను తిట్టి ఉసురోసుకున్నాను,
మాటాడ వని రోయింతో మరగి పోతున్నాను,
చెపితివా హాయిగా చెవులార వింటాను;
మబ్బులో నే మున్నదే, ఓచినుక,
మబ్బులో నే మున్నదే?

లిలో తేలేవు, గగనాన నిలచేవు,
ఉరుములో నురికేవు, మెరపులో మెరసేవు;
మెరపులో నే మున్నదే, ఓచినుక,
ఉరుములో నే మున్నదే!

తళుకంచు పరిగేను తలలపై పాడేవు,
శిలలపై పరుగెత్తు శిలయేట పాడేవు:
నిలు వెల్ల పులకలై కలగిపోయేలాగు
నిలుచున్న నను జూచి వలచి పైబడ్డావు:
నీలోన నే మున్నదే, ఓచినుక,
నాలోన నే మున్నదే?

నీతోడ నేగూడ నీలమేఘా లెక్కి,
నీతోడ నేగూడ నేలపై దిగజారి,
పూలలో, చేలలో, వనములో, వనధిలో
పాట పాడగ వీలుపడ దకటే చెప్పవే,
ఆటంక మే మున్నదే, ఓ చినుక,
అందుకు నే మున్నదే!

## నీ వెవ్వరో కృపాబ్ధి!

"తీరనికోరికల్, నిదుర దేరనికనుకెప్ప నీడలం
జేరి, నిరాశచే గరగి నీరగుచున్నవి; మందహాస రే
ఖా రహితమ్ములై పెదవికాంతులు పేదరికమ్ము నొందె; నీ
తూరుపుసంజ తెవులుగదో వల బట్టిరి వేల కోమలీ!

ఆలలితాస్య కోమలనవాబ్జమురీతిని వాడియున్న, నీ
పూలసరమ్ము చేత గొనిపోవుచు, నొంటిగ నిర్జనస్థలీ
కాలకు, సందెచీకటులచాటున నెవ్వనికోస మిట్లు నీ
మాలతికాత్మలై పయన మైతివి చెప్పు గదమ్మ కోమలీ!"

"కనికరపునీడ కరవైనకడకుదారి
లోకమందున నీ వెవ్వరో కృపాబ్ధి!
అదిగో, యాలింపు నవ్యదివ్యామృతముల
జల్లువల జిమ్ము నాధుని వేణుగీతి!"

"ఈ పృథివీతలమ్ము నిమిరించిన చల్లనివాపులందు ల
జ్జా పరిపూరితాత్మ నొకసారి యురమ్మున వీణ వాని సౌ
ధోపరికాంతసీమ వెదయూరువుతో శ్రుతి చేయునంతలో
సైరగరాని మంజులరసస్వరవేణుసుధ ల్వినంబడున్.

"అప్పుడు వేణుగానవరసాంకురముల్ వెలయించి సోకి, పావన
ప్రేమతరంగము ల్పులకరించి మనంబున పొంగిపోవ, ఆ
శ్యామలమూర్తిదివ్యచరణాంబుజ సేవకు జీవసంతసం
ధ్యామలవీథుల న్పదములాడుచు పోవుచునుంటి నొంటిగా."

# భయము నా కేల?

ప్రవిమలానంద మందానిల ప్రశాంత,
శీతలోర్మికాడోలికా వ్రాతమందు,
మధుర హేమంత చంద్రికా మౌనగీతి
సాగి దెస లంట నుయ్యాల లూగు నపుడు!

విశ్వగర్భాన కార్చిచ్చు జాడలు తీవ్ర
శోకదావాగ్ని, పరవశాత్మైక్యస్ఫూర్తి,
చల్లనై, కన్ను లరమోడ్చి, శాంతదివ్య
ప్రకృతి మంజులగాన ప్రసరతిలోన
మునిగి పడి లేక కొట్టుకపోవు నపుడు!

అతిశరోదార దీర్ఘారు నభయహస్త
మ్మృదులసీతలదళముల మేను మరచి
సృష్టి పనివారలై నిద్దురించు నపుడు!
వజ్రినై, జేలనై, విలపించి పోవ
భయము నా కేల ఇంతవిశ్వమ్ములోన!

# శ్రీ భారతుల మార్కండేయ శర్మ

## నేమి ధ్వని

ఔ నా సోయి రథీ, ప్రయాణము సగం బయ్యెన్; పిపాసాంశుధా
రాశైత్యము సౌఖ్య దద్దరిలి నిద్రాముద్ర వీడెన; గతా
ధ్వాసైకాంతికదూరదేశముల కస్సార న్విలోకించి నీ
అనాళ్యం దలపోసితో, వలన తీయాం జూచెదో తప్పదో!

చివురుంగేలు కదల్చి సౌస్వము పచించెన్ పల్లెపూవోట; కా
దవుల శ్వాచ్ఛితి; గర్వపర్వతమునుమీద న్నిల్చి గుర్తింప నా
లవు తాబోలు; ప్రవాళి విప్పి పుడతో లజ్జాశ్రువున్ దాల్చె దు
ర్గవనీప్రాకృతగర్తవీథుల మెలంగంగా ప్రయాణించుటన్.

వలకేని న్విను మాటమాటకరుసన్ వాక్రుత్తు; పర్వోత్తు గు
బ్బలిజా లోప్పె కలపూర్వదేశపదప్రజ్ఞానగుల్ సైకత
స్థలుల న్నాత్రయశ యుండ జ్వాడ; నచలోర్ధ్వప్రస్థరాధారతన్
పులినంబుల్ రచియించె జూచె; దెక్కడో తు నీతునుసీం దూకగన్.

గురి గోల్పోయినధన్విబాణమవు; వీడంబోతె మా కట్టు చే
కుర తేల్చాచి దివిం గ్రహింప అం దెక్కు శ్వేతులంగూర్చి విం
దుర- ఉల్లాసిని గా ద్వితీయకళ వాదో? పారితారాధురం
ధరతన్ లోకము ముంచికొందో? ఎటు లైన స్వీయభిష్టంబకా!

గతుకుల్ గోతులు దూకి కిర్పు సడలంగా నడ్చె అప్పై మహో
న్నతగోత్రాగ్రసమస్థలంబునన ఉండం గోర తీ స్యందన
స్థితి గాలింబలె వేతరంగల వికోషవ్యస్తమై; నిల్చె అ
ల్ప కటీర్ల్లిల మొరంగి పోవు; ఎటులే స్వస్థుండ నైతందుచే.

ఏలా కన్గన శేఖరింప దెస లన్వేషింతు ? నీపై ప్రపం
చాలోలానిలరంహతిన్ వెలుగ దీపాంకూరము న్నిల్పి, యు
త్తాలోల్లోలలయప్రవాహము కటిం దాటించునా అంచు ఆ
లోలిం దూలెను; కేటిదాక సుఖముం జూరాడుటల్ చాలవే ?

## కా ల స్మృ తి

అదిగో, అయ్యదిగో, అవం గనులు కాయల్ గాదు; ఎద్దాని కే
చెదు; నైసర్గిక కార్యసంకలన నీచే బద్ధవిధ్యాదు లెం
చెదవో ? కాల ప్రతిప్రశాంతిక్ష్మజనాశీర్వనలిం జూచి నా
యది; నా కై తరిపే ధియున్న దనియుర్ వ్యాసంగముం జేయుదో!

సుకృతివి పారవశ్యమయశుద్ధి గడించెను నీగులాబి, కొం
దక తిని తూని కట్టితివి చాలద ? కావ్యవిచిత్రచిత్రణ
ప్రకరము నీవ యోటకు దివస్పృథువుల్ ముడిపెట్టి పెట్టి యూ
రక చెడిపోయె; దిమ్మెదము రాగల నైచ్ఛికవృత్తసంగతుల్.

ఓయి అమాయికా, నవనవోదితసృష్టిబడిన్ ప్రతిప్రభా
జాయుతసీమల న్నిలిచి అర్పెను పెద్దయెలుంగు పెట్టి; జో
రా, యనుకొన్న చెర్వగును స్వాంతము; నీమరదృష్టరేఖ ముం
దై అరరి న్నిగించె; ఇక సారయు పొందెదొక ద్వాఃప్రభూణమున్.

రాకాచంద్రికవోలె కైరవదళప్రస్ఫీతపల్యంక ని
ద్రా కౌతూహలివై సమాధిపరలోదః ప్రాభవం బూని దో
యీ, కాదాచిక; లే, చపుడ్పుడగ పోయించెన్ డమర్వాద లిం
కే కాలాధ్వగు; డాగ డొక్కనిముసం బేం న్నవత్వాప్తుడై.

చరమశ్లోక మొకండు నీయెడద వెల్వన్ రూపుగొన్నట్టి దు
ర్వారమానుష్యకహృద్రవాక్యముల దివ్యం బాలికేనైన దే
ది రచింపన్ బనిలేదనుకో; మృషలు నేతృత్వంబు ఘోషించు చెన్
దెరమై; కాన నిజప్రభావమును వర్ణింపించుకో గల్గెడిన్.

## రవి బాబూ !

హృదయప్రహారముగ ఎటు వచ్చి పోయితివో ?
ఎదను గుర్తింపలే దింతను శిశుత్వ మట-
నిదురలో తూగుచుంటిని రవీంద్రకవీంద్ర,
ఇద మిత్థ మందు గుర్తింపలే నైతి నట-
అంధకారపరివృతాఖిలరాత్రులన్
నంధించితి ప్రభాతచారుప్రభల జేరి;
ప్రత్యూష సతి చెట్టబట్టి వాహ్యాళిలో
అత్యూర్జితపథాల అలరించి యుందువు.

నీయాశకలకాబ్ధి ఈనిఖిలజగము
మునక లెత్తు- అత్మజ్వలన్మణివి బాబు,
ఒకమనోహరగీతినై ఒలవియుంటి;
నేను దత్తానమును గాగ ఇచ్చగింతు.

నీమహాపూర్ణకవిత విధాతృకృపణత
పో మహైడిప్రతికృతి యని నామది నలరుడు
కరుణాశ్రుకలితవిక్రమ గృహాశ్రమధర్మ
ములను వాల్మీకి యెవ్వడో వచించె
కర్మవైరాగ్యనిష్కామశౌర్యప్రచా
రమున వ్యాసు డనన్యరక్తి చెంచె

కల్పనానల్ప సంకల్ప కల్పకతరు
  చ్ఛాయ భాసుడు స్వర్ణసరణి దీర్చి;
ప్రణయ కైవల్య కాంక్షా ప్రకాశసార
  ద్రష్టి కాళిదాసుండు ప్రకృతి జూపె
ఔపనిషదమృత ప్రవాహముల ముంచి
తరచి విశ్వకల్యాణమంత్రము జపింప
జేసి ముక్తి చూపితి; కవిశ్రేష్ఠ, విశ్వ
విజయ రాంచల మూర్ధి నున్నందు కాంతి.

నీరచనంబు లీశ్వరుని నెత్తిన నిల్పిన అర్చనా సుమా
లై విలసిల్లి, కాలగతి నట్టి అసంఖ్యకవిశ్వరీతులా
గా వె! ప్రవక్త్రసత్యములుగా వెదజల్లబడుగా రవీంద్ర, నీ
భావ సరిత్ప్రసారణుల భావిమలుహాన్సుల ఇంద్రజాలముల్.

## హా తా శ

కలాయసుస్తోత్రితకలకంఠీ కులకాకలీకలకలధ్వనితము
ఉషోగళగళజగజ్జనహితాశీషోక్తి సంకలితమంజురాగము
రసలోలుపభృంగరాజసంగీత సుధావిముగ్ధవిహాగతుందిలము
వానీతకుసుమకులవిలసితప్రాతః సుసమయవిశ్వమోహనాలపనము
మధురహూణకాంతకరకమలకోశ శిథిలవినిస్సరత్సుధాపూరము.

ఏమి పని యెవ్వరికి గాని ఈఊపరన
వాటి పూ లేవి? ఇటు త్రుంచి పారవైచి
త్రొక్కి తొంబాడు చేసిరే ఠక్కు లెన్ని
దుల్లి క్రిందబడ్డవి! కటా! కాల్లగొట్టి.

ఈ దవు లూగ్చుకొండ్లు; తరు లిట్టటు పోటుగ త్రిప్పి త్రిప్పి ఇ
ట్లాడక పూలు నల్గి నలిగియైనవి ! కొమ్మలు పిడ్చిపిచ్చి ఏ.
రో దవి చూచినారు; హృదయోద్గతభావప్రకటనాల పెంచినా:
నూచినకొమ్మలా ! పెరడు లూష్చినపోదల ! వ్రాల్చినాకలా !

పూలబాస తెలింగి పుటలు విప్పి వినఁతు
బాడు తెరలదెంట్లనదుపల యివి ?
సందేశములు తెచ్చి మందమారుత మాకు
లకుమర్ధ్య మాట మార్గంగ నేల ?
నిర్ఘురశికరోన్మదభ్రనంభావన
శిలలో కరిందనా తెలి దొరలె ?
పధికపక్షులకు కారుణ్యరూప పెరుంగ
కడె యిచ్చు అతిధ్యనియతి రోంది !
తోటలోని వాగరు లన్న పాటివార
లేని కొలి లిడంచుంటరో లేద ? మిటికి
మించుత లైర ! దోహదశక్తి మొదలి-జోని
రీ అనాథాంధపంగుహీనాయతములు.

సరలస్వభావకర్షకునాగరితలాన
శ్రీమతీకరార్జితద్రవిణ ముడగ
తండ్రికిత్రికి సుతత్యాగమ్ము అగ్రిజా
పత్న్యభిమాన అత్మబలియు పెంరగ
యువతీవిధాసన్ధ హైందవజాతి ని
ర్మాణవైదేశికపరిధయు మాని
కృష్ణవాంశికమాధురీవేణికలు కలా
ఖిలయుద్ధాల ఏదూల నాదిగ

ఇది వసాన సంఘటనమ్మొ ఆది పురాణ
ఎటులు గళరుద్ధగిరి కాన్పుతిరో! ఆకు
లాకులితకోపితస్వరాలాపనము లె!
ఇంక తత్తాన మె ట్లఘోరింపగలదో ?

హృదయవిదారిదళృత్యము కదే యిది; కోకిల, నీదు జీవన
పరిదగళమాధ్వి దాచుకొనుపట్లు వసాన హుళక్కి; కామ్మొ ప
న్నిదము గ దేవ నందనవనిం దొరకింపగ నుంటినో అదే
యిది; కడ లేనిన్యూనతగ ఏడ్చు: పరుష్ఠలి; ఏల మాల్గగా ?

## బ్రహ్మాంజలి

పారిపారి గ్రీష్మచంచలిత గుర్రింగుచు శీతమయూఖపూర్ణిమాం
కుర ముదయించు కర్పూరపురోవల నీరము లాడి, మించువా
దర కాలిపట్టుపచ్చడము దాలిచి వాసకసజ్జికాయిత
స్ఫురణ రహించుచున్నది ప్రభూ, కయినేతలు చెప్ప నేటికిన్!

స్వారుపవనపరిఘ్రాణమున జారినమంజులపారిజాతమం
జరుల రచించి నీజలదజాలవినీలవిలాసరేఖ, పై
పొరల మిటారముల్ చెరగిపోవగ నీక తమాలవర్ష జా
వరణమునందు దాచెదు; కనరాని ప్రభు, చూచెదు ప్రిన్వదృక్కులన్.

విరిసినకల్వతూడిగిలి వేదుల తొల్కరిజల్లులం బరా
మరిసము బొంది అసురభిమార్గముల న్నిదలేక నీవు మా
మరయాదనీరగాంకురచయంబులతో కుశలంబు లాడి నీ
నిరవధికానుకంపమున నేమని యున్నది నేటికీ ప్రభూ!

సరసకరోజినీకలకారముల స్వేదజల్లు లందనుం
దరుల గళత్స్వనమ్ము పరిమర్దానలయుక్స్వనమ్ముతోడ సు
స్వరయుతరాగ ఖేలనము సల్పుచునున్నవిధాన దోచి, కా
తుర పిలు వాసియున్నది ప్రభూ, యమునాపులినప్రసూనరాజిం.

విరియుచునున్న చెంగలువ వేను తుషానున దౌష్పదోగి శ
ప్వరశుదుమారత్వ న్వేశదపూరములం బరిపూరితంబులై
తరుణసమీరవారము లుదాత్తల గారియపెట్టు సర్వ నీ
మురళివిరాగగీతికలె మోగినచో తిరిజగంబు లూగవె!

## శ్రీ అన్నమరాజ శర్మ

## కవి జీవితము

కవికుమారుండనై పుట్టుకారణమున
సతతపరిణామకాలవిశాలవీధి
స్వీయజీవితకావ్యకర్తృత్వవృత్తి
కాలిచిహ్నాలు ముద్రించి కడగుచుందు.

శర్వరీస్వప్నబంధమ్ము సడలిపోవ
నలతినవ్వులు మోములం దలమికొన్న
విచ్చుమొగ్గల సైక్యమై వేగుజాము
పాడుచుందును బాళి విఖ్యాతగీతి.

శ్వాసనసంచాలనమున కిసాలయములు
గుసగుసలు వోవ నొంటినై కూరుచుండి
హృదయకావ్యమ్ము నొకమారు తెఱచి చూతు
వింత లగుదత్ప్రబోధముల్ వినెదు వేడ్క.

సమయతూలిక స్వర్ణరసంబు గూర్చి
పశ్చిమాశను చిత్రముల్ వ్రాయువేళ,
స్వప్నసీమకు కుసుమగుచ్ఛములు త్రోవ
చెప్పరాని వియోగమ్ము చెందుచుందు.

శ్యామలాకాశవీథి నిశ్శబ్దరాత్రి
గాలులు భావోదయము నరికట్టలేక,
ప్రకృతి వినగల్గుమృదులనిస్వనము గదుర
స్వర్గదేశవాసులకు నుపన్యసింతు !

నరకమో, త్రిదివంబో మనంబునందె
భావసంవేగభరమున బహుళగతుల
ప్రతిదినమ్ము జీవితావస్థ గనుచు
దుఃఖసమ్మదబాష్పముల్ తొలకరింతు.

## ప్ర ణ య ము

ప్రణయిని, గులాబిమొగ్గల బరిహసించు
నీకపోలంబు గమ్మన నృత్యమాడు
రక్తిమాంకూరముల రాగరసము జింద,
విడుతునే నేడు ముద్దుల గడుగకుండ?

రామణీయమెందు పాలిత రాత్రియందు,
మాధవీలతాగృహమున మాటు నిలిచి
వీణ సంధించి భావాతిరేకమైన
ప్రేమగీతంబు పాడగా వేగరమ్మ.

బొండుమల్లెలతావులు నిండుకొనిన
కొండకోనలఁ జరియింపఁ గోర్కె కలదొ,

# మహోదయము

కనకురంగీవిలోచనా! భయము దక్క-
రమ్ము, నాతోడ ప్రణయసామ్రాజ్యసీమ.

చెలులు లేరందు నింతయు జింత వలదు,
తరళనేత్రలు హరిణకాంతలు నిరంత
రమ్ము నిను గూడి మోహనారణ్యసీమ
లీలమై నడచెంతురి కంపాలకాంగి!

లేతమామిడికొమ్మల కూత లిడుచు,
గండుకోయిల లాపియింతు గానమునకు
గల్పనరయొనర్చి యర్ధరాత్ర కవిని గాన
పాటలాధర, వినిపింతు ప్రతిదినంబు.

వలలుకేలకు భేద మేర్పడక శ్రావ్య
రాగముల జిల్కు-చెలరేఁటిరాణ మలరు
రమ్యవీక్షాస్థలమ్ము కేరంగ రమ్ము,
అబల, వచియింతు బ్రేమరహస్య మొండు!

# మీ రా బా యి

పరవశోత్సుకభవదీయభావపుష్ప
మూగిపోనో లేదో; చలిమంచుపొద్దులందు
హృదయనీరాజనమున వెలిగించినట్టి
కర్పూరపుదీపు లారలే దిప్పటికిని!

ఆత్మసర్వస్వమును హృదయాధినాథు
డైనయతనికి కర్పించి, అక్క- టకట!
కంఠభోజనికోర్ధాగ్ని గూలినావు
బ్రతుకుచెదరు వెల్ల ముందుకే రాలిపడగ!

విరహావిహ్వలరాలై రాధ వెదకె, వెదకె,
విసివి కోపాన కృష్ణు శపించె. గాని,
మీర, నీ వేణుగాన సుధామాధురిమతో
బాష్పధారాభిషిక్తగోపాలు డెరుగు !

మర్మకవితాసుధాసంపన్నగాంగాతి
మంజులం బైననీ గానపు జీవమున,
నీయమునాతీర మెచటికో చనుగ రాదు,
దారి దాపింక మాలతీతటమునుండె.

మృదులరాగాశ్రయ మైత్రనహృదయవీణ
సన్నతంత్రుల భక్తినే యుయ్యెలూంచి
పాడి, ధగతేజోయుద్ధుల బాదుదున్న
మీర! నీ ప్రేమమాహాత్మ్యమ్ము మీర గలమె?

నీ యశోగానకథనపరోత్పమతిని
పాడుచుండు అరావళీపర్వతాట
నీ దరీఝరీకట కాళ్ళ్రవిశతి ముక్త
కంఠమున భక్తిపులకిత గాత్రి మగుచు !

## శ్రీ పంద్యారం సుబ్బయ్య

## వేడికోలు

విరులం గాని పూజ సేతునా
సరముల్ గట్టి బుజాల వేతునా
సరసోక్తుల గీర్తి సేతునా
కరుణార్ద్రాత్మవు గమ్ము శారదా !

పలుభంగుల నందు నీగరిఁ
దెలియంజాలితి, తిక్కయజ్వప
లుక్కుల చేత; ఎదందలోన నా
వలనం దృష్టి లవంబు పుట్టెనే!

చివురాకుల నద్దు నాలుకిం
చి విసన్ దిక్కులచెంత బోరాడన్
భవదంఘ్రిబద్ధకింకిణీ
రవ మం చాత్మ దలంపు గూరుచున్.

శ్రమ మెంచక యన్నిసీమలన్
గాపుక న్నాపుది నన్ను గన్గొనఁ
శ్రమ మూడ వచింప నెందు నీ
విపులా కారము విశ్రమించునో!

విమలం గొని పూజసేతునా
సరముల్ గట్టి భుజాన వేతునా
నరసోక్తుల కీర్తి సేత నా
కరుణార్ద్రాత్మవు గొమ్ము శారదా!

## సముద్ర గానము

### ౧

ఇది మహాంధకారంజితనిశాంత మిందు నేను
చెవులు తెగగోసికొనినట్లు శిలలు కరగి
పరవ నీపాడదొడగినపాట వింటి

అమృతమయ మైన దాగీత మంతకన్న
సుమధురము నీలసద్గళస్వరము జలధి!

ఇపుడు నీమది నిండెనో యేమొ పొంగి
పొరలుచున్నది. ఎదో మాఁరుమ్రోగుచున్న
దదియు నీపాటవలె నున్న దట్లు దేని
చెరచి మ్రోగెదునో దాని నెఱుగలేను!
భ్రమసి దిక్కుల జూతు, నేర్పడదు దారి.

౨

మేఘపిహితభ్రతావల్లికి మేళవించి
ఏకతంబున నీవు రో జెల్ల పాడి
చాల నలసితి, వదె గాఢసంతమసము
ఘనభోంతరముల వెంట బొదుగుచున్న
దో గురూ, నిద్ర గూరు మే జాగరూక
తా సమన్వితహృదయుడనై సమీప
సైకతంబుల సత్కావిస్తన్య మైన
నీరవోద్వృత్తి మరయుచు గూర్చుచుందు.

అటు లుండె శాంతిముగ్ధము
పటీరశీతలమూ నైన ప్రకృతిని నే ము
ద్భట లాడి యుదిని గాంచెద
దటాలున నర్భవత్స్వరూపధావళ్యంబున్.

ఏ శుభోదయవేళ నా కింపు గూర్ప
మేలుకొందువో! వళ్ళి మేళగించి

## మహోదయము

ఏలలితరాగపుంజము నాలపించి
నీహృదయగుప్తభావము సౌహృదమున
నాకు నెరిగింతువో! ఎప్డు నీకరము
నూతగా నాదు దోసగుచు నూకుచేల!
నీకునై వేచియుండు నిశాకరుండు
కానిపింపనిచో కన్నెకలువరీతి.

## ప్రకృతి పరిచితి

నీకమనీయరూపము గణించి పదంపడి నిన్ను జూచి పో
లేక యిటన్ నిలంబడితి లేచి, పరీమళ మానవిమ్ము చిం
తాకులితమ్ము నాదుహృదయ. మ్మట నాదట పొందిపోయు నే
మా కనుగొంద మానవనవోజ్జ్వల చారుతరప్రసూనమా!

పొదుపుటీరండలో కదు బోలుచు తన్ను
విడిచి నే బోదు నని వెక్కి-వెక్కి యేడ్చి
మంచుకన్నీళ్ళు గార్చు నీమాతృవల్లి
స్వాంతమున శాంతి గూర్పుమా సాగిపోదు!

## శ్రీ తెలికిచర్ల కృష్ణమూర్తి

## కాబోలు!

నవవసంతపు లేమావిచిగురటాకు
[illegible] గొంతెత్తి పాడు[illegible]

కోయిలవిధాన, నునుదీగకొన వసించు
విడివడని మొగ్గలోనుండి వెడలి శ్వేత
కమ్రకావుల బోలు నీకన్నులంపు
తలపులెల్లను చిన్న పాటలుగ కూర్చి
యాలపింతువు కాబోలు.

మేలిపసిడి
చాయ తొలికించు మైదీర జవ్వనంపు
తొలిదినమ్ముల దొడిగిస వలపుపూవు
ఎడద వికసించి మెల్లమెల్ల కదల జిమ్ము
పరిణయసౌరభములతీయదనము గ్రోలి
సంభ్రమాశ్చర్యములతోడ సంతసించు
చుందు కాబోలు—

ఒంటి గూర్చున్న వేళ
ప్రేమపుదలంపు రెక్కల విప్పి యొగసి
తెలిసి తెలియని వింతసీమల యథేచ్ఛ
సంచరించుచు దరహాసచంద్రికలను
జిలుకుచెలికాని యౌవనకళల వెలుగు
మధురమోహనమూర్తిని మది లిఖించు
చూచుచుందువు కాబోలు—

## రహస్యము

కేటకేనియు డాలిచి తీయనైన
వలపుకావుల విరజిమ్ము నలరుకన్న
చెలిమి సేయంగ వగచుచు లలితమధుర
గీతముల కాను పలికాడు చేతమునకు.

## మహోదయము

అమధురగాన మాలించి యలరు తేమ
తిన్మ్రయుతి కెందు, నళిరాజు తన్ను జేర
వరుగుదెంచుచున్నాడు కరుణతోడ
ననుచు తను పెల్ల పులకింప నధికసంభ్ర
మమున గడ తెల్ల పరికించి వడకు, గాని
యెఱుగ దింతకె తనుగూర్చి యెల్లదెసల
పరువు లెత్తుచు, వెదకుచు, వలపువాడు
వలకె మది గోలుపోయి యానందవశత
బాడుకొనుచుండె జిలిబిలిపాట లనుచు.

తనజిలుగురేకు మెయి మెత్తదనము, తనయొ
డంద సందానపేర్మి మకరందరసము
తను గడల జిమ్ముమేల్సౌరభావిలాసపు
నలరుకన్నియ యెఱుగదు—

తెలిసి తెలియ

రాని జిలిబిలిపాటలో లోన నడగు
వరప్రతీయదవమ్ముల కలిమి యెఱుక
మూరు డెఱుగడు— అతిసుకుమారమూర్తి
యైనవిరిచేడె తనప్రాణ మనుచు మిగుల
కోద మందును—

మోహనస్వాదుగాన

రసము గురియించు సుందరశ్రవణమూర్తి
యతనుడే ప్రాణకాంతుడటంచు వలపు
భోటి యనుకొంగు—

ప్రణయాన మునిగి తేలు
మృదులహృదయమ్ము లీరీతి మిగుల వలచి
కదియుచుండు రహస్యమ్ము కనిరె కాని
మోహపరవశులను ప్రేమముగ్ధులైన
ప్రియుల కేరీతి దెలియు—

△

నాముఖాలోకనమ్ము కంపించు వేళ
నీరూపమె జెల్చి బాధించునే, నాయ
నాథ నిరుపేదవిచ్చు దసంపులెల్ల
నీ కఠిన కఠోరముగ దోచెనేని సకియ,
నన్ను క్షమియింపు మింక నెవ్వడును గూడ
నాయభాగ్యపుమోము గన్పడకయుండ
దాచికొందును జీవితాంతమ్ము వరకు.

కాని, కాలంపుగతి నెన్నడైన గాని
విధివశమ్మున నీవు జీవితపథాన
నడుగిడుట కల్గెనేని నారూపలైర
కావ మిప్పటివోలె జ్ఞాపకము సకియ !—

△

ఈ వియోగగీతిక లెవ్వడేని నాయ
భాగ్యవశమున నీకంట బడెనయేని
అవల ద్రోయుము నీకనర్హములు సకియ !

వలపుటాఁకలి తీరి నావలెనె యూన
జీవితమ్ముల నొంటి గృశించు భగ్న
హృదయులకు కాని అటుగా బ్రతుకు గడచి
కలత నెరుగని సౌఖ్యజీవులకు కావు.

ఈవిరహగీతికలు శోకభాగధరము
లివి పఠించిన నీపూవుబోఁడి కలంగు.
అవిరతానందవిలసిత మైన నీకు
జీవితమ్మున నను చింతసేయునందు
టెరుగుదును, కాని గాటంపు మరపుతెరల
నడగిపోయిన నాకు నెయ్యంపు కతలు
ఈవిరహశోకగీతి నాలించినంత
నులికిపడి నీవు మెరపుకత్తులవిధాన.

△

నేను మరణింతునేని నన్నెనరంత
రమ్ము స్మరియించి బాష్పధారలను గురిసి
నీవు విలపింపకుము శోకదేవివోలె
మనప్రణయమైత్రి యంత మరెయ్య నని రోయించి.

సృష్టితొలినుండియును నవిచ్ఛిన్నమైన
మన చిరంతనప్రేమ సంబంధమునకు
నంతరాయము సంప్రాప్త మౌనె నెమ్మి
చెలువుదైవమ్ము విస్మృదచేయు కతన !

ప్రాణసఖి! ఈయాన తీర్థయాత్ర విడిపోయి
కలియుదుము సుమ్ము పుణ్యలోకాల మరల,
ఎన్నడో వీడి, ఇల జన్మ మెత్తి యిచట
కలిసికొనలేక చిర మొందెదోయి చెలియ.

## శ్రీ నాదెండ్ల వేంకట రావు

## విరహము

ఎంత చక్కనిపాట నీకంఠమున
నుండుకొని మూగవై పోయియుంటివి కటా!
తొల్లి నీనుండి గానంబు దోచుకున్న
కోమలకరాబ్జ మేది? వీణామతల్లి!

వంచి కలపించి కన్నార్పు చెలిమిజేసి
తీయపాటలు నాల్గు పాడించి రేయిటకొ
నిర్దయత నొంటిగ నిను విడంచి నిష్క్రమించ
స్తబ్ధవై పోయి యిటుల నిశ్శబ్దవయితె!

దేవుడుంచియు దుమ్ము పట్టినది, తోంటి
యాశ్రితయు దూరమాయె, తంత్రి యెక్కటిక
తిరిగి రూపుదేసి ఆపాట మనుగడొంది
మధురగీతులు పాడించి మనుపలేవో!

శాపగతు దైవసామ్రాజ్యదండమునను
నిజమహాశక్తి నెరుగక విహరనుండె
లెమ్ము మునుకొల్చు నిను మట్టి తీపలేమి!
పాడి వదనాడి, యూరికే చేపలేమి?

## కృతజ్ఞత

ప్రేమవంటిది మరి కానబోదటందు
ప్రేమచేతనె జగ మెల్ల పెరుగు ననుదు
ప్రేమకొరకేమియైన సర్పింతు రనుచు
ప్రేమకోసము ప్రాణముల్ విడుతు రనుచు
ప్రేమ వెలిలేని యానందధామ మనుచు
ప్రేమ దేవుని కింకొక్కనామ మనుచు
ఎన్నిగ్రంధాలు చదివియు నెరుగనైతి;
నీచెలిమి గాదె వెన్నెలీ! నేటి కిపుడు
నిజముగా ప్రేమ యన నేమొ నేర్చినాడ,
మందబుద్ధి కవినిగా మారినాడ.
బహువిధక్లేశభరిత ప్రపంచమందె
నిరవధిస్వర్గసుఖరుచి నెరిగినాడ
నిర్భరానంద నిర్వాణనియతసుఖము
నిట్టులే యుండు ననుచు నూహించినాడ
ఇంత పరమోపకారి, నింకేవిధాన
నీఋణం బేను దీర్పగా నేర్తునొక్కొ!

## ముద్దు పలుకులు

ఏమి రాగమొ? తాళమో? యెఱుగకున్న
పాడుచున్నది తెలియనిబాల యైన
హాయి మనిపింపజే శ్రవణపేయ మగుచు
దేశ మలరించు భవ్యసంగీత మెప్పుడు.

కూసెనదె కూయుచున్నను కూత కర్థ
మింతుకయు బోధపడకున్న నేమి లోటు!
మనసు రంజింపజేయదే? మధురఫణితి
కూజితం బొనరించెడి కోకిలమ్ము.

పొదలు వెన్నునిపొక్కిటిపువ్వుకొన్న
వదనమున తొల్త వెలువడ్డ మొగటితనుల
భావ మెఱుగక పోకున్న బ్రియద మిడదె
శ్రుతిహితస్వరశబ్దసంయుతము లవ్వి.

పదము లస్పష్ట, మర్థసంపదయు సుంత
కుదురకుండిన నద్దాన కొరత యేమి?
తొట్టిలోపల నున్నమా చిట్టితనుల
పుట్టతేనియ కొలుపు లుట్టిపడవె!

# శ్రీ అత్తిలి సూర్యనారాయణ మూర్తి

## మే లు కొ లు పు

పిల్లతెమ్మెరపడవలో ఒక
తెల్లవెలుగులపడవ నెక్కి
పల్లవాంగీ తేలి వచ్చావే
అల్లరాతిరి ఝల్లు మన్నాది బతుకుబతు కంతా,
ఓమల్లెపూవుల మత్తుదానా!
జల్లివిరిసెను హృదయవన మంతా.

పడగ త్రాతెరచాప లెత్తి
ముడవకే ఆగింది యానము
అడుగు తడబడా నడకతో నీ
నడుము జవజవలాడి పోగా
జడలో మల్లెలపూలు జాలుగా
విడిన పెదవుల నవ్వులాడా
కడిమిపూవుల పదుగుదానా
ఒడిని వాలితివే!

మేలుకొన్నవి నాది కన్నులు
మేలుకొన్నది నాది కంఠము
మేలుకొన్నా కొత్తలోకంలో
పారిజాతము పరిమళాంగీ,
చేరనదా నన్ను స్మృతికళంకమ్ము!

## నీవు—నేను

ఏపూవు విరిసినా రేచుక్క మెరిసినా
నీవె నాకై వెలసినా వన్నె భావమే!
వీణతీగల వాలి శ్రేణ్యు ప్రసరించినా
కోమలపరాగమై కుంచె ప్రవహించినా
నీవిలాసము లన్ని నాయందు కనుకొందు.

బహుళపరిమళపూర్ణ పవనమ్ము వీచినా
మెరుపు సందిట నీలమేఘమ్ము తోచినా
నీవె నాలో వెలుగు భావమ్ము కలుగుతో!

## శ్రీ అత్తిలి సూర్యనారాయణ మూర్తి 

ఆకాశకాముకుల అబి బింబించినా
గానమేళవులగిరి కరగి నృత్యమ్మయిన
నేను నీ పాట తలతు, నీవు నే నని తలతు!

## పుష్పాపచయము

తోటలో పూలన్నీ దోచేసినాను
నీపూజ కేపూలు నేను కోసేను!

పొదలు పొదలూ తిరిగి పూలమొక్కల కరిగి
పూసజ్జలో నాక్కా పూవైన తేనైతి ...తోటలో...
తోటలన్నీ కదలి నాటికల వెనువిడిచి
ఆశ కదలిన నట్టి ఆవేశములో పడినాను ...తోటలో...

ఎటు చూచినా పూలు ఇంతింత పూవుల్లు
ఎన్నెన్నొ తావులు పరిమళము కన్నె చిన్నెల పూలు
నవుము పెంచని పూలు పరిమళము పెంచని పూలు
చేవి నీకై పిలచి తేజరిల్లిన పూలు ...తోటలో...

తోటలో పూలన్ని దోచేను కోసితి
నీపూజ కేపూలు నేను తెచ్చానే!

## నారాయణ దాసు

విన్నావురా పాట కన్నావురా నృత్య
విన్యాసవిధికల విహరించు మధురిమలు.
పంచకేళలు చిలుకు పద్మాజుని రాణివిర!
కవిత వేదవ్యాస గంభీరవాక్కురా! ...విన్నావు...

ఆనందక లాస్యనృత్య మానాట్యగతులలో
కరగించు లాస్యాల భరతముని ఆడెరా! ...విన్నాము...
శంభో పదమ్ములలో అంభోధి అరచెరా!
కాళ్ళ గజ్జల మోత కంపించె కులగిరులు! ..విన్నాము...
సంగీతవిద్యలో చక్రవర్తివి నీవు
మహతీ విపంచికా మహనీయ రూపమవు! ...విన్నాము...
సప్తతి శరత్తులే చిత్తలై నడిచెరా!
వాగ్గేయకారకా, ప్రతిజ్ఞాధురంధరా! ...విన్నాము...

## శ్రీ కర్ణపాలెం కృష్ణ రావు

## కు మా రి

నాకవితాకృతి కందనినవ్యకళలు
హేమలత లయి పూలు పూయించుచుండె,
ఒకమహాశాంతి బంధు యొదిగి దిశల
బంచుచుండెను శీతలవాయువీచి.

చూడ చూడగ వింతసొబగులు గురియుచు
పగడాలు బండు నావదనమందు
ఉండుండి పలికెడు ఊహలలో కేవెం
వేదాంతభావముల్ విల్లివిరియు
ఒకనాటి శోకనాదు ఒకనూత్న భావలో
మాధుర్య మొలికించుమాట లూరు,
ఇంతింతలై శ్రీల నెగబోయుకనులలో
జగముల కేళికేళింకు నెలయు,

అనుదినంబును జూచుసర్వాంగములును
లలితసుస్నిగ్ధ మృదుమ విలాస మొదవు
ఆమహాశిల్పి నిర్మించి యువని కంపు
చిత్రముల మేటిచిత్ర పటికవు కాదె!

ఒక్క పదమేని, పాటేని యూహ సేయ
వలనుపడకున్న, శాసించి నిండుప్రేలీల
నన్ను నిర్విణ్ణునిగ జేసినావు తల్లి!
నీకు దీర్ఘాయు రస్తు! సుశ్రీ కుమారి!

ఏండ్లు పూండ్లును జాలునే యింపు లొలుకు
నీదుముఖపద్మమును జూచి మోద మందె?
పనులు పాటలు మరచి యీయాత్రతుకె నీకు
అంకితము చేసినాను దివ్యానురక్తి.

## సంశయము

అసలు, నీ వనువాడవు అవతరించి,
ఇంత లోవరించి యుండుట సుంతయేని
సత్యమా! ఏమొ! మా ఋషీశ్వరు లబద్ధ
ములకు తల యొగ్గ రెందు నేకలనైన.

మును లొసంగిన ఉపదేశములను గ్రోలి,
అమిత విశ్వాసమున వారి ననుసరించి,
ఆచరించితి, కాంచితి ననుభవమున
ఎదిరియు సత్యస్వరూపవ మింత దిమిడియుంట

## మహోదయము

సాధనంబున సమకూరు జయమటంచు,
పట్టు వీడక నమ్మి నీపాల బడితి
చిక్కియును చిక్కుపడవు వలి తరటిని
నన్ను చిక్కుల బెట్టుచున్నావు నీవు.

ఏటి న్యాయము? దేవా! యెప్పుడు నాదె,
ఇంతకే నీవు నాకు లభింతువని
అంత శ్రమపడి వెదకిన ఆయుశ్శో
సైత ముగిగకవాయె నీసహజలక్షణము.

ప్రేమతో నన్ను లాలించి వెదకొన్న
రాధ కనులనె నీవు కౌరవుల్ల జల్లి
మాయలు బన్నితి వంట, నామాట కేమి-
అన్మదాదులు నీ కొదవని గలరొ!

## ఆత్మార్పణము

అర్ఘ్య మెద్ది త్వదీయపాదాంబుజములకు?
కుసుమము లభ్యమౌనొ పూజింప ననుచు
వెంచితిని, వీద వనతి, ఏ మాయగలను!
ఆత్మ నర్పింతు గన్నింపు మమర నాథ!

అమృతలావణ్యమూర్తి! నిన్ను భువనముగ
హృదయకలమునన్ బ్రతిష్ఠించుకొంటి.
అలకింపుము నా మొర ననుగ్రహంబు
విలుకొను మాయి! అమరలింగేశ, నన్ను.

అరుగుదెంచితి నీసేవ కతిశయాన
ధన్యతముఁడను భవదీయసన్నిధిన,
వదలిపో నింక నన్ను గాపాడకున్న
అమరలింగేశ! ఆత్మార్పణంబు నీకు.

ఎవరి కేదుఃఖమైనను నెవ్వరైన
దర్శనము జేసి నిలువ నీధ్యానమందు
కరుణతో నాదుకొని వారి గాచువంట-
అమరలింగేశ! నాపూజ లందుకొనుము!

శివు డనుచు, రాము డనుచును శ్రీధరుండ
టంచు, వేర్వేర భక్తాళి యనుచు నుండ్రు
సర్వమతముల మిళిత మహాసార మీవె!
అమరలింగేశ! ఆత్మార్పణంబు నీకు.

దాచి చూడనియట్లు నీ నాచియుండ,
చక్రవర్తులయాటలు సాగుచుండె,
దాకపోయిన ప్రళయంబు గలుగకున్నె?
అమరలింగేశ! ఆత్మార్పణంబు నీకు.

అప్పుడు కవిసార్వభౌము డత్యధిక భక్తి
గొలిచి భవదీయపదములు గెలిచె నేమొ!
అతడు కనకాభిషేకంబు నంద నవగ
నీప్రసన్నతె హేతువు నీలకంఠ!

నాకు, అమరత్వ మిత్తువో! కాక, వరుల
కందగా రాజభోగము లమరజేసి,
ఉన్నయాస్వాస్థ్య నిచట నే యుండ మనెదో!
ఇచ్చవచ్చినగతి ప్రసాదింపు మయ్య!

వాగ్రిలి పదునాళ్ళ శర్వరీ రాగవీథి
పులకరించు సుధాస్వామికలవిపంచి

## హైమతీ!

హైమతీ! నీ వొసంగిన పూలమాల
గళము సంధింపలేను త్రుంచికొనలేను
ఇంతసంతాప మింతఆహ్లాద మొంగి
ఏప్రణయశక్తి నేమి సాధింతు నబల!

నే నెఱుంగుదు జన్మజన్మాంతరముల
నీవు నాదానవే, యుగాభ్యుదయవేళ
సత్యవంతుడ నేను సావిత్రి నీవు-
మృత్యుగళమున కాలపాశమ్ము మనది.

నందనవనాల తొలుత వసంతనాట్య
మాడినది నీవు, పాట పాడినది నేను
వెండిమబ్బులకోట, జాబిల్లి రాల
చలువ మేడలు మననివాసమ్ము అతివ!

హైమతీ! నీవు పాడినపూలపాట
వినగలేను చెవులు మూసికొనగలేను!
నరకలోకంపుటేడ్పుల దొర్లింతు నొకట
స్వర్ధునీశీకరాల తేలింతు నొకట.

స్వార్థలోకమ్ము పూలపందిళ్ళు కాల్చి
వలపుచింతల చిచ్చు మండింపనిమ్ము,
వదలిపోలేను నిన్ను దేవీ! మఱియు
కవిత నీవు, గానము నీవు, ప్రాణ మీవు!

# సంకేతమునకు

నీ
కలలు పెదవుల ఒక్క - చిగురుపువ్వు విరిసి
వ్యాప్తమగు నిండు వెన్నెలపూత పూయు
నీ
చరణమంజీర స్వన మిటు కదలి
నాదమొద సహస్రవీణియలు మ్రోగించు
మంత్రకత్తెవు నీవు
జీవనము లంటి
కావ్యహారమ్ము,
హృదయనీరాజనమ్ము
నీకునై కొని పద్యాలెత్తెదను నేను
ప్రేమతీ! శ్రీమతీ! సుధాశ్రీయుతములు
పరిమళపునీతములు కళాప్లావితములు
అభిసరణవేళ నేల సంకోచ మువిద!
బయలుదేరుము ప్రేమసంకేతమునకు.

# పాలి కాపు

## నేను

రేయిజడలో పూలు రాలి రాలకమున్న
తొలికోడి మరికోడి కూసి కూయకమున్న
చిరియురాలి కనుముద్ర విడి విడకమున్న
ఎట కోయి నీపయన మెవరోయి నీవు!

కనుల కాటుక రేఖ కరగి పోనే లేదు
పెండ్లిపసువుల పూత చెరగి పోనే లేదు
తొలికవుంగిలి పసిడి తళుకు మాయనె లేదు
మునికోల నీ కేల ఈవరాన మేల!

## అ త డు

పాలికాపును నేను బందెబానిసను
మంటిలో నా బ్రతుకు మంటిలో పాట
మంటిలోనే వెతలు మంటిలో కతలు
కడిపె డొక్కలికొరకు కవళమ్ము కొరకు
తల్లిరొమ్ముది దిగజారి నడక నేర్చిననాడె
నాతోడు మునికోల నా బ్రతుకు నీడ
పాలికాపును నేను బందెబానిసను.

వేకువల పయనమై మునిమాపు దాక
మంటిలో నా బ్రతుకు మంటిలో పాట
పాలికాపును నేను బందెబానిసను!

# శ్రీ కొడాలి సుబ్బారావు

## న తి

ఓంకారస్వరలీనమై నిగమ్యనాదోహాసనాధీనమై
కైంకర్యప్రతిపాద్యమై భువనరక్షాదక్షమై తాండవా
హంకారాద్రిరచంద్రమశ్శకలశైత్యప్రాప్తశాంతత్వమై
శంకాసంకులమైననీ యువికి అశాసిద్ధి కల్పింతురన్!

తనపెగకన్నదుంటులకు దగుచు, కాని ప్రియావిలాపమా
ర్గణపరిలబ్ధనైజకరుణామృతవృష్టి, పునఃప్రభూతశీ
వను దశరథు డాత్మనిజనంబున కంతమునందు బోగిపో
యినధృతిమూర్తి మిమ్ము భరియించుత కష్టసుఖంబులందునున్ !

తనవేణుస్వనమోహితల్ మగలబంధాల్ త్రెంచి జాబిల్లివె
ల్గున పాదంబులజాడ లొంగినను ప్రేమోత్కల్ వెట్టుచున్ రాత్రులె
ల్లను బృందావనవీథులన్ తిరుగరుండెడు యామునతీరతనున్
తనుకుంజంబుల దాగి పెట్టికొను ధూర్తత్వంబు శంసించెదన్.

## శ్రీ కృష్ణదేవ రాయలు

అకడ రాజరాజ మొదలాంధ్రసరస్వతి నిష్టదేవతా
స్వీకృతిలో యజించి మురిపించి భజించెను : అంతరాంతరా
ర్చ్యాకలనంబులోపల విశాంపతు లెందరో శీర్ష మొగ్గి నా
రీకడ నీవు నిల్చి పాలయించితి వంశ్యసమర్చనావిధుల్

ఆత డొక్కసుకవివర్గ మాదరించెను కాని
కవి యన్నపేరు తా గాంచ లేదు
ఆత డొక్క కృతి నృపది యిచ్చెనె గాని
తక్కకృతుల గుత్తగొన లేదు
ఆత డొక్క భాషనే అరయగల్గెను గాని
దేశభాషల చెప్ప తెలియ లేదు
ఆత డొక్కటె గదయాడజాలెను గాని
అష్టదిగ్గజయాన మరయ లేదు

అయిన నాతఁడె పూజ్యుఁడై యలరుఁగాక
ఎన్ని లోపించినను తానె హెచ్చినాఁడు
అన్నిగల్గియు చిరగవాఁడైన నీవు
అతనితో సాటి కైనావు ఆంధ్రరాజ!

నీ అమాత్యదమూల్య వాసనలు వాణీసంధిగత్యోజసా
ట్యాయత్తం బగువీణాతంత్రవయి బాహాటించె మాధుర్యముల్
స్వాయంభూ ప్రతిపన్న సృష్టి కవిజీవజ్ఞానవిద్యాగుణ
ప్రాయప్రౌఢిమలం జుతిజ్ఞులిటఁ జెప్పం జొచ్చి రెల్లప్పుడున్.

గండపెండెరముల కవుల కీవచ్చును
కవిహృదయము పిండఁగలఁడె రాజు!
ఏనుగంబారీల నెక్కించవచ్చును
కవిమనస్సున కెక్కఁగలఁడె రాజు!
కృతు లెన్నియైన పేరిచి పుచ్చుకోవచ్చు
కవితారసము పీల్చఁగలఁడె రాజు?
పొగడింతలను వేలు పొందఁగావచ్చును
కళయూహ లందుకోఁగలఁడె రాజు?

అది మహాయుగ సారస్వతాత్మ పండి
రాజుగా తెల్గుగడ్డయరణ్యములను
పయవమును కాంతి వీగని పారిజాత
పుష్పమయి నిల్చినది జ్ఞానపూజకొరకు.

పద్దెము పద్దె మొక్కొక మణి పట్టిన దెల్లను పైడిముద్ద యీ
విద్దె లెటుల్ గ్రహించితివొ వేయికి నొక్కఁడుఁగూడ నీవలెన్
దిద్దఁగలేఁడు కావ్యకళ తీర్చినయుత్తపు పేర్లుగా కథల్
సుద్దులు వర్ణనల్ మతపుసొంపులు నీతులు గ్రుద్విసాభుపా!

కథ నడిపించుతీవి, మతఖండనముఁ జరిగించుధాటి, భూ
మి ధరనయప్రసక్తిని గమించెడిచాతురి, కాలవర్ణనా
వధులను దాటనేర్పు, కనువారికి నీ కవితావితానమం
బుధి ఒకనీటిబుగ్గ అయిపోవద త్వత్కృతవస్తుసృష్టిలోన్ !

అవునా కేతతనంబు, మార్దవము, చిత్తాకర్షణాధారభూ
త పరిష్కాద్భుతగోస్తనీఫలరసద్రాక్షంబు నీపల్కులన్
కవులన్ లే దనుమాట సత్యమె భవద్ధాటీరాఘాటపా
టవసామ్యం బగుప్రౌఢిమం బమర ఘంటాటంకృతం బున్న దే ?

తొలిజన్మంబుల నీవై
నలిపినసాహిత్యపూజ సార్థక మయి మా
తెలుగునవ ఆముక్తముగా
ధరియించిన దెల్లకవుల పైపై మెరుపై !

## తుంగభద్ర

పరిఖా వ్యాజముతోన చుట్టుకొని పంపాస్రోత మూర్తిమయనుం
దరనీలాకృతి త్వత్పురాద్రిచయబద్ధస్వాంగయై ప్రబం
ధురదుర్గప్రతిబింబితాంబుదలనోద్యోగంబులో పొంగి శ
త్రురయంబుఁ బరిమార్చి నైజబలముందుఁ బొందె నానన్నుతుల్.

నిగనిగలాడుసోయగము నాదే కాని
నీలిమబ్బులకు రా నేర దపుడు
గలగల నదిచలాఘవము నాదే కాని
తెలిమబ్బులకు పట్టదే యటందు.

తళతళలాడెడు 'తర్కు' నాదే కాని
  మబ్బుదివ్వెల నుత్తమాట యనుచు
జిలుజిల్లు మనిపించు చలువ నాదే కాని
  వర్షార్థులను రిత్తవాక్య మనుచు
సొగసులో పొరుదలలోన పుట్టువట్ల
చిందుశీకరములలోన జీవనముల
లోన పంపాప్రవంతిక సాసవులను
వేలు మేఘప్రవాహాల నేలుకొనును.

## రాళ్ళు

శిలలు ద్రవించి రొప్పిచినవి జీర్ణము లైనవి తుంగభద్రలో
వల గుడి గోపురంబులు పభ్యాస్థలు లైనవి కొండముద్భుగుం
ఫులకు చరిత్రలో మునిగిపోయిన యాంధ్రవసుంధరాధిపో
జ్జ్వలవిజయప్రతాపరభసం బొకస్వప్నకథావిశేషమై.

సునుపులు పొనబెట్టకయె నూత్నము లెప్పటి కప్పుడే శిలా
గణములు, ఒక్కటొక్కటి శతంబుల నాటిచరిత్ర నూరిపో
సినయది తత్కళాప్రతిభ జేల్చినదుష్టవిధిప్రధాన సా
ధనములుగూడ విస్మయసుదృతంబులు కించిదుపాత్తదుఃఖముల్.

ఈ పెనుకొండబండ లెటు లెత్తిరొ అక్కస మంటలాఘన
ప్రాపిత కార్యమా యిది సభాస్థలు లైనవి కోట లైన వం
తా పరికాంధ్రశాకశిలవిధానమె చూపు బలే నవీనయుం
త్రోపకృతుల్ విదేశపువిధుల్ పెను ఘంతయు నేర్చినా రటో!

కొక్కెముల్ రాతినొక్కులు గాగ ఉయ్యాల
సలిపినా డొకకొండపలక తొలిచి
సోపానములు రాతిసుళ్ళు గాగా నుయ్యి
కొట్టినా డొకకొండగుట్ట తొలిచి
దూలముల్ రాతిబాదులే గాగ హర్మ్యము
కట్టినా డొకకొండకటిని తొలిచి
వేదు శిల్లను రాతివిరుపులు గా రచ్చ
దిద్దినా డొకకొండదిబ్బ తొలిచి
సర్వనిర్మాణముల నద్రిచయమునందె
శిల్పి చేరిసాధనముల చెక్కినాడు
మరలు లేకుండ యంత్రాలమహిమ లేక-
అమహాశక్తికిని హద్దు వరయ లేము!

సర్వనిర్మాణమును శిలాస్థావరంబు
నాడు హంపీ వెలుంగు విన్నాణమంకు
సర్వనిర్మూలనము శిలాస్థావరంబు
నేడు హంపీ నశించినపాడుస్థితి.

## శ్రీ ఊటుకూరి సత్యనారాయణ రావు

## ప్రభాత సుందరి

వీనుమునిగ్గు దొంతరల నిండిన లేజవరాలి కూనముల్
తేనియపాకమై వజ్రపుదీవల కల్లుగ నాదుకొన్న నే
హో, నవకమ్ము వోనిసమయోచిత లాలనలందు తేల్చగా
మానస మూపలేదు పవమానుడు ప్రేమరసప్రమత్తుడై.

కన్నులు వేయి చేసికొని కాచి నిశాంతముదాక తొట్టలో
మిన్నక ఆకుసందులను మే నరవాల్చెనొ లేదొ నీకునై
ఎన్నిసుమమ్ము లేర్చి హరియించెను ఈమధుమాసయామ్య సం
పన్నసుధామిళన్మధుర భవ్యపరీమళితాంగ రాగముల్

ఏమహోవిద్ధగీతి లాలింపబడిన
స్వాదుకంఠశ్రుతి కలాపసరణులందొ
ఆలపించెడి మధుపశుద్ధాంతజనము
ఈశుభోదయవేళ నీకే గదటవే!

తెలతెల వేకువన్ పికసతీమధుకంఠపు సన్నతంతులన్
వలిసెడిచీరలో సుఖము పైకొని నీమృదువృత్తశాఖయుల్
తలపులు చూరవెట్టగ నిశాంతము పొడుని దేమి! ప్రేమ వి
హ్వలతయు గానమై రసమునై వివశత్వమునై చెలంగునో!

# భవిష్యత్తు

ఈయుషస్సులమునక లెగసి కాంతుల రేపి
విశ్వమోహినిహృదయ వీధి పులకింపగా
వెన్నెలలు వెలయించునో — వలపులో
వేదనలు రగిలించునో!

విరికన్నెపిగ్గుతెర మరుగు నూరుపుసెగల
సొగయువాసనగాలి సగమైనమాధవుడు
విధురభావము దాల్చునో — ఒంటిగా
చరిత్రయే వెంటాడునో!

ఆ పాటునొక్క మునిమాపు వెన్నెలవైపు
కలంవకమ్మని సుధల్ కరగిపారినకథల
కే జీవితమె మరచునో — స్వప్న
లోకాల మధురిమె వలచునో !
అది పోకుమాత్రనే మదిర ద్రాక్షాసమరపు.
అది యేమరో ! చరమసంధ్యాశరత్తుల కలికి
జాబిల్లి రేక యేమో — మనసు
నీడల నమృతనర్తకియొ !

## కవి : వాణి

### కవి :

మలయతటీరగంధ వలమానవిధూత సమాగతానిల
మ్ములకును తంత్రు లూగి, కనుమోడ్పులనిద్దుర నన్ను తేపగా
పలికెడు వీణ — ఏల పరిపాటిని రాగము మాని, మూగయై
కలత వహించె ? ఈ బ్రతుకు కాంక్షలె తా నయియుండియున్ ప్రభూ!

కలకల నవ్వుచున్, దరవికస్వరమాధుకరీసుధారసో
జ్జ్వల కలనాదగేయపరివర్తిత ఝూళఝుళంఝుళీపదో
చ్ఛలితవినూత్ననూపురలసన్మణికాంతుల నందగించు నా
యళికచ యీహృదంతరపుటంబులకున్ వెలియై గమించునా !

ఏవివివమ్ములందొ ప్రవహించెడియేటికెరళ్ళ మబ్బుచా
టై వెలయించువెన్నెల బయల్పడుత్రోవల బట్టిపోవురీ
తిగ విధియించుచున్నయది, తిన్నగ సాగుచు — కొళ్ళవాడలే
కావలె, పొందు కీదురవగాహమనఃస్థితి యేమొకో ప్రభూ!

ఎన్నిజన్మలో యెత్తి సాధించుకొన్న
ఒక్కటే, ఒక్కయమరేఖ —ఒక్కయమృత
కలశ, మొకమరున్నాట్యరేఖలగుతమ్ము
అస్మదానంద జీవితానంతసీమ !

తా నయివచ్చి తెలిపి పొరదారుల నైహికభోగతత్పర
ధ్యానము మాపి, సాదుపరిధానము దే మెలమైచి, ఏదకో
చే ననుకొనిభావరమణీయ సుఖస్ఫురితాదృశ్యలోక ము
శ్రీ నత మైనయాపదము చేరుదలన్ నడపించె నో ప్రభూ!

వాణి :

మనసున కందరాని అతిమానుషమై అనుభూతభాగ్యమై
తనరెడియాకసాళ పదవిన్యాసము సేసియ లోతు గాయకా !
అనుపమ మైనభావజగదంతరదివ్యమహస్సులోతులో
ఇంకిన నీరసంద కదిరేయ బ్రతు కైనరసజ్ఞ జీవికిన్.

కౌగిలిలిని కవీ, ఎటుల దోచెను— నీవెనువెంట నుండి, నీ
యుల్లఘుతపస్సునం గలమ సారడి నూరటపెట్టు కాంతియై
మెలగిన దివ్వెవోయి ! అనిమేషమనఃస్థితి నీవు నాకునై
వలుకనవరై కృశించునెడ బాటుకు పాటుకు నేరకుంటినా ?

జారె మనస్సు, నీపదవి జారె, సుషుప్తి కేని హాయిలో
తీరము చేర్చునోడ కడవెన్నులహోయన కాగరేక చే
జారెను రాగమం దదుగు జారెను —ఈశిథిలప్రసక్తిలో
చేరవు నీహృదంతరమునిండంగ దనియించునంగతిన్.

# అ ను న య ము

[అర్ధరాత్రి దాటినా నిద్రపోవటం లేదు రాహులుడు. జీవిత మంతా అంధకారమయమై నిర్వేదంతో నానాటికి కృశిస్తున్న యశోధర, తెలిసీ తెలియని అజ్ఞానావస్థలో కుమారుడు ప్రతి దానికీ మారాము చేస్తుంటే తీర్చలేక ఓర్చుకోనూ లేక గడిపిన ఒక నిశాంతము :]

వాలికలైన యా శోకనుల ప్రాలు తమాలవనీ వినీల సం
చాలిత భావవల్లికల చాయల బాష్పములేల తల్లి! నీ
బాలకు డేదియో తెలుప వచ్చియు రానివి మాటచొప్పులన్
కేలు కదల్చి చూపుచు నొకే విధి నేడ్చుచు తెల్లవార్చునా...!

ఎప్పుడు చక్రవర్తి తిరిగి యీ కురులందపు కేలు గంటుగా
మెప్పులచేయి తాకి అరమోడ్పుకను పూవులవాన చిందగా
ఇప్పటి కెన్నినాళ్ళు గతియించెనొ ఒక్కజటాఘటంగమై
కప్పు మిగిల్చెనా తుది—దుఃఖస్మృతి దూలిన దీనురాలికిన్.

ఈ రాణివాసము లే పురాతన శిల్ప
దోహద కల్యాణ తోరణములో
ఈ యంతిరోద్యాన హేమంత సాయంత
నా కేళి చిత్రవిద్యాలయములో
మెరయించు కోటకొమ్మల పైడిఘంటిక
యూగి సేవిజయ రాహుత్తుంకునా
పాలుమంచి మాత్రిక మొగ్గరసిన రాక్షసి
పోనటి లేపడప్పుడు కారకో

ఇరువుగొన్న నాడు శాక్యసుందరుడు నడచు
పూల త్రోవలలో గడ్డి మొలచె నేడు
ఏమి కల దింక వారల కేడ్వకుండ!
సంపదలు తేల్చెనా దుఃఖసాగరమ్ము!

మారా మెవ్వరిపైన సాగు నటరా మాతండ్రి! మీతండ్రి యెన్నారా, ఎవ్వరితోడ చెప్పుకొన, కన్నా! చిన్ని చేపాడి యిట్లా గారాముల్ పచరించి యేడ్చెదవు? నీకై కాదురా ప్రాణసంచారంబుగా గొని చిక్కబట్టి తెప్పుడో చాకుండ దుఃఖమ్ముతో.

బ్రతుకుభారమ్ముతో గుండె పగిలియున్న
ఈ యశోధర కింక దిక్కెవరటోయి
చిట్టి! నీకయి సర్వమ్ము కట్టిపెట్టి
నిన్ను చూచుచు ప్రాణాలు నిలుపు మనిరొ
నిర్దయుడో దయాశాలియో నీదుతండ్రి.

దోబూచు లాడుకొందము
బాబా! రావయ్య చిన్నవాడవు కాదా
ఈ బొమ్మలు పాపాయికి
ఈ బోదట తల్లి ఇట్లు ఏడ్చుచునుండె.

చూడు, ఇటు ఏడ్చునమ్మాయి తూరు దగున
ఎదిరి మాయాగణముల పోహరింపగలద
అరిగెదవు నేను కూడ మీ యయ్యకరణి
తిరిగికొనిపోవ వీని పెంచేని యనగ—

తొట్రుచు నుంచు చిన్ని భుజబంధము కంఠము చుట్టివేసి, నిద్రా వివశమ్ములౌ కనులం దా పిడికిళ్ళను బట్టి రాయుచున్

కావలె గోడప్రక్క నంకమ్ములు మూగిన ముద్దుమోమువా
డీరల కాదు, అదుకొన ధే మని యున్నటు లంగలార్చుచున్.

ప్రభువుదెస జూచు నాపనిరాధ వాని
గోడు నెడఁ గాంచెమఱొక్కరాయి గద!
చిత్రపట మన్న తెలియదు చిన్నతనము
అనుచు వక్షమ్మునకు చేర్చికొనియె తల్లి.

హృదయపు లోతులోన వలవించిన చిన్నియెడంద నెట్టులున్
పదిలము సేయలేక తల వాల్చెను తల్లి, కుమారరాహులుం
డోడిగ వియోగభార జనితోష్ణ నవాశ్రుపూరరుద్ధతాచలా
హృదయ యశోధరా ఘనవియోగ పాళికఁ దూలిపోవుచున్.

## శ్రీ కందుకూరి రామభద్ర రావు

### స్వప్నము

స్వప్నసీమల నాభుజాస్కంధ మూది
స్వర్ణమయ మైనవాసంతవల్లివోలె.
నవవిలాసంబు తోలుకాడ నామువెంట
సంచరించెద వెవతెవో చాన నీవు!
చంద్రికాధౌతధవళవస్త్రాంచలములు
కాలకదలితరంగాల చాలువోలె
చిన్ని దన్ని రా, వదనారవింద మ్రుగ
ర ప్రసన్న దానాభాగ్యలక్ష్మి వెలయు!
అలికకుంకుమతిలక బాలార్కరుచిక
అభినవోన్నిషితము, జీవితాబ్జ ములయ;

అమృతబింబితాధరదరహాసరేఖ
చందు వెన్నెల కెగయు నానందజలధి.
నయనపద్మాలు సద్మాలు నవ్యకాంతి
కళికలకు; స్వప్నపథ మంత వెలుగు జిమ్మ;
వాకిళ్ళ లందుకో లేనిదివ్యప్రభావ
మేదొ ప్రవహించు నీవు స్ఫురించునంత.

స్వప్నపథమాత్రదర్శనభాగ్య మరుగ
జాగరణవేళ మెలిపెట్టు మూగరొదద
వ్యథల నలిగినకాలదిని మధురసంబె
ఇక్షుదండమువోలె స్రవించు నెపుడు.

## సంధ్యాతాండవము

ఓహో మహాదేవ! ఓహోహో నటరాజ!
ఇది సాంధ్యతాండవం బెసగు సంరంభమా!
నొసలిజేగురుకాంట ముసరి రేగినమంట
పశ్చిమాంగణ మంత భగ్గు భగ్గున మండు.
శిరసు పెట్టినగంగ చిందు త్రొక్కు కలంగ
వినువీధి చుక్కలై మినుకుమినుకని పొరయు
శ్యామమూర్ధము కదలి సోమభూషణ మదరి
ఎగువంక గా దిరిగి దిగువదిగువకు జారు

పాపతొడవులు సొక్కి పడగపడగకు గ్రక్కు
విషమషీశీకరము దెసలదెసలకు పులుము
ఫణుల పేరులు జారి మినుకుతారల జేరి
వెనదగోళమ్ములై దుముకదుముకన దిరుగు.

నిజదేహాభసితమ్ము గజదర్మ వసనమ్ము
కాలుగుచీకటిసందె మసగి నింగికి నిండు
ఒకవంక తాండవ మ్మొకవంక లాస్యమ్ము
అర్ధనారీశ్వర మ్మఖిలబ్రహ్మాండమ్ము
ఓహో మహాదేవ! ఓహోహో నటరాజ!
ఇది సాంధ్యతాండవం బెసగు సంరంభమో!

## అశ్రు తర్పణము

(౧)

ప్రకృతి బహిరంతరములు తుఫాను రేగి
నాకుటీరాంతరజ్యోతి నలిగి నలిగి
పడలియున్న నేను బ్రదుకులు పారదెరచి
యెంతగా దాచుకొన్న దం దెక్కిపోయె,

కరుణ ధన్వంత యున్న నాకమె కరంగ
హృదయమును దేల్చుకొని వచ్చు నలుగతోడ
పదివసంతా లన్యమ్ము కావ్యము ముగించి
అశ్రువులతోడ స్వస్తివాక్యమ్ము నిడితి.

భావనాసౌధశిఖరాగ్రపంక్తి నాదు
కలలు లేపినచంద్రమః కాంతు లంత
విహ్వలము లయి కన్నీరు విడువదొడగ
భావసంశూన్య మైనప్రపంచమందు.

౨

ప్రాగ్గిరికూటపు ప్రకాశకాంతుల
పాడుదు పట్టే కాహళు లవిగో!
వినబడ లేదా! వినబడ లేదా!

కన్నులు తెరచే కమలముఖమ్మన
పాడుని పెదవుల చిరునగ వదిగో
కనబడ లేదా! కనబడ లేదా!

పూలకన్నియల బుగ్గలు నొక్కుచు
ఈలలు వైచే బాలానిలుడై
పాడుదు పాడే గేయా లవిగో
తెలియుట లేదా! తెలియుట లేదా!

ప్రభాతవాయు పరిసరణమ్ములో
పరీవాదమాలా ప్రస్తారములో
స్వర్గవాహినీ సైకతములలో
పాడక్రీడలు! పాడక్రీడలు!

3

కుమిలి రగులుచు చిరుమంటకొసలు వినరు
అగ్నికుండాభ మైనహృదంతరమ్ము
జీవితాశయకిసలయశ్రీలు మాడి
మాడువారెడి బ్రదుకిక పోయలేను.

ప్రాణిలోకరహస్యాలు పట్టువడక
నీగవిల్లెడి హృదన్ను నిలుప లేక

పడుగుపేకలుగా కూర్చి వర్ణవితతి
భ్రమపటం బేదొ రచియించి పడును శాంతి.
ఇంత యజ్ఞానతిమిరసంక్రాంత మైన
జీవితమునందు కల్పన చేసికొందు
ప్రొద్దువోకకు కకటసంపుటము లెన్నొ
నవ్వుకొందునే? యేడ్తునా? నన్ను జూచి.

౪

బుగ్గలు సొట్టలు నిగ్గులు దేరగ
కలలో పారుడుకలకల నవ్వను
బొందుమల్లెజడి విరిసినది
పండుపున్నమయె ఎదిసినది
పాలకడలిరొంద పొంగినది
ముత్యాలురాసులై మొలిచినవి.
నిలిపి కవుంగిట నీ రయిటోయిటి
కన్నులు విడివడె కౌరులేయికొస
నుత్తమదిత్రము శూన్యప్రపంచము!
నాకబోలముల నయాగరాలై
పారుబావ్వముల పొంగ్ని తడిసినది.
ఎదుటి గోడపై ఏమి రూరుగ నటు
కదలిపోవు నీ ఘటీయంత్రము.

౫

బ్రదుకు నాల్గాళ్ళ పాయసపాత్ర జేసి
కోటి కండించి, నునుపచ్చ కెటకెరా

జాలు లూరెడి బాసలపూలదోటె
పైని ఉయ్యాల లూపితి పారవశ్య
నాయన స్వాంత శ్లోకాన నదయుకుండ
నీరయుడంద దేరిననవనీత మంత
పూతపెట్టితి; సుగుణకర్పూరదీప
హార తెత్తితి నాదు సింహాసనమున.

ఎంత పాషాణహృదయమో ఏసె నిన్ను
తూలికామలదీవిక తూర్పుకోనిన
కటిక కాపలతో కల్ల కాటి కంపి
పత్పుగోదావరీతటి బూడ్చినాను.

స్మృతిపథాకాశవీధుజై చిమ్మిరేగు
అశ్రువారిప్రవాహమ్ము నద్దుకొనను,
మెట్టవేదాంతవృత్తిక కట్టుపైచి
సిగ్గు మాలిన బ్రదుకు నర్పించుకొరకు.

౬

జాగృతారామసీమ జన్మమ్ము గన్న
తొలివసంతప్రవాళసంతోషమునకు
పురిటి బాలెంతపసుపులం విరిసితేమొ
పుట్టువందువు నేనుక లొట్టవడిరొ.

పదివసంతాల మొగ్గరై పరిమళింప
“పారిజాతప్రసూనసంపద జనించె
నందనవనమ్ము అతడు పురందరుం” డని
తోట నడు గిడువా రెల్ల తోచి యనిరి.

కడుపులో కేకసోనలకడవ కన్న
కూడబెట్టుచున్నది కుసుమదళల
హృదయమకరంద మానుషట్పదకులమ్ము
కెంత కీర్తించునో యని యూగసినాము.

కాని కనలేనిదుర్వ్యాధిగర్భ మంత
ఏదో విషకీటకమ్మయి రేర్చి దొలిచి
ఒక్క రేకొక రాలిపో నడలిపోదు
కడుపుచున్నలు చుట్టుదుఃఖాన కాగి.

రాలుపడిరేడు సెలుంగుతో చాలు కట్టి
యురలుకన్నీటిగొడలతో తిరుగ కేను
అడుగడుగు మొగ్గ రాలినతోడిను రాచి
కాడవారిన మొదద రక్తమె స్రవించు.

౭

ఎడద తేనియ లూరెడిసుమల పూల
డోలికలలోన వన్నె సయ్యాల లూచి
పదివసంతాలబాదుకై నివాళి యిడిన
హృదయసారధికై రేద్వసేని కేను.

ఒక్కగడియైన విశ్రాంతి దక్క ఎంత
పెనగులాడిన వివశమై చనెడు కాల
చక్రవిభ్రమణంబుతో సాగిపోయి
ఊరకే పుత్తు కట్టినిట్టూర్పు గాడ్పు.

పొగులుచుండినహృదయాన మిగిలి యున్న
స్మృతిలతావితానమునకు చిన్న పాదు

కట్టి మనసార కన్నీరు కార్చ నాకు
తెరపి దొరకదు నవ్యనాగరకజగతి.

౮

పార్థసారథి ప్రబదికినపదిదినాలు
పాలకడలితరంగాలపైని మిసిమి
పండువెన్నెలరేకులోపలి పసందు
పైరగాలి హృదయాంతరపరిమళమ్ము.
అపుడు నే పూలపడవనై హర్షజలధి
నింగి దాకి తూగాడుతరంగపంక్తి
ముమ్మర మ్ముగురేకులకమ్మదనము
చిమ్ముకొనిపోతి అలలచివర లోరసి.
ఇపుడు ప్రాగణశోఘుడ! ఎడదబరువు
ఈడ్చుకొనుచు, జీవితపథ మూడ్చి చనుచు
పిడుగుమ్రోతగ నేడ్చెదు ప్రిదిలి దిశలు
ఆర్ద్రపంకమ్మునై పోయి అవని గలియ.

౯

ఈవిరాగవిషాదాగ్ని రేపు మిగిలి
మహితసంసారసాగరమధనజాత
కాలకూటమహానలకీలవోలె
తరుముకొని రేచ్చు జీవితపురము లన్ని.
తోడివారి జీవితపరితోషమునకు
అంతరంతరమును గాల్చు ననల మంత

కరడుగా కట్టి కంఠనిర్గతము గాక
కమిచి లో నడచెదు కాలగర్భంబు.

నీవు నటరాజు నైతివి; నైని దోచు
లాస్యతాండవనాట్యవిలాసములను
లోక మెరుగును కాని, నాలోన నరము
నరము కొల్చునీదుభాగ్మ్య నాకు దొరక.

౧౦

పూతగోదావరీదేవి! పుణ్యసరిత!
గతశతాబ్దాలకష్టసుఖాల నెల్ల
ఒడగట్టి జీవన వోసుగాత్రి!
ఆలకింపుము సుంత నీయలలు నిలిపి.

పొంగిపోవుదు గద నీయపూర్వశోభ
కీర్తింపను, లోన కీర్తించి యెన్నిసార్లొ
నీపవిత్రావగాహనోన్నిద్రశక్తి;
నిన్ను కేమూగ నన్ను అపస్మృడ నయి.

పదిశరత్తులపాటు నాబ్రదుకువెలుగు
గా నటించినరసయుంపను నన్ను చూడ్పి
నీదు సైకతోత్సంగాన నెదురవోవు
అన్నిపున్నెము లెరుగదు; నన్నుయెడద

నీవు శీతలకరముతో నిమురుచుండి
సంధ్యసంధ్యల నాత్మవిశ్రాంతికొరకు
ప్రార్థనలు సల్పు చేయుము! ప్రార్థుడింక.
అమృతపదవీవిహారినై యురుగు నమ్మ!

౧౧

బ్రదుకువాకుల కోకిలస్వరముతోడ
బాలికాకంఠమాధురి పాడుకొలిపి
నేను రచియించుగీతు లెన్నొ ని పాడి
మోదవారాశి వైచితి మునుక లెన్నొ

నీవిరహానలజ్వాల నిగుడ బొగులు
హృదయవేదన తీర్చుకో నేర్చుకొరకు
స్మృతివిపంచీగళమ్మున నే చీల్చు శోక
గీతు లెన్నొని నీకయి గిలుకు దివ్యుడు.

ఏయమర్త్యపథాంతర మిప్పుడు నీ
వాసమో! నీదు ప్రేమపరివాహ మింక
మాకునై జాలువారియునా! మాదు శోక
నములు నీ వింక నెఱుగవే! మము దలంతె?

కలుగు జగదంతరము దాటి కనలు నాదు
శోకగీతులు వినజాలి స్తోకనేని
నన్ను నే మని తలంతువో! నాకుమాత్ర
మది యొసంగద ఒకింత యాత్మతృప్తి.

౧౨

ఈవిరహాగ్ని మండినా వెడద కింత
చల్లదన మిచ్చు ననుగాంచి దంచన మని
పులుముచున్నాను పంకంబు; పొగులు వోక
రములకొనియెదు లోలోన బాజిరాజి

ఏముహూర్తమునం దైన నెగసి మంట
లోకస మ్మంటగా లేచి, ఆడలంనాదు
జీవితాశయహర్మ్యాల జిచ్చు బెట్టి
కాల్చివైచునొ జాడతే కానకుండ!

## శ్రీరంగం నారాయణ బాబు

## సంధ్యా వేగము

అంధరిపుని పొడు నంబరం బంటి సంధ్య
సంప్రదాయసూత్రమ్ముల జార విడిచి
తెనుగు మీరిన ఆంధ్రపుత్రికలు భక్తి
పూయుడో లాక్షయరణిమ పోకమున్కు.

గాఢదుఃఖతమమ్ముల కాళరాత్రి,
విరియుప్రేమల కన్నులవెండిరేయు,
ఏది నా కిత్తురో మీర తెరుక రాదు
సంధ్య, ప్రియురాలియధరంపు చక్రదనము!

చీకటులు దాగి జీవించు చెలియ జూచి
వన్నెలల్ కోరి విహరించువెలది గాంచి
సంధి సేయుగ మింటను సంధ్య మెరసి
రాయబారగీతాలాపరాజి మ్రోగియ.

సంధ్యచివురాకుదోనెలో చల్లనైన
తుహినబిందువు నా చూర్కు తోచెనంత.
విరహదావానలజ్వాల వేడివతల
వలపు లాలించురీయనితలపు భాతి.

పరిమళించెడు భావాల పదను కత్తి
పులకరింపుల తొలికారు పూల మొగ్గ
దృశ్యకావ్యోర్మికా గీతసస్యఫలము
అధరరుచిలోన మధురంపు సుధల చుక్క.

పాంచభౌతిక దేహంబు పతిత మగుట
హురీతవహుని పూతజిహ్వ నావరీతిగ నిచి
పరమపద కాంతివర్ణాల పరిమళించు
తెలుగుమానినీశీలంపు వెన్నపూస.

ఊడి రేకులుగా పడి వాడె సంధ్య
విశ్వమంత సుషుప్తికై వేచియుండె
అప్పుడప్పుడు జృంభికలట్లు తోచు
మారుతరంగములు కనిమాపువేళ.

ప్రకృతి నవ్యాజముగ నిచ్చె ప్రణయరక్తి
పచ్చి యారని తాంబూలపాటలంబు
కాలపురుషుండు చీకట్ల గలపకుండ
త్రాగలేడని చెప్పునే మూగపికము!

సాంధ్యరాగసుధాపాత్రసంచయమ్ము
కాలపురుషుండు త్రెంచెను గడియలోన
చిదరించెను దుఃఖమై చీకువాలు
ఊకులు స్ఫ్రుతికణము లయి తేలొడిను దోడుగ

నవ్యతేజస్సు దిక్కుల నారగట్ట
శీతజాబిల్లి వెన్నెలపూత పూసె
భువనమంతయు నానందభరిత మయ్యె
జాలి దద్యేల సమసిన సంధ్యకొరకు.

# మిణుగురు పుట్టు

దూరసంధ్యామరందబంధూకరక్తి
తెగిపడిన తేటికంఠమై తేజమూడగ
తెగులాబీలజలదాలరేకు లెల్ల
కన్నుపోయినరక్తంపుకణము లయ్యె.

పొడుగడియున్న జీవితప్రాంగణముల
పలుకరించునె స్వప్నాలవలపురేకు?
కరగిపోయినబంగారుకలలయలల
తోడునే చుక్కపూవులతోరణాలు?

కాలవాహినికలుషశైవాలకేల
కాలు జారినయానాటి కాళరాత్రి
గర్భమందున నవయు నాక్రమగీతి
తేలిపో నొక్కచిరునవ్వుతెప్ప లేదె?

మహ్యావలపుతారల మువ్వహారిత
నవ్వడులం తేనియానిశాసమయమందు
చెప్పకుందువు ఖద్యోతజీవులకును
వెలుగు పరియింప నర్తింపగలయు నంచు.

# మిణుగురు పాట

కను పొడుచుకొ, తార కనబడనియాశల
మానురుకొనుభావాల శిశిరంపుబరువుతో
విసరువిషవాయువులకోసల వెగిరెదుబ్బిఱుకు
ఈమిణుగురులపాట
ఏదొపడదకోసమో!

బ్రతుకు చెదరిన సాంధ్యబడబానల జ్వాల
వాడిపోయే యుదుల మోడ్రు మ్రోకల రాత్రి
బ్రతుకి విచ్చుకొమనీ స్రోతస్వినిగళాన
ఈమిణుగురుల పాట
ఏయొందరకోసమో!

ముదుకటాళల జగతి నిమురబరువుల క్రుంగ
కదలు చీకటిమొదలు కాయి కదపగు కలయు
కాలానిలపువేల కలగి తొట్రిలు కోట
ఈమిణుగురుల పాట
ఏయొందదకోసమో!

పరకలోకపుటికులు నాటిన చిగుతోట
కరకుకొంగలకనులు మరల చెరికినగోట
కరవులో నిలు కల్ల కాల్చు వాకలి కాట
ఈమిణుగురుల పాట
ఏయొదదకోసమో!

## శ్రీ మల్లవరపు విశ్వేశ్వర రావు

△

యౌవనహృది కేదివ్యస్వప్న మెం
కదలినదే చెలి, ప్రిదిలినదే
ఇవ్వనవధి కే నవ్యవసంతము
మెరసినదే చెలి, విరిసినదే.

జీవనవనమున కోయిలకలకల రావము లే
భావగగనమున మలయానిలమూలవీవనలే

పూలతోటలో తేనియసోనలు కురిసెడినే
తేనె లానగా మధుబంభరములు దరిసెడినే.

జలజల ప్రవహాలు నిర్ఝరిగా
అలల పులకరిలు నంబుధిగా
ధగద్ధగితతారావళిగా —చల
చకచ్చకితసౌదామనిగా

యౌవనహృది నేదివ్యస్వప్న మొ
కదలినదే చెలి, ప్రిదిలినదే
ఇక్ష్వవపధినే నవ్యరసంతము
మారిసినదే చెలి, కరిసినదే.

## ఆ వా హ న

కల్లోలపాథోధికడుపు పూచినదంట!
కరడుపొంగినబిందుకు కడలిలో పెనుమంట!
అమృతభాండమ్మంతరాన కుమిలెడినంట
అమరలోకమూ భూమి నడుమ తీయనిమంట!

ఓసుందరోజ్జ్వలా, ఓసుప్తమధుకీల!
మేలుకో మేలుకో ఈనవోదయవేళ!
ఏలుకో ఏలుకో నాగుప్తహృద్వేల
హేదీప్తమధుకీల!

ఈవసంత విభాత మీవసుంధరహృదయ
మీజగత్కల్యాణ మీజీవకణభాగ్య
మేలుకో రేలుకో, మేలుకో మధుకీల!

మద్ధృదంతర సురభి మందార మధుమాల!
దూరమై దూరమై దృష్టి సోకనినాడు,
నీలమై నీలమై నింగి దాగిననాడు,
ప్రారంభ జీవిత ప్రాతఃక్షణము నాడు—

ఆనాడు నాహృదయమందు ద్రచ్చినదంట
ఆనాడు నాజీవమందు విచ్చినదంట,
ఈనాడు మధుమాల, ఈనాడు మధుకేళి!

బాల్యజీవనలీల, ప్రౌఢ భావజ్వాల
వ్యథలలో సుఖాలలో, సంకటాలలో దైన్యమ్మొ,
విధుర జీవితములో విహరించు నాళలో
కదలించి, కదపి, సాగరగర్భము విదిల్చి
పరిమళించిన మాల, పరిణమించిన కేళి!
మేలుకో అమృతార్ద్ర హేలామాల జ్వాల!
పలుకో మధుకేళి నాగుప్తహృద్వేల!

ఆజ్ఞాజీవని, అవ్యక్తభావని!
అంతరంగాల యాధ్యాత్మ జ్వాలిక!
ప్రేయసీ మోహినీ నిరహస్తప్రేమల
మధుకేళి కాంగుళుల విధుర వీణాగళము
హృదయ కృష్ణోజ్వలము మృదుల రాగాంకము
మధురమ్ము మార్దవము పృథుల శ్రోత్రపము!

హేసుధార్ద్రబాల, హేసుప్తమధుకేళి!
మేలుకో మేలుకో ఈ నవోదయవేళ!
పలుకో పలుకో నాగుప్తహృద్వేల!
హేదీప్తమధుకేళి, లీలావర్ణమయహేల!

## ఐంద్రజాలిక

ఎవతెవు నీవు దూరమున నే భ్రుకుటీనటనమ్ము చేతనూ
తనజలదమ్ములందున వినగ్నగళమ్మున ప్రోగు నిష్ఠురా
రవముల రేపినావు! విను రాల్చిన రేఖ లెల్ల మంటలై
లవము లవమ్ములై తునుకలై చితి పేర్చెడి నాజగమ్ముపై!

కనబడకే కనుంగవకు గాటపు కోరిక తేల పూన్చి నీ
ధనువున రంగురంగుజలదమ్ముల లేతెర జీల్చి జేల, నా
మనసును బ్రేల్చి దేల, పరిమాణము లేనికఠోరభావ మూ
నిన మనజాలనే జగతి నీసుమహాస్త్రమె నిప్పు గుప్పినన్!

దురునుకటారి నీయొరను దూసి నిశాజఠరమ్ము గోసి, భీ
కరరుధిరమ్ము చిందింపవు నాకుం డయునన్ సువిజేంద్రనీక చే
యుదు దగు నింద్రజాలము విరుత్తున చేసితో!' శోణితంపుతుం
పరలయి పేర్చి తారలు నభస్థలికీలలతోరణమ్ములై.

సుందరవిశ్వమోహిని! రసోజ్జ్వలమూర్తి! వసంతరాత్రి నీ
వెందుల కగ్నికుంపమిడి యింధనముల్ రగిలించి, సాంద్రధూ
మాంధములోన ప్రజ్వరలుహాలహలామృతకేలికాగ్రణీ
మందలి రాక్షసాదయుగ మంట నటించెద వైంద్రజాలికా!

## సుందర మూర్తి.

నావిరహానుభావము లనారత మాకడి బెట్ట, నీసుధా
భావనలందె నింగిదెస బర్వులు వారుదు నాన గొన్న గీ
తావళి యాగగాంతుల విదిల్చి ధర మ్మయిపోవు నీనిజన్
దేవి! భవత్స్వరూపశుభతేజమె పో విరియుందు కన్నులన్!

ప్రేయసి! నీసుధామధుర హేళలహాసము పుచ్ఛపూర్ణమై
పూయగ, మంథరానిలము పార్శ్వదునీవనసీమ చిందులా
ఛాయల చాటుచాటున ప్రచారము సేసెడిరీతి దోచి యా
మాయసఖీ! కనుంగవకు మాటు బొనర్తు గదే స్వరూపమున్.

భావిసుఖాసుఖమ్ములవిపర్యయముల్ దలపోయ సాన్వభా
వావృతభావనానిచయ మావల ద్రోచి, మదీయజీవన
స్థావరతన్ మది న్నిలిపి, తావకదివ్యముఖారవిందను
శ్రీవిభవమ్మునే దభిలషించితి నంతియ సుమ్ము నెచ్చెలీ!

భావనలం జరింతువు, విభాతవిభావరులం బ్రశాంతశో
భావరణీయమూర్తి వయి భాషణ మాడెదు నాయెదన్ మధు
ప్లావితగీతమై కరగిపారగ జీవిత మెల్ల, కాని లో
కావరణమ్ము నంటనిత్వదాదరణ మ్మెటు చూరగొందునో!

నీనవకౌరమే కలుగనిచ్చితివో, ప్రణయాలయంపుజ్యో
తీ! సువిశాలవిశ్వపరిస్ఫురితప్రమదావనదీప్తి! నాసము
ల్లాసితగానవాహిని, యిలాతలి తెప్పల దేల, ప్రేమని
శ్వాసవిలాస మౌ హృదయశాంతి ధ్వనింపదొ దిక్తటమ్ములన్!

నీకొరకైనయీవిరహనిర్భరవేదన నాయెడంద చే
రాకలి రేప, దేవి! భవదాకృతి నూహలరేఖలందె విం
దీకృతముం బొనర్చి, వినిపింపగ నాశయ మూని చేటిశో
భాకరమైన నెన్నలవిపంచికతంత్రుల మీటి పాడెదన్!

సుందరమూర్తి! ఈరజని శుభ్రమధూవసనమ్ము దాల్చి జ్యో
త్స్నాందిరవై భువిం దిగి, యనిందితకాంతివిరాజమానహృ
న్మందిరమందె మద్గళసుమంగళగీతరవమ్ము విందిశా
స్పందిలవిక్వణమ్ములలయన్ నటియింపుము సమ్ముఖమ్మునన్!

# శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు

## సూక్ష్మోపాయము

పేరికి ధర్మరాజ వయి పెద్దరికంబు వహించి యుంతనే
కీరితి కల్గునో కొఱకా! ఉరికింపుము నీకొరకు కొందరిందరీ
ఘోరరణంబులో గురునికోస్థలి నుగ్గయి మ్రగ్గుచుండిరో
వారల గాంచి జాలిపడవా? విలయోద్ధతి రూపడంపవా!

శ్రమియింపం బని లేదు, ఖండితచమూసంఘమ్ములై గాదర
త్వము కంటం బడబోదు, నీకు వ్రతభంగం బింతయుం గాదు; స
త్యము సత్యేతరమై యపూర్వఫల మీయన్నేర్చు నీమాటపా
యము చాలున్ మనవారిగండమును గాయన్ నేడు శాంతిప్రియా!

జాలి యొకింత లేక విలసన్నిజశౌర్యకఘోరలీల బాం
చాలురపాలి మృత్యు వయి సందడి గొల్పుచు, వారి నేలకున్
గోలకు దెచ్చుకుంభజుని కుంఠితతేజు నొనర్చు శక్తి నీ
నాలుక నే వసించె నరనాయక! నిస్తులమోదదాయకా!

“సమరక్ష్మాస్థలి దూలి కూలిబడె నశ్వత్థామ” యంచీవు నా
గ్రిమ యుద్ధైకస్థితి నొంద వాకొనుము తారస్థాయిలో; నంత నీ
రములన్ మ్రింగుచు “కుంజరం” బనుము ‘మంద్రం’ బందున వ్యాఖ్యానిం
పుము, నిన్నంట దసత్యదోషము లవంబున్ దాన కుంతీసుతా!

“పాడి తొలంగు గాక, మనప్రాణము మీదికి వచ్చునాడు బొం
కాడిన తప్పు లే” దని బృహస్పతి మున్ వచియించె నోయి! నీ
వాడని బాడకే నిలిచి యొజ్జ చావం బడజేయు మిప్పుడీ
కీడునుడిన్ రవంత బ్రతికింపగ దమ్ముల దక్కువారలన్,

అనఘా! శౌరిహితంబులో గల రహస్యం బెంత గుర్తింప జా
లనివాఁడుం డవు కావు గాని, మఱి మాలన్ జేవ కాయుంత చె
ర్చిని నీబుద్ధి నిమిడ్చి వానలుక! కూర్మిఁగా రోసి నిన్ బందిగా
గొన భట్లాకృపట్టు బట్టినకృతఘ్నుం డై ద్రోహము మన్నింతువా?
"తాతా, మా గ్రుదు కింతిరయోఁ?" యని సంతాపించు పూర్పై గృపా
న్వితుండై తనసావు దా దెలిపె గానీ భీష్ముఁ, డాచార్యు డా
రీతిన్ గుండె గరంచకోడు; తనబాంధం జిక్కుమీఁ జెత్తుటన్
బోతం బోయును గాని కౌరవయశంబుల్ నిర్వికల్పస్థితిన్.
ఏమీ! ఏ మనుచుంటి! "పేదడుగు రానీ, ఖర్ర పోనీ, యశః
శ్రీ మాయించు నలీకవాక్పటిమ స్వశ్రేయార్థినై మద్గురు
స్వామిన్ మోస మొనర్ప జాల" ననియా! స్వర్గంబు నీరాకకై
ళ్యామోహంబున ద్వారముం దెరచె నయ్యా, పావన్ ధర్మాత్మకా!

## మనవి నేత

(రాణీసంయుక్త—స్థానేశ్వర యుద్ధరంగము)

తొలంత వసూయ వావలకు ద్రోసి వినిర్మలచిత్తవృత్తి బా
ద్యులు మరలించు నీవగటు గూరుచు నల్లునిపైన దండ్రి! స
త్కులజుఁడు కాఁడొ? త్వద్దుహితకుం దగు నీడునుజోడు కాఁడొ? ర
క్తులవిభవంబుతోడ దులతూఁగడి కొంటియొ కాఁడొ చూడుమా!

అహరహంబులు దేశకల్యాణవాంఛ
దవిలి శ్రమియించి, శత్రుసంతతి నడంచు
ఘనుఁడు "నాయింటి యల్లుఁ డయ్యె" నని గర్వ
పడుదువు; వీడు మప్పు! చిడుముడిపాటు నింక.

ఇందు రహస్య మేమొ గ్రహింపఁ జాలితివా? మును తా శరణ్యమున్
బొందఁడొ యేఁడుమార్లు శరవిద్ధను నాపతి చేత జిక్కె; ఆ
పందవొ ప్రాణరక్షకునిపై ధ్వజ మెత్తె నటన్న, నేఁడు ని
న్నుం దిగనాడు నర్ధ మెట నన్నదె? కన్నులు విచ్చి చూడుమా.
కాదని నిన్ను నేఁ దలఁతిగా గని నాటిన యుంపరాన ధీ
శ్రీ దయితుఁడ శిలాకృతి దరించుట నీపగ కాదికారణం
బై దయివారు నేసి జనకా! నను గ్రాచుము, కాని దేశభా
గ్యోదయ మైన స్వేచ్ఛకు తిలోదకముల్ విడకయ్య ప్రమోక్షదా!

## వేడికోలు

జ్ఞానమున కెక్క నరజన్మ దుర్లభ మేమొ
కాని, యాసల నీను కల్పతరు వగుట
నే నెద్ది మెచ్చనో దేవా! వడి నన్ను
దీనికిన్ వెలిజేయుతేవా?

క్రొమ్మావి చివురుజొంపముల నిన మెక్కి నా
కోర్కె తీరగను పుంస్కోకిలమునై నీ
ప్రేమగీతము పాడుకొందు — పారవశ్య
మేమి లేకను హాయి నుందు.

అంద మగు విరితండమం దొక్క సుమమునై
చిందిలుచు సౌరభము చిరుగాలి గలిపి నీ
మందహాసము బందుకొందు, సామి, నా
మున నెంతో పరితృప్తి జెందు.

కుసుమాసవ ద్రవము గ్రోలి మత్తిలి మధుర
రసము చిప్పిలు వేణురావంబునకు శ్రుతిన్

విసరనిమ్మా షట్పదమునై పాడి, నా
యసమర్థాంకృతులలో లయమై.

నే మాలతీలతారామమునై నిను గన్న
మామిడిగ బోల్చినాకోమలకరాల
పేర్మి మీరగ కౌగిలింతు — నాప్రణయ
సామర్థ్యమేమొ చూపింతు.

నీలాంబుదంబీవు, నీచాటునన్ తటి
న్మాలనై డాగి, సువిశాల మౌ నీసృష్టి
జాలమున దోబూచులాడ, ముచ్చటలు
జాలువారెదు నెడద లేవ!

పేరెములు వారు సెలయేరునై, నీదివ్య
కారుణ్యలహరి జెలువారు సత్యము జగతి
కోరూర విన్పింతు జూడు — నాజలజ
లాలావనాళ్పటిమ నేడు.

## శ్రీ కొమరవోలు నాగభూషణరావు

## కవి మోసము

భావనయె గాని జాగ్రత్ప్రపంచవిషయ
జ్ఞానము నెఱుంగకయె వ్రాయు కవులకావ్య
ములను జదివించి యెందరో మోసపోరి
మనుగడ విలాసమాధురీమహిత మనుచు.

బాల్యకౌమారములు వీడి బహుళసౌఖ్య
భరిత మని పేరు గన్న యౌవనమునందు

సంస్కృతిక్లేశములం దన్ను బడుగి జేసె
పులక లొదవించు మనితూవులకు మూరు!

నేను గాఁ కింక నెందరో మానధనులం
గోర్వ్యముగ నేలాఁ సతతము కుమిలిపోవు
టంతయును జూడ సందేహ మంకురించు:
సౌఖ్య మొందెడిమనుజుఁడు జగతి లేడు.

వాస్తవమునకు కవుల కావ్యంబులకును
నంతరంబున నైంతర్యత్త్వ మహహ!
ప్రకృతి ప్రతిబింబితము కాని రచన లెగయ
జేయుకుకవుల నెల్లర రోయవలదె!

## చరణ సన్నిధి

[౧]

నీవు నాయెట్టయెదుట గాన్పించు నిముస
మందు మది నుండి శారదశ్యము వహింతు.
భక్తిదృష్టిని నీసుధామదనరుచిం
దనివి తీరగ గడుపార ద్రాగివైతు.

సహజదరహాస మృదువచస్స్వరణి నీవు
స్నిగ్ధసౌహార్దమునను బ్రకటించునపుడు
నాదిరూపు ధ్యానంబు గలిగెను; నారుక పదవు
శ్రవణయుగళికి యుష్మత్ప్రసంగతతులు.

యింతకాలము నీవు నాయెదుట నుండు
నంతవరకును మామకస్వాంతమందు

సర్వసాధారసంప్రదాయానుకూల
భావములు రేగి నన్ను విభ్రాంతు జేయ

అపుడు నీవిగ్రహముసందె యాత్మ నుంచి
సప్రమభావన నీస్మరణ మొనర్తు
నమితమధురము లైన స్వప్నములలోన
మనుజలోకము మరచి తన్మయుడ నగుదు.

ఒక్కమాటకు బదులు మరొక్కమాట
చెప్పబోవుచు దిన్నగా జెప్పలేక
అమితమూర్ఖశిఖామణి నగుదు; నీదు
ముగ్ధవిభ్రాంతి లోచనములకు లొంగి.

ఈవు వెడలుమనుక్షణ మేను లేచి
నీపదస్పర్శచేత పవిత్ర మైన
తావు కన్నుల నొత్తి సంతసము గందు
అశ్రుబిందూద్గమన మెట్లొ యాపికొనుచు.

## ఆశా వాణి

సతులదివ్యప్రణయహృదయ
స్థితమనోజ్ఞ విలాసశేఖర
లతివిలోలము లైనదృక్కుల
గతుల జూపెదవు.

సలలితము లగు లేతహృదయము
లను గలచుచు వేగిరించెది
కలపుతలపులలోని రుచులను
జిలుకరించెదవు.

వరుషలోకవిలోకనములను
కరగిపోయినప్రణయజీవిక
చిరుతహాసములోని బాధకు
తెరను లాగదవు

వంచనకు గాలానుకపట ప్ర
పంచమును చే నెదుర్కొననీ
పంచ జేరినతోడనే కళ
రించి పోయెదవు!

## నిట్టూర్పులు

(౧)

సలలితమనోహరవసంతసాంధ్యమ్ములో
మలయానిలంపు నిర్మలప్రశాంతమ్ములో
    ఎన కేవిదిగులు చే
    మనసులో నిలుపకేమో
అంతరంగాబ్ధి బడబాగ్నికీలలతోడ
అనిశము ధ్వనించు మహోర్మిఘోషలతోడ
    వెలువడిన కనరాని
    వేడినిట్టూర్పు లివి.

(౨)

ఈ వేడినిట్టూర్పు లెందాక మనలునో
ఈవిశ్వ మవ్యాని నెందాక మలయునో
    అంతవరకే నే ననంతసామ్రాజ్యంబు

టానందరేఖలో పారియించి పోగలను.
కానిచో— విశ్వవీణానిస్వనమ్ములో
కనసి నానిట్టూర్పు లెగయించి పొగిలించి
మసృణగానరసార్ద్ర
మాధురీలహరిలో
ప్రాణవాయువులను వి
లీన మొనరించెదను.
నా కేల కా కన్నులో కాన పెనుబాధ!

3

నా కేల వ్యర్థముగ నీలోకవైక్లబ్య?
మే కోకిలనై సదా నాకే కనంబడని
అవ్యక్తమధురసుశ్రావ్యగీతాలాప
మార్గస్రవంతిలో మునిగి తేలి మురిసెదను.
దుర్భరదురంతదుఃఖాగ్నిహోత్రంబులో
మందస్మితంబుతో మాడి మసి నయ్యెదను.
శారదశశాంకజ్యోత్స్నాప్రపూరంబులో
విహగంబునై మింట విహరించి పాడెదను.
శ్యామలాకాశవిస్తారతారకమణీ
కోమలకపోలకు చిరామృతము గ్రోలెదను.
ఎందో చరియించెదను— ఏమిటో సల్పెదను.

౪

ఎందో విహరించెదను—ఏమిటో సల్పెదను.
మనసులో నాపద ననుమాట లేనపుడు.

ఏలిన నన్నునీ యిహలోకవాంఛలకు
బంధించినోయది భస్మీకృతం బయ్యె.
ప్రస్ఫుటవినీలంపు విస్ఫురన్నయనాబ్జ
దృగ్బాణసమితి నా హృదయాన సోక విక
ప్రియాస్వర్గసామ్రాజ్య ప్రేమమూర్తులు నేడు
కనుల కింపెనయ దర్శనము గూర్పగ రారు.
నాకు సౌఖ్యంబు స్వప్నప్రాయమే గాక
జగతి జీవితము నిస్సారమై కన్పట్టె
ఏమి చేయుదును — ఇం కేదారియును లేదు.

## ఆత్మనివేదన

మాయాప్రపంచాన మధురస్వప్నము లెంచి
మామకీనార్ద్రహృది మమతతో తపియించు
మందారకుసుమగతమధుకరీఝంకార
మంజులస్వనములే మానసము హరియించు
ఏనాడు కలుగునో జ్ఞానోదయము స్వామి!

రాకేందుహీనమా ఆకాశవీధిలో
నేకాకినై యుంటి లోకాధిపా! నేడు
స్వాంతము దహియించి ఏకరణి ద్రోచెదవో
వికటాంధగాఢప్రాకారమధ్యమున
ఓ ప్రభూ! ఎపు డగునో సుప్రభాతము నాకు?

నీమనోహరవేణునిస్వనము దాపులనె
నిర్మలప్రేమతో నిరతము న్నను బిలుచు
నిన్ను గానగ లేనిస్పృహను విడనాడి

నీకై వత్తు వటంచు నిలిచియుంటిని దేవ!
    నీదారి జూపవా! యౌదార్యము వహించి.

అనుభవము శూన్యమై — ఆలయము జీర్ణమై
ఆశ లన్నియును నా కడుగంటి పోయినవి.
పావనపదస్పర్శ ధన్యతం బొడగాంచ
నెపుడు వర్షింతో సత్కృపను నాపై దేవ!
    ఈవు కాదన్నచో నెవరు నా కిక దిక్కు!

# వర్ష ఋతువు

## శ్రీ పెనుమర్తి వెంకటరత్నం

ఈ కాలంబున కీని దాఘము శమించెన్ తక్షకస్వామిదం
ష్ట్రాకీలాగతఫూత్కృతానిలము లోజన్ వీచి, యీ గ్రీష్మమే
మాకున్ శాశ్వత మేమొ యంచు మది సంభావించితిన్ దిగ స్తోత్రని
ర్షాకాలాంబుదపంక్తి! నీకరణ తేరం జూచు సంతప్తులన్.

చటనో విశ్వగర్భమం దిమిడి యుండి
శాద్వలకిశోరములు వికాసములు చూపె,
నణగియుండిన ప్రణయరాగాస్యవీణ
మృద్ధతంత్రి దనంతన మ్రోగ జొచ్చె!

ఓయి జలదకుమార, పోవోయి, సాగ
రాధిపతికి నదీవిరయోగాధిబాధ
తెలిపి కరుణాంబువర్షము లొలికి రమ్ము,
మంద్రగర్జల నూరడింపంగ బొమ్ము!

ప్రణయవతీకపోలములపై తులకించెడు పిన్ననవ్వు సొం
పు నెదట దాచుకొంటివి, భోగసంచరదధ్వగా! తుహి
నకణము భిన్నద్విలాసవికచం బగుమానసపుండరీకమం
దున జనియించి రవణీయమార్గముఁ దాపుచును టి ముగ్ధతన్.
ఈయనంతసృష్టిస్థితి నీ గానంబు
నవ్యలావణ్య మెంత నా నమస్కారంబు!
వత్సరమ్మున కొకసారి వచ్చి యిచట
తెచ్చుకొందువు జలదవీధీశుభాంగి!

## అనుతాపం

ఈవరకు నా మదంధతమోహిని నొక్కయును స్వరూపమే
నాపథ మెప్డు మార్చెనని నా దగుజీవితకావ్యసూత్రమా
లా పఠనంబు కొత్తకళలం దొలకించిన జీవిచిత్రమం
తా పరమాత్మ! నీకృప కదా! భువనాధిప నీవయొక్కదా!
అగుచు చరాచరంబు భువనంబు క్రమణోత్థపాత మ
ధ్యగుడను నీనిరంతరపథ బున సారథ మొప్పు నాకు నే
గ గలదొకో? మున్ను బంధనంబు కట్టెనో? రేమి మగునో సమస్తమున్?
జగదధినాథ నీవయు కౌగిలి, ఆపద నాదు భాగ్యమే.

నాయుల్పత్వము నీ విటుం గుడు మనోనాథా! విలోలాంబికా
నాయత్తం బయి నీ వొసంగినమహోయుంక్త్రేమ వ్యర్థించుచున్
పోరెలు నేను, దినాంతకాలజలజాంభోదంబు గర్జించిన
న్నే యాధారము లేనిగహ్వరముల నీక్షింప నుంకింతునో!

హృదయనాథ! జీవితమధు విచ్చిపోయి
నన్ను మత్తునిగా గ పానర్చినావు!

అప్పు డప్పు డీది క్షాత్త్రియం దరసికొనుచు
వడగునై పోయి కన్నీట దడిసిపోదు!

## కవితా ప్రణయిని

నా సర్వస్వము నీ కొసంగెదను కాంతా! మంజులాపాంగవీ
క్షా సౌదామిని వైననీవు ఘనశబ్దోద్రాగమాధుర్యదో
లా సాంగత్యము జన్మజన్మలకు దీటంజేయుతన్ నన్ను, నీ
తో సల్లాపము లాడుచే పసిగ మృత్యుద్వారముల్ దాటియున్
ఏపాపాత్కర్మరుదూర్మికాచయము నాశించెన్ భవత్స్వరభ
శ్రీ పీఠుం డయి యాకాశోరకవి మల్లీపల్లవుల్ తెచ్చి, దే
వీ! ప్రేమపరిమదాశ్రుసేచనము గావించెన్ భవత్కాంతవీ
థీ ప్రేమోదయరాగమంజులము శాంతిం బొందు కాంక్షాలతల్.
ఎంతటి భాగ్యమూర్వశీ? జయించిన దాడగ నీమనోజ్ఞతా
దంతురితంబయ్యె, విలయదాహము వ్రేల్మిడి జూచునీకవి
స్వాంతము వెంత కిరణశవుచాయల దిద్దితి వారి! నామన
స్సాంతరవేళ నీసొబగులందలి కమ్రకనంబు పేర్చితన్!
నిందావాక్యములో, ప్రశంసములో కల్పించెన్! భవద్గీతవే
ణిం, దైవారిన నాదుమానసము శాంతిం బొందు గల్లోలమా
లాందోళాంకిత వార్ధిఘోషముల నొయ్యం దాటి, రయు శమి ప
ఱ్యం దోలాహ్లదద కోవభావము మనోలావణ్యముగ్ధాకృతీ!

## భగీరథుడు

ఆ భగీరథు భ్రుకుటీవీథీభవితము
లోన ఝంఝడము కాంతివల్లులు చిగిర్చి,

ఆకాశమునుండి భూమికి లోకనాథ
నిర్గుణాతీతమూర్తి పుంజీభవించె.
ఏకపదమున నిలబడి, ఆకపర్ది
పాదమంజీరమంటి కాంక్షితులందు
ధ్యానమౌననైశ్చల్యనిష్ఠాసమాధి
మాను ప్రోగించుకొనియె నోంకారమంట!

రజతశైలదరీకుహరంపు టెల్ల
లందు శైవత్రిభువనస్యందిభంగభ
గాగ్ని కేడుగడం బలె నన్నికవల
నావరించెను త్రైకాలయమేకాడిమాగ్ని!

గంగ చిరునవ్వులతరగలు పొంగిపోవ
నల్లజాచెను లోకలోకాధిపుండు
వారియనోత్యశ్వద్భుష్మరీచీరసంబు
లోన లోకంబు వ్యాయవిలీన మయ్యె.

శాంకరజటాటవీవికస్వరపవిత్ర
దివ్యకల్లోలములు సుధాంతకము లయ్యె,
ప్రమథలోకతాండవసుధాభాగధేయ
దివ్యగీతము లల్లన దొరలివచ్చె.

అపిశోభ్యజటావనీపథములం దారబోయుంపట
చైతన్యస్వైత్యరవానుపాతముగ బొంబిందద్దివ్యకల్లోలినీ
గిరివాంఛింగవిముగ్ధగీతికలు పొంగెన్ శుభ్రవారాన్నిధిన్
బ్రాహ్మస్తోత్రమహా లాశ్రయించినవితృష్ణాకార్మ్యరూపంబులన్

నిర్భంధ్యాసమంచరిత నేత్రములను
నల్ల దెరచె భగీరథు డంగలార్చ

శివజటాజూటనిర్గత దివిజగంగ
భూరిగను అరయ్య నాలుగునారి నిఘులం
ఆవేలాంబరమంబితోన్నతముల దీర్ఘద్రివ్యావిధిపథం
బాక్షిప్తించి రంగ త్తుంగ మహా మహోత్కల్లోలముల్ సాగర
శ్రీపిప్తాంత రై గ్రములు జిల్లెన్ మహాయోగి, గీ
తాపాదృంబులు క్షేద రూప్యగ ప్రత్యక్షీడ లందిచ్చెనో!

కపిలమహాసిద్ధుధాటిలోకనములోని
రోషపుత్రోవ సారిపోవుమ కాలిగిపోయె,
శశ్వదాభోగదేవవేశ్రయములు గాంచు
సాగరులదివ్యదీప్తులు సంస్రమించె

## శ్రీ కొంపెల్ల జనార్దన రావు

## ఆది

అది కిశోరం భామి నీదని స్వప్నశ మహా?
పొదుపుకే యిటు తారి పొదవుతదవుటమీరి!
ఎడ పాదలంభుల యిసుల తానక మూసె,
పిదిలి రాలిన కోర్కె కెమురుల్ కదలాడ!

అది స్వప్నశకలమే అయిన, తా పరియించి
మది మాధురుల చాయ మెలగిపో, నలరిపో
చిగురుటాకు దళాల వాసించి యాతలపులు
సెగలు తాకని యూర్పు కలదోగి విరియరే!

అది కిక్షరించు తీయని స్వప్నశకలమై
మది భ్రామి పుచ్చి సమ్మద కైతవచ్ఛాయ
తొలచి కళ్యానుభూతులు నిజప్రాభవో
చ్ఛల తరంగితకాంతయు మానుక పోవు !

# ప్రకృతిలాస్యము

సతత నూతన మృదు విలాస ప్రభూత
భావక మనోజ్ఞ లాస్య సందర్శనమున
నాదు భావము మధుర గానమ్ము సలిపె
ప్రకృతి, ఆనంద తన్మయత్వమున మునిగి.

క్షణములో దుఃఖ చయము మెల్ల సమసి పోయె
ఎన్నియో లాలసలు హరియించి పోయె
స్మృతులు మెల్లమెల్లన సొమ్మసిల్లిపోయె
నీయెదుట నిశ్చలత నేన నిలిచి పోతి.

అదయాతిశ రాసా మాపవిత్ర
విశ్వమోహాన మైత్రి, అప్రేమమధుర
మంగళాకార మాతపోమహితముద్ర—
ఆహాహా ఎంతేని కౌతుక లబ్బె నాకు !

నీ జగన్మోహనం బైన నృత్యమందు
మెప్పు లలనిపో, నేత్రనిమీలనమున
దవ్వులను వినవచ్చె నెంతయు పునీత
విశ్వసందేశగతుల గంభీరరుతులు.
ఎవరికొరకు నీ నాట్యములు ? ఏ ప్రభూత
గాన సంచార ఫణితు లేకాంత కాంత

నృత్య వైదగ్ధ్యము ను బ్రసాదించవె నీకు ?
అనుచు ధ్యానించినా నప్రయత్నముగను.

ధ్యాన మది గాన మైపోయె, తావకీన
ప్రణయ సౌభాగ్యమహిమ, నా ప్రశ్నమునకు
నేన చూపట్టితిని సమాధానమ నయి
నీవలన నాయనంతత నేర్చికొంటి.

## రవీంద్రునికి

నీ వేదప్రథ లాకృతించుకను ఉన్నిద్రార్థ సంధాన దీ
క్షా వైదగ్ధ్యము క్రోలి పట్టు, నొకచో చైతన్యముల్ విచ్చి, వి
శ్వావేశమ్ము గణించుకో దివ్యగు చిత్రాంశమ్ము నాకంద్లె నీ
భావాలోకము నీకు నాకు ముడిగా పండించుకో జొచ్చెడిన్.

ఒక అయకట్టు విశ్వమున కూపిరిపట్టు ఆది నెన్నతీయునే
సకలకళాతపస్సు లని జన్మములై చను తత్త్వబోధ ఆ
కకు మది గందళించక వికాసము లిచ్చు తలంపు తీపు ల
ల్లిక వడు నీను సృష్టి కదలి చెడు దాతను గుండె లేపుదున్.

నీచెయి సాస ఒక్కొక వినిద్రము రేకను కల్పసూత్రముల్
పూచియు ఒక్క పొందిక తప్పక లేక తపించు తత్త్వపున్
వీచులు హాయి లిచ్చి తమ చేనుకు పొంగుల నాత్మవాటికన్
నీచిన అమనుల్ పడి దవిష్టము దారులు కట్టిపోయెడిన్.

ఎన్నియు పూలు లిచ్చి తల కిడ్డ కదుల్పద బోదు నీము భా
వోన్నత సృష్టి నాకు మది యూర్చెడి కేడి తలంపు సోగలన్

క్రొన్నిడు చల్వరేక కొనగోనకు నిల్వక వచ్చు కానవో
తెన్నెర మబ్బులింటను కలింగెడి పక్షిని ప్రొద్దుచూడ్కియై.
నీ లయకట్లు నా యెడద నిండిన నీవయనించుత్రోవలన్
నే లిఖ పట్టె నీయుదుగు నీడల నానడ తేలికొందు నన్
లాలన తాకి, సక్తి విదు నాతొలుపూనిక అనతుల్ స్మృతిన్
నా లిఖ, వాక్యముల్ విరియుద్దప నాజనురక్తమై దనున్.

## ఆవాహనము

నా భావివథము పంచల నెందు నొదుగుచును
వేచియుందువో కాలపథు చోదనము లెంచి!
అవతరింపుమి దేవి, ఆవహింపుమ నన్ను
నాగుండె లివియు ఈనాడె అశుభ వేళ
ఓ విజయలక్ష్మీ!

అకళింతలు మెలగి ఆవేశ మయి పొంగి
నీకమ్రపద తపోనిరతి పెంపు కలిగి
ఏ వనంతపథాలకే చాగికొని నిల్చి
ఆల దివ్యవాణి ఆజ్ఞలు మీటుకొన్నాను
అవతరింపుమి దేవి...

వింతలా నొక స్వప్న వీధీవిహాయస
ప్రాభవశ్రీలు లంపటు లోన నిలబోని
ఇటు మేలు కొల్పు జాగృతినే హరించియును
విశ్వమ్ము నాస్వప్నవిజయమే కరియుండు
అవతరింపుమి దేవి...

నాదు జీవన చేతనావాటి లోతులన్
బ్రదుకు జల్లులు వీచి, ప్రాభవస్ఫూర్తి పూచి
సకలేశు నిచ్ఛాపరిసారమ్ములకు నోర్చి
పాపు నింపెడు సమత్వము నిట్టనిల పుడో
అవతరింపుమి దేవి...

విశ్వయాత్రిక లాత్మవిధు స్వప్నకలశముల్
నీ తేజమున కరంగిరి జ్యోతిషాకృతుల్
నా మాధురీ ధురీణము భావ జగతిలో
పోషణింపుము నీ ప్రభూతలావణ్యముల్
అవతరింపుమి దేవి...

ఆదిగ్దిగంతమ్ము నవఘటించు రసైక
నిస్తాప్రశాంతి కాంతితతిలో నిబిడించి
నా ప్రకృతి.........హృదంతరము కంచించుకో
నా వచస్స్ఫూర్తుల సోనలం సాగి నందుకో
అవతరింపుమి...

నా మోహచ్ఛా ప్రభావము నాక విశ్వమై
విశ్వనారిజము స్వాతంత్ర్య మహాసౌందర్య
పరిధి అంచులు లోక విరిసి భౌతికభూతి
విరిసిపో నాలోన విస్మృతి గుణించుకో
నవతరింపుమి...

నీ కవిత్వము వెలింగిన రాపిడుల్ వడి
ప్రకృతి హృత్పరిగాఢ వైభవము పవిత్రీమూర్తించి
పరిమితుల్ వంచు తత్ప్రకృత్తి తెరవిచ్చి
ప్రళయగర్భపథాన పరస్పష్టి, కాలుమునో
నవతరింపుమి దేవి...

# ఉదయభానుడు

సరసులఁ మానసాబ్జములు జల్లన, దిక్కులు నివ్వ లెత్తి అ
దరమున మ్రొక్కు, విశ్వవిభు! తేజసహారి! త్రిమూర్తిరూప! అం
చెరఁగదు భక్తసంఘముల కిమ్ముగ ఘటించుచు, పద్మలోక సం
భరణ ధురంధరుండై ఉదయభానుడు తోఁచుచు దోఁచె తూర్పునన్.

ప్రాతనివంచి నూర్చికొని రాతిరి పాడువియోగకీలికన్
నీతున పేరి రాలు హిమశీకరసంతతి జాలువారఁగ, నే
దాతిశయార్ద్రభూమి కల దంచునొ యేరుకొనంగ వచ్చెని
ర్మ్యత సమప్రభాకరు డహర్పతి పాటలకాంతి పర్వఁగన్.

నీడలు పోఁగ పై సగిడె, నిద్దుర విద్దుర నేగ బిట్టు కో
రాడెను తూర్పుకొన్న ఉదయాద్రి శిఖరగట్టు లెల్ల, మా
మోడె తొలఁగెన్, సరోజముల గుబ్బలు నారెను మోద మాత్మ న
ప్రమాదభిదగ్ధసం బొనవ నంతన మాడెను భూమిస్వామితోన్.

## శ్రీ సహదేవ సూర్య ప్రకాశ రావు

# మజ్నూ

నాటికి నాఁడు రేగుదినాంతవిషాదము లైన నీస్మృతుల్
మాటికి మాటికిన్ హృదయమర్మము లంట; వియోగవాటిలో
నేటి దొలంగు నేఁడు కదిలించఁగ; నా వెలిజీవితమ్ము, న
న్నేటి పథమ్ములో నొరిగి నీ దరిఁ జేరను మున్ను నిన్న పేరుగా,

చాయల విద్యుల్లోన విరిజాలులు పోలి వసెంగ; వాటితో
నాయెను భూత సౌఖ్యములు నాశములై విదళీకృతమ్ములై
పోయె, రసోదయాంకముల పుట్టినవాకొన వ్రగీతముల్
తీయని ప్రేమచిహ్నలయి తీయను నోవృను నీసమాధిపై.

అరవిరిపూవ్వుపై నిదుర నంజలి మోడ్చిన కన్నుదోయి రే
విరిసిన తారపాళికల వియ్యము నల్పనో లేదొ కాని, నీ
గురిసిన మేనవాష్పములు గోటికొనన్ విదలింప కారలై
తరళమనోజ్ఞవీటికల తాండవమాడెను చాలు చాలుగా.

ఏ కారసంజరేకుల సుమించినకోరిక శ్రావణాంతవే
ళా నిబిరీసచంద్రికల లాస్యము లాడెనొ లేదొ సుంత, ఛా
యా నికితోపగూహన పథాంచలచంచలమై నిశీధగ
ర్భాన కవోష్ణగీతికల రాల్చుచు శ్రీలెను నీసమాధిపై.

ఏ మని యేడ్తు జీవితమె యేమ్పువద మ్మయిపోవ, నాయెడన్
యామిని కోమలాంలవిషార్ద్రులయూర్పుల లేచి లేచి, వాం
ఛా మధురమ్ముతో గుసగుసల్ రగిలించు; తపఃపథమ్ములో
ప్రేమవిభాతగీత మిసిరింతలు నోచక కోరగించవే!

ఊచిరుకెద్దునైన వలపే తల పేదగ అశ్రుమాలలో
దోచిన మూగభావములదొంతర కీయెద పైప లేక దీ
తూ చిర బాహువాటుల విశానిలు కాంచనదీపధూప రే
ఖాచలవాలతో కలగి గాపిలు గాటపుటూర్పు విచ్చుచున్.

ఎంత తపించి వేగితివొ ఇంత విషాదములోన, స్వప్నలో
కాంతములోన శ్రీ బ్లురుకునాళల దీరచికొంటి నీవు; లో
కాంతము విశ్వరాగము పదార్చనతో కుసుమార్చనమ్ము, వి
శ్వాంతము కాల ప్రాణ కళకంతల వీణడు వెదికాప్పుడు.ర్.

అరుణభానూదయ శుభోత్సవ
పరగ విరిసె పద్మినీహృద
యౌవన మొలకలె కేళిపాటల
కలసె కలకూయున్.
చిగురుపచ్చ్యాదమునుగు తెరలో
నగయు కోయిలవగరుగొంతుల
వెలిగిపోయే తీయదనముల
కలసె వికసించున్.
మరుగుసంజలి రేగురంగుల
మెరగువారే మొగిలుకన్నుల
చీరచెరగుల వన్నెచిన్నెల
కలసె నటియించున్.
బరువువారిన వార్షకాంతో
ధరశ్యామలగర్భపథముల
మెరసిపోయే మెరపు విలువున
కలసె పులకించున్.
పాలబుగ్గల ప్రాయునవ్వుల
కన్నెపడుచులవన్నెసిగ్గుల
యౌవనాంగుల కావిచూపుల
కలసె మొలకెత్తున్.

## శోకమూర్తి

శ్రావణచంద్రికామధురకాలల, నీతెలివాలుకన్నుఁగా
గావిలమై చలింప, కుసుమాంసులజాలుల వాలువార్చి, ప్రా

దివలు గ్రాహువోయి, తరితీపులు వోయిన స్వప్నవాటి ని
ద్రావితలిన్ విభించితరాంబరమ్ముల నూర్పు లుచ్చెడిన్.

ఏరఁల వచ్చినావొ, కలగింపులు పోవనిసాయుడంద లం
ధావిలమై తపించి కలతన్ నిలిచింతలువారె, రాగముల్
పోత్రివులు వడ్డతీవరథమున్ తురివారిచి పోయివావు, ఈ
గ్రావణయామినీహృదయ రాగములన్ వసివాళ్ళ వాడ్చుచున్.

ఏవలిదమ్మునూవు కృశియించిన వాడికవారకుసాలికా
జీవిక, జీరవారివనిశీర్ణహృదంతరతోం సేదనన్;
కవలం గేవి గ్రహాయుదు దరిద్రము, శూన్యము, పాదువల్లకా
డీ విధిహస్తదాలితము ఈ బ్రతుకు కట్టిసమాప్తి కోరునో!

నేను విషాదగీతికల నీపదసన్నిధి పాడినాను, కా
నీ, నిదురాలసాన బరువెత్తినరెప్పలు వక్కళించి, స్వ
ప్నాన, రహఃస్మృతిప్రవాహ గ్రాలినవల్లకినై హసించినా
వీనిశిమాధురిన్ కలిగి వేగను నాయనుభూతిసౌఖ్యముల్.

ఈ శలిరెప్పలన్ ఎద నటింపులు పోయినతీయకోర్కె పె
త్తావి, నిశాసితాంబుగపథమ్ముల యారమల తూగిపోవు ఏ
వో విధురామరప్రణయపూరిత దివ్యవియోగరేఖకల్.
పోవులు ప్రోవులై విరిసిపోవును నాబ్రతుకు వార్చిపోవగన్.

నీయనురాగగీతిక కనీనికలన్ తరలించి, శ్యామికా
చ్ఛాయల తారి తారి, కలసజ్జల తొట్రిలి మాసిపోయె, కో
క్షాయతనాన, నేను దరిగాత్రముల వింపినజీవపాత్ర నీ
కే యనురామృతప్రపితవీధిక జార్చితి నన్ననంబుగా.

గ్రహాయుదు రాగవీచిక విముక్తహృదంతరవీధి, నీలమై
పాయకనావీడ నిగ్గుల నిలార్చెదు వాక్యాలవళ్లు; తారకా

ప్రేయసి కంటినీరు నను కడిగి తలంపుల తారలాడ, నై
జీయుకయే నశించు కలిసిగ్గు తొలంగిన నీలినీడలన్.
తెలిసిరుగుల్లు పోవుచు నదీవని గౌతమి చాచికొన్నయా
కలు నకలాకలన్ విరిసి సాగరమేఖల లై లయింప, నీ
తలిరికవుంగిలింతల వి పెటిపడన్నులో, మూగపోరెను, నే
నలికౌసలార్చు చీకటికదాల నటించుచు శోకమూర్తి నై!

## శ్రీ పురాణం కుమార రాఘవ శాస్త్రి

## శరత్తు

అది శరత్కాల శర్వరి; హాయి గొలుపు
శీతవాయువు, లచట నాసీనుడను ప్ర
శాంతగంభీర మైనకృష్ణాతరంగి
ణీ విశాలసైకతభూమి నే నొకండ—
మొదట వినిపించె గజ్జెల మ్రోత, ఉలికి
పడి, పరిగి లిలకింప, కన్పడిరి మూజ్జ
గాలు మోహింపజేయు మధాలలిత మ
నోజ్ఞదివ్యసౌందర్యమంజులము మూర్తి;
తెలిమెయిలు మేలిముసుగయి; తళుకు దుక్కు
గములు తలపూవులై రెల్లుగడ్డిపొదలు
పుంజితమ్ములుగా ప్రవాహించెడి కృష్ణ
వేణి స్తుతి సేయు —ఐరవు నెమ్మనిరుడులం
కలయ విరిసినవందువమ్మ లయి, లోక
ములు వెలుగ చూడ, జీవనమ్ములు కళలు

రహితములు గాగ; రాజమరాళరుచిర
పదగతులు చూపుకొనుచు నమ్రముఖావ
కలితనాట్యవిన్యాసమున్ సలిపె; నేని
నాదు ప్రతిరేణువున పులకాంకురముల
విచ్చె నయినది ఏమహాకవివశతను
భారతియొ మాదరా దేమి ప్రాభిగన్మ!

## నిరీక్షణ

ఎవని వలపించి కరగింప కాంచి యిచటి
పూవదంతులు వలపులు పోగుచేసె;
ఏశుభాంగుదర్శన మపేక్షించి యీఝరు-
లీ తరంగముల్ తాండవలీల నల్పె;
ఏసుధామూర్తి దనుపగా నీకసుంత
చయము వన మెల్ల గానరసంబు నించె;
ఏమహిభోగియానంద మినుమడింప
ప్రకృతి యంతయు నుద్యానవాటి యయ్యె,
ఏమహారాజుకొఱకన్న తిరిగి తిరుగ
ఆడిగపుకృత్తివిధాన నొదిగె అలలు;
ఏకృపాశాలి సాగింప నిచటివసను
తెలిమి చిరుకెరటాలయూయెలలు కట్టె;
ఏప్రణయనిధికోసమై యూయలూయ కను
హృదయ మింత యుత్పొంగి స్పందించె నిచట!

అంజలి ఘటించి అమితదీనాస్యుడ నయి
ఎవనికొఱ కిచ్చటను నిరీక్షింతు నేను|

## శ్రీ పురాణం కుమార రాఘవ శాస్త్రి

# వీణ

౧

ఏవో నిన్ను గురించి గీతికలు నాలాపింపగా వాంఛింతు, గా
నీ, నే శ్యావస్వు, పాట పాలుకదు రాదే రాను, నిగ్గాను, దుః
ఖావేశంబున క్రుంగిపోదును, కళాగాంభీర్యమా లేదు, దే
వా, వాయింతువు నీవ, వీణ యిదె నీపాదాలపై నుంచితిన్.

౨

కవిసామ్రాట్టువు నీవు, నీరుచిరవాక్ప్రాగల్భ్యముల్ చూపి నా
దు విపంచీశ్రుతి మేళవింపుము; నవోత్ఫుల్లాబ్జముల్ వోలె భా
వవికాసంబు, మరందబిందురసమున్ పండించి నీగీతికల్
దవ్వు లూరించి రసైకజీవనుల కుల్లాసంబు గల్పించుతన్.

3

వీణియ నీవ యందుకొని విశ్వమునే పులకించి పోవగా
నీనవగానమాధురులు నింపుమి; అర్ధనిమీలితాక్షుడన్
నేను సమస్తమున్ మరచి నిశ్చలయోగసమాధిలో మహా
మౌనవిధాన చూచెద సమంచితమంగళసుస్వరూపమున్.

# శ్రీ తుమ్మలపల్లి వేంకటరత్నం పంతులు

## వ్యసనరసికుడు

బహ్వంగనాముఖ ప్రస్యంది నవమధు
 గ్రహిత పుష్పంధయాగ్రసరు డగుదు
తలిహ్యమాన హాలిప్రియా కారణ
 వ్యాఘూర్ణమాన నేత్రాబ్జు డగుదు
సంతతాననగుహా సంత్యక్తబహుళధూ
 మాఘకల్పిత మృషామేఘు డౌదు
చటులతమస్వేది కుటిలనీలాలక
 గ్రథనాపవిత్రితోత్కూలిక నౌదు
అగుదు గాకేను; నీవు న న్ననగ రాదు
జారు డనియు, సురాపుడు, చోరు డితడు
ధూమపాయి యటంచు: నుద్దామదివ్య
వాఙ్మయోత్కృష్ట శబ్దైకవర్ణ్యు డగుదు.

నాకరస్పర్శకై లోకమ్ములో నున్న
 ప్రతిశివయును బూత పట్టుచుండు
నా కంటి రక్తిలో దూకని హర్షోద
 బిందులకై నోరు విచ్చు పుడమి
నా నిత్యధూమధూపానకే తడియారు
 ఖచరకాంతాస్యసార్ద్రకైశికములు
నా వికావటదంఘ్రి నవ లయబ్రహ్మకై
 నిరవప్రకృతి ధ్యానించుచుండు

# శ్రీ తుమ్మలపల్లి వేంకటరత్నం పంతులు

లోకకళ్యాణఘంటావళీ కలకల
వితత గైరికేయయుత నివాంపతిని నన్ను
అనగ వచ్చునె కేవలవ్యసని ననుచు!
ఆగ వచ్చునె నా యథేచ్ఛావిభవము!

అతిభూమింగత మామకీనరతి హేమం బైన కానిమ్ము; నీ
యతిమూకంపన వచోమరందలవసేవానంది నా నన్ను, నో
సతి! నీ పేలవ తీవ్రతిక్తలఘువాక్యంబ్భారవారిన్ నే
ఛితిసేసి క్షమియింపజాల, బయిమైఁ జిచ్చొత్తి ప్రత్యంగమున్.

అతిశోషాయిత మామకీనమున వ్యాలీధరక్తచ్ఛవిన్
జిరి నంటించి లయింపుకొందు తవనాశీభూతసౌందర్యసం
గత మైత్రీనిలయాయమాన మగు మద్గాత్రంబు నివ్వెల్ల నా
చితిలో రగడి విస్ఫులింగవితతిన్ జిట్లింతు నీ మోమునన్.

కుపితభావత్కటాక్ష దృశాంకోణవిశి
శిఖిశిఖాదార్చిలో ప్రవేశించి కడలు
సాహసము బట్టి నా ప్రేమసరణిలోని
సత్య మెరుగవో నా గార్హసత్యఫలము!

మెలతరో! నీ కనుంగొనలు మెత్తని కత్తులు: కాని నా తను
త్రిలకితబుద్ధికిన్ జిదిమి దీవను వెట్టగవచ్చు నీ తనూ
విలసనమందు, నీ కడలు వీధుల బువ్వులు చేసు లెత్తు, నీ
దలచిన భావముల్ పులకితమ్ములు ప్రత్యహనూతనమ్ములై.

తేపతేప లీలానుకాలాపఫణితి
పాట పాడుచు ప్రాసికల్ వైచి యింక
కొన్ని కాలాలపాటు త్రొద్దుకొను మాని,
చివరం బైన నా ప్రేమ జీవితమును!

# అపక్వగోస్తని

వెనుకటి కొక్క ద్రాక్షలత వేములవాడ కవీసుఁడైన శ్రీ
మన కవిగారి యిల్పెరటియం దుదయుం బయి తద్రసంపు వెం
జినుకల జోరునన్ దెనుగు సీమల దియ్యదనాల మంచిరా
జనపు జిలుంగు గబ్బపు బసందులు, పోటిక లెత్త నర్థిలెన్.
అవయి దాని యం టొక్కటి యాంధ్రమునన్ గవిసార్వభౌముఁడై
ప్రాపితనైషధీయమధుర వాక్పరిభావ దెనుంగు దేశలో
బోపిడి నాతనింటికిని ముందరి పందిరిపైకి బ్రాకి యా
యేపున గాపుగట్టి రహియించెను గుత్తులు దిగ్గ జారగన్.

దక్షవాటీ పురాధివాస్తవ్య భీమ
నాయకజటావలీ విలగ్న శశిబింబ
సంస్కృతసుధా ప్రపూర నిష్యందమునను
కల్లరీద్వంద్వ మది ప్రవర్ధిల్లె మున్ను.

కనుగొన నేడు మద్గృహ ముఖంబున కాలము దాటి దానివి
త్తన మెటు వచ్చి పడ్డదో కదా యొందిరయో వెనుగాలి పాటునన్
గొనకొని యింతదూరమును గొట్టుక వచ్చెనొ? కాక యూకసం
బున బరతెంచు నేదిలుక ముక్కునను౦ డిలపైని రాలెనో?

విత్తు మొలకెత్తె; తీయివు ర్వ్యాప్తె; దిగ
కొనలు సాగెను ప్రాకులాడను దొడంగె
నంత వల 'చెళ్ళపిళ్ళ వెంకన్న' యొక్క
డెసవు గట్టె నద్దానికి నెసప డడప.

సలిలాసేకం బాదిగ
గలిగిన సకలోపచారగతులున్ జే పా
లిత లతాబాలికకు
సలుపుచునుండుదు నపత్యసంభావనమై.

ఛాలంగాలము నుండి లౌకికపు బంచారమ్ములం జిక్కుటన్
జాలింపంబడి నాపరామతిక తేచాయుగ్ ప్రవర్ధిల్లెనో?
గాలిం బుట్టుట, ధూళికిం బెరుగుటే కా కెంత కాలాన కా
నాలంబాదున నింత దోహాక మిదే పాపాన బో కొవ్వుచున్.

వారుం బోసియు నీరు బోయుడి ధరన్ వారాయణుం డన్న వా
చారించ్ బెనుపొందె నేటికి గుభుద్భా బొంకు ప్రాపించె వి
స్తారం బయ్యెను కాయమూనగతి హస్తప్రాప్యతన్మంజరీ
నీరంధ్రీకృత గోస్తనీమధుర పానీయ ప్రపాకారమై.

గిల్లినచో రసం బురులం గించిదపక్వాక దియ్యాతియ్యగా
బుల్లగ బుల్లగా జవ్రులం పుట్టగ జేసెడి పచ్చి ద్రాక్షవం
డ్లల్లవి నావిలోంగ రస మూరిన బాలకవిప్రపంచపున్
జెల్లిద మూని యున్నతృష వెల్లు కదున్ శమియించి పోవదే?
కవనపుగ్ దప్పి గొనిన లోకమ్ము కొరకు
బచ్చి పూవలు పుణికిన పాపమునకు
గరుణమెయి నాదు ముద్దుగ కరరుహాప
కారము క్షమింపు మిక దల్లి కాకుమారి!

△

౧

కంజాతపత్రసహోదరోద్ధుర మధూద్గారైః ఘుంజానత
ర్పింజా నాతనుశింజినీరవములో స్వైహమ్ము నాటించు ని
ఘుంజీరద్వయమంజులధ్వనులకున్ మందోద్భవలన్మన్మనః
కింజల్కమ్ములు రాలి వడ్డ విదిగో కించిద్వశ గ్మాకృతుల్

౨

కాలిన చింతనిప్పుకలు కన్నులు, నల్లగి దేహ మెల్ల ఇం
గాలము లైన రేయి యశనిఘాతపు, కోకిల కూజితమ్ములో
ఈలలు వేసి నన్ను నెలయింతువొ కాని వృగంధలమ్ములన్
కేలుగొనెన్ విలోలకిలికించిత వారిపృషత్కదంబముల్

౩

బలబల రాలి యీ వసపుపచ్చని పుప్పొడి తిన్నెమీదటన్
నిలుచుత చిహ్నితమ్ములయి నీ పదశోకనటత్వయాత్రముల్; త
ద్విలదనమందు నీ వతిదవీయసి వైనను గాన, మవ్వహో
విలులితపుష్పమంజరులు విచ్చి కడున్ శబలీకరించుతన్!

౪

ఓసి! ప్రియా! కపోలఫలకోపరి శీత గులాబి వన్నియల్
సోనలు వెట్ట నీ యధరమూల మెడదేగ చిమియించు మంబువ
న్యాసములోని సుప్తిగత మైన యనుప్రసరమ్ము కేటికి
దానవగర్జితధ్వనితరమ్మున తాండవకేళి సల్పెడిన్!

## శ్రీ కొమర్రాజు వినాయక రావు

## చుక్కలు! చుక్కలు!

చుక్కలు! చుక్కలు! దక్కని చుక్కలు!
స్వప్నపు ముక్కలు, వలపుల రెక్కలు,

ప్రేయసి పిలుపులు, రేయని ఝుషుప్తలు,
దుక్ఖాలు......

ఆందపుదీపులు, అమృతపు బావులు,
శోభావహములు, సుభువనమ్ములు
ముక్ఖాలు......

ముత్తెపు నగలూ, ముద్దుల ఝుగలూ,
తెలుగు వెలుగులూ, వెలుగు తెలుగులూ.
ముక్ఖాలు......

తళతళలాడే మిలమిలలాడే
కన్నులు కన్నులు!
అచ్చెర మిన్నులు, అందపు మిన్నుల
విరిసిరి విలసన్నవ మాధురితో
దుక్ఖాలు......

ఆరని ఆశలు! అంధరజనిలో
దీప్తులు దీప్తులు, దివి నా కొప్తులు
దుక్ఖాలు......

చలిచికురములో చెదరినమల్లెలు
తీరని తేనియ తీయని వాంఛలు
దుక్ఖాలు......

జృంభిత నవయుగ కీలలు, జ్వాలలు,
తారుణ్యపు కరుణారుణ లీలలు
దుక్ఖాలు......

# అన్వేషణము

రాధికా, రాధికా, మాధవుడనే చెలీ!
కోపమేలనె, నిన్ను కోరి వెదకెదనే!

మధుర బృందావనీ మధుమాస సంఫుల్ల
మందార మృదు పత్రాలందు జూచితినే.
సుశ్యాల మల్లెపూ మొగ్గ అరలను విచ్చి
మరియు మంటప వితతి మున్గి తెలితినే

పకపకా నగుకల్వ పడతుల కొలంకులన్
కలకల నీ పాదములె కంట బడియునే.
నీయంఘ్రిముద్రలో నే నడుగు నిడుకొందు
వేణువనమున దూరి వేసారినానే

నా కొరకునై యెంత నలసి కృశియించితో
నయనాల ధను లెన్ని నాట్యమాడిన వోకో.
ఎంతగా తపియించి, వంత నెద పూరించి
వెర్రికై ప్రేమకై వెదకు లాడితివో.
అపరాధినే చెలీ, అరుదెంతు నని రాక
బాధించితివి నిన్ను రాధికా, రాధికా!

# మూగవోయిన యెది గొంతు

తెలి చలువయలల సృక్సదీయ హృదయ
అంతరంగాన చైతన్య మనుభవించ
కొట్టుకొనుచున్నయది- కోర్కెల గుబులుకొనగ.

ఓ కరుణశిల్పి, అలిందము, గాతలంపు
మనసును నందిసి మున్నుంచు తనువు దిద్ది
నీ కళాదృష్టితో ఉలి తాకి నైచి
భువన మోహనమూర్తిత్వమును వెలార్చు.
మధుర భావ మహాబోధ మానసమ్ము
నాయకి నవ కవిత, ఆనంద మొంద
గీతికాగంధ కుసుమ కీర్తి కాన్క
మాలికా స్వరూప మొసగుమా రచించి!
మూగ వోయిన యుది గొంతు, సాగిరాదు
మంజు మధుగాన వాహినుల్ ప్రమానుపడిరొ
దివ్యగాయక, గళవీణ నవ్యశక్తి
బోని భావతంత్రుల మీటవోయి! మొరయు
అమృత మధురతరంగిత మ్మాత్మగీతి!

## ఇరు వెలుగులు

వేయి నేత్రాలు విరియించి రేయి చెలగు.
ఒండు కాదొకో దినమున కుంట కన్ను?
కాని రేయే మారురే? రవి ప్రకంకగాని చనదె
తరళ తపనీయ తీక్ష్ణ చైతన్య రశ్మి!
ఉజ్జ్వలన్మయిన సహస్రముఖను రుచి వె
లార్చి మానవ మూర్తిగు లాలసను డోల
నిర్మలాంతర దీపము నేత్ర మొక
టి యగును గాక: ఇల యౌవనీయరుధిర
మధుర చైతన్య కిరణాస్త్ర మయము కాదె
గుండె ప్రోచుకు ప్రేమస్పర్శ కలియాడేని!

# శ్రీ వింజమూరి శివరామ రావు

## విప్రలబ్ధ

విరియదు పూలతీవ; కను విప్పదు వెన్నెల: తావి కొల్లగా
కురియదు చల్లగాలి; యదుకుంజర! నీ విక రానెదే దటం
చరయుచు మో లెత్తిన యావులు నావలె; కాముమబ్బుతో
విరు లరుదెంచె గాని, కనిపింపవు నీలకపుర్విలాసముల్.
చెదరినగుండెలైన విరిచేడెల కౌగిలి తేటి మ్రోగ; దా
శదురులసంగులందు జడి దీవలి పాడదు; మావికొమ్మలం
దొడిగి పికమ్ము కూయదు; యదూత్తమ, నీ విక రానెదే దటం
చిది వది యేర్పు గాని వినిపింపవు వేణుపురాగరావముల్.
తలిరుల మెత్తమెత్త నగు దాపుల పేర్చుక కన్నుకోసలన్
నిలిచె విలాసలాస్యములు; నీడమునందు పులుంగు లేనిరె
క్కలసడి యాగె; నో యదుశిఖామణి నీ విక రానెదే దటం
చిల కదలాడు గాని నటియింపవు నాకద కేకిపింఛముల్.

గలగల మని కాళిందీ
జలపూలు నదియింపబోవు; చల్లగ మురుదు
ల్లలితనికుంజమ్ములు వరి
మళములు వికసింపబోవు మాధవ నీకై!

అలరుల మొగ్గలుక్, తలిరుటాకులు, గాలులు, నాళమందలున్,
పులుగులు, తేటులున్, హరిణముల్, నదు, లెనును నీకునై హృదా
విలవిలపావలమ్మున తపింపగ నింపగ వేడియూరుపుల్,
కం నుడి చేలం దచ్చుటకు! జాలము లేల! దయార్ద్ర హృద్గ్రతా!

విరిసినవ్వు పువ్వు లయి నీకయి ప్రేమ మయినట్టి నాకునై
పూచిన గాని నీయెడద మూగినకోర్కెల తావి నాకునై
వీచిన గాని నీ వలపు వెచ్చని కౌగిలిగాక నాకునై
తోచిన గాని, యీ బిగువుతో పలికేవు గదోయి, మాధవా!

## నిరాశ

త్వరగ రా వోయి ప్రాణప్రియా! తరుగు నేమొ,
వాడు నేమొ, ఆ దినము నన్ను విడు నేమొ!
నీకొరకె, వెల్గు విచ్చు నీ రాకకొరకె,
ఒంటిగా చీకటుల వేచియుంటి నోయి!

దినదినము జాలు వాదకక్రందనము చూచి
నేను నాలోన కుములుచున్నాను గాని,
రాత్రి గుండె కోతను బండెవ్రాత వ్రాయు
నాక్షరుల; కింక తడయంగ బోకు నాథ!

ముసలి దైనదియొక్క గులాబిపూవు నిండు
వలపుతో తేటివిటు నిట్లు పలుకరించె:
"రాలిపోవునో నారేకు, లేల జాలి
పోయి? తుది కౌగిలింత లీవోయి దేవ!"

పేదకొనుగులాబీ మాట విన్న లేదు:
పదము పూల కై వదువెత్తె దుడుకు తేటి,
ఒక్క టొక్కటి గాగ తనరేకు లూడి రాగ
నేలపాలయ్యె నా గులాబీల ముసలి.

కాబట్టికూడ నటుం లాయె నేమొ సామి!
నీవు నను జేర రాకున్న నీయెలుంగు
వినబడకయున్న, నీకంటికొనవెలుంగు
కనబడకయున్న, నే నింక మసగలేను'

## తెలుగు తల్లి

ఏనాడో భోగాల తేలిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులూ రాలిందిలే!!
దాసిగా నీనాడు తలయొగ్గనే లెమ్మ
నిరుపేదరై నేను దురపిల్లగా నిమ్మ
ఏనాడో సంపదలు కురిసిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా విరిసిందిలే!!

•

చిరునవ్వు నవ్వినా వరము లంపించేది
ఎరువుచూ పొరసినా ధరణి వణికించేది
ఏనాడో గరువాన తిరిగిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా పెరిగిందిలే!!
తనమాట తనపాట తనతపను తనమహిమ
ఇరుగుపొరుగమ్మలకు నెరువుగా నిచ్చింది
ఏనాడో అందాల పండిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా నిండిందిలే!!
పేరుపెంపులు లేక దారితెన్నులు కాన
రాక ఝూనా డిట్లు శోకించు తెలుగమ్మ
ఏనాడో భోగాల తేలిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులూ రాలిందిలే!!

# న గా రా

మసకమసకగా దెసలంత ముసురుకొనిరాని
వెలుగు గాని చీకటి గాని విడనిసంజ;
హోరుగాలిలో వలిగా నగార మ్రోగె
అవనిపతి కొల్వు తీర్చుసౌధాంగణమున.

అపుడె హాయిగా ప్రాకోటలందు తిరుగ
తరి యాటంపు మురిసినాడు సిరి గలాడు;
అపుడె సంజబిచ్చాగాడై యెద నటంపు
కడుపుమంటతో సరుపేద కదలినాడు.

అపుడె వెలయాలిసింగార మంత ముగిసె;
అపుడె యిల్లాలిపనిపాటు లన్ని బిగిసె
పులిపడంతి యాకలిగొంతు మొరసె నపుడె;
అప్పుడే పాలు కురిసె నావమ్మపొదుగు.

కనుల నెరుపు రాపొడ లేచినది గూబ:
మనసు నెరపుగ నాడ మూచినది గువ్వ.
ఎగసి రెండెగసి యార్చినది గొంతెత్తి కవలి;
ఒదిగి రొదిగి యార్చినది తెమ్మెదిగ వాగు.

అప్పుడే రాజుగారిసౌధాంగణమ్ము
లో నగారాలు నాగుండెలో నదించె
తరతరాల భూపాల గాథలో, యుగాల
దాస్యవుంజీవితాల బాధలో...

# శ్రీ శ్రీ రామచంద్ర అప్పారావు

## మేలుకొలుపు

ప్రాతయు యౌవన పరిమళ దివ్యగానములో
కొండ కోయిలపాట వింటివో!
తళతళ వలపు కాంతుల సోలి తేలలో
కను తెరచి లేచి విరిచి చూచితివో!
విరిశయ్యపై వాలియు చిగురు వ్యాసంగముతో
చివురు టేగుల దామ నోయీ!
మరపు ముద్దు మనః భావి చిత్రింపవే
మాయ మాసో యేమి మేలుకో!
సుమపూలు చిరుగాలి రాలుముద్దు కేసెనో
సాక్షి యందు మైపోదు నోయీ!
నవనవ వసంత సృష్టి, నవ్యదివసోదయము,
శుభజీవితోత్సవము మేలుకో!

## నేను

నీ నవ్వు విలాసపసిడి ప్రసూనమును, గు
లాబీ! నా జీవితమున్న నాలాగె తరలు;
వాన చినుకులందు లజ్జబడి పడి మడిసినా,
చెదిరియుండదు మూలాన వాడిపోను;
నీ కళా చంద్రుని జూతు హాసోదయమువ,
పక్షిరూపుసరోవరము కొంతు నవ్వు విమువు,

కలువపూచద కేళివసంతములం దడిసిపోయి
పారుచు పారనిర్ఝరులవారి దేవి
ఎపుడు ప్రేమగానము నాలపించుకొంచు,
ఎపుడు హాయిగా బ్రతుకు సాగించుకొంచు,
దేవ! ఎగసిపోయెదము కృత్తికల, నొక్క-
యమృతబిందువు వోలె, కల్హారపత్ర
మట్టు క్రీడించి యలయని యాటతోన
వ్రాలిపోదము, నీచలదలకరాల
తలిరుటాకుల సందిళ్ళ తన్మయముగ
భాగ్యకాంతలానూన విస్వనములోన.

## మధు కన్య

పొలిచెను పట్టుకుంకుమలపోత్తులలో నెల, వచ్చి కాముకుం
గలకలు పాటలీవియలుగా నెగబోసె పికమ్ము, రమ్యప
ద్మాకరతీరయ్యా తన్నెవిరజాజి కరమ్ములు చాచి ముద్దుకై
పిలుచుచున్న దోమురళి! వీనివకంబుక మోర్వలే నికన్!

ఈమధుపాత్ర నింపు మిపుడే బ్రతుకంత రసమ్ము చేసి త్రో
క్కెన్న మిళితస్మితాధ్వరముల చక్రానికిన్నరగా నెడంద చై
తన్యమృతకన్యకానుమవిహారములన్ పొంగసుల్ స్మరించె. నీ
మై మరపించె, కాంచనవిపంచిని సోకి నదించె ఈశ్వరీ!

రాలినపువ్వు లేరి కను లల్లిన యుత్సవు లల్లి పల్లవ
జ్వాలలతో స్రుతిం గలుప వాల్జడ గూర్తువు దేవి! జీవితా
వాలవునీరవస్మరణబాగన వీక్షదస్పృత్యుదగ్వకా
కా లలితేందుకాంకల పొంగి నటించుచు సృష్టివిప్వెనై.

ఇదిగో మహారహస్యమును మీక్వేరి! నిండిన శోకజ్యోత్స్న నా
పెదవుల వారిపోయె, మరి కెమ్ముల నీలిముద్దు లాయె నా
బ్రదుకు కరంగిపోయెను గులాబిగ నిత్య నటత్తవాపగా
మదిరములోన నూగు మిసి మాయని యామినిహాయిమత్తులో!

△

చెట్టుకొదియ నాని నిలిచి
లోయలోపలి లోతు చూచి
పైకి వదకోన్ను లెత్తిం.
అడుసలకల నొత్తుకొనుచు
ఎగయుచువచ్చె హృదముకోరుచు
కొమ్మ నిలిచిన యొక్క కన్యక
నవ్వు నవ్వింది.
తన్యవలుకులుచ తెరచె దవ్వన
మాళలను తళతళల దువ్వెను
తెగినమంటలు జారినట్టే
అర్ధహాసము వేయివేణువు
లూరని పిలుపుల కొరసిపోయెను.

ఇంతకాలము నిండె నిలిచి
తలపునుడిలో కదలిపోని
కొత్త రంజే కరదుధుని కే
లా గులాబీమంటముద్దులు!

## మోహినీ!

ఒక మహోన్నత భావమో యౌవన ప్రభావ
మెప్పుడు నా కనుదోయి కనబడ తాండవ మాడు,
సుకుమారిగా కళోజ్జ్వలాకృతిగా.
ఆహారించలయాన నిలిచి ఓ మోహిని,
ఒక్క లేతనవ్వులో నొక్క తేనె మాటలో
కదలిపోయెదో కలువ వణకిపోయెదో పెదవు
లహాహా, జీవితమునే తునుదుమన్నది కదా!
తెరవలేని గొంతు, పాడలేని పాట,
ఈ యూకలల చూపులా పాట? లేవణకు
లేనా కళార్చనము? నీవు నాయీనేన
ఏది? ఈద్రిణ యేం!......

## నీలి రత్నాలు

ఏ లేతపూ వైన్యాన సోలుతావుల నింపి
మనసును నవ్వులో నణచివేయ
ఏ పైదలి పైన నేర్చి యుద్ధులతో
తలిరాకు కమ్మోత్ర విస్తృత దీపిక
ఏ చుక్క మినుకైన నగవి కాంతుల దివ్య
సొగసులో కన్నులం జొక్కి వేయ
ఏ కాంతిరేల పైన వెము సు హాహాప్రుదల్లి
నిలు విల్లు విసరత నింపివేయ
ఈశ్వరీ! జీవితము సుషోమ్మధుల రుచిగ
పండువుగ గడపితిని నీ స్పర్శయాంచు
దైవకాంతిచ్ఛటామరంద మ్రుటంచు:
కాల వైరాజ్ఞ బ్రతుకింక గడపలేను!

# శ్రీ శ్రీ పిఠాపురము యువరాజు

## నిదుర పోవేమి?

నిదుర పోవేమి, ప్రియసఖా! నిదుర పొమ్ము.
నిదుర పోవుచో మరచిపో నీకు బాధ
లసుఖముల పూర్ణమానిన యువయుగళము
వంత బొందెడి నీయాత్మలకును చెప్పె
గంథమందలి నీదుఃఖగాఢదీక్షము
మనసులో నున్న బాధను గనుపరచెను.
దుఃఖమయమును మరి రోగతో దుర్భరంబు
నైనసంసారయాత్రచే నలిగినావు
కష్టములనెడి కెరటాల కలవరంబు
నొందు చిన్ని నాళ్ళ నీవు కుందినావు
మల్లిపూవును బోలంగ మనసుపడుచు
దదనుగుణమైన త్రోవనే తప్పినావు
వేణునాదంబు నాలింప వేడ్కపడుదు
ఘోరరాత్రీశరాగమే వింటివయ్య.
మేరునగరాజ శిఖరాగ్ర మేఘమందు
నింద్రచాపంపురత్నాల నేర నెంచి
కాలవశమున నజ్ఞానకాననాంత
ర నిబిడనిశీథవీధి బరచితి వీవు.
కసటీగలతో నీవు కేదారకు
ఋష్యవృష్యము మూర్ఛన బూనినావు

కాని యాశనిరాశ బడె గాలిపోయె
లేత వైవట్టినీ రెండు రెక్కలకట!
మిణుగురు పురుగుల కాంతి మింట నుండు
తార లని యెంచి, త్రోవను దప్పివచ్చె
నందు భ్రమ జెందె మతి చెడి యాసపడుచు
దరికి జేరగ నది యెల్ల దరలిపోయె
పాడినావు నీ వెన్నొ మాటు పాట, యెదొ
పాట యర్థము తెలియకే పాడినావు
కాని యెడబాటు విరహంపు గాన మంత
మానినీమనో వీధుల మూగ మ్రోగె;
సుఖము లేదు! నీ కెప్పుడు సుఖము లేదు!
నీదు గాలి పోకినమేక నిజముగాను
సుఖము లేదయ్యె; యిక నీవు సుఖము కొంకు
బాటుపడు టేల, సఖ! యెడరి మాట వినుము,
వెర్రియూహల నన్నింటి వెడల ద్రోచి
కపటనాటకము మంతయు గట్టిపెట్టి
నిదురపొమ్మయ్య! ప్రియసఖా! నిదురపొమ్ము
నిదుర పోవుచో మరచిపో నీదుబాధ.

## రాధా మాధవము

వీణల మ్రోయవా మధుర భేరుల మ్రోగవ నాదమయాకరముల్
వేణుల బాడవా హృదయవీధుల బాడెను ప్రేమవాహినుల్
పాణికృతాంబరార్థ పరిపాలితదీపిత మందహాసముల్
బాణితవంబుతో మెరయుచానన చెక్కులకే మెరుంగిడున్.

వంపుల జొక్కి చొక్కి తమి వాయగ లేక తదేకదృష్టులన్
సొలపుల జూపి రేపి కదు జొక్కుచు జేయుదు హోవి యానుచున్
వలపులరేడ! చూడగదె వంతల బెట్టెడిచంద్రకాంతినిన్
వలపున జేరగోయన ప్రశక్తుని వ్రాలెదనంగుడొక్కపుగా.

జలసామీప్య విశాలసైకతమహా సామ్రాజ్యసింహాసన
స్థితుడై మన్మథరాజ శౌర్యకవణోత్సాహప్రమాద్యద్భరీ
రుల మమ్మున్ గని కార లూరకయె యాలోలంబులై పోవ నా
మలయాద్రిప్రభవానిలుండు పలికెన్ మాతో డనే దేదియో.

"ఈలోకంబునయందె కొక్క మరి యాయీలోకసంఘంబులో
నేలోకంబున నైన దధ్యముగ నిన్నొల్లప్పుడున్ గూడి రే
పాలన్ మున్గిన నీట మున్గిన, నా ప్రాణేశ! వర్తింతు" నం
చాలో లాక్షి వచించె నాదు జగముల్ సంభ్రాంతి గంపింపగన్.

ధారావర్షమునన్ మహాప్రళయమున ధ్వాంతఘోరంబులో
నారామామణి వింతచెల్వమున నన్ డాయంగ నేతెంచి నా
తారానాథుడ! నిన్ను వీడి క్షణమున్ దాళంగ లే నందు దా
మోరాలాడెదు నాటియాస్థితిగతుల్ మాకిచ్చు సౌఖ్యంబులన్.

పదముల్ తొట్రిల వచ్చి స్వేదజలముల్ పైగ్రమ్మ గంపింపుచున్
వదనం బెంతయు వాడ నేత్రములలో బాష్పంబు లుప్పొంగగా
హృదయిన్ నొక్కుచు కౌగిలించుకొనుచున్ వేగంబ రమ్మంచు నన్
వదలం జాలక యేడ్చె నమ్మగువయున్ ప్రాణంబు లల్లాడగన్.

విరహాపుటేడి గూడికొను వేదనపుం గడు నోడి సోలుచున్
గరముల మోము నుంచి పలుకన్ బలు కొక్కటి రాక జాలిగా
స్వరములు గద్గదంబులుగ సారెకు బాష్పము లుప్పతిల్లగా
మరణము జీవనంబును సమానమె యింకను మాకు నియ్యెడన్.

శోధన లేనివిద్య, రవిసోముల గాంచని యంబరంబులున్
సాధన లేనిపాటు, రసపోషణహీనము లౌ ఫలంబులున్
మాధవుపొందు లేక వగ మ్రగ్గుచు గుందుచు నుండు రాధయున్
రాధను వీడి దగ్ధుడయి క్రాగెడు మాధవుమున్ హతార్థులే.

మాధవుం డిట్లు రాధకై మనమునందు
వంతలను జెంద గన్నీరు వారఁ దొడగ
విశ్వ మంతయు శోకమూని వింత నొంది
భీతి వణకుచు గరగుచు వెఱ్ఱి దయ్యెం.

## ప్రేమ రేఖ

### స్మృతి

మధురరసముద్ర మరపించు మగతి నిచ్చు
నధరవీధిని నే గ్రోలు నమృతరసము
ధన్యభవదీయ పరిరంభ బంధనమున
మేను మఱతును విశ్వము తెలియరాన.

### సందేశ సన్మానము

చిన్ని పూదేనెసోనల నినుకు తేమొ
కోన వనవాసి పికరాజ్ఞి కూఁత రేమొ
భద్రగోదావరీజాత వాయు వేమొ
కాంతి, భవదీయ సందేశగాన మహిమ.

### ఆరాధన

కళల జెలరేగు వలపుల చిలుక వంట
దివ్యలోకాన విహరించు దేవి వంట
గగనవీధిని వికసించు కలువ వంట
ఆత్మహృదయ మానసరాజహంసి వంట.

## వార్త

తెలియలేదా నీకు వలపు దీపకళిక
విశ్వాలలో కాలు వింతతో వెలుగు నొంద
ప్రళయకాలాగ్ని జిహ్వాల ప్రజ్వరించి
ఆదితేజములో నేక మయ్యె నంచు

## ప్రశ్న

చాలునా! భూమి మనకు సంచారమునకు
మోయునా యిది మన ప్రేమమాత్ర భార
మోర్చునా యింకను మనమహోగ్రతృష్ణ
తెలియ నగునా మనదగు సందేశ మిచట?

## శ్రీ కామరాజు బాపయ్య

## సౌందర్య హాసినీ!

మెరపువై తారవై దరిదాటు తరణివై
సంజకెంజాయతో శ్యామగాఢాంతతో
తళతళని మెరయు నీకిరణవలయజాలతో
తెమబ్బులో దాగి లేనవ్వు మెం రవునే
చల్లగా మెల్లగా ఉల్లాస మొలకగా
విసరివై చిలిపిమెం విస్తరయ్యారివై
పిలపించు హృదయమే విరియగా విరుగగా
ప్రణయినివి నీవె, సౌభాగ్యరేఖవు నీవె!

సంధ్యాతపస్విని, సౌందర్య హాసినీ!
ఎన్నాళ్ళ ప్రేమ! ఎన్నాళ్ళకో సుఖము!

## విధి.

ప్రేమపిపాసచే నిటు తపించి కృశించి నశించిపోతని
మామకశుష్క-జీవితము మౌనముతోనె సహింతు గాని నీ
కాముడు లేఖ న్యాకలుపగన్నుల బాష్పకణమ్మె నిల్చెనా—
జీవితమల్లికా ప్రసవసిద్ధి లభించిన యంత యాశతో
తావక రాగపూరితహృదంతరసీమ నలంకరింపగా
అవిధి శాసనానుగతి నంతము చేసిన మారుతాహతిన్
పూవులు తారకల్ కలిసిపోయిన నీ నవసాంధ్యవేళలన్.

## నిర్గమనము

కడగంటిచూపుల కడ లంటగానె
మింట క్రొమ్మించులు మిలమిల మెరసె
కొలనిలో కుముదాలు కిలకిలనవ్వె;
బ్రతుకెల్ల నొకసారి పరిమళించినది!

చెంగలి నెగసెను నీగానసుధలు
తరళించి నటియించె తారకాకాంత
అలలతో నుయ్యాంగ నెలయేరు లన్ని
బ్రతుకెల్ల పాటగా పరిణమించినది!

ప్రణయినీ, నిను గాంచి భ్రమయాడుచుండ
బ్రతుకెల్ల నొకసారి భగ్నహృదయుల
మచ్చురేకులలోన మాయ మైనాద!
కన్నీటి రొదలలో గలిసిపోయినద!

# వనమాలి

ఆ వనవాటిలోన పరిసరాంచిత దివ్యలతా వితానముల్
పావనశాద్వలీ మధురవాహినినిన్ బరగింప బాలుడా
శైవలినీ దయాభ్యుదయ జల్లియు నీ తరుజీవితాళిగా
భావన చేసి పెంచెద వనాంతక, డెందటి ప్రేమమూర్తియా!

ఆమనివేళ మందమలయానిల చాలితమౌ లతా
స్తోమ విలాసనాట్యముల తుమ్మెద పాటలు మేళవింపగా
కోకిలకంఠ మైత్రి రొకకోయిల పంచమసుస్వరమ్మువం
దామవనీయ ప్రేమలు వియత్తలమున్ టగ నాలపించెడిన్.

అలరు నలంకరించుకొను నాశ సుమమ్ముల గొన్ని కోయ శీ
తలు వనమాలిపై తగనివైరము పూని విచారభారవై
పలుకగదొచ్చి రిట్లు: 'వనపాలక బోరి ప్రభాతులందు రే
కలకలలాడు మొగ్గల నఖాగ్రములం దుంచుట కెట్టు లోర్చెనో!'

మలయసమీరణాభ్రకము నాటము నందకమౌ కించి, 'ఓ
పాలతుకలార, మీరు తలపోయున దెంత యసత్యమేసుడీ!
తలకొకమాట లేల! మనపల్లిగురు ప్రియు ప్రాణదాతయై
మొలమి పెంపగానిలుగ మేదిదీప్తులాలో తెల్పుడీ!

'పూవులు కోయబోయి వనమూతలు వీడని చిన్ని మొగ్గలన్
ఏవిధి గోసెనందు వది నెంచెద రేమి కృతఘ్నతాంజలిన్
పావనమూర్తి కంధరము ప్రాణములిచ్చిన జాలవర్ష డీ
పూవులకే కృతఘ్న లయిపోయిరి కొంతటిస్వార్థచిత్తలో!'

అన విని గడ్డిపూ పొకటి, 'హా! ముకులో వసినాడి శీర్షమై
కవలినపూలను తురె విస్వరసౌరభసంతతు లుండగా ?

కుసుమము ప్రోచినట్టి వనమాలియు ప్రీతి వహించి కోయఁగా
వినయము చూపకిట్లు విలపింతురె యెంతకృతఘ్నులేనియున్ !

కోరినఁగూడ రాదు నను కోయఁగ నిమ్మని యెంత వేడినన్
కోరక యే ప్రసూనముల కోయుదు హస్త నఖాగ్ర కాంతితో
తీరని స్పర్శనాసుఖము తీయుచు కోమలవాంఛితమ్ములన్
ఆరమణీయమూర్తి తనయాత్మ నొసంగిన తోఁటకత్తెరా !

'ఇదిగో వనమాలి! భవదీయ హృదయము నీవు
నలరువైచినంతి మాలయైనను గలుగు
సుఖము దొరక దీనరక్షణమునె యెపుడు!
నీవు విహరించుచుంటివ పునీతమైన
నిర్మలానంతపథమున నిలువనిమ్ము!

'గడ్డిపూవుగా బ్రదుకు కల్ల గడపు నేను
పాదపద్మాల నేలపై వ్రాలుకొని
శిరము నందాల్చి దేవ! నీసిగలోన
వసికిమాలిన ప్రాణమ్ము వదల నిమ్ము!

'చూడగ గడ్డిపూవది ప్రపంచమునందు నికృష్టరాలు మా
టాడుచు నున్న దీవిధి హాస్యమొ రోషమొ సుమా యెట్టుల్ ననున్
వేడగ సాహసించె నని విస్మయమందెదవేమొ నీ పయిన్
గాఢతమానురాగమును గల్గిన నా కది చాలదా ప్రభూ!

'లలితలావణ్యసౌందర్యలవము లేదు,
లేశమైన సుగంధమ్ము లేదు, కాని
తోటకేరుల లోపల మాటునడిన
ప్రేమ నొకసారి కొనగోళ్ళ విప్పి చూడు!'

## మల్లిక

ఏ కాలవేళ నీచరణనిగళచ్ఛేద మొనర్పకుండనే
ప్రాణము వాయువంతటి యథార్థ్యత నైన, మహాకు వేద నీ
మానవజన్మ మింక, ఒక మల్లికనై జనియింతు మీస్పృహా
ద్యానవసాంతిరాన, నిరతమ్మను పూచి తరింపగా నకో!
కోసికొందువు కాబోలు కూర్మిమీర
మామకీన జీవితమల్లి కామనోజ్ఞ
వికచకుసుమమ్ము నేడు లభింపరాని
నైకకాంతరవాసమ్ము కలుగు వాకు
దోసిట రక్తితో మధురతోయము ప్రేమపిపాస తీరగా
పోసెద నేమొ! నేటిశ్రమ పోయి సుఖమ్ముల దేలియాడగా
గాసిని జెందితే యనుచు గారవ మొలకు మదీయ శాఖలన్
ఆ సుకుమార హస్తముల నంటెదు పోయిగ మాటిమాటికిన్!

## శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ. శ్రీ.)

## ప్రకృతి గీత

మాధురీమహావనం బిది! మసృణకుసుమ
వాసనావాసితం బిది! వైభవ ప్ర
భావబంధుర మధుకర ప్రభుల కెల్ల
ఆటపట్టిది! ఇచట నే నాడుకొందు!
దివ్యానందమయీ పరిపంచ మిటు మూర్తీభావమున్ దాల్చె నా
కవ్యాజ పరిణయాతిరేకమున దానై స్వాగతం బిచ్చుచున్
నవ్యం బీ ప్రకృతిలలామ మృదుకంఠం బిందు మద్గీతికా
కావ్యస్పర్శన వాంఛ గూర్చెద నలంకార ప్రభాసూక్తితోన్.

ఇది మనోజ్ఞ ప్రకృతిధామ మిచట చేరి
అమృతపేశల నవమాధురిమను గూర్చు
విహగకల కూజితధ్వని విధములందు
స్వీయకంఠారవము మేళవించుకొందు.

అత్యంతప్రమదప్రదం బగుచు నత్యాశ్చర్యముం గూర్చు నీ
ప్రత్యూషస్ఫురదభ్రఖండల విభావైచిత్ర్యముం గాంచి ప్రా
కృత్యారాధ్య మహాద్భుత ప్రతిభకున్ హృష్టాంతరంగుండనై
నృత్యక్రీడల దేలిపోదు నను నేనే విస్మృతిం జెందుచున్.

ఇది నవోజ్జ్వల మమృతరసైకమధుర
మిది మనోహర మానంద సదన మిద్ది
ఈ ప్రకృతి గర్భకుహర కాంతి ప్రసార
వీచికామార్దవము నను వివశమతిసే!

స్పష్టప్రేమ రసార్ద్రవీచికల నశ్రాంతమ్ము దేలించు నీ
సృష్టిప్రాభవమూర్తికిన్ హృది సమర్పింతున్ కృపామాధురీ
వృష్టిం జిందెడు దేవిగా ప్రకృతిమూర్తిం గాంచి యర్పించెదన్
సాష్టాంగప్రణతుల్ నిరంతరము సాహస్రాతిరేకంబుగన్.

## స్వర్గ దేవతలు

ఆకసమందు సోపానము లైన పయోదము లచ్చటచ్చటన్
ప్రాకుచు తేలియాడి చెదరన్ వెలిగించితి రెవ్వరో తరం
గాకుల దీనగానచలితాబ్ధికి నాట్యము నేర్పు చంద్రమః
శ్రీకమనీయదీపశిఖ; నెవ్వరు వెన్నెల లిట్లు నిల్పునా!

మీ తెలిస్వప్నమేఘ తనుమీకృత నాకహ్రదాంతరాళ ని
ర్యాతపరీధుళి మ్మయిన రమ్యళశాంక మణీ చిరూలికా

శీతలశోభ నేటిదిది ? చిందెదరా చిరగాఢసుప్తిను
దాఁగిరివిరావృతావధులు దారికనుంగొను పూర్వసంస్మృతుల్ !

అవరిశుభ్రనిశ్చల విహాయసవేదిక మీఁద మీఁపద
వ్యాప్తవృతి నుల్లికా కుసుమదళాచ్ఛకళావృతిగా వెలుంగ, ప
లా పరికించు నాకనుల కై సుకుమార నభోగపూజగా
రేవుదు రీవరీమళవరిష్ట తుషారప్రసూనపరంపరల్ ?

మీ రిఁకరో కణకణనినాదన మోహనసేతువులై తమో
భారసుషుప్తిలో తొణుకు స్వప్నగణత్రుటి చంచలానిలాం
కూరములన్ దిశాంగణములన్ వెలిపూతలు సోక్కు గమ్మ్ర క
ర్పూర సువాసనామిళితభోగముగా ఘనస్వర్గసేంతల్
కారు కదా ! మనోహరముగా నివిపొడెను నిట్టికళలన్.

నాకధునీసుధాంపులిన్ నాట్యవిహారపరులై, తిరస్పష్ట పా
శోకహామందమారుత మనోజ్ఞ చంచపదచ్ఛపాలికన్
సోకగ నప్సరోహాసనశోభల ... నములాడు మారశే
లా కటకాంతవీధికల లాస్యమొనర్తురు సోలిపోవుదున్ ?

దయగొనిరా సుషుప్తి వలతిన్ సడియించిన నాదయిన్ ? ఇలా
శయ రసవత్సమీరములచాడ్పున కాఁగుటె దారిదాఁపులో
దయిదయి సోకగా ధివదపారమనోహర గాన గీతికల్,
వయువ మొనర్తునా యిక గవాక్షగళన్నృత్యము కౌముదీపథిన్

ఈయొకరాతిరి నాకనుల కిచ్చితి రద్భుతదివ్యదర్శన
చ్ఛాయ నొకింత, శారదవిశాలసుఖాలయ దీపికొద్యుతుల్
నాయెద కోరకోదిత అసారతసుందర మైనమీస్మృతి
శ్రేయములో మునిచ్చితిని స్పష్టికి తృప్తి వహించు నీపయిన్.

గ్రామాలలో నివాస మిక సంకుచ నేటినిశీథచంద్రికా
స్నానము మానినా, గగనసింధు సుధాపరిషేచనోజ్జ్వల
ధ్యానములన్ మదీయహృది దాచిన యీస్మృతిభావనాగరు
జ్ఞాపితమై చరించెదను దారుణ దాహక కాల మెల్లడన్.

Δ

నిజంగానే నిఖిల లోకం నిండు హర్షం వహిస్తుందా!
మానవాళికి నిజంగా నేమంచి కాలం రహిస్తుందా!
నిజంగానే నిజంగానే నిఖిలలోకం హసిస్తుందా!
దారుణద్వేషాగ్ని, నిండే దానవత్వం నశిస్తుందా!
బానిసల సంకెళ్ళు బిగిసే పాడు కాలం పలాయిస్తుందా!
సాధుతత్త్వపు సౌందర్యపు సాధు సస్యం కాయిస్తుందా!
జడలు తెగిన సుమాలు క్రమ్మిన కడలి నృత్యం శమిస్తుందా!
నడుము తడబడి సడలి ముడుగక కదల తీరం క్రమిస్తుందా!
నిజంగానే......................

## అద్వైతం

ఆనందం అర్ణవ మైతే
అనురాగం అంబర మైతే
అనురాగపు టంచులు చూస్తాం
ఆనందపు లోతులు తీస్తాం.

నీ కంకణ నిక్వాణంలో
నా జీవన నిర్వాణంలో

నీ మదిలో డోలలు తూగి
నా హృదిలో జ్వాలలు రేగి
నీతలపుల రేకలు పూస్తే,
నా వలపుల శాఖలు దూస్తే
మరణానికి ప్రాణం పోస్తాం
స్వర్గానికి నిచ్చెన వేస్తాం.

హసనానికి రాణివి నీవై,
వ్యసనానికి బానిస నేనై
విషమించిన మదీయ ఖేదం
కుసుమించిన త్వదీయ మోదం
విషవాయువులై ప్రసరిస్తే
విరి తేనియలై ప్రవహిస్తే,
ప్రపంచమును తరివోసిస్తాం
భవిష్యమును పరిపాలిస్తాం.

వాసంత సమీరం నీవై
హేమంత తుషారం నేనై
నీ ఎగిరిన జీవ విహంగం,
నా పగిలిన మరణ మృదంగం
చిగురించిన తోటలలోనో,
చితు లుంచిన చోటులలోనో
వలయములై చలించినపుడే
విలయములై జ్వలించినపుడే
కాలానికి కళ్ళెం వేస్తాం
ప్రేమానికి గొళ్ళెం తీస్తాం.

నీ మోవికి కావిని నేనై
నా భావికి దీవివి నీవై-
నీకంకణ నిక్వాణంలో
నా జీవన నిర్వాణంలో
ఆనందం అర్ణవమైతే
అనురాగం అంబరమైతే
ప్రపంచమును పరిహసిస్తాం
భవిష్యమును పరిపాలిస్తాం!

## శ్రీ బెళ్ళూరి శ్రీనివాస మూర్తి

### కృషి

పుడమి రాలిన తొలకరిచినుకు జూచి
నవ్యముగ లేత పైరులు నాటిపోదు-
ఎదిగి కేదార మెల్ల ఫలించినపుడు
కనుల గాంచునొ లేదొ యీకర్షకుండు.
అకట, కానన తరుకులాయములు వెదకి
శ్రమల కోర్చి, యీ శుకశాబకమ్ము
బట్టి తెచ్చి పోషించి చిన్ని పంజరమున
తాను తెలిసిగడుదాక జీవింపగలనొ!
కంటకనికుంజమున జొచ్చి గాసి నొంది
యేరి తెచ్చితి సుమముల నెల్ల గూర్చి
ఆమె కబరీభరంబున నందపరచు
కాంక్ష ఫలియించుదనుకొ నేను గనగలనొ!

# ఋతుపరిదేవనము

మావిచిగుర్లు మేసి రసమంజులగీతము లాలపించి పె
న్మావిలముం బొనర్చు నగ మంతయు కోకిలబాల, పూలనె
త్తావులతో వసంతము సుధామధురంబుగ దోప, మున్ను నా
జీవిత మిట్టిశోభల హసించిన దంచు దలంచి యేడ్చెదన్.

అతితాపుంజము కోషిలగ నీలు గాలగ వృక్షశాఖాగ్రసం
తతులుగ కాంతివిహీన మొందగ సమస్తం బైనలోకంబు నీ
గతి నార్తిం బడఁద్రోయు గ్రీష్మముఖమున్ కన్నారగా దాచి నా
బ్రతు కీనాడు తపించు నిట్లె యనుచున్ భావించి నే నేడ్చెదన్.

కనులం జల్పుతరంగభాసితములై గంభీరగర్జాప్రతి
స్వనఘోరమ్ములను హాహనమ్ము నగువర్షాకాలమాధుర్య మిం
పెయ్యన దోపరగ, వియోగభారభరితం బై మంజులం బైన జీ
వనమున్ ద్రోసినయాదినంబులు మదిన్ బాధింపగా నేడ్చెదన్.

తరళజ్యోత్స్నల రాల్చు జాబిలి, యనంతశ్రేణినొప్పన్ వసో
హరతారాసంచయమ్ము లాకసము నిండారగ శరత్కాలపు
న్వ్యాసు తేటరగ జూచి మోహకళలన్ కాలించు నాజీవిత
స్మరణానందము గాంత పోల్చ విఫలాశన్ మగ్నుడై యేడ్చెదన్.

ఎరకలు మోడ్చి గూళ్ళ విడి యేగక పక్షులు తల్లడిల్ల దు
ర్భరతర శైత్యబాధతొ ప్రభాతము లీలు, సమస్తలోకమున్
కరము వడంకిపోవ హిమకాలము గాంచి భవిష్యదర్థముల్
స్మరణ పొందఁగ దుస్సహవిషాదము నొంది వడంకి యేడ్చెదన్.

ధరణిన్ రాలినకుసుమప్రతిపత్తిన శీర్ష్మము గావించు కె
మ్మెరలన్ శైశిరవాసరోదయము గా, మిథ్యాప్రపంచంబు న
శ్వర మీకాంతులు రాలిపోయెడు సమస్తం బన్నతత్త్వంబె యా
తరవీథిన్ గలగింప దారులకుఁ గన్పించె నీ సౌద్స్యవన్.

## గాఢ యత్నము

ఒక్క చినుకున కాశించి యుష్ట్రి యెల్ల
ప్రతినిమేష మిన్ను ఘనమూరతులు గల్వ
ఎంతకాలము గాఢనిరీక్ష చేసె
జలద తతి చూచి వానకోయిల యొకంటి!

సస్యలావణ్యములు చిన్ని వనలు కొంచి
మధుర మధుపాన కాంక్షమై మరచిపోయి
పూర్ణ కంటకసాలులు గుచ్చుకొనగ
జరిగె మొనరించు భ్రమర మేగతి కృశించె.

ప్రబల గ్రీష్మతపంబు సైరంగ లేక
వానదెబ్బలు సోక నోర్వంగ లేక
శీత మొక్కటి పొలము పండించుకొరకు
కర్షకుం డెంత వెంతలు గాసి బొందె.

భూరిసర్పంబు బుసకొట్టు పొదలయందు
ముద్దులొలికెడు కేదంగి మొగ్గ చూచి
అందుకొను వాంఛతో నొకయధ్వగుండు
కాల్గాయములు గాచె కంటకపాలి గొచ్చె!

## శ్రీ గణపతి శాస్త్రి

## వాసంత స్మృతులు

ఇమ్మధుర వసంతపరిమళ మ్మలమిన తెమ్మెరలో,
ఝమ్మని తీయనితలపుం దుమ్మెద లెద రేగ నోహో!

శారదారుణోదయ మందార కుసుమ వర్షములో,
దూరగౌతమీ తరంగ వారి మృదంగధ్వనిలో,
ఆరుచిరప్రథమ మధు కుమార పికకుహూరుతిలో,
ఏ ఋషివరు లుపనిషదోంకారమహాశ్రుతి వినిరో!

శారదితసుశీతల సహకారభృంగ ఝంకృతిలో,
ధీరరాణ్ణరేంద్ర సౌధపారావత గళరుతిలో,
పారిజాతవాసిత వరనారీముఖ మధురుచిలో
ఏరసికవతంసు లాంధ్రభారతామృతము గ్రోలిరో!

శ్రీరమణీయాంధ్ర రమాధారి మధుమహమ్ములలో,
వీరరెడ్డినృపతి కేళివిహార వారిపూరములో,
వారసుందరీ వదనము లారతిడిన సంజెలలో,
ఏ తెలుపూవుల గోదావరి తెలుగు కల గనెనో!

దూరదూర భావికాల పూరగభీర శ్రుతిలో,
తారాహారాంచిత సంధ్యారుణ గోదావరిలో,
వారివిహారోత్సుక నరనారీగళ హాసితములే,
మారుమ్రోయు మందబలాకా రవకలితమ్మెరై!

ఇమ్మధుర వసంత కలకల మ్మలమిన తెమ్మెరలో,
ఝమ్మని తీయనితలపుం దుమ్మెద లెద రేగ నోహో!

# ఆంధ్ర గీతిక

జయము! జయ మాంధ్ర జగజ్జననీ! మము గన్నతల్లి!
జయ! జయ హే! ద్వీపాంతర పరిలలిత కీర్తివల్లి!

నీవు రాప్రథం దలంచి, నీపదముల మౌళు లుంచి,
పూజించెద మెందలు మేము తేజోమయ విగ్రహమ్మ!
తరళకృష్ణవేణి గోదావరి హ్రాదినీహారా!
చరణోచ్ఛల సాగరమణి కిరణోజ్జ్వల సుమంజీరా!...జయము...

ఖిలాంధ్ర మొక్కకగళముగ, నీఘన జయసంగళముగ,
స్థాపించెద మనుదినమ్ము, మాపూర్వ ప్రాభవమ్ము!
వీరరెడ్డినృపతి మనోహారి సధూత్సవతోరణా!
భారతకవితారుణ మందార మాలికాభరణా!...జయము...

దిగ్దిగంత జలనిధులన్, దిగ్దంతి శ్రవణములన్,
ఘోరను గాకాంధ్రయశోభేరీగంభీర ఘోష!
కాకతాంధ్ర రాణ్మహోగ్ర జనపతి పూజితచరణా!
సార్వభౌమ కృష్ణరాయ జయనీరాజితవదనా!...జయము...

# అమృతత్వ సిద్ధి

మీమధురకావనశీకోదయామృతమున
తోచె నానందవిస్మృతాత్మునకు నాకు
సేవకారాజ రాజాధిరాణ్మహోగ్ర
హైమమకుట మణిప్రభాదామము నవి!

చిరచిరం తనయుగపరంపరల నుండి,
రసే యమృతధామములు తపియించెనో గద!

నన్ను వృణయించుకొనె మహానందమూర్తి!
భువన మిది దేవి! ధన్యతాభూషిత మిక!

ఈమహానంద సుముహూర్తమేగ నవుడు!
మీస్మరణ సాగరామృతోర్మికల నన్ను
దేని, బిందుత్వమేని, వహించుకొంతే
మరణమేని శుభస్వయంవరణ మిపుడు!

## కరగునీడల ప్రేమ

కరగునీడల ప్రేమ! మరల దిక ప్రియతమా!
మరచిపోదువు నన్ను! మరువ లేకపరి రమ్మ!
శిశిరోదయపువేళ, శిథిలవకుళమై రాల!
వాసంతరథనినద మోసతిగా! నిదుర రొమ్మద!
సడి చేయుచున్న సన్నాడి యేదో మేల్కొలిపె!
ఎడద ఎలవుండలుట్ర తివాననటుతేపిలుపు!
నీహార తోరణమా! పోషాళించు మనస్సు!
ఆహరించితి ప్రదుక! ఏహాయి మరి సఖీ!
మరల దిక ప్రియతమా! కరగునీడల ప్రేమ!
మరచిపోదువు నన్ను! మరువ లేకపరి రమ్మ!

## శ్రీ కలవపీడు శ్రీనివాసాచార్యులు

## మధుర గానము

నీరవమై ప్రశాంతరజనీపతి శీతసుధాస్రుచంద్రికా
పారముఖంబునన్ బరవశంబయి లుప్త సమస్త సృష్టి సం
చార మనోహరం బగు నిశాసమయం బది; మధ్య వేళికల్
దూరమున న్గతానుగతితో బడి వెన్నెల నభఃస్థలంబునన్.

లలితపు నీలివన్నెల వలాహకసౌధమునందు దేవక
న్యలు నెల బిండిపోసిన రయోయాటపు ముగ్గులనంగ తారకా
వలులు మినుక్కుమినుక్కుమని వచ్చెదు పోరాడి కాంతులం దృగం
చల సుభగంబు లయ్యె నిమిషస్థిర జీవనసారసంపదన్.

చనవు ల్పాగిన పుణ్యదంపతుల స్వచ్ఛప్రేమచందాన, జీ
వనసౌరస్య సుధామయాంతరవరీవాహంబులం బోలి, పా
వనదీక్షాంతఫలప్రశాంతిగ సత్వస్ఫూర్తి యున్నట్లు తో
దినిపై తెల్లని కట్టె చంద్రికలు పైపైన వ్యోమభూమిచ్యుతిన్.

మూకసుషుప్తిలో మునిగిపోయిన సాహృదయాంబువీచియన్
సోక మృదుస్వరప్రణవచోదిత రాగభరంబు లేమ వి
శ్వాకృతి ముగ్ధగానసరసత్వము తేవొ వినంగవచ్చె నా
చీకటిపెన్నెల ల్మదము చీల్చి యఖండత పిచ్చిలింపగన్.

భారతయుద్ధమందు భగవంతుడు పార్థు ననుగ్రహింపగా
గోరి వచించినట్టి హితకోమలగీతల యార్ద్రవృష్టికిం
జేరల సాచు నామధుర చింతనగానము నాపభావతిం
జారిన రోరుడంగ యుదశ్వితి నాలపనం బొనర్చెనో!

ఆమధురాపురీనవిధమందున వచ్చి కటీర్ల వల్లవీ
భామలతో జగద్గురుడు పాడిన పిల్లనగ్రోవిపాటలే
వేడు, చిరంతనస్మృతి వహించిన యావిపినాధిదేవతల్
ప్రేమమెయిన్ నితాంతరవళీలల నీగతి పాడుకొందురా!

# పశ్చాత్తాపము

తెలియక యున్న యేండ్లకాలదిన్ దృఢవిష్ఠల కిల్బిషక్రియా
కలితుడ నైతినో; యిరులకంపల బూచిన నల్లపూలరే
కుల శిబికల్ ప్రయాణమునకున్ స్వీకరించెను దండధారులన్
గలిపిన యామినీప్రకృతి కన్యక తారల దీప్తకాంతులన్.

మను నొక్కసారి నా నడచిపోయిన దృష్టపథంబు జూమ కో
మ్మన్నది యేయెలుంగొకో? మతి నాచిన తీవ్ర విషాదకీల లు
త్పన్నము లై దహించినయెద న్గనిపించునె! కొండగుట్టలె
క్కన్నిటినో తరించితి మహీన్ ప్రతిరుద్ధకదధ్వచారినై!
పెరుగక యుండె పండయిన పిండివిధంబున జీవనప్రభా
త రుచులు దోచి తోచక నితాంతప్రచండత నాక్రమించి రా
వ్వరికి నపార్థ మైన యెలబ్రాయము పొంగు లడంగిపోయె ని
ష్ఠురపరితాప వహ్నికణ శుష్కతనూ పరివేషణంబులై.

గాలికి నల్లలాడు లతికం గను ముచ్చట బోవనోవ; ఇ
ల్లాలి పవిత్రమానస విలాసరుచుల్ చవిజూప నైతి, నే
కాలమునందు నేనగత కర్మల వాసననైన జూప; చి
త్తాలయమందు నీశ్వరపదార్చన చింతన సేయ నెప్పుడున్.

మాలిమి గన్న తండ్రి యురమానతరంబున నోడి యేమొ పి
త్రాలయమందు పెంచెనసుఖా శుక్తిగా లవి తారకంబులై
వెలె నభంబునం దడచిపోయెనె నాకలుషాంధకారకం
కాలము లీగ సుఖానుగత శాంతికరంబిత హాసరేఖలో?

చీటికి మాటికిన్ వెతల జిమ్ము గతంబును జ్ఞప్తి దెచ్చు చి
త్రాటవి యూనిఘాదరి, దయాస్మృతిశూన్యము! పాడుకొందు నే

చొప్పటనా పొంద్దు శేళల విశుద్ధమనోహర సృష్టిరూపముల్
పాటిత సర్వపాపచయ పంకనదమ్ముల నోలలాడుచున్.

చెదరిపోయిన నావిహాశిస్సులందు
నిండియుండిన బీదులు; కొను మరల
దడపుకొన నేల నాగని? శక్తి యున్న
జీవితంబును సుధవృష్టి జేసికొంద.

# శ్రీ పాటిబండ మాధవ శర్మ

## మ ధు వ్ర త

ఓకవిరాజమిత్ర, నిలు మోయి నిమేషము నీవియోగపున్
గాశలలో గుమారి రెదుకాడెదు పేదరొండరపైన, శు
ష్కాక్రృతిపైన జిక్కెదవు గ్లానవతుండు నశీర్ణ మాత్ర మా
ధ్వీకధునీనికాశ భవదీయ మనోహరగానవాహినుల్!

ప్రాస్వతరమ్ము జీవము, రహస్త్రుష దీర్ఘతరమ్ము లైన ఈ
నశ్వర హైంత జీవితమునన్ తనిగ మొక్కయుగమ్ము గాగ, స
త్తస్వరమాత్ర కాయిత భవన్మృదుగానసుధాప్రవాహ స
ర్వస్వము పారగింతు ప్రబలత్వర తీరదు నీకునై ప్రియా!

నీరొద రత్నరాలను, పునీతను నేను పతివ్రతిక జామీ!
నారొద సిట్టివైరము గొనం దగ దోహృదయప్రథూ! సుమ
శ్రీరొద నాహరించి భ్రమరించెదవో, మధుదిగ్ధమూర్తి! ఆ
నీరొదలోన నన్నొదుగని మొక్కయిత, తరించిపోయెదన్.

జా యని చెప్పలేవో విను బనామరి కేనిటు నాథ వాసిం న
వ్వా యిటు లేడిపింతువు దయాళుహీనా దలా! చల్ల నైనకై
దోయి నిగిడ్చి యీ విరహదుఃఖశిఖా పరిదగ్ధ దేహమున్
తీయని కౌగిలిం బొదివి నీ దయిపోగద పోదునో ఎంరా!

నిగనిగలాడు నీలములనిగ్గులు జగ్గులు నీకు నీకయు
ద్యుక్తకళుల్ రెండు దారిను మహోత్సవము గ్రకటించి నాథ, ఈ
మొగిళులు ప్రమ్ముకొన్న యుహాయున్ మధురించునువు గాని, యీ నభో
గగనపథాంచలమ్ములు వికాసిల చేతువు గాని రాగదో!

లెక్కకు లెక్క హస్తి విహరింతము కోరు మొయిళ్లతోటి సాం
పెక్కినయీవియత్తటము లెక్కనునట్టివి కు, రాగదోయి నా
చక్కికి, ఈ రహోమయతపోశరధన్ తరియించితేని నీ
యక్కున చేర్పుమా మొగిలుటంచులలోకము విస్మరించెదన్.

## మధ్యమం

వరవిక చారవింద సుమనస్సమసుందర మైనయీశరీ
రవిలసనమ్ము లెంత మధురమ్ములొ! మామక హృన్మధువ్రతం
బగధి నినాకృత భ్రమద మై, యువశాన ధనన్మధూళికా
సవరుచు లాసపాంసు పెంచగ బయిపాటున వేగిరించెదుగా!

శంకర మారబద్ధయువి గావలె నీవిరిజల్లు చాలు నా
కోరకయి! ఈంటనింట గుడిగూర్చి తెగంబడి రోసము నిరతి
శ్వాసదు మనోహరీ! మొలకలవన్మ్రము కత్తిరించబోను; ఈ
క్షరితవపుర్విసిద్ధన్ము నిరంతర రక్షణమందనయ్యెనున్!

అంజలి రాలుచీరధిర శైవలినీ పృషదంశురమ్ములన్
జలియ! భగ్నదాంబుజము జెంగట నొక్కడయేని రాల్పగా
గలిగినవాలు; నాపడినకష్టము సార్థకమైనయట్లు నే
తలచెద నింత కాలమును దాలినయగ్ధము లబ్ధమౌటకున్!

ఆయుతమూగా ప్రసవించు నీసృగాహగ; లీచ్ఛ్యాతరక్తమైననా
మెయిలికుపుం దొరంగి పుడమిన్ బడిపోవగనున్న దోసి! ఓ
ప్రియసఖి, నీమృణాళియుగళీమృదుబాహులు సాచి ప్రీంకసం
శయమ్మాతనున్ రమాప్రణయచాలిత మోహనుపున్ గ్రహింపవే!

అసువులమీదియాస వెను గాడుచున్నది; తేజ లూరుతఈ
కుసుమము వింతగా వగలు గొన్నది నాపయి విక్రమించె; ప్రే
యసి! నను జేర్చుకొమ్ము బిగియారగ కౌగిట; నాకు నీదు ని
శ్వసనపరీమళ మ్మనుభవమ్ముగుతన్ దుదియూర్పుకేనియున్!

నన్ను వధియింప కోయిమదనా! తెగనేతువుగాక! ఈచిరం
తనమధురార్ద్రి మౌతనువున గొనయూపిరి యుండునంతరు
న్నను తెగనేయు; మప్పుడయినన్ బడవేయుము నన్ను నాప్రియాం
గనకవుగింట; పుత్తు తుదికాలము నాప్రియురాలికౌగిటన్!

## ఆ వా హ న ము

చిదరివరత్న ఖండికలచేత పరిశ్కృతధా వితీర్ణవ
ర్ణ దురధిగమ్యరూపకబలత్వ వికారితదర్శనమ్ము, మ
ర్త్యదితయధార్థ మోహ్యదయభిత్తిక చెక్కలు దుర్చి శోభన
ప్రదసవనీతసౌధవరపాండువుగా నొనరించి యుంచితిన్.

తరుకుల నీరునిర్మలకుధారతధౌతము లైపకుధ్వవీ
థుల పురతఃస్థలిన్ నించి తొంగలి రెప్పల నొత్తిగించి, ఈ

తలపక్రిణయారివిమోహన సుధాపరిషేచనస్ఫుటోత్కటాక్షదృ
క్కుల దిలకింత్రు మింత కనుగొందువు నీకు కుమారరూపమున్!

ఎరుగుదు నేటి రేపటి గ్రమించుచు మధ్యవనాంగణస్థలిన్
దరదరవిందసుందరపదద్వయి కందునొ యంచు ముందుగా
బరువులు గా నమర్చితిని పల్లవపేశలమైన నాయెదన్
జారవక సాగి రమ్ము! విలపింపదు నీకిలదు వాడిపోవదున్.

ఈవిమలప్రభాతమున, నిఃస్పృహణార్ణక సౌనవీధికిన్
దేవతవోలె నిన్ను గనుదెంచెదు వేళ, భవత్పదద్వయీ
పావననిక్వణాంతిములు వైదికఋక్కుల నాలపించ గో
దావరిణీయరక్తిమున భాసిలె ముగ్ధములై యుషస్త్రియల్.

అవిరళభాళధళ్య హృదయంగమ సౌరభ మిద్ది దేవతా
భవనము, తత్ప్రసాదపరిపాలితచిత్తము తోడ శాంతివై
భవనిభృతాంతరంగమున వర్ధిలు మిచ్చట కోటివర్షముల్!
భవభయవిస్మృతిప్రద మహాయబర్హణ మిద్ది చెచ్చెలీ!

వెరుకతోడుగా నడుగు వెట్టితి, మందిర యింటి ముంగిటన్
జాడక పోతి వీక్ష్యయుతో భవమూర్తి, ఊరకుంటి, నీ
నీడలనేని చూచుకొనవేరక పోతివి, స్వార్థమైనయా
గోవదయిన్ మహీసుయుజుగుప్సలు చెవితి వార చెచ్చెలీ!

అంటిన ఈమహీమలిన మారకపూర్వపు తీతిమైచి, నీ
వెంటని బొమ్మ; తీసిరాద పోగమ యీమలినాంకపాళిపై
కంటికి వాత్సకన్ గడుసుఖప్రద మాధవదీయమూర్తి తో
గంటులు తేలి సెతురులు గారుచుటుల్ లిఖియుంపు మింకటన్.

# శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి

## జీవిత కావ్యం

ఒకపరి దీనమానవుల నొత్తెడి జీవనభారతీవ్ర బా
ధకు, దురదృష్టరాగ బహుధాకృత చిత్రవిషాద గాథకున్
సకల జగమ్ము నంటిన యుగాంతికి విప్లవరక్తకాంతికిన్
తుకతుక వేగిపోవు శివ దుఃఖమయమ్మయి పల్కు నేదియో!

ఆమని జాజిపూవుల రయింబు హరించు నాపయి చైత్రమాస శు
భ్రామృతచంద్రికా మధుర యామినులన్ కలకంఠగీతముల్
కోమలినీనేత్రములలో విలోలితమాల మాధురుల్
ఏమియు నిల్వనీవు రగిలించుచు నాయెద కొత్తపాటవై.

గతము, పవిత్రమానసము కోరిక కాలము కాంతిహీనమౌ
బ్రతుకున మ్రోగుచుండు నొక పాటయె గాన వేణుగీతమై
వెతల గరంగి లోకములు వీడు మనోరథ దివ్యయాన సం
గతులగు ఆత్మజీవితమె కావ్యము సిద్ధహృదయైక సేవ్యమున్.

## ఆత్మకథ

చిరకంతుల మెత్తని చిన్ని మొదల
లోన ననురాగవేదనా ఝ్ఝాముగ
సుందరీ నిశ్చలాపాంగ శోభలందు—

బాల భానుని, పసికిరణాల చిరుత
పద్మవదనముల కన్నులు విప్పి నవ్వు
మృదుల సుమబాల సుస్నిగ్ధ వదనమందు—

బ్రిదుకులో తెగపోసిన బరువు దించి
నడువలేక నడువలేక బడలినట్టి
మానవుల నాదరించెడి మనసునందు —

చెదరు మానిమాపు వెల్గులో చేరవచ్చి
హృదయమున హత్తుకొను తల్లి రెక్కలందు
పొరలి కనుమూయు చిన్నారిపులుగునందు
విశ్రమించిన శాంతిదేవీ! "నమామి"

కరము హృన్మర్మనిర్భేద కారణమ్ము
అజవంజవ పరివర్తనానుభవము
రాచి రంపాన బెట్టినదోసి రూపుదు
శాంతి దేవత మృదుపద స్పర్శ లేక.

కర్షకుండయి కేదారఖండములనో
పేదవానినై ప్రభు పాదములనో
అడగి పడియుండబోక యీరొండద కేల
తరిమి బ్రిదుకెల్ల కొల్చు సౌందర్యచింత?

అనలు నా కీ పరివందమే అర్థహీన
గూఢ మూఢకావ్యమ్ముగా గోచరించు
విమలునవ్యాలు కంటక వీక్షణములు
ప్రతి పరిచ్ఛేదమున అడ్డుపడును నాకు.

## జ్యోతిర్గతి

నవ్య జ్యోతీ, దివ్యజ్యోతీ!
తెలుగుము వెలుగుము విరాడు మెరుగక
మూఢ గాఢ విశ్వాసము కాల్చి
శాస్త్ర హృదయముల బలి గావించి

చీకటిళ్ళలో జ్వాల దగిల్చి
వెలుగువయి వెలుగుము విశ్వమంతటా!
కిరణ మెరుంగని నరకహృదయంలో
చదువుకొన్న శిథిలాలయాలలో
పాతుకు పోయిన బండచీకటిని
వెదకి వెదకి వేటాడుము నేడే
నవ్యజ్యోతీ, దివ్యజ్యోతీ!

## శ్రీ జనమంచి కామేశ్వర రావు

### నేను

సౌందర్య సరసిని
చిరుతరగ వాకలో చిరుపూనవ్వులలే
పల్లటిల్లెద నోయి, పాట పాడెద నోయి!
మధుశోభినుడ నేను గంధవహునిక నేను
నవ్వువిల్లుకోలనై మురిపించు మత్తును నేను.
నా సౌరభమ్ములే ననలు పుట్టించోయి!
నా ఉజ్జ్వలాంగమే మీ జీవనాళి కోయి!
సుదతి సౌదామిని అంచ నాసులకా
నాపాలికే నోయి, నామూర్తికే నోయి!
లోకాన్ని వెలిగించు ఆదిత్యమణులు అన్ని
నాచేతలే నోయి, నాలోనివే నోయి!

# కృష్ణవేణి

పర్యంకంబున కృష్ణవేణితో
చేయి తలాడగ శయనించిన నా
ప్రియని వేడితి ప్రేమోత్సుకతన్.

పెదవుల ధృతమ్ము మెరసెహాసము
ముగ్ధతన్వీసుమ మృదుహాసము
మార్దవముడిగియు నిర్వ్రీడ నుండెన్.

దేహాసక్తిపై దృష్టి లేదు
మన మూరకయే వేణి వహించుఁగ.

నేత్రద్వయము మొక్క భృంగరాజమై
కంఠలాలమధుపానము చేయున్.

అవలం బిగునా పాణిద్వయము నా
కృష్ణవర్ణ మూ వేణిక నిమురుచు
కేశబంధనము విదళించెన్.

వేణిబంధములోని పాణిద్వయము బట్టి
నిమురగ లోగేశముల వాల్చుచున్ నను జూచె
మందస్మితాస్య అస్మత్ప్రేమరాజ్ఞి.

చిగురించిన చిరునవ్వు మోముతో
తేలాడి కైశకపాశముతో
నా మోము కప్పి తన మోము చేర్చి
ననురాగరక్తి నాశ్లేషతుష్టి!

## ఏల?

ఇల్లు పెనుపాశముగకొని సంకెలగ మార్చుకొని
బ్రతుకుపంకిల మంగ నైపూత పూసికొని
హాయి పాలకు గంప ఎత్తు తెందుకోయి!

శాంతిధామం బిల్లు స్వర్గతరి యిల్లాలు
చిరుదీపికలు సుతుల్ ప్రేమవార్ధి మాత
నిండియుండగ ఇల్లు నీకి భాగ్యమ్మగా
కేలు కే దని కొంత వెలితించడి యేడ్పుదవు!

సంసారమును కోసి సంతాపమును బొంది
ధూర్జటివటువల నేల విసము మెసవెదోయి!

శ్రీ వెనుముర్తి కామేశ్వర రావు

## తోటమాలి

అలరియాకలి బుప్పించుకేలికలిత
పువ్వులతలను పెంచితి పూవుదోట
రండు! విహరింప నందనారామసీమ
పండు! రసికతా హృదయాలనిండుదనము!

నీటు గుర్తెరుగుడు నా పూవుదోటలోన
కోయబోకుడు లుబ్ధులై కోరకములు!
విరచునునుముల పరిమళ పొంకటు గ్రోలి
తరలిపొందు ప్రశాంత మహా వారి వెంట!

ప్రకృతికాంతయాంకము జేరి బాలసవను
డాడుదను పాడుమను మాటలాను జేవా
తొక్కుపల్కులను ముద్దుముద్దుగ నిజమ్ము!
గూడ రండు! మహాత్మకశోధ్య బిల్ల!
వానల జిమ్మ్ని నేలపై వడినవ్రాల
గాలితో త్రొక్కుకుడు తోటమాలి చూడు.
అతనిమృదుహృదయమ్ము గాయమ్ము సేసి
మీర తేగుట న్యాయమ్ము మీకు తెలియు'
శ్రావణాంబుదప్రేమస్నానఁ బొంగి
శారదయచెల్మితో దను బూతఁ బట్టి
విమలభావంతకాలాన విల్లివిరిసి
పూలతలు మీదుదర్శనమునకు జూడు!
మాటలాడక శేగవి వధుకరూ
యౌవనమున కళాజీవు లీవిధాన
పూవులై పావనంబైన పుష్పగ మొం'
కలిత మనోజ్ఞ కాంతిపుంజముల నొసగ!

## పురావలోకనము

హిమవత్పర్వతసానువీధికల విస్ఫంచెఁ బ్రతిధ్వానముల్
ప్రమదోత్సేకముతోడ మేఘములు రాపాడంగ నొండొంటితో
కమనీయప్రతి నాగరీయమి త్రిలోకానందసంధాయియై
మముబోంట్లం దరహృత్సరోజములసంభ్రాంతిఁ బ్రహ్లాదించెరో
అత్పుటమండి పాడిసమహాత్ములనిర్మల వేణువీనులఁ
మత్స్యము పొంగ్నగాగ పథక్షితిదిక్కులరాస్యములు కడల్

ఉత్పాదిత్రప దండనోజ్జ్వలగాత్ర పవిత్ర దేహులన్
మ త్పటగొప్ప (శేసన హిమానం చెంజు రాగ ధారగా!
గోపురజేటించి జిరను సాపము దాల్చిన వేదమూలని
ద్యాశిత ప్రభాసాత్ము త్ప్రాశ్రిస్తు సాంద్ర
ఉజ్జ్వల భాసమాన హేమ పుణ్యశె మానన్
ఏకత మారిని యాపనన మే శర సౌద్ధిరావ ప్రతీకతోన.
వేదవ్యాసమునీంద్ర దంష్ట్రుకు మహోనిభూం సుజ్ఞానిని, కో
కొధారండు వినీతుడై సంపత్సాధ్యులకు స్వేదు మూ
లాధారం బనభారత ము నొసగె నాద్య కథ రామ్యర్థముల్
గ ధాళాతన కేని హైందవుల లోకాలోకులం జేయుచున్!
అమహనీయ పూతచరితాత్ము నొసంగిన దివ్యభావనా
స్తోమము నాటికాలమున సుందరబు ధుర సాజ్యయంబునై
పేరిమను చాటి విశ్వమున పెంచెను నాత్మిక శ్రామరి దికల్
శామితముల్ ఫలించి సకలం వృద్ధిని బొందిరే వసిజల్.
వారి జతేండి తైయుత్వము భావము లోక హిత బుకోసమై
కూరిమి బంచిపెట్టె నుమకోమల జీవితమార్గముల్ నదా
ధారుణి కిచ్చి వారి ఫలధాత్రిక బుద్ధిని పెంపుజేసి ని
స్సారథనమ్ము లన్ త్రోసి సాగి ప్రాణిపవిత్రమ్ము చేసిరే!
జీవిత వ్యాప్తరోజముల దివ్యచిన్మయల బాదుకొల్పి మా
రోపిన యంత్రమానస సుఖమున్ పొందక లెన్న కాదు, మే
ధాపటిమల్ సదా వ్యాపించు దైవ్యము తగ్గము గదలించి, యా
వ్యాప్రతి పూర్వశాస్త్రవన మాదృతి చేయరుగాదె ఈభువిన్!

మౌన మేకాలమున కెను రీద దలము
నేటి జీవిత వాంఛ వినీతులకును
అందమేమొ పురాతన మనెడి దెల్ల
తొల్లి నూతన యుగాన కాదమ వృద్ధి చేయు!

# అనునయము

చీకటిదారులందు వికసించిన వెన్నెలరేకవోలె నీ
కూకటివేణి మల్లియల గుంఫనముల్ సొగయింప ప్రేమ బి
బ్బోకవతీ, నితాంత తమముల్ హసియించుచునుండె నిప్పు డీ
చీకటిలోకమందు విరచించెదనే సుపథమ్ము నాకునై!

వీణియ మీటినట్లు వినిపించె త్వదీయ మనోజ్ఞ కంఠమున్
తేనియ బోలు గానమున దేల్చిన నీ మధురాధరమ్ము లో
కాన అనన్య లభ్య మట, కాంత! స్మరించెను నాయెడంద నే
డో నవకమ్ము ప్రేమమయ లోయలనేలి, విచిత్రరీతిగన్!

త్రెంపగబోకు వాదలప్రతీపను ప్రేముడి బెంచుకొంటి, నా
లింపు ప్రశాంతి విన్నపము లేమ, మదీయ హృదంతరమ్ము గా
వింపు త్వదీయ మందిరము వీసరవోవునె యీ ధనమ్ము! ఓ
చంపక గంధి, నీ హృదయ శాలిత కీలిత మోతనూలతన్!

నీ వొక పూవువోలె హవణిల్లిన నాడె స్ఫురించె లోన నా
జీవనశోధి నన్నమరసీమల నందనవీథులందు సౌ
ఖ్యావధి గోచరింప హృదయమ్ము నొసంగి సువాసనా మనో
జ్ఞావృతులందు దేల్చి సుఖమందున విందులు చిందు సంగముల్.

కంపను జూచి నీరదము చాచిన చేతిని జూచి నేను నీ
వంపులు దేరు దేహమున వన్నెల చిన్నెల కన్ను కట్టి నీ
చెంపను చెంప జేర్చి మరి చెప్పగ నెంచితినే రహస్యముల్
'ఇంపును సొంపు నింపు హృదయేశ్వరి, విశ్వము నశ్వరమ్మటే!'

# శ్రీ దేశిరాజు కృష్ణ శర్మ

## నీడలు

౧

ఛాయాజీవిత సాంధ్య దేహులము
సందేహాస్పద సందేహోజ్జ్వల
నిందాగర్భిత నీడమార్గమున
చల్లని రోజున సాగి వచ్చితిమి.

౨

చావు బతుకులకు సంధి మెరుపులకు
చల్లని దృష్టికి మెత్తనిమాటకు
ఇల్లయి మెరసిన యిరుకు మేడలో
నాల్గుదిక్కులను నవద్వారములు
ఎక్కడ చూచిన ఇరులు క్రమ్మగా
దారి దొరకదని తల్లడిల్లితిమి.

౩

సుందరరూపము సురుచిర కాంతులు
సవ్యాకర్షణ దివ్యోజ్జ్వలములు
స్వర్గ మార్గములు మూడుచాయలుగ
లోకాలోకపు జ్యోతిర్గతులలో
మా భావోన్నత దీప్తులు నిలవగ
మేమే సత్యము మేమే సర్వము.

౪

క్షణిక భాగ్యములు
ఛాయా సౌఖ్యము

మత్స్యాల వారిధి మోసుకొచ్చి మెరిసెంట
తీరావధి. దాగిము లుంచె మోసేట .
కాంయా శిఖలు జారిపోయిరః .

## శిఖర దీపము

(శ్రీ ఖండ ఉగ్రనారసింహస్వామి శిఖరదీపము మనోహర సాయం
సమయమున చల్లగాలిలో చిన్నెలధ్యానయుక్తిను అనుకరించినపద్యము)

౧

శ్రీ జగన్నాథ దివ్వెల్లో శిఖరాన
వానంత దీపికా వైభవం చిత్రాన.
వైశాఖ వాసంత పుష్య తిమిస్రా
ఆకాశ దృష్టికి నీ మంగళం.
సంధ్యా విరాగిణికి, సౌందర్య దృష్టికి
హారిద్ర కుసుమ హార్ద్ర పుష్పోద్ఘ.

నీ శిఖర దీపోజ్జ్వల జ్వాలాన్త్రయి కా
రాగ విశాంతి, వైశాఖ్య జ్యోతి గా
ఆత్మవిద్యోతి గా అకళంకమూర్తి గా
బ్రహ్మాండ గేహాభ్యంత్ర ప్రదీప వాటికగూట
వెలుగుతున్నది నేను నీదు విద్యోతి.

నా దివ్యభావాల తోరణపుదీప్తి
ఏ దివిజకామిని పల్లవాంగ ప్రదీప్తి
ఏ హిమవతంసు దళితహృదయాన
వెలుగు దీపాలనవ్య జ్యోతి.

ఏ మహాపూర్వ సాంప్రదాయంబు కొరకు
వెలిగి మాసిన మహాశయుజ్వలం
యుగ యుగమ్ముల తీర్థయాత్రికుల కెపుడు
దారి చూపెడు మహిత తేజంబు గాక
వెలిగిన దీపంబు వెలిగినట్లే యుండ,
నీ శిఖర దీపాన నిశ్చల ద్యుతులలో
మానవ తేజంబు మాసిపోయిన దేమి?

౨

ఓ స్వామి, నా స్వామి, ఇన్నాళ్ళు పిలువగా
ఈనాడు నాకొక్క కను విప్పినావయ్యా!
జారిపోయిన వయసు చేవపోయిన మనసు
కరిగిపోయిన ప్రీతి, పట్టు తప్పిన నీతి,
నిలిపి వెలిగించినా నిర్మల జ్యోతులా!
సఫలిత ప్రేమలో సంతోషదీప్తి
విజ్ఞాన మార్గాన వినయ విశ్రాంతి
కైవల్య పరికృతికి శాంతి సోపానికి
మంగళారతు లెత్తు కుందు ముత్తియపువుల్
శిఖర దీపపునీడ చిగురించునట్లుగా
నా హృదయ వీధిలో నవ నవానందంబు
నాట్య మాడే నిపుడు! .........

## సంధ్యా రాగిణి

వ్రాలిన కొప్పులో సుమధురాగము నిత్యమనోజ్ఞ సుస్థిర
శ్రీలలితంబు, నీవల పుసింధువులో చిరుగాలి తెప్పవై

తెలిదుమహాసాక్రుతిక తీరనిదాహవిముక్తి నేడు, సం
ధ్యాంబరికాంగి, సాగరకు సార్వభుమీ విడబారుకోర్కిమున్నదిగా.
నీతెలిచెక్కు లంటినవినీలిక లేతగులాబిరంగుకోర్కిం
బూత ప్రపంచఘోషకును మూకత దిద్దెను లేతలేతజీ
మూతము తెల్ల పైకొరగి మూగను నీయొడియందు, మాగ్ధవై
పాతరలాడు ప్రణయభావమునన్ పరిపూత పైటతో—

చీకటిదోసిలో ప్రణయజీవనమ్ముగ్ధులు ద్యోధునీప్రవర్
నౌకము వాలుగట్టిన గ్రిదించిన సంస్కృతిసాగరంబులో
మేకొని మెల్లమెల్లగ గమించెడి వేళ, మనోజ్ఞ పైరిక
శ్రీకత కొప్పుపెట్టకుమ, చేర్పకు నల్లని పైటవాటులన్—

ఆచరమాబ్ధిలో ఒకరహస్యసుధాపరివృత్తి మేదో, సం
ధ్యాచరమావధిన్ పరిణతాకృతి పూచెను, ఆమనోజ్ఞతే
ఖా చిరభాగ్యముల్ కనుల గాంచి తపించెదుమానవాళికిన్
దాచక పంచిపెట్టు మిక నాదును తీరనిదీవికాంతలన్—

ఈ తెరచాటు సౌగంధ్యవలయాకృతివై మురపించువాసవల్
లో తపియించుటన్ కుసుమ మోహినిసిగ్గులవోలె, తెమ్మె సం
ధ్యా తరుణీమణీ, ప్రణయతల్పమునుండి, మనోజ్ఞవాసనా
స్త్రీతతి నీలనీరదనరీయులు కూడిరి పల్కరింపగన్—

చాలదికాంల మీగగన శైవలినీతటియందు పైరిక
శ్రీలపితమ్ముల్లో పరియజిమ్మెద రేవో విమోహదృష్టిలో
భాంషితమ్ముల్ మరియు వ్రాసెద రేవో ప్రపంచదోషని
ర్మూలన కావ్యసంతతులు మోహనరాగవిశుద్ధగీతికల్—
పారలుపారల్ కొలయి ల్గగనభూమిని వారుచునుండె జీవిత
వ్రీరత గహించవే కరుగుతీవ్రవిమోహితులట్లు-నీదునుం

దర-ఆరకంటకనంబు విడవాడి పరిశాంతిపురేశ. పేరియకం
ధరితము పుణ్యభావము పరిపానులకై వినిపింపు హాపిరకా—
పరువిడిపోవు ఈవవనభావుకమూర్తి అనేక దేశముల్
తిరుగుచు వచ్చి దీకడ పఠించును లోకములోని ప్రేమకం
పరణామునకా విరాగులగు సాధులపుణ్యచరిత్రలన్ మహా
పరిణతి నందుజీవితము భాగ్యపు ఒక్క—తె రీతి తెల్పనా—

# శ్రీ నాగరాజామాత్యుడు

## ఉత్ప్రేక్ష

అకన మ్మంటుకొన్న దదే కవోష్ణ
రక్తరాగరంజితనిశారంభ వేళ!
సావకార్చులతోరణవంక్తు లగుచు
సామిదగ్ధవయోధరచయము వారు;
అలముకొను సెలకై వాలి యార్చి చిచ్చు
లద్ధిరా జార్ద్రమ్ముదవీచి కాధరముల
నీలివోయి వంగి నింగి చుంబించు కడల!

మాయెడద నడకు పిరమానాకులన గాలి
గాలి బ్రిదు కెన్నడో స్వప్నకథవిధాన
శిథిలమై మ్రగ్గి భస్మావశిష్ట మయ్యె,
సార్వరాత్రివ్య రిత్ర దయా, అగగలనె,
ఇమ్మహావహ్ని మాడ వస్నె చోరంగ?
పరిత్యహానుకృత్యనిత్య ఐశ్వర్యపరితప్త-
కష్టజీవి సర్వరాగామితత ని-

కామధురచూతపికాజ్ఞాతసౌఖ్య మట్లు
పరిణయభీతితత్పరవరమప్రికాంతి,
పొరలు నాలోన నూత్నప్రభూతకాంతి!
ఏల సాగరరాజు వినీలహృదయ
మింత యుత్సాంగ ముదమున నెగసి పడుచో:
వడలని విరాళ మూల్గు నిశ్వాసములకె
యింత కళవళ మయ్యెడా నెద్దిరేని
యందియుండదు కద యీప్సితార్థసిద్ధి!

## సీతాకోక చిలుక

విలువచేసెం, సీతాకోకచిలుక! నీ త-
ళుకు బెళుకు రెక్క లలసి యార్పకయె యేమి
వెదకికొందువె, పసిడిక్రొవ్విరుల దాల్చు
శారదోదయకాసారతీరభూమి?

ఎంత సుకుమారి వోసి, హాయి మనిపించు
పైరుపయ్యెరకెరలపై పయనమును
చేసి సోలకై యిటు దయచేయు దేని
పూవుజవరాండ్రి మృదునృత్యములకె కాని
పూని యలనగా దలిరుగా లూనవు కద!

నీవు పూవులతావులతోనె బోవ
నిర్ష శ్రీ పెలుచని యొలుగున పేరు నడుగు
గండుతుమ్మెద పొగరున, కాని దీని
కాత్రి యగును—కారాపాప్తి రస్తు! విరహ
మునకు మూకళించు వేళ గాల్మ్రోసి యిటు

ఉద్దంగుడి చెదరో గాక నీలోత్పలమున!
ఎవరు కీటక మని యానడించు వారు
విన్న?— నీవు ప్రమాదవశాన జారి
నేల పైబడ్డ చెల్వ కన్నియవు గాని?
చెప్పవే నీ జిలుగు రెక్క లప్పళించి
రంగురంగుల సంక్రాంతి రంగవల్లి
కలను దిద్ది శృంగారించి కనులె పెట్టి
కామినీమణి ప్రణయలేఖలకు బదులు!
కాక యది నిత్యవసంతవాస కలికచుంబన
రాగ రంజిత కించిదాగ్రమ్ము లగునె?
కొంగటి యవతారమున నీవు పునగ చెట్ల
పొలుసుకొమ్మలమసలు గొంగళిపురుగయి
చెంత చేరిన బూచి బూచి యని లోని
కినుకతో ద్రోసి నరు లేగించుకొంది:
అంత యవమానము సహింప నలవి కాక
పుట్టగూడు డొంతు బుట్టను గట్టి మౌని
వై, నిరాహారవై ఘోరమైన తపము
సలిపినావట బ్రహ్మ సాక్షాత్కరింప!
చిలుకలేవు పోగ్రూసు మూడ్చిన విధాన,
వాని వరమున దేదీప్యమాన రుచిర
తనుశ్రీ సుందరకోమలగాత్రి వగుచు
చవికొని దీక్ష వాలవిచ్ఛేదనమ్ము
నన్ను కృపసేయ కొంగొనినావు నేడు!
చెప్పుమమ్మ, సీతాకోకచిలుక! ఏమి
మంత్రమున నింత లావణ్యమయి వయితివి?

తెల్పెదవ దేని యిక నా ప్రతిజ్ఞ వినుము:
లోకమందు గురూపమ్ము రూపు మాపి
చూచుచుండగ సర్వాంగసుందరముగ
నమరఁజేతు, మహార్త్రమాత్రివఁగ దీఁ!

## శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి

### ప్రాభాతి

రేఁగినముంగురుల్ నుదుట ప్రేమసుధామధురైకభావముల్
ప్రోగులు వోయఁగా నిసుగవో హృదయామయి! నాయెడందలో
ఆగక పొంగు స్వాప్నికరహస్యము లివ్వియె నీదుగుండెలో
దాఁగుడుమూఁతలాడ సరదాపడుచున్నవి కన్నుఁ దెత్తువా!
తూఁగిలిగాఁ గూడునరేకి మలయానిలరాగడోలలో
నూఁగుచునుండె నాతలపు లూరక; నీకబరీభరమ్ములో
మూఁగినకేతకీసుమనమం చిత సౌరభవీచి పైఁ బయిన్
మూఁగి స్పృశించి నాహృదయమున్ కదలించుచునుండె ప్రేయసీ!
రాగము నిండుకొన్నది తరంగిణి; కొలనురీచిమాలికల్
స్వాగత మిచ్చు పద్మిని హసన్ముఖయై; మాదొడ్డిలోని పు
న్నాగము కప్పురోఁబు సుమనస్సులు; కోవెలలో విపంచికల్
మ్రోగెను; లెమ్ము పోదము ప్రసాదముతో మనపూర్ణపూజకున్.

### అద్వైత మూర్తి

చూచెద వేలనో ప్రణయసుందరి! కాటుకకళ్లలోని అ
లోచన లేమిటో హరిణలోచన! నీచిరునవ్వులోని సం

కోపము లెందుకో కుసుమకోమలి! నీ మధురాధరమ్ములో
దాచుకొనంగ నేటికి సుధామధురోక్తి శీకరాళినిన్!

భావోద్యానమునందు క్రొత్తగతుల ప్రబంధశైల్యలో కోరికల్
తీగల్ సాగెను పూలు పూచెను, రసార్ద్రప్రభాకదంబమ్ముతో
నీవే తేనెగ నేను తీవుగ చెలంగితి! యోః మైపటీక మీ
ప్రావృణ్ణీరదపంక్తికేళికల ఫుంకించగా పూర్వపుణ్యావళుల్.

మన దాంపత్యము సత్యమౌ పరిణయసామ్రాజ్యమ్ములో లోకులన్
గనిరాగా; సాగెను భాగ్యనౌక కవితా కాళిందిలో; నవ్యజీ
వనబృందావన దివ్యసీమ విహరింపన్ నెమ్మి! నే కొల్లగొం
దును నీకోమలబాహుబంధములయందున్ కోటి స్వర్గమ్ములన్!

## ఉత్తిష్ఠ

[యశోధరాదేవితో అర్ధరాత్రాల్లో ఆనందడోలికలో
తూగాడుచునితో అంతర్వాణి]

చిన్నికుమారు చిన్నగవు చెక్కిలిలో పులకించు రాణికిన్
గన్నులవీడలన్ సుఖమునా సుమడోలల తన్మయుండనై
ఉన్నతధర్మబోధముల నూగకు రాజులచిన్నవాడ! నీ
కన్నులు విప్పి నల్దెసలు గన్గొనరా! యిక నిద్ర చాలురా!

నిమురన్ భంగము చేసినా ననుచు గానీ, కూర్మి దేవేరిప
ట్యాద బాంధవ్యము బాపుమంటి నని కానీ, కిన్క వైకొకు; నీ
హృదయమ్మున్ హృదయేశ్వరీహృదయమందే కాదు సుప్తప్రజా
హృదయాబ్జమ్ముల మేలుకొల్పు ఉదయశ్రీలో ప్రపంచింపరా!

ప్రేయసి ప్రేమలోన కనిపించెడి తీయని స్వర్గ మొక్కటే
ధ్యేయము గాదు హీను లతిదీనులు మ్లానతనుల్ దరిద్రనా
రాయణు లేడ్చుచుండిరి, తదశ్రుపులంబు తుడువంగ బొమ్ము—నీ
ప్రేయసితోడ నీ కట లభించును కోట్లకొలంది స్వర్గముల్.

బుద్ధుడవై సుషుప్తుల ప్రబుద్ధుల జేయుము శాంతసత్యధ
ర్మోద్ధరణార్థమై బ్రతుకు నొగ్గుము మానవసంఘసేవకే
సిద్ధికి తోడ్పడ, వత్సలత చిందెడి ప్రేమధాస్రవంతులన్
శుద్ధ మొనర్చు ముజ్జ్వలయశోధర, జర్జరితప్రపంచమున్!

లె మ్మిక మేలుకొమ్మ! కదలింపుము క్రాంతిరథమ్ము శాంతిమా
ర్గమ్మున, శాంతిపుంజము లఖండము లై నవజీవనప్రభా
తమ్ములు నింప, సర్వసమతా సుమకోమలమానవాంతరం
గమ్ముల ప్రేమసూత్రమున గట్టుము మంగళతోరణమ్ములన్.

గుటగుటలాడ ప్రాణములు గొంతుకలో పసికన్నుగాలుకన్
బొటబొట రాలు బాష్పకణపుంజము బోయున చెచ్చు నల్లదే
కటికకసాయి కెంపుమెరకత్తి గనుంగొని గొర్రెపిల్ల; సం
దిట గదియించవే! దిగులు దీర్పవె, ముద్దుల జగింపవే!

ఈమహి స్వర్గఖండ మొనరింపుము ఘోరహాలాహలమ్ము ది
వ్యామృత మాచరింపుము జయోస్తు కుమార! శిరస్సుపై నహిం
సామకుటద్యుతుల్ దశదిశల్ వెలిగింప ప్రపంచ మెల్ల నీ
ప్రేమరసైకవృష్టి గురిపింపుమురా! కరుణాయశోధరా!

శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి [illegible]

# ప్రబోధము

[కురుక్షేత్ర మహాసంగ్రామంలో నిర్వణ్ణుడైపోయిన
భారతవీరుడు అర్జునునితో శ్రీకృష్ణుడు]

అల వారణావతి ఘోరవోజ్జ్వలిత లాక్షాగార యాక్షారుణ
జ్వాలన జ్వాలిక లీనిమేషమునపుడ్ చల్లారలేదే మహో
జ్జ్వల గాండీవము సజ్యమై శరములన్ కర్షింపనేలేదె ఈ
కలి నీ కేర్పడ దాపురించినది? సంస్తంభించె సర్వాంగముల్.

అంగేశుం గని భీతి నందితివొ? ద్రోణాచార్య వీక్షించితో
సంగా రత్తైనో? ధార్తరాష్ట్రశతమే కంపమ్ము గల్గించెనో!
గంగానందను గాంచి చంచలనమున్ గన్నావొ! సంగ్రామమే
సింగారమ్మగు రాచపుట్టువున కీస్సీ! యింత క్లైబ్యమా!

రారా దివ్యము రాజ్యమేలగ నీ అపారస్ఫారదోస్సార తేం
పోరన్ రాజుల వాజులన్ గెలిచి నా డాసేతు శీతాచల
క్ష్మారాజ్యమ్మును పాండురాజు పాలింపన్, నేడిటుల్ కొల్వెదిం
గారమ్మై కురువంశ ముట్టిరి దొరల్ గాంధారి గర్భమ్మునన్!

త్రాటం గట్టిరి, నీట నెట్టిరి, విషాక్త మ్మన్నముం బెట్టి రే
చేటున్ వాటింతురిక్ కష్టపడి కౌశేయాత్రి కంపించి, ర
చ్చోటం గొంపకు నిప్పుపెట్టి, రడవుల్ చుట్టించి, రా పాధ్వకా
పాటుల్ గూర్చిరి, భాగమీయమనిరబ్బా! యెంత పాపభ్రాతమా!

అది యొక్క వీర భారత కులాంగన కంటి కవోష్ణ బాష్పబిం
దువులు ధరిత్రిపై బడియె దుర్భర దుస్సహ దుర్దినమ్ము ఆ
య్యవి పదియుందిలో నొక మహాసతి పైట చెరంగు పట్టి ధ
ర్మత దిగలాగి రక్కసి నిప్రభుత్వము లాగిన దుర్మదాహూతముల్.

అది పాంచాలి పటాంచలాపహరణమ్ము కాదు, తత్ కారణాం
త్య దినపేశ్రిత పటాంచలాహరణమేయౌ నాటికి ద్యూత పా
శ్లది వేణీగ్రహణ మ్మదే దికటద్భృత్య న్మృత్యుకాంతా ధయి
పరిధ వేణీగ్రహణమ్ముగాక, ధమిలవ్య మ్మొంత దుర్గంధమ్మొ.
యుద్ధాంతమ్మును రచ్చకీడ్చిన వి(?)ప్రష్టల్ నష్టమై పోవుటే
సిద్ధాంతమ్ము ధనంజయా! విజయలక్ష్మీకాంతి సంక్రాంతమై
యుద్ధాంతమ్మున వీరకారకము నిర్వ్యాత భ్రష్టమా చాలు నీ
రాద్ధాంతమ్ములు కార్యసిద్ధికయి కేరా! వాని సాధింపరా!

— విజయశ్రీ కావ్యమునుండి. —

# శ్రీ కృత్తివాస తీర్థులు

△

కబ్బిరాను తోఁక స్వామి! కత్తెర వడి పోది వోయి!
అందరాని నీ కోసమె అశ్రులు దాల్చితి నాథా!
మిణుగురు దీపము చేఁగొని మిణుకు మిణుకు తారల గని
తిరిగితి నిశ్శీథిలో, తూలిపోతి ప్రాణనాథ!
మది ప్రిదిలి పోయినది వ్యథల బ్రతు కొండలకు
నిను పొందగాలేక నిలువలే దీ దాసి!

△

పులకించె జగ మెల్ల విరిసినది దిశ లెల్ల
రసమయా మైత్రి మనసు రాణించి వికసించె.
మధువు లొలికించెనే వలపు గురిపించెనే
సుమసాయకము బూని హృదయమును జొచ్చెనే.

కెందు మీహృదయాలు కెందు కారుణ్యమ్ము
ధామమందగ జగతి సౌమ్యసిరి సోకంగ.
అందముల జిందు మకరందముల వెల్లువల
విందు లిడు పుష్పములు కందోవల కెంతో.
డెందము లమందరస మందుకొని యూగన్
అందములు మీరి చెలువొందు విరులందున్
మందగతి వీచు మలయానిలము లోహో!

—కనక నాటిక—

## గోపికా గీతలు

జారా! అయణా మానసచోరా!
ఈరాగానలమాలాకీలల
ఏలాగున ధరియింతునురా!
కారుణ్యానలహేతిసంహతుల
దగ్ధం బైతిని శలభమునై.
కారుణ్యామృత సంసేచనమున
కరుణింపుము నా శిథిల జీవనము!
ఎద నీరాజన మెత్తెనియురా
సొదలే విరజాజరలు వేయగా!
తాప భారమున తాళజాలరా
అనుజాలరా ఆర్తజీవనము!
మధురాలింగన నిర్వృతిలో
నా జీవనయాత్ర తెల్పుదునురా!

△

ఏ దారి పోయెనే? ఏ దెసల పోయెనే?
శ్రీకృష్ణ మేఘమ్ము చిద్విలాసమ్ముగా
శీఘ్ర హృదయానంద సీకరణి కాదే!
తాపమ్ము తీరదే తప్త జీవన చాత
కొంటునము రాదే!
నీలాల వర్షమ్ము నేను కన్పడ దయ్యె!
ఆశలే మోడులై ఆ కాంక్షతో నుండి
నింగి చూచెనె నాదు నీలాల చూపులకు!
నీలిమబ్బులు కాంచి వాన కానని యెంచి
ఆశలే పురివిప్ప ఆడెనే ఎదలెల్ల!

— రోహిణీ శాస్త్రి —

△

వసంతయామిని! రావే రావే
వసంత మాధురి రావే! రావే!
కోకిల కాకలి కోమల మధురిమ
ఎద భరింపదే ఏమి చేతునే!
తళ తళ మెరసెడి దరహాసములే
కత్తియంచులై కోయునె నాయెద!
ఆమని మత్తున అధి బాధలను
వలపు భారమును సహింపలేనే!

శ్రీ పాలగుమ్మి పద్మ రాజు

శ్రీ పాలగుమ్మి పద్మ రాజు

# ప్రేమ నవ్వితే

విరులగుత్తుల పరిమళముతో
విరియ బూసిన ప్రకృతి అంతా
కులుక లాడనే నీదు నవ్వుల
పులకరింపులతో.

భూనభాలకు కలిపికట్టిన
భూరిసౌధాంగణము లన్నీ
జోరు మాడనే నీదు నవ్వుల
మారుమ్రోతలతో.

అనుదూరపు ఆకసములో
ఆవులించిన నీలి లోతులు
నిండిపోరాదా నీదునవ్వుల
పండువెన్నెలతో.

నిమనిముల నిద్రపోయిన
జీవచైతన్యమ్ము మేల్కొని
పరుగులెత్తెనె నీదునవ్వుల
తరళవేగముతో.

## జీవన స్వర్గం

తొలివసంతపు కళలు తొలివలపు మొలక కదలు
కలిసికొన్నాయి సాక్షాత్కారమూలోన,

## అప్పుడు:

కలువరించాయి కోటి కన్యాగీతాలు
తళుకుమన్నాయి చుక్కలు ఒక్కసారిగా
అత్యంతరాలలో ఆకసపు రెక్కలే
అర్చికొని ప్రోగినది అగ్నివలె గానమ్ము.
సర్వేంద్రియాలకున్ స్వరకల్పనము చేసి
ఒకసుప్రశాంతిలో ఒదిగిపోతిని నేను.

గాలిలో వైజయంతీలాలసాలతో
నాలోని అణువణువు నాట్య మాడింది.
ఆమహావేగమ్ము అట్టిస్థాణుత్వమ్ము
అలవాటు లేక నే నలసి మూర్ఛిలినాను.
తీరవలసినవాంఛ పోరవలసినపోరు
లేక తన్మయతలో లీన మయినాను.
తోస ముత్సాహముగ ఈ సాక్షిమంత్రిగా
గరువ పొంకగురువుగా పరిణామ మొందినవి.

## కాని:

కాల మెరుగనికోటికంఠస్వనాలతో
అవ్యక్త స్త్రీమూర్తి అవతరించినది—
తల్లిగా రాజ్ఞిగా లత జీవశక్తిగా
దశదిశావధులను దాటి వ్యాపించింది.
కరడుగట్టినకష్టకాలానుభవముతో
ఏడ్పునవ్వులు రెండు ఏక మయినాయి
స్పందించు ఆగుండెస్పర్శ నాయెడదలో
నిలువనిగర్వాలు కరగించి వేసింది,

"ఓ వలపు వెల్లువల ఓలలాడేకన్నె
ఒక కౌగిలింతకే ఒడలు మరచేవ!
ఏలిక మురిపించిన స్వర్గాన్ని మించిన
ఆనందమే నీకు కావరాలేదా?

"నా ఒడలు కౌగిలింతల నలిగిపోయింది
ప్రేమతో నాగుండె ప్రిదిలిపోయింది
ఆరక్తరేఖలే చారికలు కట్టినవి
ఆనాటిగాయాలు మాన వీనాటికి."

"సృష్టి కాధార మౌ జీవశక్తిని నేను
వలపు నాదానికే ప్రకృతి నారాజ్యము
కోరి నీయంత బంగారు సంకెళ్ళు వి
చేతులకు వేసుకొని స్త్రీని గా లేచేనం!

"ఓ వలపు వెల్లువల ఓలలాడేకన్నె!
ఒక కౌగిలింతకే ఒడలు మరిచేవ!"

## నా పాట

నేను పాడేపాట నేర్చుకొన్నది కాదు
యుగాయుగాలకు ముందే ఉన్నదది నాలోన
పాట పాడుట రాని భగవంతుడే నన్ను
సృష్టించుకున్నాడు చిన్ని వేణువులాగ.

శబ్దాలో లేని నిశ్చితసత్యమ్మునకు
నేనె వాక్కును నేనె గాన మాధురిని.

నిప్పు రూపులో లేని నిప్పులా ఆనాడు
దేవు డొకమూర్ఛలో దేవులాడేవాడు

మేఘగర్భములోని మెరయు విద్యుత్తులా
తనశక్తి తనలోని దగ్ధ మయ్యేది
ఎదద మంటలలోని ఊసులు వడి తిరిగేటి
తలపులను నానోట పలికించుకున్నాడు,
ఆకారము లేని ఆశక్తిలో ఉన్న
అందాన్ని నాలోని అలవరచినాడు.
కదలికలు నాలోని కదుపుతున్నా డతడు
నాలోని తననిద్ర మేలుకొని చూచాడు
నాలోని తనశక్తి నాలోకనము చేసి
దేవు డని తను తాను తెలిసికొన్నాడు.

## శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

## అస్త సామ్రాజ్యము

ప్రాజ్యము లైనసంపదలు పర్వాలు కట్టినచోటు, లోకసం
పూజ్యము లైనధర్మరణము ల్వెలలేగినగడ్డ, సాహితీ
రాజ్యము నేలుకొన్నకవిరాజులు పుట్టినభూమి యస్తసా
మ్రాజ్యము, దానిపై కనుల రాల్తు నఖండబాష్పపూరముల్.

ఆనాటివీరసంతానబాహాగర్వ
మిట్టల మయిన దూహించుకొన్న —
ఆనాటిధర్మసంస్థాపనాచార్యుల
ప్రౌఢమేధశ్శక్తి వనవుకొన్న —
ఆనాటిమహిత దుర్గాష్టమీ బంధురో
త్సవకౌతుకంబుల దలచుకొన్న —

ఆనాటి ప్రవిదారణావగుంఠితకథక్
నీమంతినుల నూహచేసికొన్న —

పాడుమన పాతబండలై పగిలి పగిలి
ధూళిదై మండుకొని ధూమపాళి యగును.
నాకనులనీరు గాధనంతాపమునకు
పాలి యింకి నిశ్వాసమాల యగును

ఏను నిమేషమైన సహియింపగలేను కఠోరదుఃఖబా
ధానిబిట్టాడపాస శతధాపరిఖండితమైనయట్టి యీ
దీనపుజీవితమ్మును గతింపగలే నొకసృష్టిజేసినై —
హీనుడవోలె నిట్లె తపియింతు ననంతములైనవర్షముల్.

ఒకపరి కన్నులక్ పొంగిపొరాడన జేసిన యుగంత ప్రోవులై
పొంకమున ప్రేటపాదలఁ భూతుల నత్తి విస్మరింతు నీ
సకలము నన్నుగూడ నవశాత్మత నాసురపుంద నంబులో
చికిలి మెఱుంగుగత్తులు రచించు చిరంతనజీర్ణగాథలన్,

ఉడుగని వచ్చిమద్భరము లుగ్గులుచారగ ద్రోసి వచ్చు న
ప్పిడుగులవంటి శాత్రవులపిండములన్ నగదలించి నీటిలో
బుడగలు చేరరక్తమున బూచినగోగులబోల కృష్ణలో
గడిగినతెల్లకత్తులకు గై మెఱుగుతున్ తదధీనవృత్తినై.
కరదులు గొన్నరక్తముల గంధగాయములతోడ వీరకం
కరనిబిరీసరుండనుచు కాంతులతో మహనీయహాటకా
భరణవిభూషితాంగి యగు భామినిపోలిక నూత్న రేఖలన్
తెరవినదుంగభద్రను భజింతు ననన్యవిలాసగామినిన్.

కళలు గడిపోయి శుష్కకంకాళమ వయి
కొల్లవోయిన పట్టిపాడిల్లు వోలి
మన్నులో దూలిపడి మూగకొన్నయట్టి
యాంధ్రపట్టణమణికి జోహారు లిత్తు.

ఓయి, జీవచ్ఛవాంధ్రుడా! యుష్ణబాష్ప
మలినతరధారస్త్రీలోకకాంత రాయలుంకనిమ్ము,
జీర్ణ మైనట్టి కాకలచితులయందు
బూదిలోనుండి నవతరుల్ పొటమరించు.

దైవదృష్టిలో మన బాష్పధార కున్న
వెల మహాత్తరసామ్రాజ్యములకు లేదు.
ఆంధ్రవిస్మృతకైభవ మనవధరించి
కయికొనుడు బాష్పకణదిగ్ధకంతమాల!

## వేదనా శతకమునుండి

నీ కనుగోనలందు బిలిబీడలు వోసెడు నట్టి లోకర
త్నాకరకాంతి రేఖల వికస్వరమైనది నాయెడందలో
రేకులు విచ్చి - నీవు విసరించిన నవ్వులు క్రొత్తకాంతులై
పాత్రికవ వయ్యె, యావసితలంపుల జీర్ణని నోముపంటలై.

నే నొక పూలమాల నయి, నీదరణాంబుజసీమ బండి, యా
మ్లానములైన వాసనలు రాలిచి పోవలె నంచు గోరుకొ
న్నాను స్పృహూ, దురంతతపసాంతరితం బగు జీవితంబులో
గానని కోర్కులై, కనులు కాయలు కాచుగ గాచియుంటికన్.

నాయం చెప్పుకోదగు మనస్సులా లేకయే యుండి, నారక
ప్రాయము లైన జీవితవిలాసములన్ దురపిల్లుచున్న శు
ష్కాయువు నాకు - నీ వొక దఖండరసాకృతి దోచి పిచ్చిరై
పోయె నిక యేమికర్మము పరీభా, నిను నిందు పెద్దదుఃఖమై.

నీవు రచించుచున్నట్టి కమనీయవచస్సులు మాటిమాటికిన్
భావన సేయునప్పుడు భవస్మృతి గురూపము ప్రోల నిల్చిన
ట్లై వెత నుండి నే నలుపునై ధరలోనికి గ్రుంగిపోదు, ల
జ్జా వినశించు నాయెడ ప్రశంస యొనర్చుదు మూకవీణనై.

## సాధన

బంతకోరికలతో విరుల దామములు
కట్టి సిద్ధము చేసి కాచుకొన్నాను.
వలపుతావులు ధూమితములన వెండె
అవి చిరుగాలిలో నైక్యమై పోయి
పిలుచు గాజోలు నాతలపులపంట
నా యేమి యూడునో ప్రతివచనమ్ము
ఈయాకసము నేటి కిట్లు కప్పినది
మొంగిలు - దానను ఏవో నిగనిగ మెరయు
నా జీవితము మబ్బు; నాయాశ మెరవు
నవ జలధర వేళ నారామమూర్తి.

△

గంగా, కౌతుక భరిత తరంగా, రఘువీరుండు ని
జంగా వస్తాడటనే!
చిలుకా, వినావా ఏమి? నా తలపులగుడిలో వెలిగే
[illegible] [illegible] రూపు మూర్తి వస్తుందట, వస్తుందటం

ఒక చేతను బాణమంట ఒక చేతను ధనుస్సంట
పొంకమంతా చిగురుపువ్వులు మోగునంట, మోగునంట.
తానట ఒక వేటకాడట నేనట ఒక చాతకమట
తనదూ నా కే ప్రీతికి తప్పదంట తప్పదంట.
ఏమందురు పల్కరింతు నా మానస మణిహారము?
ఏమే చిలుకా, పలుకవు చెప్పవటే చెప్పవటే!

## శ్రీ శంఖవరం రాఘవాచార్యులు

### "సంపత్"

## సుధా బాల!

ఓసుధా బాల! ఓసుధా బాల! ఓసుధా బాల!
ఓ పాపా నా బాల, ఓసుధా బాల!
రా, పూలపల్లకీ నిలిపి స్వర్గాన,
స్వప్నమార్గాన.
ఘల్లుఘల్లు మని గజ్జె పలుక
నీహృదయ మొలుక
నావలపు గిలక, నావలపు గిలక.
కర్పూరపాండురకపోల అధరప్రవాళ మధురప్రమీల
హృదయాంతరస్వప్నశీల ఓసుధా బాల!
రా, పూలపల్లకీ నిలిపి స్వర్గాన!
స్వప్నమార్గాన
జడలోన ముడిచేను చవితినెలవంక
ఎవరికే శంక?
ఏకాంతనిగ[illegible]నాటి

చెర వీడి రాని
కవనత్రివేణి! కావ్యత్రివేణీ!
వెన్నెలలరేల జాబిల్లి వెలుగు [illegible] కట్టి ఉయ్యాల
పాడెదను నా కవనజోల ఓసుధాబాల!
నీకునో మకరందమే అమృతభిక్ష
నాకు రసరక్ష
తెలుసుకో మనసు పొలిమేర
నీ [illegible] తీర
పేర్చిన ధూర్తనతార, [illegible]
నునుగు లారిన ధూపాల ఈశ సుమబాల
హృదయామధుశాల
సర్వ మిచ్చు దాన కలిల ఓసుధాబాల.
ఎదలోని పదములతో కదం నీ కోలు
కరగ లోకాలు
గంధర్వులే కలిసి పాడ
అప్సరసలాడ
వరవశముతోడ పరవశముతోడ
అగణిత నీలాకాశ [illegible] మృదుశాద్వలాల జలధి కెరటాల
కనిపించు నీ నృత్యఖేల ఓసుధాబాల.
ఈ భువనముల మానవహృదయము తెరచి
చూచి నైజం మరచి.
మనసుతో మనసు పెనవేసి
రసగంగ పోసి
దీవెదను దాశి చేసెదను దాశి!
నా అన్న ప్రాణాలయాల వెలిగించవేల నీసుధాజ్వాల!
శతకోటి నీరాజనాల ఓసుధాబాల!
కదలి రావే లోనిమాయ కరగింప
నా హృదయశాంత.
నాకు నీ ఆశయాకార మిచ్చి

సాధనను తెచ్చి
చూడకే వచ్చి చూడకే వచ్చి.
నా మధురకలజపరాల ఆణిముత్యాల లోనిరతనాల
చిత్తసాగరమథనలోల సుధాబాల!
కదలి రావే లోనిమాయ కరగింప
నాహృదయాకంపం.

## గోపాల భిక్ష

సందెకవళం తల్లి - సందెకబళం తల్లి
నంద గోపాల మమ్మా! ... పల్లవి.

నందగోపాల మమ్మా! నందగోపాల మమ్మా
సందె కవళం తల్లి, సందె కబళం తల్లి
నంద గోపాల మమ్మా, పేదలకు
నంద గోపాల మమ్మా! ... అను పల్లవి.

నంద గోపాల మమ్మా-నంద గోపాల మమ్మా
అనదలకు, ఆకలికి, కలిగింది, మిగిలింది
నంద గోపాల మమ్మా, చేయెత్తి
నంద గోపాల మమ్మా!

ముక్కోటి దేవతలకై - కర్పూరహారతులకై,
కట్టిపెట్టిన ముడుపు - అకొన్న మాకడుపు
అన్నపూర్ణాదేవివై అడుకొను
నంద గోపాల మమ్మా!

అనదలము అన్నదాత! - అంజలిడిమి లోకమాత!
కరుణించి కాపాడి - కడుపు, చల్లగ జేసి

నడె సదా కోటిపుణ్యం దీనులకు
నందె గోపాల మమ్మా!

ఆల కొత్తి పిలుచు నమ్మా - తల యెత్తి చూడవమ్మా!
యుగయుగపు కన్నీరు ఎగ నున్న మున్నీరు
పొంగి రా నీయు కమ్మా, అనదలకు
నందె గోపాల మమ్మా!

మూరత్త శైల మదిగో - మాకళ్ళజ్యోతి అదిగో!
ఆయింట వెలిగినది - ఈ యింట మొలగినది
నిత్యనందాదీపమై మాలక్ష్మి,
నందె గోపాల మమ్మా!

గ్రామదేవత పంటిలో - చావుబ్రతుకుల రెంటిలో
పడి చీలి చెడినాము - చెడి వ్రీలి ఎడినాము
తిరుగలిలో పోసి విసరే గింజలము
నందె గోపాల మమ్మా!

ఇది విలయనిద్ర కాదా - ఇది మృత్యుముద్ర లేదా?
బరువైన దిక్కు బ్రతుకు - కరువైన దొక్క మెతుకు
పడలేము బాధ అకటా అకటకట
నందె గోపాల మమ్మా!

చీలికలు చీలికలుగా - పేలికలు పేలికలుగా
కుల మసెడి, మత మసెడి, తల మసెడి, నుడి యసెడి
సుడిగుండములలో చిక్కి- సుడ్రిక్కి తిమి
నందె గోపాల మమ్మా!

దారిద్ర్యరాహువృష్టి- పటుజటిల వజ్రముష్టి
ఎద పిసికి పిండినది- జీవమును పొండినది

తరతరాల ప్రాణ మెదలో ఉడికినది
నందగోపాల మమ్మా!

అకాన్న పేదకోపం- ఎత్తినా విశ్వరూపం
ఈ భువనములు మాడు, ఈ బ్రహ్మాండ లేదు
ఆపోశనము పట్టునో అనలమై
నందగోపాల మమ్మా!

బరవసము చేవి ఎదలో- సమరసమ్ జోపి మదిలో
"భుజ మెత్తి ధ్వజ మెత్తి అందరిలో తల యెత్తి
రా రండి రండి రండో యని పిలుము
నందగోపాల మమ్మా!

విడు విడుము సైంహికేయా నదు నమాము కార్తికేయా!
ఖనితభండారమున- గరళ మిండీగిమను
మధురసాయనము చేసి త్రాగించు
నందగోపాల మమ్మా!

## రాధ పిలుపు

కాంచనకాంచెమై పెదవికోసల మానులు వోవునవ్వు లం
దం చివరాముదీప్రభలు నిల్చిన యాకదంబంటి మాపు సా
రించి మహారహారపటలీపరిభూషిత రాధికాంధూ
షం చిత దేహవల్లి సుపగూహనలో నొకమారు నెంవరా!
నీమురళీరవమ్ము విని నీకడకున్ చనుదెంచి చూతునా
స్వామి! యదేమి నాగళము సన్నగిలెన్, చమరించె దేహమున్
స్వామివినిర్గతాశ్రువులు జాలయి వచ్చెను, ఫుల్లగల్లముల్
ప్రేమమధురమ్ముగా పులకరించిన, దీప్పుదుమాలతీగతిన్.

స్వామి! పునఃపునారచిత చంద్రకచారుపురఃప్రసారముల్
శ్యామననున్ హరించె పరిణద్ధకలాపికలాపకైశిక
శ్రీమహనీయతల్ సతులశిరోజతతుల్ హరియించుటల్ వినా
ఏమి ఘటించు నీకు- కికురించుట నీపని యయ్యెనే ప్రభూ!

ఓయదువంశహారి! కనవోయి ఇదే మిది పరసాలమున్
ఏయరవింద మొకలుప ఏవనమల్లిక ఏయశోకముల్
శోయదు నీయెడంద, నటిలోమలి నాటకు నాకు రాధకున్
తీయనిమంటలై యునుకు తీయును రా జగదేకసుందరా!

పలవులు మున్మ్నరించురసవన్న వవ్రృచ్ఛుషకమ్ము నీకునై
నిలిపితి ప్రాప పొమ్మ్ర ననసీతదయాగుణశాలి! అవలన్
వలచిన నుండునో మరి రవంతయు నుండక యెంపిపోవునో
మొలిచినకూర్మికన్నుగవ నూనిన నే మగునో జగత్ప్రభూ!

నీలమణిచ్ఛవిచ్ఛటలు నిండిన నీహృదయమ్ము రాయి కా
జాలదు నీరసాకృతిక జాలద యీనిఖిలప్రపంచమున్
చాలని హాయలంతియుపచారము లన్ మరి యేమి చెప్ప కా
నీ లలితమ్ము నాయెద కరించదు నొక్కకేల్పు సామిగా.

నీ వొకవేణ్ణకాదనన్, నే నొకనిచ్చెలి నంచు నెయ్యముల్
తీవలు సాగిపోయినవి తీయనినాతలపోతలన్ ప్రభూ!
సేవకు దత్తు నాపణయజీవితముల్ సకలమ్ము నీకు ము
క్తావలయమ్ముగా, మురళిగా, చెలిగా, వినియోగపెట్టగన్.

## ఉదయగీతి

ఉదయగిరి నీలసానూజ్జ్వలోపలపాళి
ఆదిత్యపాత్రరారాధనోత్సవ రచిత
కంకేళికుసుమ సంకాశనీరాజనమొ
పూజాపరీనూనమా పాదుపుమల కైసేసి.

శుభవసంతవిభాతి సుమకరకృతాంజలుల
విశ్వవిభుచరణసన్నిధి నిలిచె సుమవనము;
హరిత తంత్ర [illegible]ంచితారుణాస్యప్రభల
నటముకొనె నవజీవనానంద మధురిమము.

విశ్వవిశ్వంభరాంభోజ కర్ణికపోలె
తరుణ తపనారుణోజ్జ్వలమూర్తి కనిపించె;
నిత్యవిభాతోత్సవ మ్మెదురుకొని మనలేక
అగరిపడి రేయంత చెదరి తెలతెలవోవు.

పవమానమంజుల ప్రాభాతసౌరభము
చలదుషశ్శైత్యలూషి తరణలాహరసము
ముసురుకొని నారొండదమురువు పోవినసోన
మధురించి రసధునీముధ లూర్చినది లోన.

ఈయుషశ్శైత్యమ్ము లెద పిపాసించినవి
సోయగము పదమైనతీయనముల వలపు;
ఈపరిగాంతమ్ములో, ఈవిభాతమ్ములో
బ్రతుకె మధురమ్మైన రాగిణి యెమ్మెమొ.

రసపిపాసీ! కదలి రా వేల నిదూల
అదె నవోదయగీతి, అదె మధూత్సవరీతి,
అదె వసంతాభ్యుదయ హాసితరాగ జ్యోతి,
లేదు మసనపుకీల, లేదు నరకజ్వాల.

యుగయుగానంత భానూదయోత్సవయాత్ర!
హిమపదాంకితకుసుమ కోమలారుణపాత్ర!
అందుకో జీవనానందబంధురయాత్ర!
అందుకో వాసంత మందారమధుపాత్ర!

## శ్రీ జనమంచి రామకృష్ణ

### ప్రణయినీ!

విరహవేదనలందు వాడిన
తరళ జీవుని హృదయ ముకుళము
నీ - ప్రణయ కిరణామృతములో పల
సురభిత మ్మౌ ప్రణయినీ!
ప్రణయ దీపోజ్జ్వల కిరణములె
చొరగ నేరని హృదయ కుహరము
నీ - ముఖేందు శ్రీమయూఖో
ద్దీప్త మిక నౌ ప్రణయినీ!
నివురు గప్పిన నిప్పువోలిక
వ్యసన మావృత మైన కనులకు
నీ - మూగసైగల పదను తెలియగ
పలుకరింపవో ప్రణయినీ!
మృదుకరమ్ముల వీణ తాలిచి
తనువు మరచేరాగ మెత్తుదు
నీ - చిరుతగాజుల లయస్వనమున
తంత్రి మీటవో ప్రణయినీ!
ప్రణయ మధుకర భిక్షునై నీ
ప్రాంగణమ్మున దోసి లొగ్గితి
ఆదరంబున అర్ఘ్య మీయవో!
అవధరింపక ప్రణయినీ!

కలపుటల లుప్పొంగునంతనె
హృదయముకుళము కళలు దేరెను
నీ - మధురబింబము కాన నయ్యెను
ధన్యజీవిని ప్రణయినీ !
అమరలోకపుచాయ అస్పష్టయు
నేత్రయుగమున నిమిడియుండగ
నీ - చాయచాటున లీన మగుటకు
చనువు నీయవా ! ప్రణయినీ !

## నిరుడు : నేడు

నిరుడీ రోజులలో
నారమణీయమణి ప్రణయలేఖ
నేడీ రోజులలో
నారమణీమణి ఓష్ఠలేఖ.
నిరు డవి నిర్లిప్త స్వప్న స్మృతులు
నే డవి యొండ్ల ఫలస్మృతులు.
నిరుడీజీవిత ప్రాంగణ మొక
పర్వత భయావిర్భూతం
నేడో నారమణీమణి చరణమ్ముల
మణి నూపుర నినదం.
నిరు డంతో పరిరంభ ప్రయాసక్లేశం
నేడో నారమణీమణి పరిష్వంగ సమావేశం
నిరుడీ రోజులలో
కావిహీన కుంజ విన్యాయావనము
నేడో ప్రసదకౌర ప్రాకారము!

## శ్రీ జనమంచి రామకృష్ణ

# వలపు పొడుపు

పుడమిపై పుట్టితిని పురుషునై పూవా!
తగ మొగంగిన పృథ్విమ భర మాయె పూవా!
కనుల కే వ[illegible] కెటికి కీటకి నేమొ;
ఈ పాడు జన్మకై ఏం జాలిని గనవు ?
తరి తీపి తేనియలు త్రాగు తేటిని కాను
వెలు గారవి రెగిరేటి మెండగు పురుగును కాను!
కలిక విరియింపనె నలి నౌదు జూమ్మనను
తళుకు చెళుకులు చూపి తనియించనూ లేను.
అగ్గము కా నాస మొగ్గ తొడిగిన దాది
కామమే పైకొనగ కాచుకొ కూర్చొనను.
మకరందమును గ్రోలి మది నాకరయే లేదు
నీసురగునే మనుటకై మోగ్రు నారుపద !
పురుషునై నా వలపు పాడు పేలనో నాకు
పూవు లంటే బ్రితుక పులక లేలనో నాకు!
నీ యూహ్ప చిలుక తెమ్మెర సోకు తావులనె
నీ రేకు చాయలనె నివసించ నీవోయి!

## శ్రీ వావిలాల సోమయాజులు

# జీవయాత్ర

ఎరరికని చెర్వుగోను నె నీనిధి
పవలు మానినబరువుల బడిన బాధ;
కలియ, వెంరయేరు కేవిక —సకల మిటువె
చీకటులు మూగ గడదు నాజీవయాత్ర.

ఎడద పరవశత్తై కలియుక్తై రోయేటిబాట,
ఇచట నను నిల్పి, పిల్పుల కేంటి గొంతు
జీవపోయిన వెనుకకు చేరరాదు
చేరినదో, లేదో, నాకేక ఆరిపోక.

ఎదట కనుపించు నారొంద కొంత వఱ్ఱి
ఊరుల పొలిమేర బాటల నెరిగి యెరిగి
అరిగినది గాని బేలనై అలసి సొలసి
తిరుగు కను గూళ్ళ మేరలో దెసల నరసి.
మనపు సెలయేటి పాటల మోసులెత్తు
నూతి నాయత శాఖిశాఖానోకహముల
నీడలే మేడలుంగ మాకు నిండు రేలు
ఆటపాటల కలలుగా నరిగి పోయె.

ఆమె ఆషాఢ జలధరాయతన సీమ
'కొడలు మరువగ నటియించి రొయరగి నిదుర
మేలుకొను మెరపు టన్నుల మిన్నగాని
దీను డగు వీని యొడి జేరు తెరవ గాదు.

స్వాగతోన్మత్త గీతానర్తివంతికలుంగ
నపుడు నను పిల్చి నట్టి యాయలల రొదలు
మాదు ప్రేమామృతస్యంది మార్జితములు
సైకతముల నేని కనగ చనగనీవు.

## సుమ ప్రియ

ఇది యొక కన్నపూవు హృదయోక! మధూదయవేళ నెంఠ
న్నదను దళిర్చగా మదన ముగ్ధిచ్ఛల నీయగ లేదు మున్ను నీ

కోదమలనమ్ముల్రపై మనసు శూరిమిపై ననురాగ ముంచి కో
విద మధులిట్ప్రభూ! అనుభవి ప్రము దీని ననారతం బికన్.

దళమై నాయెదలో పరాగరుచి ఎంతాలాడిం దీపింపగా
నిలుమూ! రమ్మిక స్వామి, యెల్లపుడు నీనీకిచ్చితిన్ తోల్తసాం
నుల విబోధక సితాంబుజంబుల మధుస్రోతస్వినిన్ నవ్వు నా
వలలో రమ్మిక బేరమాడెగను నవ్యశ్రీ పాంయాత్రికా!

ఒకసరి తా రహఃక్రియల నొంగిన మోదము మాటిమాటికిన్
తికమక పెట్టి వంప కొనదేలెడు జాలి వివర్ణ నాను నే
సకలకలాప యుక్తయి సౌధ్యపురేఖ విదల్చి రేల నీ
వికటను కేళిదేరగ గణింపుదురా, అభిసారికాకృతిన్!

## పూజ్య పాదులు

నాలో నిద్దుర వోవు శక్తులకు పాంగించి చిచ్చి మేల్కొల్పి తే
శశ లేలె మ్మని మందహాస స్ఫురల్లోల్లేఖ కోర్కి చాపంబులో
వాలాయంబుగ భారతీకటాక్ష సంక్రాంతగ గీతంబులే
కోర్కెల్ నేర్పెను, కొల్తు మా గురు రాగుణ భక్తియుక్తుండనై.

అగు మా సద్గురుమూర్తి త్వమను వారివార మద్దాలిలో
దిగి తా పావనసిద్ధమైన దోచుకొను నాడే రత్నపుఞ్జ రాసి, నా
వగ తీ డొడ్డున నుండ షీనమున నిన్నంబైన యర్ధంబు; ఇం
తగ నా నేగిన నేమి యున్న దనయింత జేర జిపాద్దునన్.

ఒకపరి ఫాలనేత్రువలె నుజ్జ్వల తీక్ష్ణమహాగ్ని పుంజమై
ఒకపరి శీతభాను విధవోన్నత కాంతిరస ప్రవాహమై
తికమకపెట్టు మాదు గురుదేవుని దివ్యముఖాంబుజంబు నా
యెక తలయించు మాకు కరుణారస పూరిత శారదాభ్రమా.

ఏమకరంద ధార భువనేందిర పాద మరంద ధారలన్
ఏమకరందధార కవికేందిర నేత్ర మరందధారలన్
నీమముతోడ కోరిలుటకు నేర్పవొ ప్రేమరసార్ద్ర చిత్తవై
ఆమహితానుభావ మధురాసవధారకు నిత్తు సంకలిన్.

## ఉజ్జీవనము

అవిగో! కాత్రివ కాలమేఘములు పోత్రవై శ్రిమ్మగా వచ్చె నీ
డవి నల్దిక్కులు దిక్కులు మా కిక భద్రిహ్యస్త్ర జాలమ్మె — నీ
పువులిల్ పూనకు లెమ్ము, కానగదవే పుష్పాస్త్ర! శీతాద్రి నం
ధనపై నీశువనమ్ము నల్పులు తపోభంగించుచే నెచ్చెలీ!

అనుచున్ దేవసభాంతరాళ వనాకాధీశుడే చేరయై
నను ప్రార్థించిన పొంగి నాపొగరుమి న్నంటెన్ గదా! క్రొవ్వి అ
డిన మాటల్ తలకెత్తె నీబరువు — సాటిసంగతే డెవ్వడే
మనివన్ నాపెంపర నేడు గర్వ మిటు మాయానాగురన్ జేర్చెనే!

కల దని యెంత చెప్పి తప్పి..! కలపోనిరిసే యొకింత నీ
తలపులె సత్య మయ్యె జడదారుల గెల్చినరీతి గెల్వగా
వలనను నంటు నమ్మ ప్రభుపై కరుడెంచితి — బుద్ధి వచ్చె — ఓ
చెలి! ఇక ప్రాణ మున్న నిడసేయకు నీపలుకుల్ గణింపగన్.

ఎడనెడ దుర్నిమిత్తములు నెద్దెర కుండి కుప్రించి ఓచెలీ!
తడబడు గుండెతో నెదురుదారులు చూచెను రెప్పలార్పకే
రొయిడికము తప్పె నిల్చె — తడవో కలకాలము — మాను మింక నా
యొడ గలయాస యీనము ను మేని బయాల్పడునే ప్రియుండి కన్?

అడుగుల కడ్డు వచ్చి తడియారని కన్నులతో కపోలముల్
వెదవెద వల్లనై సొగసు వీడగ వీడుటకొవ్వకోని నీ
రొదదను దిద్ది 'ఉన్నయటులే' చను దెండు ధరింపలేను మీ
కడ నిలువంగలేని క్షణకాలము నాకు యుగమ్ము లో ప్రియా!

తీరక రాదు పీడకల యొక్కటి వచ్చెను రేయి — చెప్పగా
నేరను ఘోర మైనది! వినీలతమాల నికుంజ వాటిలో
చేరిన వేళ నావలపు చేష్టలు తీరకమున్నె దూర మై
నారము పోవగా కలదు నాథ, యటంచు చెటు లడ్డినావొకో!

సునుబాణమ్ములతో జగమ్ములను విస్ఫూర్తిన్ తగన్ గెల్చి నే
నమరేంద్రాదిసనరక్ష సేయుదు గదా! అస్మత్ప్రభ ప్రాభిథికిన్
నమమే లోకములోన ఉన్న దం యిచ్చెన్ గర్వమైనోరి — నా
వ్రీమదం బంతయు భగ్న మైన దిక తీర్చెన్ నిక్కమే కార్యమున్!

నను గని నవ్వుచున్నది కనం బొక యుత్పలనవ్వు నేను నా
మనమున ధైర్య మెంతయును మాత్రము నిల్పగ జాలపోయె ని
ననవిలు చేత నిల్పక ఫలాశల నైనదో యేమొ! ఇట్టి నే
నంతర సాధ్య నీకు పరమాత్మ నిశాంతస్మృతి మాన్చలే!

ఆలోకింపక మున్నె నద్దిలు ప్రాణాంత నాసంత లీ
లాలాలిత్యము విస్మరించితివి — ఉల్లాస మిత్తో కాననం
బీలీలన్ భవదీయ దివ్య విధవోద్వృత్తిన్ నిరూపించె నో
యూ! లోన మొక్కయించుకైన కన లేనే లేసుపో నీయెడన్.

ఎంత మహోగ్ర మీతపము! ఎట్టి మహార్థము కాంక్షచేసి యో
అంత మ దెన్నడో ఎరుగ నావరమీశుడె; అష్టసిద్ధు ల
త్యంతము తన్ను చేరను గదా! ఇది ఎందులకో మహాత్మ! ర
వ్యంత విలాసమూ నిజ నిరామయ ధారణకున్ పరీక్షయా!

జీవన పుష్పసౌరభము చిత్రగతిన్ మటుమాయ మయ్యె — నే
మో విపరీతమై విధి విమోహ దరిద్రునిగా నొనర్చె బా

ధా విపినాంధకారమున దాఁగలు మూని దవాగ్ని పెట్టె దే
వా! వగ తీరి యింక నిరుపాధి మరెన్నిటికో దయామయా!

కమ్మని తావి గాలి తరగల్ తల కెత్తిన మోయలేని భా
రమ్మున మందమంద మధురమ్ముగ సాగుచు వచ్చి మార్గ మ
ధ్యమ్మున సర్వమున్ పులక లొందఁగ జేసెడి — సృష్టిలోని మ
ర్మమ్ముల విప్పి చెప్పు ననురాగ రసాంబుధి వెల్లిగొల్పుచున్.

ఏయెడ నుండిరో ఇవె నవేందు సుధామయరోచు లీవలిన్
ప్రాయపు వెన్నెలన్ కలయ బ్రామెడు — నీతొలిసంజవేళ—నో
హో యిదె వచ్చుచున్నది మహోన్నత భక్తిరస ప్రపూర్ణ హ
ర్షాయతలోచనాంబురుహ అగ్రతనూజ మనోహరాకృతిన్.

ఈ మహనీయ గాత్రి మధురేక్షణ పంక్తులలో నటించు వి
శ్వామల పాదపద్మ మృదుచాలనలో హసియించు చాలులో
కోముని ప్రాణముల్ దివిజకాంతల కోమలకుంతల ప్రభా
స్తోమము నిల్చియున్నది విశుద్ధమనం బిక పల్లవించెడిన్.

మానిత హస్తయుగ్మ మధుమాస మహోదయ పత్రపుష్పమా
లానవవాసనాలవారి నాట్యము సేయ మహేశు కంఠ సీ
మన్, నిజనాట్యభంగిమ సుమానతి నిల్పి శుచిస్మితాంబుజ
శ్రీ నవకమ్ములన్ కనిన చిత్తజు డంతట సెక్కు—పెట్టెడిన్.

శ్రీ పిల్లలమర్రి హనుమంత రావు

## సమాధానం

ఉత్తుత్తమాటలకె ఓభామా!
ఉలికిలికి పడకార యాడైనా!

పొరుగింటి పుల్లమ్మ పొగచేత సామాన
పొడవుమాటలు చెప్పి పుల్లగీసగ నూరె...ఉత్తుత్త.

పల్లెరోజులంపల నాడు పడుచు లందరు గూడి
పాట పాడగ నేను పదిమందిలో రాత్రి...ఉత్తుత్త.

పొద్దు గుంకినవేళ పల్లె కోళ్ళు. మను
బుగులుచేతా తాను పక్కనే నడిచించి...ఉత్తుత్త.

సరసముగ దంపతులు ము . తోటీ వుంటె
నూని ఓర్చలేరు ను.ప్రస తీ పెదలు...ఉత్తుత్త.

## ఎవరు?

నాకు తో దెవ్వ రోయీ?
కటికచీకటి కాటికావరి
భీతి గొలిపే బ్రహ్మరాక్షసి...నాకు.
విరహతాపము వేడిగాడ్పులు
రెచ్చగొట్టే రమణిరూపం...నాకు.
స్వార్థజీవులు వ్యర్థచింతన
కొట్టుకొళ్ళే కేళవాహిని...నాకు.

## కలికాఠిన్యం

కానరాని చీకటి కాఠిన్యం
కాలిడ బోదుర శ్రద్ధమభూమిని!

పాలలని మరపించి విషము నే త్రాగించు
పూలనీ భ్రమపెట్టి ముండ్లలో నడిపించు!
తెలు గని మరిపించి చీకటుల ఉసికొల్పు...కాన.

శిఖరాల కెక్కించి పలురాల పడగొట్టు!
శాంతితో జోకొట్టి చింతతో చెడగొట్టు!
దరిచేర బోధించి చెరలతో ఖేదించు!...కాన.

# శ్రీ పోలూరి ఆంజనేయ ప్రసాద్

## ఆస్థ

తావకీన హృదంతరమ్మది
దర్పణము మత్ప్రణయరేఖకు
మామకీన మనస్సరోజము
ధామము భవదీయ భావమునకి,
తావకీన శుభాంగరక్తిమ
దామిక్తటిల్లత మద్విహాయసమున
మామకీనము గగనము, సుమ
నో వనోజ్జ్వల త్వన్మయూరికి,
తావకీన ప్రసన్న దృక్తతి
తారకలు మద్గగన వీధికి,
మామకీన ప్రహృష్టహర్షము
కామితము నీహృదయవాటికి
ఓ విహార విహంగలక్ష్మి!
ఒక్క నిట్టూర్పిచ్చి పోవే!
ఈ యార్తుని గుండెలోపల
నీ కులాయము కట్టుకోవే!

## ఒక మాట!

[వినుకొండసీమలో మదమంచిపాడు అనేచోట వెలసిన
ఆంజనేయ విగ్రహాన్ని చూచినప్పుడు]

ఏలా! బాలాతపమ్మును నెగిరి యెగిరి
చుంబనోత్కర్ష వెల్లు ద్రచ్చుకొని పొంగి
పొరలినది యించుగుండికాపూర మిచట
నిలిచి కేసైగ చేసెదంటే! అదేమి!

కొందరు చెప్పుకొందు రిదిగో మరి నీవు నిశీథి వచ్చి ర
మ్మందువటే, త్వదాశ్రితసుమావళి కొన్నిటి ప్రోవుజేసి యు
యంచను మున్నరా తెలుపు డంచు దివ్యదర్శనాభిలాషులన్
అందరి కీరసజ్ఞ సుమహత్వము లేదో! అపత్యహేతువో!

అటటి శరన్నవోదితవిహాయసగాంగ ఝరీసుధాచ్ఛటా
ప్రచురముహుర్ముహుర్విహృతి నద వారిదశీతలసన్మనోజ్ఞ మా
రుతిమదపాంగ రాగరసరుద్ధవ తారకనేత్రగోళకా!
సుచరిత మవ్వయీపురుషసూక్తము చెప్పగ నన్ను పిల్చెడిన్.

స్వామీ, మామదపంచిపాటిపోల మాస్వాదించుకాజ్ఞాన్నదీ
తూవామాధుర్యము గడ్డకట్టె ననుకో, కాకున్న మాటీళ్ళలో
చేమంతుల్ వనిగడ్డిపూలె యనుకో! స్వల్పత్వర్ధమే మంత్రవు
ప్పావొద మన్మది, లేకు విచ్చిన గదా, 'వ్యాపారి' నైయుండుటల్.

ఏహాలాగ్రమ్ము కీ క్లైద పొంగి వచ్చి నీ
దివ్యరూపమ్ము నెత్తిన ధరించె
ఏమందపవన మర్ధించిరో ప్రత్యూషః
ప్రణయి మానసగీత పాడి నిలిచె
ఏచతుర్యశ్చరాంధ్ర నృపజయాంక మ్మిటు
శతకోర మంది శాసనము యయ్యో
ఏనశాపాధవాహిని నింపుకన్నిట
తావశాంత్రఘియుగమ్ము తడిపి పోయె
ఎందుకో యుంద రీగడ్డ కేగుదెంత్రు!
అవునువో మాప్రబుద్ధబుద్ధానురక్తి
పొంలిచి, చిట్టయి, ప్రమాదయి మొగ్గవిచ్చు
చింత చిగురింత కోసి తెచ్చికొనుటకని!

# భాగవత ప్రశంస

అవి దక్కించుకొనెన్ గజేంద్రకరుణావ్యాహార పారీణతా
ప్రవిముక్తామలశోకగామి, హరిశుంభద్వక్త్రి సుద్ధ్యంబతా
నవిలాసమ్ములు, దైత్యబాలక విపత్సుస్తోత్ర పాత్రక్రియా
నవతాధ్యానము లాంధ్రభాగవత కన్యాపాద మంజీరముల్.

లలిత సరస్వతీమకుట లాంఛన చంద్రకలాభిరేఖ, భూ
స్థలి దిగి వచ్చి సర్వజన సంస్తుతయై తిరనారినట్లు, కో
మల సరసార్థగుంఫిత సమాసకరన్నవ చంద్రి చంద్రికా
వలి దరుగొత్తు భాగవతభారతి యంధ్రరసార్హమై చనెన్.

ఒక బృందావన వేణుగీతము జగమ్మోగించు నుద్యోల — తా
వక హృత్పద్మ వినిస్రుతార్ధమధుకావ్యాలాపన మ్మోరకే
నకలమ్మోల మన మావరించినది, విశ్వమ్మేల నీకైన, మా
మక హస్తద్వయి పెట్టు లూడు నిక సంస్కారమ్ము దూరమ్ముగన్.

అది శ్రీవత్సము కాదు కాదు దయ పెల్లై స్వామిహృద్వీథియం
దుదయం బైన మహానురాగలహరీ వ్యుత్పన్న పాథోలవం
బది పైకుబ్బినదోటు మచ్చవలె, నీయం దగత వాత్సల్యమై
నది కావచ్చు రసాత్మ లియ్యరకు సామ్యంబేకదా నిత్యమై.

ఈ మందానిల మెంత వైష్ణవము! కాదేనిన్ యదూత్తంసు వం
శీ మాధ్వీకరసోద్ధ నైక సుషిరాశ్లిష్టస్వనాకృష్టమై
కామించెన్ నిగమాంతబోధనకళా కౌశల్యపుంస్కోకిల
శ్రీమద్భాగవతాచ్ఛగాన పృథువీచీడోలికా సఖ్యముల్.

లలనామోద రసప్రసంగ చణ వాల్లభ్యంబు కంఠంబు, వా
డలవార్చెన్ రఘువంశమేఘుము, సమాకృస్ఫూర్తి మంతమ్ము, గం
ధిల హారిద్ర మృగీమదాగురుహిమానీ చందనాంగీణముల్
కలకంఠ స్వనభావితీన కృతికాంతాశ్లేష మెట్లోర్చునో!

అద్వైతామల పుష్పగుచ్ఛభరితమై వ్యాకీర్ణసాంఖ్యాది రూ
గద్వారాధిక శాఖమై, యుపనిషద్గ్రంథాలిసంపూర్ణమై
సద్విద్యా పర ప్రచార శుకసంస్యసమ్మానమై పొల్చు, శ్రీ
మద్వైపాయన పారిజాత మెటు లాంధ్రక్షోణి నాటించితో!

పోనీ తెమ్ము! ఇతః పురాంధ్రకవితా భూమిస్థలిన్ దున్నియా
మ్నానిన్ సన్మను తైహికీభవముగన్, శృంగార గాథాప్రథా
నూనత్వమ్మల్ కొలిపింగినావు వ్యాకరణోద్యోగంబు పండించి వా
రైరన్, తెల్గులు దేవతాత్మకలు గాన్ నానందము న్గొందురన్.

జలజల రాలు నా హృదయ చంపకమూనము చింత నీవునై
పిలిచి త్వదీయ సాంద్రపదవీ పథతాస్థ్య తాళశింకిత, తుం
దిల మధుపాత్రికల్ పరిగణించెదవో; యటు గాక నిన్ను ప్రహే
ళిక విమర్శ భావకత సౌఖ్యము చింతను ప్రాసికొందువో!

## శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి

## బృహదీశ్వరాలయము

వామపార్శ్వమునందు వెన్నెలల
వాసనల చిలుకుచును ప్రోయునది
వన్నె గలధుత్తూర కుసుమమా,
నటరాజ సచ్చిదానంద దీపమా?
వేదస్వరూప మహాశిఖరమున
విఖ్యాత చంద్రికల నిలుపునది
వెలుగిడెడు వెన్నెలల ప్రాణమా,
నటరాజ విజ్ఞానదీపమా!

నర్తనలవీథిలో విస్ఫూరి
నాదముల సంతోష మందునది
నాట్యప్రియుని యభయదానమా,
నటరాజ ధర్మోపదేశమా?
నృత్యోత్సుకతతోడ పద మిడఁగ
నియమజ్ఞతలతోడ మెలఁగునది
నిరుపాధి యైయున్న గుల్ఫమా?
నటరాజ వైరాగ్యనియమమా?
ఆజటాజూటాలలోనుంచి
అందాలతో నాట్య మాడునది
ఆవుత్తు డని పిల్చు స్త్రీయయా,
నటరాజరాగార్ద్రరేఖయా!

## రాగిణి

నీ ముఖాంబుజ కోశమందలి
ప్రేమరజమును గ్రోలి వలె నని
పొంచియున్నా విన్నిదినములు
పూర్ణ నిర్ఝరి వాలిపోవగ రాగిణీ!
కాంచినాడను దివ్యవీథుల
సంచరించెడు ధవళమేఘుని
ఛాయలందున నీముఖంబున
సాంద్రరాగము లంకురింపగ రాగిణీ!

దక్షిణానిలమార్గపంక్తుల
యక్షిణీసఖ మురునివాక్కుల
దివ్యపాళిక వెలుగు చూపగ
[illegible] రాగిణీ!

శశిముఖాంశు మేలి ముసుగను
కళవాటిక మేఘుచే నటు
చేయవలె నను నాయు రీతిగ
చేరి వాడను నిన్ను గాంచగ రాగిణీ!

నీముఖాంబుజ కేసరంబుల
నియమసంశ్రితకిన్నరీలత
మొంగి చనగ నివి తశోధలు
మిన్ను ముట్టినవిధము లందెను రాగిణీ!

అశసుంబున నీవసంత జి
వాంతమున్నిలి హేమభాన్కరు
వదనమండలి తూల మేఘుం
వాదిణంబుల తోంగిచూచెను రాగిణీ!

కృష్ణమ్ముగ నది ముబ్బుబాలల
క్రీడ అందగ జాను రాత్రి
సశోక నత క్రాంతి గాంచంద్రిక
సరస మెండెడి తేజ మొలికెను రాగిణీ!

నీవుమాత్రము మన్వహోమ్మృత
వినదధారల ను గతితో
త్రావుచుండెడి కోర్కి దాంచగ
త్రాన మెల్ల విగూఢ మాయెను రాగిణీ!

## కేతకి

పావనంబు దున్న మంచికేతకి గుబుగు
పూయగా నామనసు పొంగిపోయినది.

మిన్నెల నమిషాన మిరుమిట్లు గొలుపుచును
మెరపుకన్నియ రోము మెరసినది యీవేళ.

ప్రళయకాలోదగ్ర వర్షమేఘావళే
బయలు అంతి దీవట్లహారాలు గావించినవి.
వెంగలిక్కొన్న యువ ముగుల మోహాంబులో మునిగి
విడిచి కస్తూరికమ్ము వెలుగుతో విరిసినది
అరుణోదర్శనానంతరమై పుష్పంబు
వెలుగుచాయల మించి విరిసె విహాలో కాన.
ఆకాశ వార్ధిలో నందగించె నవ వరుడు
భూలోకమలయమ్ము పూజించినది వధువు.
మిన్ను మన్నులు కలిసి విహరించి రహావులో
ప్రేమఫలమును గాంచి ప్రీతి పూర్వకముగా
ఆనందబాష్పమ్ము వగతెత్తిల్లగ జేసె
శ్యామసోదరు డైనకమితమేఘస్వామి.

## స్వప్న కన్య

అంతర్గాంకపిశాలోచన మదీయాహ్లాదరేఖాళిలో
నాకద్రిస్వ మధువ్రతంబులు సుధావాఃపూరము ల్పంపగా;
నా కారుణ్యపయోనిధు ల్గనిన వీయామంబులో స్నిగ్ధహా
రాకాచంద్రికల న్మృదంగము గొలువన్ లావణ్యమాలాకృతిన్.
ప్రేమాస్వాదము జూపుభావము మనఃప్రీతిం గనంజాపులే
ఖామాధుర్యముతోడ పద్మమును, నాకం బోయి విస్మేరమై,
ఆమాంగల్యవిలాసమం గనెను ప్రేమాఃకాలప్రాన్యంబుతో
నమా వల్లికనరీతి గన్పడగ నా హేమాంగి సాంధ్యావనిన్.
"ఎవ్వారు నమ్మరోయి; ఇట నెవ్వ రసత్యమధువ్రతాల దో
యుర్వీనదాహాదంబుల విహారమునంగని నమ్మినారు; నీ

ముక్తపుమూక్తుల స్వరావళి మాన్యుడవై యుండో జిరంతనం''
చివ్వరి పల్కగా నుమగనేంద్రా, మానసగీతి యిట్లనెగా:
''తారకమయంబుగా నా కుంచిన మానసుమాల నిల్ల ప్రో
జేసినప్రోడ వైతివి, గతిస్ఫుతు పద్యో మధుపగానము; నా
గానవమాధురీలవారి నందుమనుండవ; అనాకిశోర నిక్
గానిలిపెట్ట కన్నుః న కొందు వారు ప్రమాకన్యకన్
''కామిని, నీను భాంబుజము కన్నులకి పుంగు గుల్కుచుండ, నీ
యామనిలో ప్రమానరజ మంతయు నొక్కెడ స్వీకరింపగా,
నీమధులక్ష్మిపుత్రుడు మహీన్ రమియింపగ నాకలోకతో
భావ్యదువిచిత్ర న్వదచి భ్రాంతుడవై యుగదేవ'' ''కాంచితేన్''
''పరిణతివా, చెలీ!'' యనిన బాల హసించె మదీయరాగనం
గరమును తా నెరింగినటు గారవ మొల్కగ; నామనోరథం
బరసెడురీతి గన్పడగ, నామెను జూడక నుందహాసమున్
కర మనురక్తితో నిరియు కల్పనజేసితి నామఖంబునన్.
కారణ మేమి లేకయె పకాపక నంచు లతాంగి నవ్వె; ఆ
కారము మారె కాంతి; సముఖంబున నాడగ లేకపోతి, చం
ద్రారుణబింబ మండలి కళంకము మేఘవసానమందు తో
భారమణీయతేజములతారున దాగియు వెల్వరిల్లెగా!

## శ్రీ బాలాంత్రపు రజనీకాంత రావు

## స్వ ప్న జ గ తి

స్వప్నజగతిలో ఛాయావీణా
సముద్రతటము తెలో పాడు నదే!

అంతరాళమున వింతరంగు లేవో
అలసాలసమై తోగు నవే!
రెప్పపాటులో కోటికోటి శశి
రేఖ లాశలను వేగు నవే!—స్వప్న జగతిలో...

కల్పనాకృతులు కథలు కథలుగా
కదలి మెదలి చెలరేగు నవే!
జన్మజన్మగత స్నేహమాధురులు
ఝురులు ఝురులుగా మూగు నవే!—స్వప్న జగతిలో..

వాడవాడలుగ జరిగిపోవు నా
నీడలు నా ప్రియు డేడో!
గురుతుపైచుకొని కన్నుమూయగ నె
జరిగిపోవు జేనీడో!—స్వప్న జగతిలో...

## మధుమాయ

మ్రోగునవే మధుమురళి!
హృదయములో మధుమాయా! మ్రోయునవే!
అంతరాళమునకు సాగి, అలసగతిని మ్రోగి మ్రోగి,
ఆవళి పొదు రాలిపడిన
నాకాశకుండ్ర లవనిపైన! మ్రోయునవే!
కదలిరేని లేఁజగము,
నిదురలోనో నిరవతనో
జారుచీకటుల కౌగిలి
కన్ను మూసి సురిగిపోను!! మ్రోయునవే!!

మరల మరల పిలుచునదే!
తరళమధురగీతు లెవో!
రాలినఆకాశంత్రులు
తూలి కలిసి మ్రోయగోగు! మ్రోయునే!!

నీరవరాగజలధిలో, నిబిడనిరాకాంధిలో
తేలి తేలి ఉదయించువెలుంగులు
తీయని అలలలోదాగా
మ్రోయవె మధుమురళి!
హృదయములో మధుమాయా!

## మే ఘ దూ త ను ం చి

అమృతమధురజీవనదా! జలదా!
అలకాపురి చనవోయీ! నా
చెలికి ప్రణయసందేశము
అలకాపురి చనవోయీ! అమృతమధుర!

ప్రియదూతవు, ప్రాణదాతవు,
మధురహృదయ సంయోగవిధాతవు!
రామగిరివనుల ప్రేమతాపవిగ,
సీమ మంటి నని చెలి కరిగింపుమా!! అమృతమధుర!!

నర్మదహృదిపై ధర్మదీక్షలా
చంద్రికలల విహరింపుమా!
సాంధ్యరాగముల సంధ్యాసానవుల
చల్లదనము గ్రహియింపుమా! అమృతమధుర!!

కొండ కొండ నీ వెండి మెరపులో
దండ దండ మల్లికలు!
కొలను కొలను పద్మాంచలపులో
కెలన కెలన హంసికలు! అమృతమధుర!!

ఉజ్జ్వల సంపాళఖ! చన వోయీ!
ఉజ్జయిని గనవోయీ!
మహాకాళుదేవాలి సితారుల
మాధుర్యము గొనవోయీ!
సుందర రమణీకుంతల ధూపను
గంధము చవిగొన వోయీ!
ఉజ్జ్వలసంపానఖ!
గంగావిమలతరంగభంగగతి
గళగంభీర మృదంగ మొలయునీ!
హిమశైలముపై కిన్నెర కన్నెల
వగనర్తనముల వంకీరవముల
గంగాధరు హృదయంగమ గాథల
గళగంభీర మృదంగ మొలయునీ! అమృతమధుర!!
పూలతరుల, తీవలపై, గ
తాలు పాడు మధుపావళులు!
తండతండముల, తామర కొలనుల
తారెదు తరుణమరాళములు!
నిండు గళముతో పురివిడ, పాడుదు
ఆడెదు మత్తమయూరములు!
నిత్య వసంతము, నిత్య శారదము!
అమరధామ మహానగరి!! అమృతమధుర!

# శ్రీ చెరుకుపల్లి జమదగ్ని శర్మ

## మథనము

ఇంత యాశాపూరిత హృదయుఁ జేసి
మాట వినుమంత పడలేని మాని జేసి
సర్పమునకన్న మెండు రోషమును బోసి
నెత్తిపై నిట్లు మరిమరి మొత్తె దేల ?

ఎన్నిమారులు చెప్పినా నేను నీకు
నా మనస్తత్వ మిట్టిదో నాయనా ! ర
వంత యేని కదల్ప కల్పాంతసాగ
రము విధంబున జగముపద్రవ మటంచు !

వినవు, వినిపించుకోవు, నీ వెర్రి నీది !
మాటిమాటికి నవమాన మందరముల
నా మనస్సున కదోయి దంత నట బుట్టె
హాలహాల మది యేమి నీ కంత నచ్చియో ?

ఇంత సునిశితహృదయు గావించి గాని
నీ మహత్త్వము చూపవా యేమి దేవ !
నిత్యమును నీదు ప్రేరణను నృత్యమాడు
చున్నగుణము నన్ను నెత్తిపై బాద నేల ?

ఈ పరీక్షలు నామీద నేల దేవ !
స్వల్ప మతి నేను, నీవో సర్వజ్ఞుడవును,
నాకు నీకును మధ్య నంతరము మెండు
నీ సమానునితో చేయి జేసికొనుము !

పాల పాల ముద్భవించిన యచట నమృత
మును దొరకు నంచు నీ యుత్సుకమును చేసి
దోఁచి యదేమి తలంచెదవో యనంత!
నా మనస్తత్త్వమును బట్టి నమ్మవాల!

ఇందుకే నీవు నన్ను బాధించ దగని
యీ విశాల హృదబ్జ మర్పింతు దేవ!
అమృతసంపద కొఱకు పోరాడ నేమి!
శాంతి నొసగుము నా కది చాలు! చా౨

## నా మూర్తి

దర్పణాంతర ప్రతిబింబ దర్శనమున
నన్ను నే జూచుకోలేను, కన్ను పొడిచి
క్రుంగిపో ద్రోయునట్టి జుగుప్స కలుగు;
నీ యనాకారిరూపు నా కేల కలిగె!

సహృదయ హృదయ దర్పణస్థము నదియు
మూర్తి సౌందర్య మన్య లభ్యంబు గాక
నన్ను మించెడివాఁడు లే డన్న గొప్ప
స్థాన మిచ్చెను కావ్యవిశ్వంబునందు.

సరసహృదయ మనోనురంజనకు దగిన
యట్టి హృది యింత రూపవిహీన మైన
దేహమం దేల చొచ్చె! యదియు రూప
మెంతమాత్రము బాగున్న నీ జగంబు
సర్వ మేలునే నాదు రాజ్యంబు గాగ!

ఈ కవిత్వము, సహృదయలోకమే గ్ర
హించజాలు నట్టిదట! నశ్వరించె
తేజ మామోదమందు వర్తింప విధాన,
ఖరకరుండు శైవాల పంకజమురీతి.

ఆవిష్కృత మైన రూపు నన్నేమి సేయు?
సుందరం బయి సత్యమై శుభద మైన
సత్కళావాస శాశ్వతవిశ్వంబునందు
మన్మనస్తేజమే భాసమానమయ్యె!
నా హృదయవాసనలె దిగంతములనిండె!

## శిలా హృదయము

స్వామీ! సామయజుశ్శిఖాజ్వలిత తేజస్ఫూర్తిమన్మూర్తి! భా
మామాధ్వీరసపూర్ణచిత్తజలజా! స్వైరాననాంశు ప్రభా
భాసోద్దీపితసర్వలోక! శ్రీజగద్వన్ద్యా! రఘూత్తంసమా!
రామా! రమ్య! దయాపయోదనవలీలా మోహనాకార మై!
ప్రతితొలికోడికూత పైగ రంపపుగోతయి రాయివడ్డనా
బ్రతుకును పంచప్రాణములం పట్టి పఠింపుము నిస్కృతాంశస
స్మృతి నిడి గాడి వీడి భ్రమియించిన నాదగు జీవయాత్రకున్
ప్రతిదినగండమై చనెడి పద్ధతి తొలగలేవురా ప్రభూ!
అలతొలికోడికూత వినినంతట సత్తమసమ్ము తూర్పుచా
టుల పోలిపోవలేదు. హృదయమ్మున నిండుగ గ్రమ్మె; స్వాన్తసం
ధ్యలకయి యుప్పుడే గడప దాటిన నాథుని దాటినట్టులే
మలగినసవ్వడుల్ హృదయమర్మరమున్ ద్విగుణీకరించెనో!
తెలతెలవారువేళ కను ద్రిప్పి యొకింతుక మోము ద్రిప్పి, నా
తలపును ద్రిప్పి యున్నదును తాను చరింప నూత్నమాన్మథో
జ్వలరసస్థలో వెలుగు బాటల నీ నడయాడి నన్నుగా
నిలిపెను నేత్రకోణముల నిండిన రక్తిమ శోభ లీనగన్

చీకటిమూకలన్ దునిమి చిమ్మినసెత్తురుకండ లెల్ల చీ
కాకయి నాల్గుదిక్కులను గ్రమ్మినయట్లుగ బాలసూర్యుతో
భాకలికారుణాంశువులు పర్వుటతో నిలువెల్ల కగ్రనై
పోకినపుష్పసాయకరుచుల్ ప్రసరించెను శ్వేతకాంతులన్

వెలవెలబారి మోము కను విచ్చినయంతట సాధుమోము వి
చ్చులవిడి వెర్గి తృప్తి గనజాలమి తొందరపాటు తొట్రుపా
టుల బడి యంతలో సమయుడోలె చలించుచు గుళ్ళిపడ్డట్టు
కలవెలబారి నన్ను కదు విచ్చినచూపుల చూడబోయినన్

నూదులపోలె వాడిగలచూపులు, తూపులు, క్రౌదువాక్కులై
యాదిదొడంగి నే సలిపినట్టిమహాఘము లెక్కపెట్టగా
నూదినతీక్ష్ణవహ్నిశిఖలో యున నాదెన సాగెనంత కెం
పేది తపించిపోయి తను వెల్ల వడంకి చెమర్చి నిల్చితిన్

ఒక్కడు పట్టువడ్డ కదు నొంపరి చేరను వ్రాల్చి నిల్చె, వే
ఱొక్కడు జ్ఞాతమృత్యుకృతమహోగ్రభయంకరసాట్టహాసస
మ్యక్కున దగ్నిగోళముల నక్షుల నిల్పె మరింతలోన నా
కక్కట! ఇంద్రియానుగతమై చనిపోయిన వన్నిజ్ఞానముల్

నాపతిగుండె బండ యయి నన్నును బండగుమన్నమాట నా
లోపల గంటువెట్టి కదలున్ కలముల్ మరిరేమి నిత్యమున్
పిపలు కొంపలేను కదలింపను చేతులు కాళ్ళు నూరకే
లోపలికాపకుండమునలో బడి కొట్టుక చత్తు నంతిరయో!

రాముని స్పర్శ యిచ్చు సకల మ్మరిని వింటిని, క్రోధబాలనా
త్రామితిఘువేగమున నాముడ దూరము వోయి యుందునో
యీ మెయి మేను త్రిప్పి మదధీశుడు పల్కెనసన్న నాక్కులో
రామ! ప్రచండవేగమున రాపుగదా సము గన్న నేనియున్

అది యేమొ కాని పొరపాటుగా దనువు అన్యాక్రాంతప్రసంతతి
రెండ లుద్దీపిత సర్వజీవములునై రయకొగ్రతన్ పొంగినన్
కదలన్నేరియు దామయశ్శిరియు రాగా జూచి ర్యామాంఘ్రి) సం
పదలై తెన్నలు చూచు గౌతముని భామన్ జూచు బాధామయలోన్

## శ్రీ బాల గంగాధర తిలక్

## వర్ష!

ఆననసీమలన్ నగవు లారని కాంతి చెలంగ గాఢ్యపా
రాణి హృదంతరాళనవరత్నల తీర్చుగ రంగవల్లి లే
జోనిభృతమ్ము లౌకనుల నాలలు పూడ కెంగిర్యనిష లో
పాలో సినదించు నూత్నరవయా మదిరాప్రమదోత్సవాబ్ధి!
చందనగుంచరాటవుల చల్లనినిద్దుర దోగి లోయలం
దందు నటించు మేఘవనితల్ విదళించు మొగుంగుపైటకొం
గందిన అందము ల్వాలచి, కాంతలగంధపుపూతచిక్కులన్
చిందిన తళ్కుల న్నలచుచేవల రమ్యవిలాంశులోజ్జ్వలా!
రవలుచరవ్వలై మెరసి రాలెడు సన్నని వానచిన్కు లీ
యవనికి కట్టుదోమతెరలై పవనింపగ, మెత్తమెత్తనా
పవనము శాద్వలాంకురపుశానువుపై పవలింప, తూరొదన్
పవడపుదార మల్లుకొను భావములై కదలించు స్వప్నముల్!
సీసలు నీడలైనయవని వనసీమల జారుజ్యోత్స్నలౌ లే
పాడలు జాడలై వంతులపైగల దూనికలై ధ్వనింపగా,
బోదులు జోడులై కలసి సుందరపింఛము విప్పి యాడె నా
వాదల వాడలన్ బహుళవర్ణసువర్ణసుబర్హిబృందముల్!

వాన వచ్చినయంత జవ్వాడ నొసలు
అట లాడు లేజవ్వను లరిగి యంత,
కంకణప్రభాసిక్వణ క్వాణ మలర
దూసికొనిపోవు మెఱపుకత్తులనబోలె!
సొంపిదుల వర్షధియమున సాగి కలిచె
గంగడో లాడ గోత్రీణి గళము లెత్తి
అరచె అజములు జనములు నగసి బెదరి
జల్లు జల్లున కురియు ఆషాఢసంధ్య!

శ్రావణ శార్వరీ జలదజాలకముల్ కదలించి వర్షపుం
ద్రోవల కన్ను, నీప్రణయరూషితవిద్యదనూనవల్లరీ
భావము దోప, నీచికురపాళిక సంపగితావిలోన ని
ద్రావతియైన మెలగి రాజిలెదన్ మదిరామదోన్నతిన్!
సుందరప్రావృషేణ్య దరశోభితఘనకేం సువర్ణవర్షని
ష్యందసమార్ద్రమై భువి ఒకానొక చిత్రపటేమళానిలో
ర్కిం చమకించునట్టులు సుమీ భవదాగమనమ్ము తెలిపి చే
యుందు మోదఖేలనము లారనిదివ్యకశార్వరీచులన్!

## కవి

అనిలము శీతలాంగుళుల నల్లన దామృదుకుంతలమ్ములం
గని సవరించునో, అసితగాయనిబాలలు శేదుఱుఱ్ఱు నా
మనసున సంపెనో మెరుపుగూలలివల్లిక లాసనమ్ము చి
క్కని పరువంపునీలితమనస్సును జార్చెనో నాదు చూపులన్
లోన మనోజ్ఞ సుందరత, లోలనిమీలిత లోచనాంతకం
పానల దీపరేఖ, కటకిక్వణనమ్ము, నితంబమేఖలా

శ్యామలము, హాస్యసంధానిత ప్రమదాకోవిల కంకణప్రభల్
పూలగంధము కాంతిపరిధిని గిరుగిర్రు అన్నులాడినల్
లోని వ్యామోహాంతరాంతరము లోన నలిగిన చిర జీవితమ్ములలో
లోన సుడుల్ గానని నెలకు లేని క్షైమ కకళింప రెప్పలన్!
నాయకలో త్యాగదీప్తి కాంతి నోచెను ఉజ్జ్వల కీలగా
మాయని స్వచ్ఛదీప్తిపరమాణువులై వెలిగించు, ఆ
క్షేయ దురంధయామవతి జీవ్వనములా మానవకోటి నుత్తేజీ
నాయతి గర్భవేదిక నయ రేగున సంస్ఫులింగరూపమై!
హిమగిరి సానువులందు ఆలికరేఖలుగా ప్రవహించు నాయుషో
రమణి ప్రఫుల్లహాసరుచిరమ్మటు నాయకలోన కాంతి మ
ద్యమల తరంగ మాలికలు తిర్చితి మీకు తావు సత్తి, యీ
దినా నుములోన నిల్చిన నే హిమవత్ శిఖరమ్ము నట్లుగా!
తాకమనీయ మానసతరంగిణి నవ్యతటాంతరాళి చి
మ్మాకృతి, నిశ్చలాగ్రరజలాంచిత వీధిక నిల్చి స్మేర శో
భాకృతి, ప్రోజ్వల సరస్పవమాన సరోజ పాండురా
కృతి, తపస్విగానకంఠముగా లో నిగారించెదనై!

## సంధ్య

గగన మొకరేకు నిన్నుగవ సోకు
ఎరుపు పెరుపుచెక్కిలి వికసించి చెంగల్వ
సంజె వన్నెల బాలరంగు పడకటి తెంగు
చీకటిని తాకినది, అంచుగా
దిరుదుకళా ప్రాకినది!

నాలుగుసీమల దారి నీలిజెండా లెత్తి
ముక్కుడీపత్తి పట్టి సాగయు బాటల నల్ల
చిగుర తూలిననడక గీతము మైకపుకోర్కె-
వచ్చునిశలో కరగి నవ్వు కళతో కలిసి
సంజెవెన్నెల బాల రంగురంగుల మాల
వినిపించు క లల్లు వెడలోపల ముద్దు
ప్రాలినది ప్రాలినది తాపిగా
సోకినది సోకినది

స జె పెదవుల యౌవన కడలి అందాల విరి
సంజె సంకెలె చెరగు ముసుగులో తుంట మొగసి
రాత్రి తేంగల దుగ రౌద్రగా ప్రాకించి
బాతురెక్కలనీడ బరువుగా సోలింది
సంజె వెన్నెలచాలు స్వర్గస్వప్నాల ధార
వరుస మైకపుజీర కరగు మబ్బుల తేలి
గగన మొకరేఖ కన్నుగవ సోకు

## శ్రీ బొడ్డు బాపిరాజు

## నిరాశ

మన సౌకర్యదారివోలె, నర్ధను కుటీర
మట్లు సర్వకాశ్యమ్ముగా నయ్యోగాని
అనుపకము లేగు తీవ్ర ఝంఝానిలమ్ము
లారని విషాదఘోంద దావానలములు
వికరాళచ్ఛాయరూపా అక్రమించుకొన్న
దెడద్ధ రెక్కలు విప్పి నల్లపుల దాని

శిరద్వ్యక్తి [illegible] కాంతులకు పొంగిపోయిన
బ్రతుకు బ్రతుకెల్ల చీకటి పాట దిరుగు!
అర్కహితెన్ని [illegible] ఘోష [illegible] వరతము
హృదయమున మార్మ్రోగి కవ్వించి కొట్టి,
[illegible] ద్రష్ట దేవతా [illegible] గాథ
మాతముల వలె [illegible] ప్రక్కలు జేయు
లోన [illegible] లయా [illegible] రూప సమున
మునను పొంగి [illegible] వెలికి
[illegible] గౌతమ [illegible] పాట
లోపల చరమగీతాలాప మేమొ!

## దసరా

[illegible] పాలనములో [illegible] నమ్మిన [illegible] ప్రవీణులైన [illegible] హృదయానందములు [illegible] పనితో [illegible] వైభవమున్ [illegible] శ్రీ ప్రతాపోజ్జ్వల [illegible] సౌందర్య సౌభాగ్య [illegible] తెలుగున్ [illegible] దేవ [illegible]!

[illegible] సరస సాహిత్య ప్రతాపాది వి [illegible] గాని దుర్గా ప్రీతి నర్పించు నా [illegible] భూషా [illegible] నములున్ [illegible] శ్యామల పోషో [illegible] చల్లాయి మ [illegible] పురికొల్పుచుండి రటె యి [illegible] కేడాదికిన్

మధుమధుర ప్రసిద్ధపదబంధముల మండిత, భావనైపుణీ
ప్రథిత రసానుబంధ, మృదుకసన్నివ్యత, జౌచితీ గుణా
త్యధిక, ధ్వని ప్రభూత యశస్త్వత్కవితావతారసుధావహో
భ్యుదయ రసాభిషేకమున బ్రాహ్మణులు కూడ దిగివచ్చె ధరాచెవికిన్.

ఎందరు సంస్కృతాంధ్రకవుల కందగు నైరము చెప్పలేదు? నీ
చందమునన్ వ్యాకరణ విస్పష్టవర్గ పరిశ్రమ తుల్యధా
స్యంది పదప్రయోగమ్ము మనోరథవృష్టి గిరాం సతీమణీ
సందన మంజువాటి కలవ్యతిరేక మసంగిరే రయోదయల్!

నీవ్యు నాటకప్రభవను నే నెప్పుడైన పఠించునే? ఏ
దో యుడివో గుణమెప్ప మాత్రోపమైన యుంకణమును కోరక మాటిమాటి
కి మొనరంగ రాగిలి మదియందు సుగంధి జేసి నవోదయా
స్మీముల తన్మత్రదాత్మ్యమున చిత్తము చిందులు ద్రోక్క జేసెదన్.

తొలి నమసంజ చాకటుకు తొంగిలిరేఖలు విప్పుకొంచు చా
పుణ్య కలుఘనంబనచుక్ల పవుల్ సవరింప, పసిండిమబ్బు ముం
వ్వు కలికమ్ము లాగి, పవుల్ కరికించు ప్రసూనకట్టల
మ్ముల రసాస్వాదన ఫలధూతి పరాంబుజపూజ చేసెదన్!

# వసంతర్తువు

ఈ మధుమాసశోభ కిపు డేలొకో కొన్నిదినాలనుండి చిం
తామయి మైనమానసదశ నవ్యమనోహర భావనాపటు
త్వామల మయ్యె, ఈ ప్రతపనాంతుకాలిక వసివాడు వైభవ
స్తోమము చంద్రచంద్రికల తుంపరలన్ వికసింపనైవడిన్.

చల్లని పిల్లతెమ్మెర నిశాంతనూతనాంగిని మేలుకొల్ప కొం
తెల్లని శ్రాతమాలి పదరించెను కిరణాన్ పృథ్వి ...
బీళ్ళపయిన్ గమించి, వనవీథి నంటించి, నగరాగ్ర సౌధములపై
ఉల్లము పల్లవించ తన పుత్తడికాంతుల గరుతించ సోకడిన్.

పలుక మందము మేల్కొనుచు పాడుచు క్రోలి లతాంతములన్
మలయసమీరణ దోలికల పొంగ కెంపుల పరిష్వంగ చాతురిన్
పులకితమైన మొగ్గల దళాంగవమంటి కవుగిలింప, పూ
వులు మెల్లమెల్లగాను విరిబోణులు నేత్రము దర్చుతో ఝుంకృతిన్.

కలకల మందు పక్షిరొద కల్యలపాలి నిశాంతశాలలపై
వలపుల జంటలన్ నిదుర పోయగ జేసెను; తూర్పుదిక్కునన్
పంపల తెల్లవారె; నలినమ్ములు మెల్లగ సంచరించెనున్
జలజసుహృన్నికేతనము సంభ్రమమున్ వెలిబుచ్చెనో యనన్.

తూరుపుపైడిగద్దెపయి తోయజబాంధవు డెక్కెను; క్రొత్తసిం
గారపు చెమ్మెలుంగు తనకాంతుల కిరణము కిక్కిరించు సాం
పారు ముదుంగు పచ్చిపయి పొంగగ బోసె, వనాంతరుండ పా
హారము బోల్చి యౌవన సుకంపిత దయ సొంపు నింపెనున్.

మృదు మధుర ప్రసూనముల వెల్లువతో వనిరాజ క్రోలి స
మ్మదమున మధుపాంగనాళి ప్రియమాధవు పెండ్లి మంగళారతుల్
మదమున పాడుచుండె; మధుపూర్ణఫలమ్ముల మెక్కి శారికల్
హృదయము కదలింప చిలికించె మనోజ్ఞ శివంకరోక్తులన్.

కోమలమైన మామిడిచిగుళ్ళను మెక్కి ప్రభాతవేళ నీ
యామని పూవుదోట కిసలాయిత దూతములన్ ప్రవాళ శో
భామయ సౌధరాజముల భానిలు కోకిల వంశమాగధుల్
ప్రేమవిలోలసన్నుతులు పెండ్లికుమారుని గూర్చి పాడుచున్.

ఏ నాకకోకిలమ్మ నయి యీనవమధుమాసమనోజ్ఞశోభ లెం
తో నవకమ్ము లీను నయనోత్సవదాయక వేళయందు నా
తేనియ గొంతు నెత్తి యొకతీయనిగీతిక నాలపింప మ
న్మానస మేమొ మాటికి సుమాళపుసొంపున పుల్కరించెడున్.

మోహనమూర్తి మాధవుడు మా మిటు చెప్పెనొ లేదొ - అప్పుడే
దోహద మందినట్లు పరితోషమునన్ వన మెల్ల పూచె; ఈ
ఉత్సాహతరంగ డోలికల సంభ్రమ మందె జగంబు; సృష్టి కాం
తాహృదయంబు వెల్గె నవనాగరకోన్మిషిత ప్రభావమై.

ఎలచివురాకుజంపులను నింపగు కెంపుల పళ్ళెరంబులన్
జిలిబిలి కమ్మకప్పురము చేర్చి వసంతశుభాగమంబునన్
చిలుకల ముద్దుపల్కుల పునీతశుభంకర భాషితంబుతో
లలితలతాంగులు విలాసపు టారతు లెత్తి రాదటన్.

ఈవనవాటిలోన కుసుమించిన గొజ్జగిపూలు, కమ్మని
త్తావులు చిమ్మసంపెగలు, దాడిమముల్, సురపొన్నపూలు, శో
భావహ మాగులాబులు, ప్రియాళువులున్, వకుళా, లశోకముల్,
వావిలిపూలు కన్నులకు పండువు లయ్యె మధూదయమ్మునన్.

ఈనవచైత్రలక్ష్మి నిదురింపక పూర్వమె నేను మల్లికా
సూన మనోజ్ఞగుచ్ఛమయి, సొంపులు గుల్కు తదీయవేణికా
స్థానమునన్ వసించి కవితామధుసౌరభముల్ వెలార్చు చెం
తో నవకమ్ము మీర రసికోత్తములం దనియింప జూచెదన్!

## శ్రీ కొమాండూరు కృష్ణమాచార్యులు

# పురుషోత్తమ దేవుడు

తత్ప్రభాతంబున దరలంగ జొచ్చె
పురుషోత్తముని సేన పుడమి కంపింప;
మంథాచలక్షుబ్ధ మహితారవంబు
కైవడి నభము గ్రక్కదగల గ్రోసె
పటహనిస్సానాది భైరవధ్వాన,
మంజనాదల సమూహంబులో యనగ
గజతండములు నిజఘంటా నినాద
మాళామదేభ కర్ణాంతరక్షోభ
మావహింపగ, పదన్యాసభారమున
శేషభోగీంద్రుండు శిరములు వంప;
ఆయసముసలముల్ హస్తంబులందు
లయసమవర్తి దండములట్లు మెరయ
అరోహకుల చెంత కాస్ఫాలనముల
నిజతుండముల నెత్తి నింగి కంపింప,
ఘీంకృతుల్ సలుపుచు గెంతుల నడువ;

నడుమ వింధ్యాచలోన్నత మైనదాని
కనక ఘంటాంచిత కంఠంబు దాని
హాటక వలయ మహాభీలదంత
కాంతుల చంద్రికల్ గాసెడు దాని
పావలగన్న సువర్ణ వర్ణముల్ మెరయ

ధరణి విన్యాసనంబు సల్పెడు దాని
పాటల బింబు సంభావితంబైన
వెడద ఫాలముతోడ విలసిల్లు దాని
హైమరాజిత సితాంబర స్ఫూర్తి
ధాతుమండితమైన ధరణీధరంబు
కైవడి విలసిల్లు గంధసింధురము
నధివసించి నృపాలుడా సుభుజుడు
హేమ ప్రాంశు రాతపత్రేందు మండలము
శిరముపై వెలుగంగ శీతాంశుముఖులు
కంకణఝంకృతుల్ గ్రాల, చామరము
లల్లనల్లన వీవ నరుదెంచుచుండె

## విరహోత్కంఠిత

కలకల గూయుచున్ ద్విజనికాయము లంబరవీథి బారగ
కుల పద సాంద్రధూసరిత కుంతలులై ముకోల బూని మం
దల వెనువెంట గ్రేపుల నదల్చుచు గోపకు లేగి రక్కటా!
జలధర నీలవర్ణు డగు జారశిఖామణి రాడదేమొకో!
జరఠాదిత్య మరీచి కోజ్జ్వలములై శైలాగ్రముల్ రంజిలెన్
సరసీజోదర బద్ధ షట్పద లసజ్ఝంకార గీతామృత
స్ఫురణన్ దుర్భర దుర్గతాప ముడివెన్ ఫుల్లాబ్జ పత్రేక్షణుం
డరుదేరం డడవాయె నస్త్రథ నుర్జ్యాఘోష మెట్లోర్చెదన్?
కమల భవాండ భాండమున గాటుక కొండవొలెన్ గాఢనం
తమసము లాక్రమించె యదునాథముఖాబ్జ మరంద పాన వి
భ్రమమున యామినిం గడపు భాగ్యమె యబ్బినచో ముకుందుప
క్షమును నవిష్యదంబుదము చందము డోప నలంకరింపనే!

గాఢాంకీనపయోధరద్వయము విమర్దస్రస్త కౌశేయుడై
నాథుం డర్ధనిశావసానమున స్వప్నంబు పోగా వచ్చినన్
క్రోధం బారగ బాహువల్లికల నాగోవిందు బంధించెదన్!
బాధింతు న్నఖదంతఘాతముల సంభావ్యక్రియాసక్తనై!

హాళి కలితధ్వజాంకుశ కుంభాంక సులాంఛన లాంఛితంబులై
నళినములాకృతిం బొలుచు చక్కని పదద్వయము న్నా మనంబునన్
గలిపెడి భాగ్య మబ్బునొకొ! కాళియు డెంతటి ధన్యుడో గదే
కెలిపెను మస్తకంబుపయి నీరజనాభుని పాదపద్మముల్!

స్తన జఘనాది భాగముల నన్నిటి కౌగిలి సూడ ద్వారసి
మున పదియింప జెల్లగు సుమా జవరాండ్ర కటంబు బిక్కనా
జనని సఖీజనంబు లను సంకటము పొందకయున్న రు, నా
సకు వక మన్మథాస్త్రముల తాకున కోర్వ దనుగ్రహింపవే!

ఆ యమునా, దీప్తి సరాంతర సైకత సీమయందు నీ
వో మనమోహనా, శారదమహోజ్జ్వలచంద్రిక గాయుచుండగం
జాజుల గేయ, అంబరము సాంద్రకటిస్థలి దాల్చియున్న నిన్
గాంచిన చూడలేని గ్రహణహితాత్ముని, నీకు జిక్కితిన్!

ఆ రమణీయ చంద్రికల నచ్చరబోండ్లకు గెల్చు ప్రౌఢ లా
ధీర కులాంగనల్ సురత విద్యల దక్షులు నీపదాబ్జముల్
కోరి భజింపుచుండ శుకసంపద, గాటపు మజ్జచేత నిన్
జేరక దూర మున్న నిటు జిక్కితి నిప్పుడు శంబరారికిన్!

ఆరని ప్రౌఢకామినులు వారిజలోచన, యర్ధరాత్రమున్
దూరము దాటి మంచముకు త్రొక్కుచు చీకటులం ద్రొక్కి నేర్తుర
న్నారల గూడి రాసరసవారిధి దేలుదు మగ్గలైన మ
న్నారయ యున్న, కృష్ణ, యమునాంబువు లయ్యెదు దివ్యమానికిన్!

మారశిలీముఖోగ్ర శిఖ మమ్ముల నిప్పుడు ద్రోయుచుండె నా
ధీరకుమార, నీ వపుడె ధీమణిగా వ మహాగ్నికీలలన్
గూరిమి ద్రోచియున్న నిటు గుందుదుమే? కరుణావిహీన, యి
ట్లారడి పెట్ట నేమిఫల మబ్బెను నీకు వచింపు మేర్పడన్!

నీమురళీరవం బపుడు నిర్జన సేవ్యసుధారసంబుగా
నామనమందు నించి శ్రవణంబుల గోరితి గాని వల్లవీ
కాముక, నేను రౌద్రగళగహ్వరహాలహలంబుభంగి నన్
యామినులన్ దహించుట మనంబున నే దలపంగ నక్కటా!

మనము వశంబు గాదికట మాధవ! యింకను రావదేల? యీ
వనిత కఠోరమార శర వహ్నికి దాళగ జాల దింక నీ
ఘన భుజపంజరంబు బొసగి కాపుము నీరదనీలగేహ! నా
తనువున బ్రాణముండ దిక దథ్యము శీఘ్ర మనుగ్రహింపవే!

బందుగు లంత రీపునాబాధ నెరుంగక ద్రవ్వరోయి, రా
నందకుమారకుం డెపుడు నన్ను గృపారసదృష్టి జూచునో!
ఇందుల కేగుదెంచునొకొ? యిష్టసఖాంతము కాదొ? తప్పగ గో
విందుని జూపె గన్నెపుడు! వీచెడు శీతలవాతపోతముల్.

కంకణ ఝుంకృతి ధ్వనులు గ్రాల దధి న్మథియించు వల్లవీ
పంకరుహాయతాక్షు లదె పాటలు పాడెద రిప్డు వల్లవీ
కింకరు దివ్యవేణు మృదుగీత రసామృతధార జొక్కి యీ
పంకజపత్రనేత్ర సుమబాణుని బంటుగ నేలుచున్నదో!

విలసత్కోమల నీలమేఘరుచితో పీతాంబరాచ్ఛాదితో
జ్జ్వల దివ్యాంగముతో విశాలదృఢ వక్షఃపీఠభాగంబుతో
బలభి ద్వారణ తుండదండ నిభమా బాహాద్వయస్ఫూర్తితో
లలనామన్మథు డేగుదెంచు నని యేలా వ్యర్థసంభావనల్!

# పుష్పంధయము

మదగజ గండదేశముల మాధుకరంబగు వృత్తిబూని శ్రీ
గ్భదుర కఠోరకర్దమాలి భృంగకుమారక, ఖేద మందగా
నిది యుచితంబె నీ కిదె వనందిర కోరకితాంగ వల్లియై
పొదలె వసంతు జూచి యిక పుష్పరసంబుల గొల్లాడుమా!

పూచె రసాలషండములు పూచె శిరీషకుసుమాంకురంబులుం
బూచెను మల్లికాలతలు పూచెను మాధవికానికుంజముల్
పూచె సువస్రవృత్తేనాలు పుష్పగసామృత మారగింపుమా
నీ చవు లార షట్పదా! సుశ్లాఘ్యబుద్ధి వనాంతరంబులన్.

ఆదె వనదేవతా తరుణు లర్ఘ్యములన్న నవపుష్పపాత్రిలన్
మోదమున దూర్చి తేజినకు ముద్దుకరంబుల సైగ సేయుచున్
నాదకలకరంతరాగములు మాటికి బిల్తురు నిన్ను గాంచి ష
ట్పద! మధుపానముల్ సలిపి పాదపపాళుల తేలి యూగ దాటుమా!

కుసుమ రసామృతంబులను కస్తురికంబటిగ గ్రోలి భృంగి! సం
తసమున గానవార్ధమాని దన్నువము లోకము సిల్లు, గానముల్
కుసుమశరవ్రాత్రి నీను గుర్చ లొనర్చిన నేమి? రోగికిన్
విస మగు పాయసాన్నముల ప్రీతి భుజింపర ప్రాజ్ఞు లిద్ధరన్?

అసదుద్యానవనాంతరంబుల సముల్లాసంబున న్మ్రోగిన
ప్రసవాంతర్మకరంద నిర్ఘరములం ద్రావించి యామోద్యంగ! త
ద్రసమాధుర్య మెఱుంగ నర్హుడవు! దుర్మాంసాస్థిపుంజంబుపై
ముసరంబోకుము మక్షికం బెరుగునే పూదేనెసారస్యముల్!

# శ్రీమతి చావలి బంగారమ్మ

## రాధ

ఆ తావు పువ్వులలో తనే అవతరించిన యట్లు
ఆ గాలిలో దమయిత్రాది తనువు దగ్గరగా చేసి
తా నెట్లు పోయినాడో - నా హృదయ
దాహంబు తీర్ప రాడో!

చూచినా తనె కన్ను మూసినా తనె పిలుపు
ముందర కుండగ నేను నిలువలేకున్నానా
తా నెట్లు పోయినాడో - నా హృదయ
తాపంబు మాన్ప రాడో!

మాటలేకయె నేను మందంబుగా నుండ
డెందంబులో నిండి దిగులాడగ జేసి
తా నెట్లు పోయినాడో — నా కంటి
తడియైన నొత్త రాడో!

△

చుక్క లన్నీ చూచి చక్కనివి తీసి
దార మొక్కటి తెచ్చి దండగా గుచ్చి
దాయి దాయిని తీసి దండలో చేసి
దండ నట్టే చూచి దండంబు పెడుదు.
నక్షత్రములదండ నాగళా నుంటే
నలుగురూ నను చూచి నవ్వి పోతారు.

నక్షత్రములందండ నాధు మీద నుంటు
నలుగు రాలని జూచి నవ్వుకుంటావు
పక్క పక్కల కరిగి పలికించుచున్నారు
చక్కగున్నావా దని పాటి చెప్పుతారు.

నక్షత్రములందండ నెవరి దండేను
నా దోయి నా దని నలుగు రంటారు
ఇచ్చునా అడిగితే ఎల్లవారలకు
ఆమగకన్నను చెలీ ఆకడ నా కిద్దు!

## అన్న

మన విచ్చి మాయన్న మాటాడు నవ్వుచు
మల్లి పుష్పాలవలె మన చెల్లి నవ్వు
ఆకాశమై తాను అటనుండి చూడు
భూమిపై నటని నే నిటనుండి చూతు.

అన్న నన్ జూడుచు నక్కడే యుండు
నే నన్న జూచుచు నిక్కడే యుందు.
సోదరా సోదరా యని మేము పిలుచు
పిలుపుకే యోరులకు పిపాగు పైతోదు.

మెరపు తో మాయన్న చురుకు చూపులను
మేఘల్ల కంపి ప నే నందికొందు
పరితాప భారంబు తన కంపగాను
తనదుఃఖభారమ్ము తా పంపుతాడు

# మహోదయము

జనన మరణ దాని నందు గొంటూను
అఖిలశక్తులకు నే నది పంతరాను
మా ప్రేమమును తెల్పు మాటలకే తెర్పు
మాయున్న తోలగా పెరుగున్న కలను!

# నీడ

అందాలు తొంగి చూచింది
కిటీలో దంతాలు తొంగి చెప్పింది
నాతోటి
ఒద్దున్న మందార వంగి గొ త్తొట్టుకొని
అందాలు తొంగి చూచింది
పొగ పిల్ల చూడేమ సొమ్మసిలి పోయెను
చెట్లంటి పాముకే చెరువెల్ల పాకెను
అందాలు తొంగి చూచింది.

ఆవింత అస్సి చూచింది
అప్పుడే ఆ కాళ మడలిపోయింది
గజగజా వణికి తా గట్ల పై కొరిగింది
సూర్యుడే చెట్టెక్కి చూడ భయపడ్డాడు
అందాలు తొంగి చూచింది

జొట్టులు విరియ బోసింది
మందార బొట్టెట్టి చెదరి రాలింది.
గట్ల గండాలు కలగ మెట్లకన్నులు చెదర
వంగున్నమందార వంగిపోయింది ఆ
అందాలు తొంగి చూచింది
నాతోటి మందాం మాటలాడింది.

# శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ

## లక్ష్మీ దేవి

పాల మున్నీటిలో ప్రభవించిన దేవీ!
భాగ్యాల రాశివై భాసిల్ల లేవా?
సౌభాగ్యాలను కూర్చు సాగరకన్య కావా?
పద్మాయతాక్షుని పతి చేసికోవా?
కాంచనంబున్ వెదజల్లు కమలంబునందు
నివసించు దానవై నిర్నిద్ర దీప్తి
లోకాల పాలించు లోలాక్షి కావా?
అవతరింపగ భర్త అవనిస్థలాన
నీవును మానుషీరూప మూనితివి.
జానకివై పెరిగి జనకునియింట
ఆ భీష్మకుని పుత్రివైతివి పిదప.
పద్మాయతాక్షుని పట్టపురాణి
పద్మనివాసినీ, భాగ్యంపురాణీ,
వరదాయినీ, మమ్మే వచ్చి పాలించుము!

## శబరీ నిరీక్షణ

నీకొరకు రేయి పవలు వేచి కాచుకొని యుంటిని
నీరాక కానరాదు నీలాభ్ర సమశరీర!
అసమానరుచులతోడ పసమీరు ఫలము లెన్నొ
నీకొరకు దాచి యుంటి నీలాభ్రసమశరీర!

అటవికురాల నటుచు అతిమూఢురాల ననుచు
నీ వెంతు వేమొ ప్రభువ! నీవె నా దిక్కు మాపె!
నీకె నిధిసత్కారము నే జేసి భువి కంప
నిమంసంబు యుగవనోరి నే తచియుంటి రామ!

## నిశి

కోపభార వివశయైన కోమలాంగి పోమురీతి
సాయం సంధ్యారుణ రుచి సాంద్రం బాయెన్.
ఆప్పి సలి కట్టినట్టి అసిత చేల మనువిధాన
నల్లని చీకటులు ప్రాకె నలుగడలందున్.
తొయ్యలి కేర్పగ వచ్చిన సత్యప్రియుడేమొ యనగ
అర్ధచంద్రు డుదయు మయ్యె ఆకసమందున్.
పొరుగువారి జగడంబులు పొంచిచూడు లోకు లనగ
మినమినలాడుచు మిణుకులు మింటను మెరసెన్.
కేరాజున కిరువంకల కీచోపులు వేయు భటుల
పగిదిని పర్యారగాలులు పలుమరు వీచెన్.
కావలి రాభటుడు పట్టు కంచుశాగడా విధాన
కేగుచుక్క గగనవీధి వెలుగులు నించెన్.
రాజ గృహము ముంగిట బాకాల నూదు భటుని భంగి
కుక్కుటములు కొక్కొరొకో కో యని కూసెన్.
వి[illegible] నల్లనిచీర విడిచి వెలివలువను దాల్చెలీల
తెలి కాంతులక్రొడ జగతి తెలతెలవారెన్.

శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మమ్మ 

## నౌకాగమనము

నీలి జలముల కంపింపగ నిండువ
పొంగు భంగావళుల మీద పొడచూపుచున్న
బరువులు విడలించి స్వేచ్ఛతో పడవలోన
నావికా, నాదు నావను నడపుమయ్యా!

ఎదురుగాలులు గుర్రాని చెదరకుండ
అలలతాకిన నుయ్యాల లాడకుండ
నావికా, శాంతముగ నావ నడపుమయ్యా!

ఎచట దుఃఖమ్ము లేక అహీనమైన
స్వర్గసౌఖ్యంబు లెచ్చోట సంఘటిల్లు
ఆచటకు నా నావను నడపుమయ్యా,
నేడె అనుకూల వాయువుల్ దారి చూప!

శ్రీ బసవరాజు రాజ్యలక్ష్మమ్మ

## పారవశ్యము

నా పెరటను పెరుగుచున్న
వేపనీడ ఎండవేళ
చల్లదనము హాయి నొసగు
చల్లని వెన్నెలరాత్రుల
చేరి యచట నాథు, డేక
తార వీణ, నే పాడుచు
తేలియాడ హాయిలోన
తెలియక రాతిరి గడచెను!

# పరిచితకంఠము

ఆకసమున నదిగొ చుక్క
లల్లుకొనెడు చందమామ
వృక్షమ్ముల సందునుండి
తొంగి తొంగి చూచుచుండె.

కొండలోయ దిగువనాఁగు
నుండి జీవజలమ్ము లవిగొ
నురగ గ్రక్కు నలలతోడ
గుసగుసలాడుచు పోయెను
పండువెన్నెలన్ మెయి పర
వశ మొందఁగ కోకిలంపు
పాటకు చెవి యొగ్గి పూల
వాసకున్ మదిని పొంగి
కూరుచుంటి సుఖముగ నీ
కొండరాతిపలకమీద.
ఏమి! టెద్ది సఖ యని నను
ఎవరో పిలిచినట్లు తోచె.

అమృతమధురనాదముతో
నాత్మ కట్టు కట్టి లాగు
నీకంఠము మున్నెపుడో
విన్నయట్టు లున్న దహో!

# శ్రీమతి బెల్లంకొండ కనకమ్మ

## తల్లి

చుక్కలనడుమగా చూడరా సోముండదో!
చక్కని నీవంటి చందమామున్నదిరా!
పకపకల తోటి పకపకా నవ్వుతూ
ఏమిటో చెప్పేవు రయురుగుదునా చిట్టి.

అమ్మను చూచేవు నీదు అల్లరినా నంటు
ఉట్టి నీ సంగతే చెప్పుతున్నదిరా!
బుజ్జి ముద్దియ్యంటూ, బుజ్జి నెట్టి నటు,
నిన్ను చూచి తల్లి మిన్నబోతుంది లే!

## ఏడీ...కృష్ణుడు?

ఏడీ మా శ్రీకృష్ణుండేడీ!
రాడా మాయిందరితో మాటాడా
ఏమైనను దారి దప్పినాడా
తోడ్పడు తెలి కొంటెగ డీ
గాఢనిశీధిని నిలువగలేడే!

ఏడీ........ఏడ

మావల్లను నేరము లేదమ్మా
ఏమి గోపింపకు గోపెమ్మా!

యమునా తటినీతటమందున నీ
కేమరుదు మాతో కూడా తిరిగెను
కమనీయ మ్మగు గానామృతమున
మము నెల్లర తన్మయ మొందించెను.
మావల్లనా.........గోపెమ్మా

నవనీతా దధి కాంచనపాత్రము
నవిరళ చేలాంచలమున గప్పక
నవసుస్మితవదనముతో రాధిక
భవదర్చనకు గన వచ్చిన దమ్మా
మావల్లనా.............గోపెమ్మా

ఇదిగో వచ్చెను వని వారేదో
పథమున నేగి యదృశ్యత నొందెను
చెదరక తను గాలిచే కనకాంబా
హృదయము లో దాగున్నారేమో!

మా వల్లనా...... .....గోపెమ్మా

## శ్రీమతి స్థానాపతి రుక్మిణమ్మ

## వనమాలి

విరహి హృదయ దురంత నీ నవవసంత
వేళ వనమాలి తరుణీజనాళి గూడి
నృత్యకేలాభి రతి విహరించు చుండె
హాయిగా బ్రత్యహమ్మున నచట రాధ!

శ్రీమతి స్థానాపతి రుక్మిణమ్మ ౩౧౧౧

పరిమళోదార వృక్ష మనోహర సమీర
దరతరంగాభ్ర చలిత లతా వితాన
లలిత యమునా నదీ తీర కలిత వనుల
చెలియ ! వనమాలి సరసము వసించుచుండె !

అమర దుర్లభ మధుమూర్తి యైన నిన్ను
వల్లవీ కాంత విరహతాపమ్ము వలన
ఎదుట భావించి, విలపించు, వెదకి చూచు,
బయలు కౌగిట జేర్చు, పిచ్చ్యాలన నూర్చు
ఓయి వనమాలి, వేగ విచ్చేయుమోయి !

# గీత

నీలిమము లేని యాశరత్కాల రాత్రి
విధి వశమ్మున బ్రిదిలిన హృదయ వీణ
మోరు చున్నది జీవాల తారతంత్రి
గగన చుంబిత జయ పతాకముల గాంచి !

పారతంత్ర్య నిర్మూలన పథము ద్రొక్కి
విశ్వ మంతయు మనముగా విరిసిపోయి
కారు మారైన యావదాంధ్ర ప్రశస్తి
మగల నెగడు సందాక కర్మప్రకర్ష
మానగా రాదు గీతోక్త గాన రవళి !

# శ్రీమతి వట్టికొండ విశాలాక్షి

## ప్రణయ భిక్ష

పరకీయ నయ్యు నే భావించ నీమూర్తి
అవలోకనము సేతురా — కృష్ణ —
అపశయను చరియింతు రా !
సకియతో నేవేళ సరససల్లాపముల
నీచరితలే వినుతురా — కృష్ణ —
నిన్నె మనసున కొలుతురా !
భవదనుధ్యానమున పారవశ్యము నొంది
ఉన్మత్తనై పోదురా — కృష్ణ
ఊరకే నవ్వెదను రా !
మురళి కరమున బూని ముద్దు కెమ్మోవిపై
మధురముగ నూదినటులే — కృష్ణ —
మది తలంచుచు నుందు రా !
ఆభావమే నన్ను ఆలమికొని వంతనే
ప్రణయ సౌరభ మెగయురా — కృష్ణ —
భ్రమయె నన్నిటు చేయు రా !
నీ మనోహరమూర్తి నిరతి [illegible] కనుపింప
నిదుర యన్నది యెరుగరా — కృష్ణ —
నీకోస మిట [illegible]తు రా !
ఆలింగనము కలదు, ఆనందామృతపు పలుకు,
మనసు లీన మొనర్పగా — కృష్ణ —
మధుర గానమె చాలు రా !

ప్రేమించితిని గాని కామించగా లేను
ప్రణయ భిక్ష నొసంగరా - కృష్ణ -
ప్రదమునున గైకొందు రా !

## వెలుగు నీడలు

ఉదయ భాస్కర కిరణ సంయోగ వశత
మొలక నవ్వుల కమలమ్ము వలపు గురియు,
కలువ కన్నీరు ధారలై కాల్వ గట్టి
వేడి నిట్టూర్పు చే వసివాడి పోవు !
శారదేందు మయూఖ సంస్పర్శనమున
కలువ కామోదగరిమ వికాస మొందవు;
కమల మోడ్పుచు కన్నీరు కరుణ మొలుక
శిరము వాంచును దుర్భరచింత మునిగి

## భృంగమా !

పరిమళం బింతేని పరవశము గాకుండ
రమణీయ మైన ఆరామ వాటికి లోన
కాపురిగ నీ వుంటివా - భృంగమా -
కాపురిగ నీ వుంటివా !
కలువరేకులలోని కమ్మతావులు చిమ్మ
మధురాసవాస్వాద మత్త చిత్తమ్ముగ
ఝుంకార మొనరింతువా - భృంగమా -
ఝుంకార మొనరింతువా !

భవదీయమృదుగాన పారవశ్యములోన
మైమరచువేళ నామనసు కితరము లేవి
జ్ఞప్తి కైనను రావుగా - భృంగమా -
జ్ఞప్తికైనను రావుగా !
సద్భావసౌధాళి శాంతచేతస్సులౌ
కల్పనాప్రతిభమై కైత లల్లెడు కవుల
కాహ్లాద మొనగూర్తువా - భృంగమా -
ఆహ్లాద మొనగూర్తువా !
అనుపమాన దయారసార్ద్రహృదయుడ వైన
అహరహంబును నీవు ఆనందదాయివై
అచటనే వసియింపుమా - భృంగమా
అచటనే వసియింపుమా !

## శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ

## క స్తూ రీ బా

శాంత మైనట్టి గంభీరపరిషయందు
బడుచు ఘూర్ణిల్లజేసినపిడుగువోలె
మామకీన చిత్తమ్ము నీమరణవార్త
కలచినది తల్లి, హైందవకల్పవల్లి !
వేదకాలమునాటి సాధ్వీమణులకు
బింబమై నిల్చియున్నట్టి విశ్వదీప
మారిపోయిన నిలయెల్ల నారిపోయి
నట్టులున్నది తీవ్రవ్యథాకులమ్ము.

తనువులు పతివ్రతలుగ దేశమునకు
పుణ్యఫలములు ఋక్వమౌనివ్రాతతపము..
వచ్చినవి గోవు తెల్ల రాక్షసుల చేత
రాలుచున్నారు మనపతివ్రతలు నేడు!
శాస్త్ర వెల్లరు గుమిగూడి సద్మమందు
హోమరు చేయుచున్నారు మంత్రములు కాని
శాకసుందరోయి కాంచుచున్నది దురంత
భావిభారతదేశదుస్స్వప్నములను.
తనువునందు మన్న ప్రతిరక్తకణముతోడ
పావనము ధర్మ్యదీక్ష బలిగ పెట్టి
చన్నధర్మశాద్వలచరి, సౌరభేయి
హైందవసువాసినీ, ప్రణామార్హ్యయమ్మ.
ఉపనిషత్కన్యకలు చుట్టు నూడిగములు
సేయగా శ్రీ యప్సరః స్త్రీజనమ్ము
పాదములు పట్ట అదితివై భవ్యముక్తి
వాత్సల్యముల నోంగను దీర్పవమ్మ తల్లి!

## రాత్రి రథము

(హంపీలో విఠ్ఠలాలయమునందు)

నడువవే రథమా!
అడుగడుగునా తెల్గుటందమ్ము చిరునవ్వ
చిరునవ్వుదారలపై జిలుగువెన్నెల నుంచ
నడువవే రథమా!

ఘల్లుఘల్లుమని ఘంటికలు కలధ్వని సేయ
కలనాదములు తుంగ కంఠ పక్షులలో మ్రోయ
నడువవే రథమా !

చెలువ తెల్లని ముగ్ధ చూపు దీసలు చల్ల
చల్లు నీడలలో ఝల్లులాడగ దాని
నడువవే రథమా !

కోలుకైన పిట్టలు మనములెల్ల పులకింప
పులకింపులలో మల్లెపూలమాలలు బూన
నడువవే రథమా !

ఆలసల్ల తూగుటూయెలబోలి ముత్యాల
జాలరుల తెలినవ్వు చదలలో నటియింప
నడువవే రథమా !

కలలోని కలలోని వలపుటప్సరవోలె
అచ్చుగల మనసులో నాకాంక్షలను బోలి
నడువవే రథమా !

కాలమో స్వప్నమో కనులు విచ్చుక చూడ
కృష్ణరాగ రక్తికాంత నాట్యంబులాడ
నడువవే రథమా !

## శ్రీమతి అడివి రాధా వసంత

## ప్రేమ బాల

ఓ చెల్లి ప్రేమబాలా,
పూచెనే మన ప్రేమపూలు !
నీ పెదవులే ఎరుపు మొగ్గలై
తీపినవ్వే ఆడె మధుపమై...... ఓ చెల్లి......

నీపాట కోకిలల గొంతులై
నీఆట నెలరాజుల నడకలై ... ఓ చెల్లి ...

నా చిట్టిచెల్లీ, నాబుజ్జితల్లీ,
నీహృదయ మొకవీణ నాహృదయ మొకవేణు
ఇరువురము ప్రేమతో పలికింతు మొకపాట
ఓ చెల్లి ప్రేమబాలా,
పూచెనే నా ప్రేమపూలు ।

## రా వమ్మ తల్లీ!

రా వమ్మ, నాతల్లి! రా వమ్మ దేవి!
నీ పెంతకే నన్ను నిలువునా పులకింతు.
నీపాటలే పాడి నీచరితమే ఆడి
నిన్నుకొలుచుటె నాకు నిండారుకోర్కన్న
రా వమ్మ......

నడపవలెనే తల్లి, నిడపవలెనే నిన్ను!
ఆడుబ్రతుకులో నాకు, అందాలనడకలో!
రా వమ్మ......

అంధకారములోన అర్తురాలను నేను
మందారపూపులా అందియవే చేయి
రా వమ్మ......

కోటి కాంతులకరుకు, కోటి వెన్నెల వెలుగు
సాటి లేనీతల్లి, కోటికైనా రావె.
రావమ్మ......

కల్యాణశీలవే, తుల్య లెవరే నీకు!
కల్హారసంభవే కావవే సుందరీ!
రా వమ్మ......

నీకరుణ సాగరము నీకాంతి నాశాంతి
నీశక్తి యందునే నాజీవిత మ్మంత
రా వమ్మ......

## వ స ం త ము

వసంతకాలము వచ్చింది
పసందుపూవులు పూచినవి,
మల్లెలు జాజులు కొల్లలు కొల్లలు ... వసంత...

కోకిల కో అని కూసింది
తుమ్మెద ఝమ్మని పాడింది
పక్షులు కలకల మన్నాయీ
లేళ్ళు చెంగునా ఆడినవి ... వసంత...

తోటలు పచ్చగ విరిసినవి
మత్తుగ పగళ్ళు జరిగినవి
రాతిరి వెన్నెల నవ్వింది
పాటల లోకము నిండినది ... వసంత...

రంగుల చీరెల పసదేపి
చక్కని బొమ్మలు చేసింది
పేరంటానికి పిలిచింది
పుష్పాది గంధము రాసింది

పన్నీరంతా చల్లింది
తేనెలు వాయన మిచ్చింది
పేరంటానికి పిలిచింది
వసంత కాలము వచ్చింది...

సమాప్తము

"సంసార విషవృక్షస్య
ద్వే ఫలే హ్యమృతోపమే:
కావ్యామృతరసాస్వాద:
సాంగత్యం సాధుభి స్సహ"